
ధర్మము

# ధర్మ శాస్త్రాలలో శిక్షాస్మృతి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ధర్మశాస్త్రాలలో

# శిక్షాస్మృతి



డా|| బి. విఠల్, B.Sc., M.A., Ph.D.,
ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్
కడప

Rs 75 P 00

ధర్మశాస్త్రాలలో శిక్షాస్మృతి

డా|| బి. విఠల్

ప్రథమ ముద్రణ : 2000

ప్రతులు : 1000

వెల : అమూల్యం

*ప్రతులకు :*
ప్రీతి పబ్లికేషన్స్
No. 8, III Floor, మిథున్ అపార్టుమెంట్సు
రాయలచెరువు రోడ్
తిరుపతి

*ముద్రణ :*
కీర్తి ఆఫ్‌సెట్
103, ప్రకాశంరోడ్, తిరుపతి

శ్లో॥ "జ్ఞాత్వాపరాధం దేశంచ కాలం బలమధాపి వా,

వయః కర్మచ విత్తంచ దణ్డ దణ్డ్యేషు పాతయేత్"

అపరాధాన్ని అపరాధం జరిగిన ప్రదేశాన్ని, కాలాన్ని అపరాధి బలాన్ని వయస్సు, వృత్తి, భాగ్యాన్ని గమనించి శిక్షార్హులను రాజు శిక్షించాలి.

శో॥ "అధర్మ దండనమ్ స్వర్గమ్ కీర్తిమ్ లోకాంశ్చనాశయేత్

సమ్యక్తు దండనమ్ రాజ్ఞః స్వర్గకీర్తి జయావహం"

శాస్త్రాన్ని అతిక్రమించి దండించిన స్వర్గహాని, కీర్తిహాని కలుగుతుంది. శాస్త్రోక్తమార్గమున దండించిన రాజుకు స్వర్గప్రాప్తి, కీర్తి ప్రాప్తి, జయ ప్రాప్తి సంభవిస్తాయి.

బృహస్పతిస్మృతి ప్రకారము దండప్రక్రియలో ప్రాడ్వివాక్ యొక్క దండనాధికారములు "వాక్ దండ", "ధిక్‌దండనము"లకు పరిమితమై ఉన్నాయి. అర్థ దండనము (జరిమానా), వధ దండనము (శారీరక శిక్ష) విధించుటకు రాజే సమర్థుడు. అట్లే కుల శ్రేణీ, గణ న్యాయ స్థానాలు, (Jury) కూడా వాక్ దండ, దిక్ దండనలు మాత్రమే విధించ వచ్చును. పరిత్యాగము (వెలి) అను శిక్షను కూడ ఇవి విధింప సమర్థములు. ఇంతకన్న తీవ్రశిక్షలు విధింపదలచిన సాహసాల్ని విచారించేందుకు వీరికి అధికారంలేదు. రాజ ద్రోహాన్ని కూడ ఈ న్యాయ స్థానాలు విచారింప సమర్థకాలు కావు.

"కులాదిభిర్నిశ్చితోతి న సంతోషం గత స్తుయః

విచార్య తత్కృతం రాజాకు కృతం పునరుద్ధ రేత్"[21]

అని బృహస్పతి ప్రవచించాడు.

"స్మృతులలో సూచింపబడిన ప్రక్రియా పద్ధతులను న్యాయ స్థానాలు అమలు పరుస్తుండేవని 5,7, శతాబ్దాలలో భారత దేశాన్ని సందర్శించిన విదేశీ యాత్రికుల కథనము వల్ల తెలుస్తుంది. 5వ శతాబ్దిలో భారతదేశాన్ని సందర్శించిన 'పాహియాన్'[22] అనే చీనా యాత్రికుడు అనాడు అర్థదండనే

---

21. ఆం. వి. సర్వస్వము సంపుటి 11 పుట 42

22. ఆం. వి. సర్వస్వము సంపుటి 11 పుట 42

సాధారణముగా విధింపబడేదని, మరణశిక్ష అరుదని, రహదారి చోరులకు దక్షిణ హస్తచ్ఛేదము చేసేవారని, మొత్తము మీద తేలిక శిక్షలు అమలునందు ఉండేవని ఉద్ఘాటించినారు. 7వ శతాబ్దంలో భారత యాత్ర సల్పిన 'హ్యుయాన్‌త్సాంగ్' అప్పటి దండన్యాయ పాలనము గురించి ముచ్చటిస్తూ సాధారణ శిక్ష కారాగారవాసమని, ఘోరాపరాధములకు ముక్కు, చెవులు, కాళ్లు, ఛేదించుట శిక్ష అనీ, ఆ శిక్షను ప్రవాస శిక్ష క్రింద మార్చుట ఆచారమనీ, కొద్దిపాటి అపరాధాలకు అర్థ దండనము విధించుట, పరిపాటియనీ, ఉదక, తులా, అగ్ని, విష, దైవిక పరీక్షలు అమలులో ఉండేవనీ తెలియజేశాడు.[23]

సంస్కృత సాహిత్యం లోను స్మృతి చోదిత ప్రక్రియా కాండను న్యాయస్థానాలు పాటిస్తూ ఉండేవని తెలిపే ఘట్టాలు ఉన్నాయి. కాళిదాసు, శాకుంతల నాటకంలో ఒక జాలరి చేప గర్భమునందు దొరికిన ముద్రాంగుళీయకాన్ని అమ్మేందుకు ప్రయత్నించగా, ఇరువురు సూచకులు శ్యాలకుడు అతన్ని పట్టుకుంటారు. శ్యాలకుడు రక్షకభటుడని, సూచకుడు దుష్టులను అన్వేషించేవారని, వారి సంభాషణ వల్ల తెలుస్తుంది. "మృచ్ఛకటిక"[24] నాటకంలో చారుదత్తుని విచారణ సలిపే ఘట్టములో, అప్పటి న్యాయ విచారణ తీరు తేటతెల్లమౌతుంది. హత్యాభియోగంలో చిక్కుకొనిన చారుదత్తుడు దైవిక పరీక్షకు నిలుతునని దానిని ప్రత్యాఖ్యానించి ఇతర సాక్ష్యము పైననే, అతనిని నేరస్తునిగా నిశ్చయించుట, స్మృతులకు విరుద్ధంగా బ్రాహ్మణుడైన తనకు మరణశిక్షను విధించుట విచారణలో దోషములని చారుదత్తుడు ఆక్రోశించినాడు. రాజు "సుశిక్షకుండైన ప్రజలు ధర్మపథంలో నడువగలరని, భూపతి అధర్మనిరతుడైనచో ప్రజలు అధర్మపరులగుదురని; అధర్మవర్తనులున్న దేశములో వర్షాలు కురవవని, పంటలు పండవని, రాష్ట్రానికి అరిష్టం, ధనక్షయము, కలుగుతాయని, శత్రువులకు లాభముచేకూరుతుందని శుక్రనీతి సారములో[25] పేర్కొనబడింది. రాజు దోషాలన్నింటిని విడిచి దండధరుడు కావాలని ప్రజల్ని దండించేటపుడు మనసున దయ, వెలుపల కోపము కలిగి, శిక్షించాలని, తనకు హాని కావించే వారి పట్ల ఉగ్రదండకల్పుడు

23. ఆం. వి. సర్వస్వము సంపుటి 11 పుట 42

24. ఆం. వి. సర్వస్వము సంపుటి 11 పుట 42

25. శుక్రనీతి సారం - పుట 115

కావాలని శుక్రనీతి ప్రభోధిస్తుంది. రాజు తనదోషాలు, రాష్ట్ర ప్రజల దోషాలను కనుగొని వ్యవహరిస్తూ మొదట తన్ను శిక్షించు కొని తరువాత భృత్యులను, ఆ పిమ్మట ప్రజలను శిక్షించాలని శుక్రనీతిలో సూచింపబడింది.

ఈ అపరాధాలు కాయికాలని, వాచికాలని, మానసికాలని, సాంసర్గికాలని, అని నాలుగు విధాలుగా విభజింపబడ్డాయి. ఇవి మళ్లీబుద్ధికృతాలని, అబద్ధికృతాలని, ద్వివిధా విభజింపబడినాయి. అవి మళ్లీ గారికాలని (చేయింపబడిన) అనుమోదితాలని (సమ్మతింపబడినవి) అవి రెండు విధాలని శుక్రనీతిలో తెలుపబడినది. సహాయ గౌరవమునను, విద్యామదంబునను, బలదర్పమునను, పాపం చేసే వాడిని, శృంఖలాల బంధించి పలుమార్లు కొట్ట వలయనని శుక్రనీతి. భార్య, పుత్రుడు, భగిని (సోదరి), శిష్యుడు, దాసుడు, కోడలు, అనుజుడు, అపరాధం చేస్తే గృహస్థుడు సన్నని దారంతో శరీరానికి చరమ భాగాన్నే కొట్టాలేగాని, ఉత్తమాంగాన్ని ఎన్నడు దండించరాదని శుక్రనీతి. రాజు పాపాత్ముని తప్పునకు తగినట్లు ఒక మాసము గాని, మూడుమాసాలు గాని, ఆరు నెలలు గాని, సంవత్సరముగాని, యావజ్జీవంగాని, చెఱసాలలో ఉంచి నీచకర్మలచే నియోగించు చూండాలేకాని, ఎట్టి అపరాధికైన వధ దండమును విధింపకూడదు. భూతాలను (ఎల్లప్రాణులు) హింసింపతగదని వేదాలు చెప్పుచున్నాయి కాబట్టి రాజు వధదండాన్ని వదలి పెట్టాలని, అవరోధములను బంధనముతోను, తాడనముతోను దోషిని బాధింపవలెనని, ధనదండాన్ని విధింపతగదని శుక్రనీతి తెలియజేస్తుంది. తప్పుచేసిన వాని సహాయులు కాని, పిత్రాది బంధువులు కాని దండ్యులుకారు. ఇది క్షమాశీలుడైన రాజు అనుసరించాల్సిన విధానం.

మధ్యాన్ని సేవించేవాడిని, జూదరిని, దొంగను, వ్యభిచారిని, పరులను హింసిచే వాటిని గుర్తించి రాజు వారిని దేశ బహిష్కారం చేయాలి. లేదా ద్వీపాంతర వాస శిక్ష విధించాలి. వర్ణాశ్రమ ధర్మాలను త్యజించే వాడిని, దైవదూషణ చేసే వాడిని, నాస్తికుడిని, శఠుని, చాడీలు చెప్పువాడిని, అసత్యవాదిని, దాచుకొన్న సొమ్మును హరించినవాడిని, పరుల వృత్తికి హాని చేసేవాడిని, పరులసంపదచూచి అసూయ పడేవాడిని, లంచగొండిని, చెడునడతగలవాడిని, రహస్యాల్ని వెల్లడి చేసే వాడిని (leaking information

relating to govt), పరుషంగా మాట్లాడేవాడిని, బంధించి దుర్గ మధ్యంలో ఉంచి హీనమైన భోజనం పెట్టి కృశింపచేసి, అయా జాతులకు తగిన పనులను వారిచే చేయించి, వారిని సన్మార్గానికి త్రిప్పేందుకు రాజు ప్రయత్నించాలని శుక్రనీతి.

నిరపరాధులగు తల్లి దండ్రులను, భార్యను పరిజ్యజించిన భృత్యుని సంకెళ్లతో బంధించి, అతడి భృతియందు సగభాగము వారి జీవనానికి రాజు ఇప్పించాలి అని శుక్రనీతి.[26]

"ప్రాడ్వివాకోనిర్ణ యేవంప్రమాణం శేషేత్ రాజా"[27]

అనుటలో న్యాయ స్థానము యొక్క కర్తవ్యం నిర్ణయంతో తీరునని ఆ నిర్ణయాన్ని అమలుపరిచే కర్తవ్యం రాజుదని తెలుస్తున్నది.

శుక్రనీతి యందు 'దణ్డ' శబ్దము దమ (నిరోధించుట) అనేక్రియ నుండి ఉద్భవించినదని తెలుపబడింది.

"నివృత్తి సదాచారాద్దమ నం దణ్డతశ్చుతత్"

యేన సంధయ్యతే జంతు రూపాయోదణ్డయేవసః" [28]

దురాచారాలనుండి తొలగుట "దమనము". అది దండనముచే చేకూరుచున్నది.

కౌటిల్యుని అర్థశాస్త్రంలో దండన్యాయ పాలనంలో కొన్ని క్రొత్త పరిణామాలను చూడవచ్చు. వ్యాజ్యాలను విచారించేందుకు 'ధర్మస్థీయ' న్యాయ స్థానములని, నేరవిచారణకు కంటక శోధన న్యాయస్థానాలను కౌటిల్యుడు వేరువేరుగా పేర్కొన్నాడు.[29] దీని వలన కౌటిల్యుని కాలములో "సామాజిక

---

26. ఈ పద్ధతి నేడు కూడ కొలది మార్పులలో సెక్షను 125 Cr Pc ద్వారా ప్రభుత్వం అమలు జరుపుచున్నది.
27. ఆం. వి. సర్వస్వము -11 సంపుటి - పుట 42
28. ఆం. వి. సర్వస్వము - 11 సంపుటి - పుట 42
29. కౌటిల్యుని అర్థశాస్త్రం - 11 పుట - 270 -మా.వెం.రం.

# కృతజ్ఞతలు

పోలీసు అధికారిగా బాధ్యతలు నెరవేరుస్తూ, పరిశోధన చేయడం చాలామందికి విడ్డూరంగా, ఉండవచ్చు. ఈ పరిశోధనా సంకల్పం గురించి కొందరు సాహితీ మిత్రులతో చర్చించినప్పుడు కొందరు నన్ను ప్రోత్సహించినా, మరికొందరు పోలీసు వారికెందుకు ఈ Ph.D ఆయన ఏమి చేసుకుంటాడు? Ph.D చేయడం వృథా అని పరోక్షంగా నన్ను ఎద్దేవా చేసినట్లు నాకు తెలిసింది. అలా కొంతమంది నిరుత్సాహ పరచినా నాలో పరిశోధన చేయాలన్న తృష్ణ చావలేదు. స్వీయ అనుభవములో ఎదురైన కొన్ని సంఘటనలే నన్ను పరిశోధన చేయడానికి ప్రేరేపించాయి. అవి క్లుప్తంగా :

1. ఒక దొమ్మీకేసులో నేను ప్రత్యక్షసాక్షిగా ఉండి నలుగురు వ్యక్తుల ప్రాణాలను రక్షించగల్గినా సాక్షులు చెప్పిన కూట సాక్ష్యం వల్ల ముద్దాయిలు (నాకళ్ల ఎదుట నేరము చేసిన వారు) నిర్దోషులుగా విడుదల కావడం నాకెంతో బాధకలిగించింది. అలా నిర్దోషులుగా విడుదలైన వారు తరువాత చాలా నేరాలు చేశారు. వారి అకృత్యాలకు అడ్డేలేకుండా పోయింది.

2. మరొక కేసులో పదకొండేండ్ల మైనరు బాలికను, పదహారేండ్ల యువకుడొకడు మానభంగం చేశాడు. ముద్దాయిని తగు సాక్ష్యాదారాలతో న్యాయ స్థానములో ప్రవేశ పెట్టగా ఓ మహిళాన్యాయమూర్తి ఆ కేసులో సరైన సాక్ష్యం లేదని కేసు కొట్టివేశారు (అడవిలో మానభంగాన్ని చూసేందుకు సాక్షులుంటారా?) ఈ విషయములో నేను మానసిక వేదనకు లోనయ్యాను.

3. ఇంకొక కేసులో ఒక మహిళ తన ఇంటిలో నిద్రిస్తుండగా నేరస్థుడు ఇంటిలో ప్రవేశించి బలవంతంగా ఆమె చెవుల బంగారు దుద్దులను లాగుతూ పట్టుబడగా, అతన్ని సరైన సాక్ష్యాధారాలతో కోర్టులో ప్రవేశ పెట్టగా ఆ న్యాయ మూర్తి దర్యాప్తులో స్వల్ప సాంకేతిక లొసుగులున్నాయని, Benefit of doubt క్రింద ముద్దాయిని విడుదలచేశారు. నేరస్థుని, నేరస్థలములోనే (Caught redhanded) గా పట్టుకున్నా సాక్ష్యం పకడ్బందీగా ఉన్నా నిసలైన నేరస్థుడు శిక్షించబడకుండా వదలివేయబడటం నన్ను తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేసింది.

ఇలా మరికొన్ని ఘటనల్లో కూడా బాధితులకు అన్యాయం జరగటం దర్యాప్తు అధికారిగా నన్నుఎంతో ఆవేదనకు గురిచేశాయి. అప్పుడన్పించింది నాకు, ఈ న్యాయవ్యవస్థకు బాధితులగురించిన ఎలాంటి బాధలేదా ? లేక పురాతన కాలమునుండి ఇట్లే ఉందా? అన్న ధర్మ సంకటంలో నేను పడిపోయాను. మన పూర్వులలో కొందరు చక్రవర్తుల. రాజుల సామంతుల పాలనలో ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉండేవారని, ప్రజలు నిర్భీతిగా జీవనం గడిపేవారనీ, నాడు శిక్షాస్మృతి కఠినంగా ఉండేదని నాటి గ్రంథాల వల్ల తెలుస్తూ ఉంది. అందుకే ప్రాచీన ధర్మ శాస్త్రాలు, సాహిత్య గ్రంధాలు వగైరా పరిశీలించాలని ధృఢ నిర్ణయం తీసుకొని, ఈ విషయంలో తగు పరిశోధన చేసి నేటి సమాజానికీ న్యాయ వ్యవస్థకూ ఉడతా భక్తిగా నా కృషి ఫలితాన్ని ఈ పరిశోధక సిద్ధాంత వ్యాసం ద్వారా సమర్పించాలనుకున్నాను.

విశ్వవిద్యాలయాల్లో Ph.D. చేయుటకు Academic Side పరిశోధకులకే ప్రవేశముండేది. నేను Non Academic Employee గా, పరిశోధనకు అనుమతి ఎలా సంపాదించాలని ఆలోచిస్తూ ధైర్యంగా అప్పటి శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం కులపతిగారైన ప్రొఫెసర్ వెంకటరెడ్డిగారికి నా ఆలోచనను విజ్ఞాపన ద్వారా తెలుపుకున్నాను. వారు నా విజ్ఞప్తిని సహృదయంతో మన్నించి నాకు పరిశోధనకు అనుమతించారు. ప్రవేశం కల్పించిన తర్వాత కూడా నా ప్రవేశార్హత వివాదాస్పదంగా మారిన తరుణములో అప్పటి విశ్వవిద్యాలయ Dean's Committee, Chairman గా ఉన్న ప్రొఫెసర్ తుమ్మపూడికోటేశ్వరరావు, తెలుగుశాఖ, గారు ప్రవేశాన్ని గట్టిగా సమర్థించి నాకు విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థిగా (Part time) సిఫార్సు చేసి నాకు విశ్వవిద్యాలయంతో ప్రవేశము కల్గించారు. అలాగేవారు నా పరిశోధనకు పర్యవేక్షకులుగా వుండేందుకు సమ్మతి తెలిపి దరఖాస్తును తెలుగు శాఖాధ్యక్షుల ద్వారా ముందుకు పంపించేందుకు కృషి సల్పారు.

నా పరిశోధనకు యనలేని సహాయం చేసిన అప్పటి కులపతి శ్రీకె. వెంకటరెడ్డి గారికి,

నా పరిశోధనకు పర్యవేక్షకులుగా సమ్మతించి నా పరిశోధనలో తగు సలహాలిచ్చి పరిశోధన పూర్తి అయినంతవరకు నాకు అండగా నిల్చిన ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు గారికి హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి.

నా పరిశోధన కృషిలో ఎనలేని సహకారమందించిన డా|| ఎస్. జవాద్ హుస్సేన్, రీడర్, శ్రీవేంకటేశ్వరా ఆర్ట్స్ కళాశాల, తిరుపతి, గార్లకు;

నా పరిశోధనకు మొదటి నుంచి తగు సూచనలిస్తూ నాకు ఎప్పటికప్పుడు ధైర్యం చెప్తూ సహాయంచేసిన డా|| ఎమ్. బుద్దన్న, ప్రొఫెసర్, శ్రీకృష్ణదేవరాయల విశ్వ విద్యాలయం (పి.జి.సెంటర్, కర్నూలు) గార్లకు;

నా పరిశోధనకు తగు గ్రంథాలను పుస్తక భాండాగారమునుండి అడిగిన వెంటనే నాకు అందించిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం లైబ్రరీ సిబ్బందైన శ్రీ చంద్రన్ గారికి, శ్రీ షణ్ముగంగారికి, అదేవిధంగా అమూల్యమైన ప్రాచీన పుస్తకములు నాకందించిన ప్రాచ్య పరిశోధనా విద్యాలయం, తిరుపతి డైరెక్టర్‌గారు శ్రీ శ్రీమన్నారాయణ మూర్తి మరియు వారి సహాయకులు శ్రీ కె. ప్రభాకరరావు గారికి;

ఈ గ్రంథం నిజప్రతిని రూపొందించడంలో కీర్తి ఆఫ్‌సెట్‌వారికి నాకు మధ్య వారధిగా ఉండి సాపు ప్రతి తయారు చేయడంలో ఎంతగానో సహకరించిన నా శ్రీమతి బి. వసుంధర గారికి

ఈ పుస్తకాన్ని అందంగా మలచిన కీర్తి ఆఫ్‌సెట్, తిరుపతి వారికి నా "హార్థిక కృతజ్ఞతాంజలి".

ఈ గ్రంథాన్ని మొదట Ph.D పట్టాకోసం "ఆంధ్ర సాహిత్యంలో శిక్షాస్మృతి" అనే పేరుమీద శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి సమర్పించడం జరిగింది. అయితే విజ్ఞులు పలువురు చదివి ఇందులో ధర్మశాస్త్రాలు వాటికి అనుబంధంగా వ్రాయబడిన పురాణాలు, ప్రబంధాలు, కావ్యాలు ఇతరత్రా గ్రంథాలలోని ధర్మ సూక్ష్మాలు పొందుపరచి నందున గ్రంథంపేరు "ధర్మశాస్త్రాలలో శిక్షాస్మృతి"గా మార్చవలసినదిగా సూచించినందున పైపేరే దీనికి పెట్టడం జరిగింది.

ఇట్లు
డా|| బి.విఠల్
రచయిత

సృష్టిలో ఆవిర్భవించిన ప్రతిప్రాణీ

స్వేచ్ఛాజీవి

ప్రకృతిలో కన్ను తెరచిన ప్రతి అణువు

సాంఘిక జీవి

ఒకనాడు ఆటవిక న్యాయం
ఈ ధోరణే కొనసాగింది ఎంతో కాలం
వికసించింది ఆటవికుని అంతరంగం
అప్పటినుంచే పల్లవించింది
ఆధునిక ప్రపంచం..


# నేరం నాగరికత ప్రసాదించిన


# విషఫలం

# అంకితం



*నన్నొక విద్యావంతుణ్ని చేయాలని అహోరాత్రులు ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురియై, నాకు విద్యా బుద్ధులు చెప్పించిన నా తల్లి వెంకమ్మ గార్కి నా ఈ మానస పుత్రికను అంకితంగా ఇస్తున్నాను.*





ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయము చేసిన

శ్రీతిరుమల తిరుపతి దేవస్థానముల వారికి కృతజ్ఞతలు.

డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి
Lecturer in English (Retd.)

"MAHATI"
Gandhi Nagar,
KADAPA - 516 004. A.P.

# అభినందన

ఆదర్శవంతమైన రాజ్యపాలనకు రామరాజ్యాన్ని పేర్కొంటాం, రామరాజ్యంలో సామాజిక నీతి నియమాలను ఉల్లంఘించిన వారికి కఠిన శిక్ష ఉండేది. రాజ శాసనాలకు ఉన్నంత ప్రాముఖ్యం సాంఘిక పద్ధతులకు కూడా ఉండేది. వాటిని ఉల్లంఘించినవారు దండనార్హులయ్యేవారు.

ఆనాడు ప్రజలు నిందలకు గురికాగలమేమో అన్న భయంతో సాంటుకాచారాలను పాటించేవారు. లోకాపవాద భయం వల్ల మహారాజులు కూడా అన్యాయం చేయడానికి వెనుకంజ వేసేవారు.

"అప్యహం జీవితం జహ్యాం
యుష్మాన్ వాపురుషర్షభాః
అపవాద భయాద్భీతః
కింపునర్జన్మ కాత్మజామ్"

అని రామాయణం ఉత్తర కాండలో లోకాపవాద భయం వల్లనే శ్రీ రాముడు సీతను త్యజించినట్లు తెలుస్తున్నది. అది రామాయణ కాలంనాటి దండనీతి రాజనీతి.

రాజు అధర్మ వర్తనుడైన ప్రజలు కూడా అధర్మ వర్తనులవుతారు. అధర్మ వర్తనులున్న దేశం అన్ని విధాల నాశనం కాగలదని శుక్రనీతి పేర్కొన్నది.

సత్పరిపాలనమునకు చట్టములు ప్రమాణములు. ఆ చట్టముల నిర్మాణమే శిక్షాస్మృతి.

రామాయణ, మహాభారతముల కాలంనుండి, శిక్షాస్మృతి పలురూపాలు దాల్చింది.

సమాజానికి సాహిత్యానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఈ అనుబంధాన్ని మన పురాణేతిహాసాలు, కావ్యాలు ఎత్తిచూపుతున్నాయి.

ప్రాచీన, ఆధునిక తెలుగు కావ్యాలలలోని సమగ్రంగా వివరించే పరిశోధనకు శ్రీకారం చుట్టినారు. డా॥ బి. విఠల్‌గారు.

తీరిక అంతగా ఉండని పోలీస్‌శాఖలో ఉన్నతోద్యోగం నిర్వహిస్తూ ప్రాచీనమైన మనుస్మృతి, శుక్రనీతి మొదలగు గ్రంథాలను, ఆధునిక తెలుగు కావ్యాలను క్షుణ్ణంగా మథించి ఆంధ్రసాహిత్యంలో శిక్షాస్మృతి (ధర్మశాస్త్రాలలో శిక్షాస్మృతి) అను సిద్ధాంత గ్రంథమును రచించిన డా॥ బి. విఠల్ గారిని మనసారా అభినందిస్తూన్నాను. తెలుగు పాఠకులు అపూర్వమైన ఈ గ్రంథాన్ని చదవటం అవసరం. ప్రతి కళాశాలలోనూ, గ్రంథాలయంలోను తప్పక ఉండవలసిన ఉపయుక్త గ్రంథం ఇది.

కడప

జానమద్ది హనుమచ్ఛాస్త్రి

21-8-99

# విషయసూచిక


| | | పుటలు |
|---|---|---|
| 1. | భూమిక | 1 - 2 |
| 2. | శిక్షా స్మృతి నాడు నేడు | 3-42 |
| 3. | స్మృతులు - శిక్షల తీరుతెన్నులు | 43 |
| | ఎ. యాజ్ఞవల్క్యస్మృతి | 59 |
| | బి. బృహస్పతిస్మృతి | 69 |
| | సి. అర్థశాస్త్రము | 80 |
| 4. | పురాణేతిహాసాలో శిక్షాస్మృతి | 87 |
| 5. | కావ్యాలలో శిక్షాస్మృతి | 108 |
| | ఎ. ప్రబంధాలు | 110 |
| | బి. చారిత్రక కావ్యాలు - శిక్షాస్మృతి | 138 |
| 6. | వాగ్గేయకార సాహిత్యం - శిక్షాస్మృతి | 149 |
| 7. | ఆధునికాంధ్ర కవిత్వం - శిక్షాస్మృతి | 152 |
| 8. | ఉపసంహారం | 162 |
| 9. | ఉపయుక్త గ్రంథమాల | 166 |

# భూమిక

ప్రస్తుత పరిశోధనాంశం " ధర్మశాస్త్రాలలో శిక్షాస్మృతి" వేదాలు, వేదాల వెలుగులో రచింపబడిన ధర్మ శాస్త్రాలు, ధర్మశాస్త్రాల ప్రభావంతో ప్రకాశించిన ప్రసిద్ధ గ్రంధాలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ నేరాలకు దండనీతి సారాన్ని సూచించిన శిక్షా విధానాల్ని వ్యక్తం చేస్తున్నాయి. ఇక్కడ దండనీతి ఆవిర్భావాన్ని, ఆవశ్యకతను గూర్చి పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శిక్ష-స్మృతి ఈ రెండూ అతిపురాతనమైనవి. అర్వాచీనమైనవి. ఎందుకంటే పురాణ కాలంలో నేరాలకు తగిన శిక్షలున్నాయి. ఆధునిక కాలంలో న్యాయవ్యవస్థ ఏర్పడిన తర్వాత శిక్షాస్మృతి అమలు లోనికి వచ్చింది.

పురాణ కాలంలోని శిక్షలన్నీ దండనీతి ఆధారంగా నడిచాయి. కొన్ని సందర్భాలలో పురాణాల్లో శాపాల ప్రస్తావన వుంది. శాపాలు కూడ శిక్షలే, పురాణాలన్ని ధర్మశాస్త్రాల వెలుగులో ప్రకాశించినవే. అందువల్ల ప్రాచీన ధర్మశాస్త్రాలైన మనుస్మృతి, శుక్రనీతి, గౌతమ ధర్మ సూత్రాలు, మొ|| గ్రంధాల నేపథ్యంలో పురాణాల్లోని దండనీతి విధానం రూపొందింది.

దండనీతి చరిత్రకు అందని కాలంలో ఒకరీతి. మానవుడు నాగరికుడైన తర్వాత రూపొందిన దండనీతి సర్వమానవాళిని హెచ్చరించి జాగృతం చేసే ఒకనీతి.

పురాణ కాలంలో దండనీతి ఉండేదని ప్రాచీన సాహిత్యం ద్వారా, నేటికి సంఘంలో మిగిలిపోయిన సనాతన ఆచార వ్యవహారాలవల్ల తెలుస్తున్నది. దండోత్పత్తి క్రమం కవిత్రయభారతం లోప్రస్తావింపబడింది. అంగదేశాధీశుడైన వసుహోముడనే రాజు హిమశైలంతో మాంజిష్ఠమనే శైలానికి సతీ సమేతుడై వెళ్లి అక్కడ ముని సమూహం చేత పూజింపబడి, నివసించాడు. ఆ రాజు దగ్గరకు మాంధాతృడనే రాజు వచ్చి వినయంగా నమస్కరించి దండోత్పత్తిని గూర్చి తెలుసుకునేందుకు వచ్చినట్లు ప్రార్థించాడు. దానికి వసుహోముడు స్పందించి, దండనీతి ఆవిర్భావాన్ని గూర్చి మాంధాతృనికి సవివరంగా తెలియ జేశాడు.[1]

1. మహాభారతం - తిక్కన - శాంతి పర్వం - 3 - 115

[2].బ్రహ్మ యాగం చేయడానికి తలపెట్టి అనేక ఇబ్బందుల నెదుర్కొని దండం లేనందువల్ల నిస్సహాయుడై విష్ణువు నాశ్రయించాడు. విష్ణువు తన నిస్సహాయతను వ్యక్తం చేసి, బ్రహ్మతోపాటు మహేశ్వరుని ఆశ్రయించి పరిస్థితిని వివరించాడు. దండం అభావం చేత జగత్తు కల్లోల మవుతున్నదని కలవర పడినాడు. ఈశ్వరుడు అంతట పదహారు విద్యల్ని, దండాన్ని, దండనీతి శాస్త్రాన్ని విష్ణువు ద్వారా, అంగీరసునికి ఇచ్చాడు. అంగీరసుడు ఇంద్ర, మరీచులకు, మరీచి భృగువుకు, భృగువు అనేక మునులకు ఇచ్చాడు.

"దండంబు జాగరణంబున లోకంబు మర్యాదా మహితంబై
వర్తిల్లె గపర్ది, శంకరుండు, రుద్రుండు, భవుండు, స్థాణుండు
మాపతియను, పేళ్లం బరగు నద్దండ దేవుని సకల ధర్మంబున
నయించు భూపాలుండైహికా ముష్మిక సిద్ధుల బొందు".

(భారతం - శాంతి - తృ - 120)

ఈ విధంగా దండనీతి దివ్యుల నుండి నవ్యులైన మానవులకు అందింది. దండనీతికి నష్టంకలిగితే వేదాలు నశిస్తాయి. భూతలమంతా సంస్కార రహితమైన హీనస్థితిని పొంది అరాచకం రాజ్యమేలుతుంది, ప్రజలకు హాని కలుగుతుంది. అందుకే ప్రాచీన కాలంలో దండనీతిని రాజు అమలు జరిపాడు. ఆధునిక కాలంలో శిక్షాస్మృతి రూపుదిద్దుకొని నేరాలకు తగిన శిక్షల్ని విధిస్తూ ఉంది.

క్రమ క్రమంగా రాజరిక వ్యవస్థ చారిత్రక దశలో కూడా ఈ ప్రకారంగానే నడిచినా పోను, పోను, నియంతృత్వ వ్యవస్థ కూడ చోటు చేసుకుంది. ఇక్కడరాజు, సార్వభౌమ - చక్రవర్తి దశలనుండి భ్రష్టుడైనాడు. కేవలం భోగాసక్తితో జీవించడమే పనిగా సాగింది. అందువల్ల భోగలాలసత్వం ప్రబలింది. కాని ఈ వ్యవస్థకు మనప్రాచీన వ్యవస్థలో పెద్దగా బలంలేదు.

ఈ పై నేపథ్యంలో శిక్ష - స్మృతి, ధర్మం, న్యాయం, నీతి, వంటి నైతికాంశాల్ని పరిశీలిస్తే ప్రాచీన ధర్మశాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు నేరాలకు తగిన శిక్షల్ని సూచించాయి. ఆధునిక కాలంలో వాటిని పునః పరిశీలించవలసిన అవసరం ఏర్పడింది.

---

2. కవిత్రయ భారతం - రాజనీతి - పు - 92

# మొదటి అధ్యాయము
# శిక్షాస్మృతి - నాడు - నేడు

శిక్ష - స్మృతి అనే ఈరెండు అంశాల్ని నిర్వచించి వివరించే ముందు ధర్మాన్ని గూర్చి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధర్మహాని కలిగించటం నేరమని వేదాలు, పురాణాలు, శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

"ఏకఏవ సుహృద్ధర్మో నిధనేప్యను మాతిమః
శరీరేణసమం నాశం సర్వమన్యద్ధి గచ్ఛ."

(మను - 8 - 17)

మరణించిన తర్వాత కూడ వెంటనుండునది మిత్ర ధర్మమొక్కటె, శరీరం నశించి నప్పుడే అన్నీ నశిస్తాయి. అని మనువు[3] ధర్మప్రాశస్త్యాన్ని నొక్కి వక్కాణించాడు. ధర్మచ్యుతి ప్రజలలో కలిగినపుడు సమాజంలో అస్తవ్యస్థ స్థితి ఏర్పడుతుంది. అరాజకం ప్రబలుతుంది. విచ్ఛిన్నకర శక్తులు ప్రళయతాండవం చేస్తాయి. పురుషార్థాలు నాలుగని, శాస్త్రాలు నిర్వచించాయి. అవి ధర్మార్థ కామమోక్షాలు. అర్థం, కామం, మోక్షం ధర్మాన్ని ఆశ్రయించే వుంటాయి. అర్థ, కామములు మన అనుభవంలోనివే. ఇవి రెండు, మానవుడు అవలంభించే ధర్మాన్ని ఆశ్రయించి వుంటాయి. అధర్మాన్ని ఆశ్రయించేవారు కూడ అర్థకామాల్నిపొందినా, అవి తాత్కాలికాలే అని నిత్యజీవితంలో మనం పరిశీలిస్తే అర్థమౌతుంది. ఆధునిక కాలంలో ధర్మోద్ధరణకు న్యాయస్థానాలు నెలకొల్పబడ్డాయి. ప్రాచీన కాలంలో న్యాయస్థానాలు న్యాయశాస్త్ర పరిభాష అంతగా వున్నట్లు కనిపించదు. ప్రాచీనులు ధర్మోద్ధరణకు పురాణాల్ని, వేదాల్ని, స్మృతిల్ని ఆశ్రయించారు.

ధర్మనిష్ఠ ప్రజలలో నెలకొంటే నేర ప్రవృత్తి తగ్గిపోతుందని వారు విశ్వసించారు. అందుకే ప్రాచీనులు ధర్మోద్ధరణకు కంకణం కట్టుకున్నారు. సర్వశ్రేయాలకు ధర్మం నిలయమని వారి విశ్వాసం.

---

3. మనుస్మృతి

"ధర్మాదర్థః ప్రభవతే ధర్మాత్ప్రభవతే సుఖం
ధర్మేణలభతే సర్వం ధర్మసారమిదం జగత్"

(శ్రీమద్రామాయణం)[4]

ధర్మహాని నేరానికి మూలము కాబట్టి నేరం స్వరూపస్వభావాల్ని నిశితంగా పరిశీలించడం సమంజసంగా ఉంటుంది. ప్రతీ నేరం ఒక వ్యవస్థీకృత సామాజిక దారుణం. నేరస్థులను సృష్టించే స్థాయి నుండి నేరాల్ని రూపుమాపుకొనే దశకు సమాజం ఎదగాల్సి వుంది.

ధర్మమునుంచి సంపద, సుఖం, ప్రభవిస్తాయని రామాయణములో పేర్కొనబడింది. ధర్మంచేత సర్వము లభిస్తుందని రామాయణములో ప్రవచింపబడింది. మహాభారతములో ధర్మము యొక్క ప్రాముఖ్యము ఎత్తి చూపబడింది. ప్రజల్ని రక్షించేది ధర్మమని, మనుష్యుల సక్రమ మనుగడకు ధర్మము పరివ్యాప్త మైందని మహాభారతం తెలియ జేస్తుంది.

"ధారణాద్ధర్మమిత్యాహుః ధర్మోధారయతి ప్రజాః

ప్రభనార్థామ భూతానాం ధర్మప్రవచనం కృతం"[5]

(మహాభారతం)

నారదస్మృతిలో "నష్టేధర్మ మనుష్యాణాం వ్యవహారః ప్రవర్తతే[6], అని చెప్పబడింది. ధర్మాన్ని ప్రజలు స్వచ్ఛందంగా నిర్వర్తించి నంతవరకు న్యాయ స్థానాల అవసరము ఉండదని నారదస్మృతి తెలియ జేస్తుంది. ఈనాడు ధర్మశాస్త్రము సమాజాన్నంతా పరివేష్టించిఉంది. జనన కాలం మొదలు మరణించేవరకు మానవుని చర్యలను ధర్మశాస్త్రము శాసిస్తుంది.

హిందూ ధర్మవ్యవస్థ, అతి ప్రాచీనమైంది. హిందూ నాగరికత యొక్క ప్రాథమిక దశలో, న్యాయానికి మతానికి అవినాభావ సంబంధం ఉండింది. 'ధర్మము' అనే పదము సంస్కృతములోని 'ధృ' ధాతువు నుండి వచ్చినది. 'ధృ' అనగా ధరించడం - ధరించేది మానవ ఐహికాముష్మిక జీవితాన్ని

---

4. ఆం. వి. సర్వస్వము - సంపుటి 11 - పుట 11
5. ఆం. వి. సర్వస్వము - సంపుటి 11 - పుట 11
6. ఆం. వి. సర్వస్వము - సంపుటి 11 - పుట 11

సమన్వయించేది. నేటి దృష్ట్యా మానవులందరిని సమానంగా ధరించేది సమాజాన్ని నిలబెట్టి పరిపోషించేదే 'ధర్మం'. ఈ ధర్మము వేదచోదితమని ప్రాచీనులు నిర్ధరించారు. వేదాలు హిందూ ధర్మానికి పరమ పవిత్రమైన పునాదులు. అందువలననే "వేదోఖిలో ధర్మమూలమ్" అని మను స్మృతిలో పేర్కొనబడింది. క్రీ||పూ|| 4000 సం||రాలకు క్రితమే వేద సూక్తాలు ప్రచారంలో ఉన్నట్లు పి.వి. కాణే[7]. అనే పండితుడు పేర్కొన్నాడు.

మహర్షులకు పరబ్రహ్మంవలన శ్రవణ గోచరమైనందున ఈ సనాతనములైన వేదాలకు "శృతి" అని పేరు కలిగింది. 'శృ' అనగా వినుట అని అర్థము. 'స్మృతి' అనగా జ్ఞాపకమందు ఉంచుకొనునది అని అర్థము. పరాత్పరుని నుండి శ్రవణ గోచరములైన అపౌరుషేయ వాక్కులను వినినది విననట్లుగా మహర్షులు సేకరించగా అవి వేదాలైనవి. మహర్షులు దివ్యవాక్కుల్ని జ్ఞప్తియందుంచుకుని, స్మరించగా అవి స్మృతులయినవి. సాధారణంగా స్మృతులు శ్లోకరూపములై, ఆచార, వ్యవహార, ప్రాయశ్చిత్త కాండలని మూడు భాగాలు కలిగి ఉంటాయి. మత సంబంధమైన అనుష్ఠాన యోగ్య విషయాలు ఆచార కాండలోను, పాప ప్రక్షాళన విషయాలు ప్రాయశ్చిత్త కాండమందును, లౌకిక న్యాయానికి సంబంధించిన అంశాలు వ్యవహారకాండయందు పేర్కొనబడ్డాయి.

"మను స్మృతి" స్మృతులలోకెల్ల అతి పురాతనమైనది. పరమ ప్రామాణ్యమైన ఉద్గ్రంథం. నేడు లభిస్తున్న మనుస్మృతి భృగుమహర్షిచే పన్నెండు ప్రకరణాలుగా విభజింపబడి 2694 శ్లోకాలతో విరాజిల్లుతోంది. న్యాయ శాస్త్ర విషయాల్ని ప్రవచించిన ఇతర ప్రసిద్ధ గ్రంథాలలో యాజ్ఞవల్క్యస్మృతి, నారద స్మృతి, పరాశర స్మృతి, బృహస్పతి స్మృతి, కాత్యాయన స్మృతి చెప్పుకోదగినవి. న్యాయనిబంధనలు వేద కాలము తర్వాత ప్రారంభమైన సూత్రకాలములో పెంపొందింపబడినవి. సూత్రము అనగా దారము అని అర్థము. ఈ సూత్రాల సాయంతో సామాజికుడు సన్మార్గగామి కాగలడని ప్రాచీనులు అభిప్రాయపడినారు. ఈ సూత్రాలు శ్రౌత, గృహ్య, ధర్మాలని మూడు విధాలు, న్యాయసంబంధమైన విషయాలు ధర్మసూత్రాలలో వివరింపబడ్డాయి. న్యాయశాస్త్ర ప్రాదుర్భావ దశలలో తర్వాతిదశ 'స్మృతి' కాలముగా పరిగణింపబడింది. నేరాన్ని గూర్చి పలు నిర్వచనాలు, వ్యాఖ్యానాలు ఉన్నాయి. అవి-

---

7. ఆం. వి. సర్వస్వము - సంపుటి 11 - పుట 2

నేరం ఒక సామాజిక రుగ్మత (Crime is an index of Social pathology) అని కొందరు సామాజిక శాస్త్రజ్ఞుల అభిప్రాయం.[I]

నేరంసాంఘికం, వ్యసనం వ్యక్తిగతం (Crime[II] is a Social obscene, vice is personal obscene).

న్యాయపరంగా సమర్థించలేని ఏవిధమైన చర్యయైనా, లేదా చట్టాన్ని ఉల్లఘించి చేసిన ఏ పని అయినా నేరం అని సాంప్రదాయిక నిర్వచనం (The[III] conventional definition of crime says that act or omission in violation of criminal law committed with out defence or justification)

ఒక్క మాటలో చెప్పాలంటే చట్టాన్ని ఉల్లంఘించి చేసే కార్యము గాని, అకార్యము గాని నేరంగా చెప్పవచ్చు. (an act[IV] of commission in violation of criminal law).

అత్యధిక సంఖ్యాకులైన ప్రజానీకం తమ ప్రాథమిక అవసరాలకు భంగము కలిగినప్పుడు ప్రతి స్పందించి చట్టాన్ని ఉల్లంఘించిన నేరస్థుల్ని నిరోధించడం నేరమని మరో వ్యాఖ్యానం.[V]

ప్రబలంగా ఉండే విశ్వాసాలను, నిజాయితీని దెబ్బతీయడంనేరం[VI]

నేరం పరిస్థితుల ప్రాబల్యం వల్ల జరుగవచ్చు. అయినా అది నేరమే. దానికి తగిన శిక్ష విధింపబడుతుంది.[VII]

నేరానికి చట్టపరమైన శిక్షవుంది. సాంఘిక విలువలు మారేటప్పుడు నేరనిర్వచనం మారుతుంది. ఒక సంస్కృతిలో యుగస్వభావాన్ని అనుసరించి ఒక చర్య నేరంకావచ్చు నేరం కాకనూ పోవచ్చు.[VIII]

నీతి బాహ్యమైన చర్య నేరం. నేరం నాగరికత ప్రసాదించిన విషఫలం. నేరం ఏ సంఘంలోనైనా కనిపించే ఒక తప్పిదం.[IX]

ప్రజల శ్రేయస్సుకు హాని కలిగించు ఏ చర్యయైనా నేరం కావున చట్టం నేరాన్ని నిరోధించే ఉత్కృష్ట సాధనం. చట్టాన్ని ధిక్కరించడం,

---

Note : See Footnote for Numbers I to IX in saparate pages 7 & 8

శాంతి భద్రతలకు భంగం కలిగించడం దేశ ప్రయోజనాలకు హాని కలిగించడం నేరం. దీనికి చట్టంలో తగిన శిక్షలున్నాయి. ఇక్కడ నష్టపరిహారం ముఖ్యం కాదు. నేరస్థుని దండించడమే ప్రధానం.[X]

చట్టం నిరోధించిన ఏ కార్యం చేసినా దానికి చట్ట బద్ధమైన శిక్ష తప్పనిసరి. అది జరిమానా కావచ్చు, కారాగారావాసం కావచ్చు లేదా మరణ దండనం కావచ్చు.[XI]

నేరం ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకమైన చర్య, చట్టాన్ని అలక్ష్యం చేయడం నేరం. అది శిక్షార్హమే.[XII]

---

1. Criminology and penology - M. Ponnian - Deputy Commissioner of Police - Pioneer books Delhi 1992 - P. 12.

2. The Law lexicon P. 261.

3. Paul W. Tappan - Crime, Justice and Correction (Newyork) M.C. Grawhill), 1960, P.10.

4. Criminology and penology - M Ponnian, P. 11.

5. Another School of thought defines crime is "An act which a group of people (Social majority) regards sufficiently meanning to its pundamental interests to justify formal reaction to restrain the violators - M. ponnian - p.11

6. Crime is Violation of the prevalent sentiments of pity and probity - Raffele - Garafalo-M. Ponnion, P. 11.

7. Crime is a set of circumstances for which law permits imposition of a criminal penalty. Thus crime is not a natural phenominon, but a legal one what ever the law makes definition as crime is crime. Crime is not intrinsic that is one cannot identify characterstic other than the law makers fiat from which it is possible to distinguish criminal from

---

Note : See foot note in page 8 fer numbers X to XII

noncriminal circumstences - Encyclopaedia of crime and justice - Sanford H., Kadish - Vol. 1-P. 301.

8. Crime is a legal lable, determined by the value system of a society at a particular point of time and therefore crime is a relative term making the same behaviour criminal in one culture and non-criminal normal and even respectable, in another and further more making the same behaviour criminal and non-criminal in one society at deffrent periods - Amarkumar Singh - the criminal Guilty or Victim? Perspectives in criminology - Ed. S. Venugopal Rao.

9. Crime is Moral wrong. "Crime is a by product of civilization". Emile Durk him says that "Crime is a natural phenominon of society and is an integral part of all societies - criminology and penology - M. Ponnion - p. 13.

10. A Crime is an act of omission which is prohibited by law as injurious to the public and punished by the state. Disobedience to a command of prohibition made with referfence to a matter affecting public peace, order, or good government to which a sanction is attached by way of punishment are pecuniary penalty in the interest of the state by way of punishment or as a whole and not by or compensation for the injury which the act or omission make have caused to an individual - The Law lexicon - P 261.

11. The doing of an act declared by statue or ordinance of any act to be punished in a defnite way, to wit by fine, imprisonment or death. Criminology and Penology M. Ponnion.

12. Crime is an act (some times a failure to act) that is deemed by statue or by the Common law to be a public wrong and is therefore punishible by the state in criminal proceedings. Criminology and Penology. M. Ponnion.

ప్రభుత్వ వ్యతిరేక చర్యనేరం. దీనికి ఆర్థిక దండనగాని, కారాగార వాసం గాని విధించవచ్చు.[13]

ప్రాథమిక హక్కుల్ని పౌరుల విధుల్ని ఉల్లంఘించడం నేరం.[14]

"సామాజిక పీడనం నుండి నేరం ఉద్భవిస్తుంది" అని వి.ఐ. లెనిన్ అభిప్రాయం.

నేరానికి సంబంధించి పలు నిర్వచనాలు, వాఖ్యానాలున్నా, అతి ముఖ్యమైన వాటిని ఇక్కడ పేర్కొనటం జరిగింది. నేరం ఒక సామాజిక రుగ్మత అని, నేరం చట్టవ్యతిరేకమైన చర్య, ప్రబలంగా ఉండే విశ్వాసాలను నిజాయితీని దెబ్బతీయడం నేరమని పై నిర్వచనాలవల్ల స్పష్టమౌతుంది. నేరం పరిస్థితుల ప్రాబల్యం వల్ల జరిగినా అది నేరంగానే పరిగణింపబడుతూంది. ప్రజల శ్రేయస్సుకు హాని కల్గించే ఏ కార్యమైనా అది నేరమని ఉల్లేఖింపబడింది. సామాజిక పీడనం నుంచి నేరం ఉద్భవిస్తుందని తెలుపబడింది.

---

13. Crime is an offence against the crown punishable by fine or imprisonment - The law lexicon - P. 261.

14. Crime or public wrong is a breach and voilation of the public rights and duties do to the whole community in its society aggregate capacity. The Law lexcon - P. 261.

# హిందూ - దండ ప్రక్రియా పరిణామము

'శిక్ష' అనే మాటకు దండన అని అర్థము. నేరము చేసిన వాడు శిక్షింపబడాలనేది నాటి నుండి నేటి వరకు అందరి భావన. వేదాలలో నేరాన్ని గూర్చి గాని, వాటికి సంబంధించిన దండనలు, న్యాయ స్థానాలను గూర్చి గాని ప్రస్ఫుటమైన సూచనలు ఎక్కడాలేవు. దీనిని బట్టి వేద కాలంలో నేరాలకు గురైన వారే అపరాధి పై తమకు చేతనైన ప్రతీకారాన్ని తీసుకొనుసుండిరని ఊహింపవచ్చు. గ్రామాలలో 'గ్రామణి'[8] అనే పదవి వుండేదని, గ్రామణి వివాదాల్ని పరిష్కరిస్తూ అపరాధులను శిక్షించే వాడని తెలియుచున్నది. 'వైరయాతన'[9] అనే పేర వైరత్యాగము చేసేందుకు పరిహారాన్ని ద్రవ్యరూపంలో హంతకునినుండి హతుని బంధువులు వసూలు చేయు పద్ధతి వేదకాలములో ఉండేది. ఈ సూచనల వల్ల వేదకాలములో నిజమైన దండ న్యాయము ఉద్భవిల్లలేదని తలంపవచ్చు.

ధర్మసూత్ర కాలము : ధర్మసూత్రాలలో కూడ న్యాయ పాలనను గూర్చి విపులమైన చర్చ లేకున్నా దండన్యాయము యొక్క శైశవావస్థను పరికింపవచ్చును. సూత్రకారులలో మొదటివాడు గౌతముడు, వ్యవహారమును 'ధేయనిబంధన', 'దండనిబంధన' అని వర్గీకరించాడు. ధేయ నిబంధన ధనమూలమైంది. మానవుల ప్రలోభం వల్ల ఈ వ్యవస్థ అవసరమైంది. దండనిబంధన హింసామూలమైంది. మానవుల కామక్రోధాదులచే అవశ్యమైంది. ఈ వర్గీకరణలలో నేడు సివిల్, క్రిమినల్ న్యాయపాలనల మధ్య గల భేదమే సూక్ష్మంగా గోచరిస్తుంది. రాజు న్యాయ పాలన చేయాలని, దోషులను శిక్షించి ప్రజలను రక్షించాలని గౌతముడు పేర్కొన్నాడు.[10] దోషాన్ని నిర్ణయించేందుకు సాక్షులను విచారించాలని కూటసాక్షులను రాజు దండించాలని గౌతముని ఆదేశం.

---

8 అం. వి. సర్వస్వము - పుట 21 - సం - 11

9 అం. వి. సర్వస్వము - పుట 21 - సం - 11

10 అం. వి. సర్వస్వము - పుట 21 - సం - 11

అపస్తంబుడు "దోషి ప్రాయశ్చిత్తంతో పునీతుడు కావచ్చని, ఆచార్యుడు ఆ ప్రాయశ్చిత్తాన్ని నిశ్చయించాలని, అవిధంగా ఆచార్యునిచే నిశ్చయించబడిన ప్రాయశ్చిత్తాన్ని దోషి చేసికొనినచో ఆ సంగతి రాజునకు నివేదించి తగు విధంగా శిక్షింపబడాలని", నిర్దేశించాడు "న సందేహే దణ్డమ్ కుర్యాత్"[11]. నిందితుడు నేరస్థుడు అనుటలో సందేహము ఏ మాత్రము వున్నా దండన్యాయ సూత్రాన్ని అపస్తంబుడు నాడే ప్రవచించాడు. సందేహాస్పదమైన విషయాలందు నిజాన్ని కఠిన దివ్య పరీక్షలు మొ|| విధములలో నిరూపించవచ్చునని అపస్తంబుడు సూచించాడు. సూత్రకాలములో ఈ దివ్య పరీక్షలు ప్రవేశ పెట్టబడినాయని దీని వలన ఊహించవచ్చు.

బౌద్ధాయనుడు వైరయాతన క్రింద ఇచ్చే గోవులను రాజు కివ్వాలని సూచించాడు. దీనివల్ల వైరయాతన హతుని బంధువులకు చెల్లించు పరిహారముగా కాక రాజుచే విధింపబడిన దండనగా పరిగణింపబడెనని భావింప వచ్చును. బౌద్ధాయనుడు ఏ నిర్ణయం వల్ల అయినా అన్యాయం జరిగిన దాన్ని పాపఫలములో నాలుగవవంతు పక్షకారునికి 1/4 వంతు సాక్షులకు, నాలుగవవంతు న్యాయాధీశునికి, మిగిలింది. రాజుకు చెందాలని సూత్రీకరించాడు.[12]

విష్ణు ధర్మసూత్రాలలో 'స్మిత పూర్వభాషి స్యాత్ వధ్యేష్వపిన భృకుటి మాచరేత్' [12A] అని వుంది. అనగా మరణదండ నార్హుడైన అపరాధితో కూడ న్యాయాధీశుడు చిరునవ్వుతో భాషించ వలనేగాని, కోపాన్ని ప్రదర్శింపరాదని సూచింపబడింది. అపరాధాలకు ' సాహసములను' సాధారణ న్యాయం విష్ణు ధర్మ సూత్రాల నాటికికలిగింది. వీటి తీవ్రతాను సారంగా ప్రథమ,[13] మధ్యమ, ఉత్తమ సాహసములని వాటిని వర్గీకరించి ఒక దాని కన్న ఒక దానికి హెచ్చైన అర్థదండాన్ని విష్ణువు విధించాడు.

---

11. అం.వి.స - పుట 39. దీనినే న్యాయ వ్యవస్థ Benefit of doubt గా పరిగణిస్తుంది.
12. నేడు కూడ కొందరు న్యాయ మూర్తులు బాధితునికి నష్టపరిహారం నిందితుని నుండి ఇప్పించు చున్నారు.
12A. అం. వి. సర్వస్వము పుట 39
13. ప్రథమ, మధ్యమ, ఉత్తమ సాహసముల గూర్చి 2వ అధ్యాయంలో ప్రత్యేకంగా వివరించబడింది. పుటలు 78, 79

రాజు సుశిక్షకుడైన ప్రజలు ధర్మపథంలో నడవగలరని, భూపతి అధర్మనిరతుడైనచో ప్రజలు అధర్మపరులగుదరని, అధర్మ వర్తనులున్న దేశంలో వర్షాలుకురవవని, పంటలు పండవని, రాష్ట్రానికి అరిష్టమని, ధనక్షయం కలుగుతుందని, శత్రువులకు లాభం చేకురుతుందని శుక్రనీతి[14] సారంలో పేర్కొనబడింది.

**స్మృతుల కాలము :** మనుస్మృతిలో ఏడు, ఎనిమిది, పదకొండు అధ్యాయాలలో దండ ప్రక్రియ కొంత వరకు విపులీకరింపబడింది. అపరాధాలు వాక్పారుష్య, దండపారుష్య, స్తేయ, సాహస, స్త్రీసంగ్రహణ, ప్రకీర్ణములని వర్గీకరింపబడ్డాయి. ప్రజలను దుష్టులనుండి రక్షించేందుకు గ్రామాలలో సైనిక పటాలాలను, కాపుదలకొరకు ఉంచ వలసిందిగా మనువు ఆదేశించాడు. ప్రతి గ్రామమునకు, పదిగ్రామాలకు, ఇరవై గ్రామాలకు, శత గ్రామాలకు, వేయి గ్రామాలకు, ఒక్కొక్క అధిపతిని రాజు నియమించాడు, దశ గ్రామాధిపతికిని, శత గ్రామాధిపతికిని, అతడు సహస్రగ్రామాధిపతికిని నేరముల సమాచారాన్ని తెలియచేయాలి. రాజు స్వయంగా అనుభవజ్ఞుల సాయంతో న్యాయ సభను ఏర్పరిచి నేర విచారణ చేయవచ్చు. స్వయంగా న్యాయ పాలన చేసేందుకు తనకు అవకాశము లేనిచో, న్యాయాధిపతుల, సభ్యుల, సాయంతో, నేరవిచారణ చేసేందుకు ప్రతి నిధులను రాజు నియమింప వచ్చును.

ధర్మరక్షణా వశ్యకత, దండన్యాయ పాలనలో రాజు చూపవలసిన మెలకువల్ని మనుస్మృతి సూచించింది.

'ధర్మ ఏవహతో హన్తి ధర్మోరక్షతి రక్షితః

తస్మాత్ ధ్దర్మోన హంతవ్యో మానో ధర్మోహతోధీత్'

**(మను - 8 - 15)**

ధర్మము తన్నతిక్రమించిన వారిని నాశనం చేస్తుంది. రక్షింపబడినదై రక్షిస్తుంది. కనుక ధర్మాన్ని వ్యతిక్రమింపరాదు.

---

14. శుక్రనీతి సారం - పుట 115

"పాద్యోధర్మస్య కర్తారంపాదః స్యాక్షిణమృచ్ఛతి
పాదః స్వభాసదః సర్వాన్ పాదో రాజాన మృచ్ఛతి"

(మను - 8 - 18)

అన్యాయ నిర్ణయ జనిత కల్మషములో నాల్గవ వంతు నేరము చేసిన వానికిని, నాలుగవ వంతు సాక్షులకును, నాలుగవ వంతు సభాసదులందరికి, నాలుగవవంతు రాజునకు చెందుతుంది.

"యధాసమత్యస్రుక్ పాతైమృగస్య మృగయః పదమ్
నమేత్తథానుమానేన ధర్మస్యనృపతిః పదమ్" (మను - 8 - 34)

అనగా ఏవిధంగా వేటగాడు (గాయపడి దృష్టి పథమునుండి తప్పి పోయిన లేడి) త్రోవయందు స్రవించిన రక్తాన్ని ఆధారంగా గొని గమ్యస్థానము యొక్క ఆచూకి తెలుసుకొంటాడో అట్లే రాజు న్యాయం ఎటు ఉందో ఊహాబలంతో కనిపెట్టాలి.

"అనుబంధమ్ పరిజ్ఞాయ దేశకాలంచతత్వతః
సాపరాధౌచాలోక్యదండమ్ దండేషు పాతయేత్"

రాజునేరహేతువును నేరము చేసిన చోటు, కాలము, అపరాధాన్ని విమర్శించి శిక్షార్హునికి శిక్షను విధించాలి.

"అదణ్డ్యాన్దణయ న్రాజా దణ్డ్యాంశ్చైవాప్యదణ్డయన్
అయశోయహా దాప్నోతి నరకం చైవ గచ్ఛతి"

(మను - 8 - 72)

అనగా శిక్షింపతగని వానిని శిక్షించినట్టయితే, శిక్షింపతగిన వారిని శిక్షించనట్టియు రాజు అపఖ్యాతి పాలౌతాడని మనువు అభిప్రాయం.

మనువు నాలుగు రకాల శిక్షల్ని నిర్దేశించాడు. అవి

1. వాక్ దండన (బుద్ధి చెప్పుట)
2. ధిక్ దండన (చీవాట్లు పెట్టుట)
3. అర్థ దండన (జరిమానా)
4. వధ దండన (దైహిక దండనము)

దండ ప్రక్రియలో అభియోగ నిర్వహణా బాధ్యత వహింప వలసింది ప్రభుత్వమని, మనుస్మృతి వ్యాఖ్యాత మేధాతిథి (methathidi) అభిప్రాయం.[15]

సాక్షులు లేని సందర్భాలలో మనువు దైవ పరీక్షల్ని అనుమతించాడు. అగ్ని పరీక్ష, జల పరీక్షల్ని పేర్కొన్నాడు. రాజులు విధించే శిక్ష గాకనేరస్థుడు ప్రాయశ్చిత్తము చేసుకోవాలని మనువు అభిప్రాయపడినాడు. అపరాధాన్ని బట్టి ప్రాయశ్చిత్తాన్ని మనువు సూచించాడు. (మనుస్మృతి అష్టమాధ్యాయం)

యాజ్ఞ్యవల్క్య స్మృతిలో న్యాయస్థానాల్ని వర్గీకరించి వాటి మధ్యగల అంతరాలను సూచించడం జరిగింది.[16]

"నృపేణాధికృతాః పూగాః శ్రేణియోధకులానిచ
పూర్వం పూర్వం గురు జ్ఞేయం వ్యవహార విధౌనృణామ్"

రాజ నిర్ణయాల్ని పరాజితుడైన పక్షకారి పూగాది[17] న్యాయస్థానాలలో తిరిగి వ్యాజ్యమాడుటకు వీలు లేదని చెప్పబడింది.

రాజు ఉన్నతమ న్యాయ స్థానమనియు, స్వయంగా రాజు న్యాయపాలన సలిపేందుకు వీలు లేనపుడు సర్వధర్మ నిష్ణాతుడగు "ప్రాడ్వివాక్కునకు" (Judge) న్యాయ పాలనాధికారము ఇవ్వవచ్చుననియు, రాజు స్వయంగా అధ్యక్షత వహించు న్యాయ స్థానమునకు శాసిత న్యాయ స్థానమనియు, అతనిచే నియుక్తులైన అధికారులు, అధ్యక్షత వహించే న్యాయ స్థానములకు ముద్రిత న్యాయ స్థానములనియు పేరుంది.

---

15. అం. వి. సర్వస్వము - సంపుటి 11 పుట 40
16. అం. వి. సర్వస్వము సంపుటి 11 - పుట 40
17. Appealate Court.

దోషులను (నేరముచేసిన వారిని), నిర్దోషులను నిర్ణయించేందుకు యాజ్ఞ్యవల్క్యుడు[18] అయిదు రకాలైన దైవ పరీక్షల్ని వివరించాడు.

**1. తులపరీక్ష :** దీని యందు పరీక్షితుడు ఒక త్రాసులో తూచబడుతాడు. తూచిన తర్వాత, పరీక్షితుడు ఆ త్రాసునుద్దేశించి "నేను దోషిని కాని చోనన్ను పైకి తీసుకొనిపొమ్ము" అని మంత్రపూర్వకంగా ప్రార్థించి తిరిగి పరీక్షితుడు త్రాసులో తాను పూర్వము ఆశీనుడైన శిబికమందు ఆశీనుడౌతాడు. అపుడు ఆ శిబిక పైకి పోయినచో అతడు నిర్దోషి అనియు క్రిందికి వచ్చినచో లేదా యధాస్థానమందుండిన అతను దోషియనియు నిర్ణయింపబడుతుంది.

**2. అగ్ని పరీక్ష :** ఇందులో పరీక్షితుని చేతులలో ఏడు రావి ఆకులనుంచి, అగ్నిని ప్రార్థించి వానిపై అగ్ని తప్తలోహ పిండములను పెడతారు. అగ్ని గుండము చుట్టు ఏడు వర్తులాకార మండలాలు ఉంటాయి. నెమ్మదిగా నడుస్తూ వాటిని దాటి ఆలోహ పిండాల్ని పరీక్షితుడు క్రిందికి వదలి పెడతాడు. అపుడు చేతుల్ని పరీక్షింపగా అవి బాగా కాలినచో అతడు దోషియని, కాలకుండా లేదా కొద్దిగా కాలినచో అతడు నిర్దోషియని నిర్ణయింపబడుతుంది.

**3. ఉదక పరీక్ష :** ఇందు వరుణుని ప్రార్థించి నిందితుడు (శోధ్యుడు) నాభివరకు నీరు వచ్చు వరకు జలాశయము లోనికి జొచ్చి నిలిచి యున్న మరొకడు తొడలను పట్టుకొని వుంటాడు. అప్పుడే విలుకాడు బాణాన్ని వదలి పెడతాడు, విడిచిన బాణంతో బాగా పరిగెత్తేవాడు ఒకడు నిలబడి ఉంటాడు. బాణం పడిన చోట మరియొక్కడు నిలబడియుంటాడు. అపుడు ప్రాడ్వివాకుడు మూడు మార్లు చప్పట్లు కొడతాడు. మూడవమారు కొట్టగానే శోధ్యుడు నీటిలో మునుగుతాడు. వెంటనే బాణాన్ని విడిచిన స్థానందున్నవాడు బాణం పడిన చోటుకు చేరుకుంటాడు. చేరగానే అక్కడున్నవాడు బాణంతో బాణాన్ని విడిచిన చోటుకు పరుగుతీస్తాడు. అతడు ఆ చోటుకు చేరునప్పటికి నిందితుడు (శోధ్యుడు) నీళ్లలో మునిగి ఉంటేనె నిర్దోషియనియు లేనిచో దోషియనియు నిర్ధారింపబడును.

---

18. ఆం. వి సర్వస్వము సంపుటి 11 - పుట 40

**4. విష పరీక్ష :** ఇందు విషాన్ని ప్రార్థించి శోధితుడు ఏడు యవల (గోధుమలలో ఒక రకం) పరిమాణంగల విషాన్ని ముప్పదిరెట్లు పరిమాణం గల వెన్నతో కలిపి పూర్వాహ్ణములో చల్లని చోట భక్షించాలి. ఆ రోజంతా అతనికి మూర్ఛ, వమనములు మొ|| విష ప్రయోగ లక్షణాలు కాన రానిచో అతడు నిర్దోషి యని నిర్ణయిస్తారు.

**5. కోశపరీక్ష :** ఇందు రుద్ర, దుర్గ, అదిత్య మొ|| ఉగ్రదేవతా మూర్తులను పూజించి, ఆ మూర్తుల స్నాతోదకాన్ని శోధితుడు సేవిస్తాడు. పదునాలుగు రోజులలో అతనికి రాజ, దైవికములగు సంకటములు (ధన నష్టము, దగ్గర బంధువుల మరణము, వ్యాధి మొ||నవి) రానిచో అతడు నిర్దోషి యని నిర్ణయిస్తారు.

ఈ దైవ పరీక్షలన్ని మహాపరాధములందే ప్రయోగింప బడాలి. నిందితుడు తాను విజితుడైనచో, శిక్షకు పాత్రుడగుటకు సమ్మతించినపుడు, శోధ్యుడే దైవ పరీక్షను కోరినపుడు, రాజ ద్రోహాపరాధము మందును, ఈ దైవ పరీక్షల్ని ప్రయోగింప వచ్చును. నిర్దోషిత్వాన్ని నిరూపించేందుకు యాజ్ఞ్యవల్క్యుడు ఈ దైవ పరీక్ష పద్ధతుల్ని సూచించినాడు.

యాజ్ఞ్యవల్క్య స్మృతి యందు ప్రాయశ్చిత్తాలకు ప్రముఖ స్థానం ఇవ్వబడింది. విజ్ఞానేశ్వరుడు అపరాధుల విషయంలో రాజు యొక్క కర్తవ్యాన్ని నిర్దేశించే యాజ్ఞ్యవల్క్య శ్లోకాన్ని[19] వ్యాఖ్యానిస్తూ "రాజా యథాపరాధం వినీయ దండాయిత్వాపది (స్వధర్మే) స్థాపయేత్ అని వివరించాడు. అపరాధానికి తగిన శిక్షను విధించి స్వధర్మంనుండి చలించని అపరాధిని (స్వధర్మము నందు) తిరిగి స్థాపించాలి. ఈ ప్రయోజనాన్ని సాధించేందుకు ప్రాయశ్చిత్తములు కూడ విధింపబడినవి.

దండ వ్యవస్థ విషయంలో యాజ్ఞవల్క్య ప్రోక్తములగు ఈ క్రింది శ్లోకాలు[20] గమనింపదగినవి.

---

19. ఆం. వి. సర్వస్వము సంపుటి - 11 పుట 41

20. ఆం. వి. సర్వస్వము సంపుటి 11 పుట 41

శక్తి[30] పుంజీ భూతమై ప్రభుత్వ పరముగాని తొలి రోజుల్లో, జనులు అన్యులచే తమకు కలిగిన హానికి తగిన ప్రతీకారాన్ని తామే స్వశక్తి మేరకు చేసెడివారు. హాని పొందిన వాడు ప్రత్యుపకారము చేయకుండా మరణిస్తే అతని బంధువర్గం దోషిపై పగతీర్చుకొనెడివారు. దండనీతి శాస్త్ర రూపమున వ్యవస్థీకరింపబడని కాలములో వ్యక్తిగత ప్రతీకార చర్యయే దండనీతి ప్రక్రియ".

అకృత్యముచేసిన వానిని మాత్రమే అపరాధిగా ఆ దశలో (దండ ప్రక్రియా ప్రప్రథమ దశలో) తలచెడివారు కాదు. అతని బంధువర్గంకూడా ఆ అపరాధానికి బాధ్యులుగా పరిగణింపబడెడివారు. అందువల్ల ఒకనేరము జరిగినపుడు నేరము చేసిన వాని బృందానికి సాముదాయిక బాధ్యత ఉండేది. అట్లే నేరానికి గురైన వాని బృందాని కంతటికి ప్రతీకార చర్యల్ని ఆచరించుటకు సమిష్టిగా హక్కు ఉండేది. అపకారం వ్యక్తులకు మాత్రమే జరిగినదను భావము సమయు వరకు నిజమైన దండ న్యాయము ఉద్భవిస్తుంది. ఒక దుష్ట కార్యము వలన సమాజానికంతకు అపకారము కలిగినదని పరిగణించినపుడే శిక్షాన్యాయం ప్రభవిస్తుంది. ప్రమాదంచే గర్హింపబడే అపకృతి శిక్షనీయమగు అపరాధంగా పరిణమిస్తుంది.

పురాతన గ్రీకులు ఏ వ్యక్తి అయినా వధింపబడినచో, అతడు ప్రేత రూపమున వధించిన వానిని పీడించుటకు భూతలమున పర్యటిస్తుంటాడనే విశ్వాసము కలిగి ఉండెడివారు హంతకునికి సమాజము ఆశ్రయమిచ్చినచో హతునియొక్క ప్రేతము ఆగ్రహించి సమాజాన్నంతా పీడిస్తుందని పురాతన గ్రీకులు భావించారు. ఆ ప్రేతాన్ని శాంతపరచి వదలించు కునేందుకు హంతకున్ని బలిచ్చెడివారు. ప్రాచీన యూదుజాతులలో వధించే ఆచారము ఉండేది. ప్రాచీన గ్రీకు, రోమన్‌లలో వెలివేయు పద్ధతి అమలులో ఉండేది.

---

30. అం. వి. సర్వస్వము - 11 సంపుటి - పుట 32

# రోమన్ చరిత్రలో దండ న్యాయశాస్త్ర పరిణామము

రోమన్ సమాజములో సమష్టిగా అపరాధానికి గురిఅయితేవారికి శాసన సభ, నేరస్థుని, అతనికి విధింపవలసిన శిక్షను ప్రత్యేకంగా పేర్కొని, శాసనం చేసి, ఆ శాసనాన్ని అమలు జరిపేది. రాజ్యభద్రతకు భంగము కలుగజేసినాడని నేరానికి గురియైన వానిపై చర్య తీసుకునేందుకు విశిష్ట శాసనాన్ని రచించి, రోమనులు ప్రయోగించారు. ఇట్టి విశిష్ట శాసనాలు దండశాస్త్రం యొక్క బాల్యావస్థను సూచిస్తాయి. ప్రభుత్వానికి హాని కలిగించే నేరం జరిగిన తర్వాత ఆనేరస్థుని శిక్షించేందుకు శాసనసభ చేతగాని, కార్యనిర్వాహకశాఖ ద్వారాగాని అసాధారణ చర్యలను ప్రత్యేకముగా ప్రయోగించుట రోమ్‌నందు దండశాస్త్రపు తొలి రోజులలో ఉన్న ప్రక్రియా పద్ధతి. బహువిధాలైన అపరాధాల్ని ప్రభుత్వము దండనార్హులుగా గుర్తించుట దండన్యాయవ్యవస్థా పరిణామంలో రెండవ దశ. దండనీయ నేరాలు ఎక్కువయినపుడు శాసన సభ దండనాధికారుల్ని నియమించి శిక్షల్ని విధించే అధికారాన్ని వారికి దత్తం చేయవలసి వచ్చింది. రోమ్‌లో నేరాలు జరిగిన పిమ్మట ఒక్కొక్క ప్రత్యేక తరగతికి చెందిన నేరాల్ని విచారించేందుకు ఒక్కొక్క ప్రత్యేక దండనాధికార కమీషన్ నియోగించేవారు.

కొన్ని తరగతులకు చెందిన నేరాల్ని విచారించేందుకు ఆ నేరాలు జరుగక పూర్వమే భవిష్యత్తులో జరుగవచ్చునని జరిగినపుడు వాటిని విచారిచేందుకు ముందుగా నియత కాలిక కమీషనులను నియోగించటం దండన్యాయ పరిణామములో మూడవ దశ. రోమ్‌లో పితృ హత్యను, ఖూనీలను విచారించేందుకు ప్రతి సంవత్సరము ఇట్టి దండనాధికార కమీషన్లు నియోగింపబడేవి. ఈ కమీషన్లు పని చేయుటకై ప్రభుత్వము ముందుగానే ఏ కృత్యాలు నేరాలో నిర్వచించి వానికి ఏ జరిమానా, లేదా ఇతర దండనలు

విధింప వలెనో నిర్దేశించ వలసి వచ్చేది. నాలుగవ దశలో దండనాధికార కమిషనులు శాశ్వత పీఠములయ్యేను. రోమనులు అట్టి మొట్టమొదటి దండనాధికార పీఠము క్రీ||పూ|| 149లో నియోగింపబడింది. ఏ నేరాలు ఈ న్యాయస్థానములో విచారింపబడునో సువ్యక్తం చేయబడింది. నేరాలు చేసిన వారినందర్ని విచారించి దండించేందుకు ఈ న్యాయాలయానికి అధికారము ఉండింది.

శాశ్వత దండనాధికార మండలి స్థాపనతో (క్రీ||పూ|| 149) క్రమ పద్ధతి గల క్రిమినల్ న్యాయ నిర్వహణ ప్రారంభమైనదని భావింప వచ్చును. నేరాలు వృద్ధిచెందే కొద్ది ఈ మండలుల సంఖ్య కూడ పెరుగసాగింది. రోమన్ చక్రవర్తులు అధికారక్షేత్ర పరిధుల్ని గురించిన వైరుధ్యాన్ని తొలగించి నేరాలను వర్గీకరించి, మండలులను రద్దుచేసి వాటి స్థానములో దండన్యాయాధిపతుల్ని (Magistrate) నియోగించారు. నేరాలను దండనల్ని విధించుట ప్రభుత్వ కర్తవ్యమని ఈ విధంగా స్థిరపడింది. చక్రవర్తి న్యాయానికి మూలస్థానంగా అపర ధర్మావతారుడు గా పేరుగాంచాడు.

# ఆంగ్లేయ దండ ప్రక్రియ పరిణామము

ఆల్ఫ్రెడ్ రాజు క్రోడీకరించిన చట్టంలో ఈ ఉపనిబంధన ఉంది.[31] పెద్దబొటన వ్రేలు తెగ వేసినచో 20 షిల్లింగులు, రెండవ వ్రేలు తెగవేసినచో 15 షిల్లింగులు, మూడవ వ్రేలుకు 9 షిల్లింగులు, నాల్గవ దానికి ఆరు షిల్లింగులు, చిటికెన వ్రేలుకు 5 షిల్లింగులు పరిహారంగా నేరస్థుడు చెల్లించాలి. పరిహారము చెల్లింపని నేరస్థుడు న్యాయ బహిష్కృతుడుగా ప్రకటింపబడెడువాడు. న్యాయ బహిష్కృతుని వన్యమృగము వలె ఎవరైన చంపివేయవచ్చు. ప్రభుత్వము వానికి రక్షణనివ్వదు. కొన్ని రకములైన నేరాలలో ఫిర్యాదికి పరిహారముతోపాటు రాజుకు జరిమానా కూడా చెల్లింపవలసి ఉండేది. కొన్ని మహాపరాధాలకు పరిహారము విధింపబడలేదు. శిరచ్ఛేదం లేదు. వికలాంగుని చేయుట ఆస్తిని ప్రభుత్వం వశపరచుకోవటం మొదలగు దండనములు అట్టి మహాపరాధములకు విధింపబడెను. ఆనాడు కారాగారాలులేవు. అందుకే కారాగారవాసము ఒక శిక్షగా పేర్కొనబడలేదు. రాజ్యశాంతికి భంగము కలిగించుట కూడ అపరిహార్యమగు దండనీతి అపరాధమే నేరవిచారణయందు దైవపరీక్ష ప్రక్రియలు నిరూపణ పద్ధతిగా వాడుకలో ఉండేవి. అగ్ని పరీక్షలో నిందితుడు 9 అ|| (2.7మి) దూరమువరకు అగ్నితప్తమైన ఇనుప కమ్మీని పట్టుకొని మోయవలసి ఉండేది. మోసిన పిమ్మట అతని చేతికి కట్టు కట్టేవారు. మూడు రోజులలో పుండు మానితే అతని నిర్దోషిగా పరిగణింపబడును. జల పరీక్షలో నిందితుని సంచిలో కట్టి నదిలో పడద్రోసేవారు. నిర్దిష్టమైన దూరము వరకు తేలగల్గినచో నిర్దోషిత్వము ఋజువవుతుంది. నిందితుడు నిర్దోషియైనచో అతన్ని దేవుడు రక్షిస్తాడన్న విశ్వాసమే ఈ దైవ పరీక్ష ప్రక్రియ తాత్పర్యం. ఇది మతాధికారుల పర్యవేక్షణ క్రింద జరుగుచుండేది.

**నార్మన్ల కాలము** : ఆదిలో ప్రభుత్వము ముద్దాయిపై ఫిర్యాదిచేయుట గాని, స్వయంగా నేరస్తులుగా శిక్షించుట తన కర్తవ్యంగా భావింప లేదు. నిష్పాక్షికంగా మధ్యవర్తి పాత్రను వహించి పిర్యాది జరిపెడు ప్రతీకార చర్యల్ని క్రమబద్ధంగా ఉండేటట్లు పర్యవేక్షించేది, ఫిర్యాది నేరం జరిగిన

---

31. అం. వి. సర్వస్వము - 11 సంపుటి - పుట 34

వెంటనే ఆక్రోశించి (hue and cry) సార్జంటులకును రాజోద్యోగులకును 'కోరోనర్' అనే దుర్మరణ విచారణాధికారికిని విషయం తెలిపి అటు తర్వాత ఫిర్యాకోర్టు (Country court) కు పిర్యాదు చేసుకొనవలసి ఉండేది. ఇట్టి ఫిర్యాదుకు వ్యక్తిచే నేరారోపణం చేసే విధానం లేదు. సంపార్ధకా రూపక వ్యాజ్యం అని పేరు. నిందితుడు నేరము చేయు చుండగానే పట్టు బడక పోయినచో నిర్ధోషిత్వాన్ని ఋజువు చేసుకునేందుకు ద్వంద్వ యుద్ధం ఏర్పాటుకు సంసిద్ధుడని తెలియ బరచ వచ్చును.[32]

నార్మన్లు, దండ ప్రక్రియా పద్ధతుల్ని కొంత సంస్కరించారు. పూర్వము అనుమానింపబడిన నేరస్థుని కోర్టుకు హాజరు పరుచవలసిన బాధ్యత ఫిర్యాదికి, ఆత్మబంధువులకు ఉండేది. ఇంగ్లాండును జయించిన విలియమ్స్ రాజు ఋజు ప్రవర్తనా బాధ్యత పద్ధతిని ప్రవేశ పెట్టినాడు. ప్రతి పౌరుడు 'టైథింగ్' అను పేరు గల పదిమందితో కూడిన వర్గంలో చేర్చబడతాడు. ఆ పదిమందిలో ఏ ఒక్కడు నేరం చేసినా మిగిలిన తొమ్మిది మంది అతనిని కోర్టులో హాజరు పరచాలి. ఈ టైథింగ్ విధానాన్ని సక్రమంగా జరిపించేందుకు 'షరీఫ్' అనే రాజోద్యోగి నియోగితుడయ్యేవాడు. ఈపద్ధతి 14వ శతాబ్ది నాటికి సమసి పోయింది. ప్రతి గ్రామంలో ఒక కానిస్టేబుల్ స్థానిక శాంతి సంరక్షకుడుగా నియమింప బడే పద్ధతి అమలు లోనికి వచ్చింది. నేరస్థుని పట్టుకొని కోర్టు ఎదుట హాజరు పరచే బాధ్యత వానికి సంక్రమించింది.

రెండవ హెన్రీ రాజ్యమేలే కాలంలో దండ ప్రక్రియా పద్ధతి చాలా విధాలుగా సంస్కరింపబడింది. క్లెరండన్ (1166) నార్దాంటన్ (1176) లందు ప్రారంభింపబడిన కొత్త విధానం వలన ప్రభుత్వపక్షంగా అభియోగము దాఖలు చేయబడింది. వ్యక్తిచే నేరారోపణావిధానము ఈ నూతన విధానం వచ్చిన పిదప ఆపివేయబడింది. ఆక్రోశం స్థానంలో క్రమబద్ధమైన అపరాధ ఆరోపణా పద్ధతి (indictment) ప్రవేశ పెట్టబడింది. దీని ప్రకారం దోపిడి గాండ్రు, దొంగలు, వారి ప్రేరకులు, సహాయకులు మొ!! వారిపై నేరారోపణం ప్రభుత్వ న్యాయాధీశుల ఎదుట చేయాలి. ఉపమండలానికి ప్రతినిధులైన 12 మంది దైవసాక్షిగా ప్రమాణం చేసి ఈ నేరారోపణ (Accusation) చేసెడివారు. ఈ రీతిగా నేరాదోపణ చేసే జ్యూరీ, ఆచరణ, లోనికి నిందితుని

32. అం. వి. సర్వస్వము - 11 సంపుటి - పుట 34

అనుమానించిన పిమ్మటనే అభియోగం ప్రారంభంకావటంవల్ల దోషియని ఋజువయ్యేవరకు నిందితుడు నిర్దోషియే అను అవధారణకు తావు లేక పోయింది. నిందితుడు నేరం చేసినట్లు అనుమానించవలసి ఉన్నందున ఆ అనుమానాన్ని నివర్తించుకొన వలసిన బాధ్యత అతనిపై వుంటుంది.

క్రీ॥శ॥ 1216లో జరిగిన 'లేటరన్ సమితి' (lateral council) సమావేశము న్యాయ పాలనలో మతాధికారులు దైవిక పరీక్ష వినియోగించే పద్ధతుల్ని నిరసించింది. అట్టి పరీక్షలో మతాధికారులు సహాయ భూతులు కారాదని కట్టడి చేసింది. క్రీ॥శ॥ 1219 నుండి ఇంగ్లండులో దైవిక పరీక్షలు వదలి వేయబడినవి. 13 వ శతాబ్ది చరమ భాగంలో జ్యూరి పద్ధతి స్థాపితమైంది. జ్యూరి విచారణకు ముద్దాయి అంగీకరించనిచో, అంగీకరింపచేసేందుకు అతన్ని హింసించెడివారు. ఆనాడు చాలా అపరాధాలలో దోషికి మరణ దండన విధించుటయే కాక, అతని స్థిర చరాస్థులన్ని ప్రభుత్వం వశపరచుకునేది.

క్రీ॥శ॥ 1327లో శాంతి సంరక్షక స్థానిక న్యాయాధికార కార్యాలయము స్థాపింపబడింది. అనుమానితుల్ని నిర్బంధించి వారిని ప్రభుత్వ నియమిత న్యాయాధీశులు వచ్చేంత వరకు తమ అధీనంలో ఉంచుకొనునట్టు శాంతి భద్రత చర్యలు ఈ ఉద్యోగులకు అప్పగింపబడినవి. క్రీ॥శ॥ 1345లో వారికే శిక్షణాధికారము ఒసగబడింది. క్రీ॥శ॥ 1363 సం॥లో నాలుగు మార్లు ఈ ఉద్యోగులను సమావేశము కావలసిందిగా ఆదేశాలు జారి చేయబడ్డాయి. వీనికే "త్రైమాసికి సమావేశాలు" అనిపేరు. 18వ శతాబ్దికి త్రైమాసిక సమావిష్టులు ఉరిశిక్షలు విధింపవలసిన వ్యవహారాలను న్యాయ సభకు పంపుట పరిపాటి అయింది. అప్పటి మహాపరాధాలన్నింటికి మరణ దండన విధింపవలసినందున దేశీయ న్యాయం క్రిందకు వచ్చే చిన్న నేరాల్ని మాత్రమే ఈ త్రైమాసిక సమావేశాలు విచారణ సల్పి నిర్ణయాలు తీసుకొను చుండినవి. ఉద్దేశ్య పూర్వకహత్య లేదా ఖూని (Murder), నరవధ (Homicide), బలత్కార సంగమమ్ (Rape) మాంత్రిక వశీకరణ ప్రయోగం (Which craft), గృహభేదన చౌర్యం (Burglary), రాజద్రోహము (Trysum) మొదలగునవి తీవ్రతర మహాపరాధాలు. ఈ మహాపరాధాలలో సిద్ధదోషిద్వారా వారసత్వపు హక్కులు నశించుటయే కాక, అతని యావదాస్తిని ప్రభుత్వము వశపరచుకునేది. అతిచారములు (tress passess), దౌర్జన్యములు (assault), కలహము (బ్రాలింగ్) కూట సాక్ష్యము (Purzery) వంటి సాధారణ అపరాధాలకు కారాగారవాస

శిక్ష గాని జరిమానా గాని విధింపబడేది. నాడు నిందితులైన క్రైస్తవ మత ప్రచారకుల్ని ప్రభుత్వ న్యాయస్థానాల్లోకాక మత సంబంధమైన న్యాయస్థానాల్లోనే విచారించెడివారు. ఈ విధానాన్ని హెన్రీ || అమలుపరిచాడు. దీన్ని పాదరీల ప్రత్యేక హక్కు అని పిలిచాడు. మతన్యాయస్థానాలలో నేరాల విచారణ ఒక ప్రహసనంగా మారింది. అక్షరాస్యత పెరిగిన కొలది, పాదరీల ప్రత్యేక హక్కు లభించెడివారు ఎక్కువయినారు. దండనీతి లేక విద్యా వంతులు నేరాలు చేయసాగారు. క్రీ||శ|| 1547లో హత్య, చౌర్యం మొ|| తీవ్రనేరాల పట్ల ఫాదరీల ప్రత్యేక హక్కును రద్దు చేసారు.

ఆంగ్లేయుల దండన్యాయ వ్యవస్థ 19వ శతాబ్దంలో అనేక రకాలుగా సంస్కరింపబడింది. విచక్షణా రహితంగా తరతమ భేదాలను పాటించక అపరాధాలకన్నింటికి మరణ శిక్షను విధించుట సమర్థ నీయము కాదు. బెన్‌తామ్ మహాశయుని ఉపయోగిత సిద్ధాంతము శిక్షాస్మృతిలో ఉన్న క్రూర లక్షణాల్ని విమర్శించే జ్ఞానాన్ని ప్రసాదించింది. తత్ఫలితంగా ఆంగ్లేయదండన్యాయంలో తీవ్రరూపసంస్కరణలు ప్రవేశ పెట్టబడ్డాయి. క్రీ||శ|| 1827లో ప్రవత్తియైన సర్ రాబర్ట్ పీల్ చట్టం ద్వారా చాలా సందర్భాలలో, మరణ శిక్షను మాన్పించారు.

మహమ్మదీయ దండన్యాయం : మహమ్మదీయ[33] న్యాయ శాస్త్రము నేరాల్ని రెండు వర్గాలుగా విభజించింది. 1. భగవంతుని పట్ల చేసే అపరాధాలు (ఉదా|| వ్యభిచారము) 2. వ్యక్తులయెడ అపరాధాలు (ఉదా|| హత్య). ఇస్లాం దండన్యాయంలో శిక్షయొక్క ప్రధాన ప్రయోజనము నేరస్థునిచే బాధ చెందిన వ్యక్తిని సంతృప్తి పరచటం. ప్రజాశాంతిని సంరంక్షించడం దండన్యాయ ప్రయోజనాల్లో ముఖ్యమైనదిగా భావింపబడలేదు. నేరస్థునిపై తగిన ప్రతీకారచర్యల్ని తీసుకునేందుకు భావింపబడిన వ్యక్తికి లేదా అతని బంధువులకు స్వేచ్ఛ ఇవ్వబడింది. బాధితుడు లేదా అతని బంధువులు ప్రతీకారము చేసేందుకు హక్కు కలిగి ఉండినారు. అది వ్యక్తి గత హక్కు కాబట్టి ఆ హక్కును వదలుకునేందుకు కూడా స్వేచ్ఛవుంది. ఉదాహరణకు హత్యజరిగినపుడు ప్రతీకార మొనర్చుహక్కుగల సన్నిహిత బంధువు హంతకుని క్షమింపవచ్చును. హతుని వారసులలో ఒకడు హంతకుని క్షమించినచో ఇతర

33. అం. వి. సర్వస్వము - 11 సంపుట - పుట 37

వారసులు హంతకుని పై ప్రతీకారమొనర్చేందుకు వీలు లేదు. నష్ట పరిహారంగా ధనాన్ని తీసుకునేందుకు మాత్రమే వారి కవకాశముంది. ఈ నష్టపరిహార ద్రవ్యాన్ని 'ధీయా' అంటారు.[34] హంతకుని క్షమింపనిచో హతుని యొక్క సమీపబంధువు హంతకునికి విధింపబడిన మరణదండనను తానే స్వయంగా అమలు జరుపవలసి ఉంటుంది. ఈ కారణమువల్ల హంతకుని క్షమించి 'ధీయా'ను గైకొనుటకే హతుని వారసులు సంసిద్ధులగు చుండిరి. అబూహానీషా అనే మహమ్మదీయ న్యాయ ప్రోక్త ఉద్దేశ పూర్వక హత్యకును,[35] ఉద్దేశ రహిత[36] హత్యకును శిక్షలో భేదాన్ని చూపాడు. ఉద్దేశ్య పూర్వక హత్యకు శిక్ష మరణ దండనమే. ఉద్దేశ రహిత హత్యకు శిక్ష జరిమానా.

నేరాలకు విధించే శిక్షలు 3 రకాలు కొన్ని నేరాలకు "హాద్" శిక్షలు విధింప బడుతుండేవి. 'జినా'(శాస్త్ర నిషిద్ధ సంయోగము)[37]కు రాళ్లు రువ్వుట ద్వారా చంపి వేసే శిక్ష, దొంగతనానికి చేతిని నరికి వేసేశిక్ష, ఇవి 'హాద్' శిక్షలు. 'హాద్' అనగా ఎల్లలు లేదా అవధులు అని అర్థం. ఆ శిక్షలు శాస్త్రీయంగా నిర్ణయింపబడినందుననూ న్యాయాధి పతులకు వాటిని మార్పు చేసే శక్తి లేక పోవుటం చేతను ఈ శిక్షలు 'హాద్' శిక్షలని పిలువబడినాయి. మరియొక్క శిక్ష పేరు 'తజీర్' అనగా బుద్ధి విచక్షణము ఉపయోగించి విధించే శిక్ష. అతి స్వల్పమైన నేరము, అతి తీవ్రమైన నేరమయినపుడు దానికి విధించే శిక్ష నిర్ణీతమైంది కాక న్యాయాధీశుని విచణాత్మక బుద్ధికి వదలి వేయబడును. దీని వలన న్యాయాధీశుడు ఇష్టం వచ్చిన రీతిలో అసంబద్ధమైన శిక్షల్ని విధించే ప్రమాదానికి దండ వ్యవస్థ గురియైంది.

మూడవరకపు శిక్ష 'కీసా' లేదా ప్రతికార చర్య దీనికి బదులుగా 'దీయా' అనగా ధనాన్ని స్వీకరింపవచ్చును. ఇది మహమ్మదీయ దండ న్యాయం యొక్క సూక్ష్మస్వరూపం. కాలక్రమంలో ఈ పద్ధతుల్ని కొంత సంస్కరించారు. భారతీయ శిక్షాస్మృతిని క్రీ॥శ॥ 1860లో చట్టబద్ధ మొనర్చి నందువల్ల దండన్యాయ మంతా సక్రమమైన పద్ధతిలో రూపొందింపబడింది.

---

34. అం. వి. సర్వస్వము - 11 సంపుట - పుట 38
35. ఇది నేటి భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 1302 క్రింద శిక్షార్హం
36. ఇది నేటి భారతీయ శిక్షాస్మృతిలో సెక్షన్ 304 క్రింద శిక్షార్హం
37. ఈ శిక్ష నేటికిని GULF దేశాల్లో అమల్లో ఉంది.

# భారతీయ ఆధునిక దండన్యాయ ప్రక్రియ

దండన్యాయపరిపాలనను సరిగా కొనసాగించుటలోనే దేశ శాంతి భద్రతలు ఆధారపడి వున్నాయి. శిక్షా పాత్రులను అవసరమైనంతవరకు శిక్షించుట నిర్దోషులకు శీఘ్రంగా వారి నిర్దోషిత్వాన్ని ఋజువుచేసుకునేందుకు, అవకాశం కలిగించటం దండ ప్రక్రియ యొక్క పరమ ప్రయోజనము. ఈ సందర్భంలో మనుస్మృతి లోని ఈ క్రింది శ్లోకము మనన యోగ్యమైంది.

"దణ్డ, శాస్తి ప్రజాః స్సర్వాదణ్డ ఎవాభిరక్షతి

దణ్డ, సుప్తేషు జాగర్తి దణ్డః ధర్మం విదుర్బుధాః"

**(మను 7 - 12)**

దండనయే ప్రజల్ని శాసిస్తూ ఉంది అందరిని దండనయే రక్షిస్తుంది. వారు నిద్రపోయేటపుడు కూడ వారిని కాపలా కాస్తుంది. దండనము ధర్మము ఒకటే నని బుధుల అభిప్రాయం.

ఆధునిక దండ ప్రక్రియ పద్ధతిలో రెండు విభిన్నమైన విధానాలు కనిపిస్తున్నాయి. ఆంగ్లో-అమెరికన్ ప్రక్రియావిధానం ఒక తీరుగా ఉంటుంది. యూరోపియన్ ప్రక్రియా విధానం మరొక రకంగా ఉంటుంది. భారత దేశంలో ఆంగ్లో-అమెరికన్ విధానంలో ముద్దాయి[38] రక్షణకు ప్రాముఖ్యము అధికం.

నేరాలు 'సంజ్ఞేయ'[39], 'అసంజ్ఞేయా'[40] లని వర్గీకరింపబడ్డాయి. సంజ్ఞేయ నేరాలు అతి దుష్టమైన నేరాలు. దండన్యాయాధిపతియొక్క అధికార పత్రము లేకుండానే ఇలాంటి నేరాల్ని రక్షక భట వర్గాలు దర్యాప్తు చేయవచ్చు. అసంజ్ఞేయ నేరాల్ని దండన్యాయాధిపతి యొక్క అధికార పత్రము పొందిన తర్వాతనే విచారింప వలసి ఉంటుంది. ప్రస్తుత దండ ప్రక్రియపై

---

38. నేటి న్యాయవ్యవస్థలో దీన్నే ప్రభుత్వం Burden of proofగా వ్యవహరిస్తుంది. భారత సాక్ష్య చట్టం ద్వారా ఇది ముద్దాయికివ్వబడిన రక్షణ. నేరారోపణ అధికారే నేరం ఋజువు చేయాల్సి ఉంటుంది.
39. Cognizable offence
40. Non cognizable offence

శాసనాధికారము రాష్ట్ర శాసన సభలకు, కేంద్ర పార్లమెంటుకు కూడ కలదు. క్రీ॥శ॥ 1898లో దండ ప్రక్రియ సంహిత[41] (Cr.P.C) రూపొందింపబడింది. 1974 సం॥లో ఇది పూర్తిగా సవరింపబడింది.

వారన్‌హేస్టింగ్స్ 1672 సం॥లో బెంగాల్, బీహార్, ఒరిస్సా నగరేతర ప్రాంతాలకు ప్రత్యేక న్యాయ పద్ధతిని ప్రవేశ పెట్టాడు. దానిని బట్టి నిర్దుష్ట విషయాలకు దేశీయ న్యాయం వాడబడునట్లు స్పష్టపరచబడింది. ఈ న్యాయ పద్ధతిని అనుసరించి భారత దేశానికి వర్తింపజేయబడిన పార్లమెంటు చట్టాలు అన్ని కోర్టుల్లోను అమలు జరుపవలసి ఉండినది. అవి లేనపుడు స్థానిక ప్రభుత్వముచే జారీచేయబడిన Regulations వర్తిస్తాయి. ఉత్తరాధికార, వారసత్వం, వివాహం, కులమత సంస్థలకు సంబంధించిన విషయాలలో వ్యాజ్య కక్షిదారులు హిందువులైనచో హిందూ ధర్మాలను, మహమ్మదీయులైనచో ఇస్లాం ధర్మాలను వారికి వర్తింపజేయ బడతాయి.

హైకోర్టులలోను, కంపెని కోర్టులలోను న్యాయాధికారులుగా ఆంగ్లేయులు నియమింపబడ్డారు. వారు అంగ్లన్యాయసూత్రాలపై ఆధారపడి నిర్ణయాలను తీసుకొనుచుండేవారు. అంగ్లన్యాయానికే ప్రత్యేకమైన సాంకేతిక న్యాయసూత్రాలను కూడ భారత దేశములో వర్తింపచేసారు. వారు ధర్మం సమతాత్మక న్యాయం, సిద్ధాంతీకరణలను అనుసరించి నిర్ణయాలను గైకొనేవారు. కొంతకాలము గడిచే సరికి అంగ్ల న్యాయసూత్రాలకు బదులు క్రోడీ కరింపబడిన న్యాయాన్ని ప్రవేశ పెట్టడం తప్పని సరియైంది. బ్రిటీష్ న్యాయమూర్తులు హిందు ధర్మశాస్త్రంపై అభిప్రాయాల్ని తెలుపగల దేశీయ పండితుల సహాయంతో న్యాయ నిర్వహణ చేసెడివారు. క్రీ॥శ॥ 1864లో ఈ పద్ధతి రద్దు చేయబడింది. భారత దేశంలో బ్రిటీష్‌వారి ఆధిపత్యం సుస్థిరంగా నెలకొనిన తర్వాత ఆంగ్లేయ న్యాయశాస్త్రాన్ని ఆధారం చేసుకొని భారతీయులకు వర్తించే న్యాయావళిని క్రోడీకరించటం అభిలషణీయమని ప్రభుత్వము గ్రహించింది.

---

41. Criminal Proceedure code.

క్రీ॥శ॥ 1834లో లార్డు మెకాలే, జె.ఎమ్. మేలోడ్, సి.డబ్ల్యు అండర్ సన్, F. Millet అనే వారు శిక్షాస్మృతి (Penal code) సివిల్ ప్రక్రియ సంహిత (Civil procedure code), అవధి నిర్ణయ చట్టం (Law of limitations)లకు ముసాయి దాలను తయారు చేసారు.

హిందూ ధర్మశాస్త్రాన్ని శాసనాత్మకంగా క్రోడీ కరించాల్సిన అవసరం ఉన్నదా? అనే అంశంపై భారతీయ మేధావులు ఆసక్తిని కనబరిచారు. న్యాయ శాస్త్రాభివృద్ధికై క్రోడీకరణ అవసరమని వారు అభిప్రాయ పడ్డారు. యునైటెడ్ స్టేట్స్ న్యాయశాస్త్రవేత్త రాస్కో పౌండ్ ఈ క్రింది పరిస్థితులు ధర్మశాస్త్ర క్రోడీ కరణకు కారణాలు అని వచించాడు.

1. దేశానికి న్యాయ శాస్త్ర విషయిక సంస్కృతి లేనందున వివిధమైన శాస్త్ర సామగ్రి లేక పోయింది.

2. నాడు ఆచరణలో ఉన్న న్యాయ వ్యవస్థ మిక్కిలి ప్రాచీనము, దురవగాహము, సందిగ్ధాంశ సంకలితము.

3. చట్టనిర్మాణం చేయగలిగినట్టి సమర్థమైన సాధనాంగాలు అభివృద్ధి పొందడం.

4. సమాజానికి ఏకైక న్యాయ వ్యవస్థ అవసరమై ఉండగా దేశీయ న్యాయ వ్యవస్థలో వైవిధ్యము తలెత్తి బహువిభాగాలుగా రూపొందడం.

   పై పరిస్థితుల్లో కొన్ని నిస్సందేహంగా నాటి హిందూ సమాజంలో కన్పించాయి. కనుకనే హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ అవసరమైంది. దాని పరిణామ ఫలితంగా భారతీయ శిక్షాస్మృతి, వగైరా చట్టాలు రూపొందింపబడినవి. వాటి సంగ్రహస్వరూపము పరిశీలినార్హము.

# భారతీయ శిక్షాస్మృతి సంగ్రహ - స్వరూపము

చట్టబద్ధము కాని చర్యలు అన్నీ నేరములనబడతాయి. అదే విధముగా చట్టబద్ధముగా చేయవలసిన చర్యలు చేయక పోయినా, చేయకూడని చర్యలు చేసిన నేరాలే. ఈ నేరాలన్నింటికి శిక్షాస్మృతిలో శిక్షలు నిర్దేశింపబడినవి. గతంలో శిక్షాస్మృతి ఇదమిద్ధంగా చెప్పలేకపోయినా, నేడు శిక్షలన్నింటికి భారతీయ శిక్షాస్మృతి ప్రామాణిక గ్రంధము. ఆ శిక్షాస్మృతికి అను బంధంగా మరికొన్ని నేరాలను-శిక్షలను ప్రాంతీయ మరియు ప్రత్యేక చట్టముల (special and local laws) క్రింద నిర్దేశించబడినవి. నేరాలు, శిక్షలు పలురకాలుగా శిక్షాస్మృతిలో క్రోడీకరింపబడినవి. వివిధ నేరాలు, వాటి శిక్షలు పరిశీలించే ముందు శిక్షాస్మృతి సంగ్రహ స్వరూపము తెలుసుకొనుట ఎంతైనా అవసరము.

ప్రస్తుత భారతీయ శిక్షాస్మృతిని (Indian penal code) బ్రిటీషు పరిపాలకులు క్రీ॥శ॥ 1860 సం॥లో అక్టోబరు 6న ప్రవేశ పెట్టారు. Lord మెకాలే అను ఆంగ్ల న్యాయ కోవిదుడు మరియు వారి బృందము[41A] ఈ శిక్షాస్మృతి కి సంకలన కర్తలుగా వ్యవహరింప బడ్డారు. భారతీయుల కొరకు తయారు చేయబడిన శిక్షాస్మృతి గనుక ఇది"భారతీయ శిక్షాస్మృతి". అని వ్యవహరింప బడుతున్నది. ఈ శిక్షాస్మృతి జమ్ము మరియు కాశ్మీరు రాష్ట్రములో తప్ప, భారత దేశమంతటా వర్తిస్తుంది. అంటే భారతీయులందరికీ ఈ శిక్షాస్మృతి వర్తిస్తుంది. భారత భూభాగముపై విదేశీయ పౌరులెవ్వరైనా నేరము చేసినా, ఈ చట్టము వర్తిస్తుంది. అయితే భారత త్రివిధములైన సైనిక దళాలకు ఇది వర్తించదు.

---

**41A**. "The Indian penal code was drafted by the first Indian law commission of which Mr. (afferwords Lord) Macaulay was the President and Macleod. Anderson and Millet were the commissioners. They drew not only upon English and Indian laws and regulations but also upon living storne's lousiana code and the code Napoleon. The draft code was submitted to the Governor General of India in council in 1837. It underwent further revision at the hands of Sir Barnel peacock, Sir J.W. Colville and several others, and it was completed in 1850. It was presented to the legislative council in 1856 and was passed an October 6th 1860. (Extract from Law of crimes)

ఈ శిక్షాస్మృతి మొత్తము 23 అధ్యాయాలుగా విభజింప బడినది. తిరిగి ప్రతి అధ్యాయం విభాగాలుగా (సెక్షన్లుగా) విభజింపబడినది. ఇందులో: మొత్తము సెక్షన్ల సంఖ్య 511. పై తెలిపిన ప్రతి అధ్యాయంలో ఒక్కో ప్రత్యేక విషయం లేదా ప్రత్యేకమైన నేరాలు - శిక్షలు పొందు పరచబడినవి. అవి వరుసగా

1. ఉపోద్ఘాతము
2. సాధారణ వివరణలు
3. శిక్షలు
4. సాధారణ మినహాయింపులు
5. నేర ప్రోత్సాహము

5.ఎ. ఎన్నికల నేరాలు

6. దేశ ద్రోహ నేరాలు
7. భారత సాయుధ దళాల కోసం సంబంధించిన నేరాలు
8. ప్రజాశాంతికి భంగము కలిగించు నేరాలు.
9. పబ్లిక్ సర్వెంట్లకు సంబంధించిన నేరాలు

9ఎ. ఎన్నికల నేరాలు

10. చట్టబద్ధమైన తప్పుడు సాక్ష్యము, పబ్లిక్ సర్వెంట్లు తప్పిదాలు
11. ప్రజాన్యాయ సంబంధమైన నేరాలు
12. నాణెములు మరియు ప్రభుత్వ స్టాంపులు సంబంధించిన నేరాలు
13. తూనికలు కొలతలకు సంబంధించిన నేరాలు
14. ప్రజారోగ్యము, భద్రత, పారిశుద్ధ్యము, నీతికి సంబంధించిన నేరాలు

15. మత సంబంధమైన నేరాలు

16. మానవ దేహ సంబంధమైన నేరాలు

17. ఆస్తినేరాలు

18. పత్రాలు, ఆస్తి గుర్తులు సంబంధించిన నేరాలు

19. నమ్మక ద్రోహ నేరాలు

20. వివాహ సంబంధమైన నేరాలు

21. పరువు నష్టము

22. క్రిమినల్ ఇంటిమిడేషన్, మరియు అన్నాయన్స్

(భయపెట్టుట, అవమానము మరియు ఉపద్రవము)

23. నేర ప్రయత్నం

పై నేరము లన్నింటికి ఆయా విభాగాలలో నేరములను గురించి, వివరణలు, శిక్షలు తెలుపబడినవి. ఒక్కో అధ్యాయాన్ని గురించి స్థూలంగా పరిశీలిస్తే క్రింది అంశాలు గ్రహింపవచ్చు.

**1. అధ్యాయం :** ఇందులో భారతీయ శిక్షాస్మృతి ఉపోద్ఘాతం వివరింపబడింది. అంటే స్మృతి పుట్టు పూర్వోత్తరాల వివరాలు ఇవ్వబడ్డాయి.

**2. అధ్యాయం - సాధారణ వివరణలు :** దీనిలో నేర సంబంధమైన వివరాలు ఇవ్వబడినవి. ఒక పదము చట్టములో వాడ బడుతుందంటే దానికి నిఘంటువు లోని అర్థము వచ్చునట్లు ఆ పదాన్ని న్యాయ వ్యవహారాల్లో ఎలా గ్రహించాలో నిర్దేశించబడింది. ఉదాహరణకు, విభాగము 10లో పురుషుడు-స్త్రీ (Man-Woman) అన్నపదాలకు వయో తారతమ్యాలు లేని స్త్రీ-పురుషుడు అని అర్థాలు చెప్పుకోవల్సిందిగా ఆదేశించారు. దీని బట్టి బాలుడు, బాలిక, ప్రౌఢ, ముగ్ధ, యువకుడు, యువతి ఇలాంటి పదాలు వాడవలసిన పనిలేదు.

## ఇంజక్షన్ ద్వారా మరణ శిక్ష

అమెరికా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో అనేక హత్యలు చేసి సంచలనం సృష్టించిన జాన్ వేనీగేనీ అనే నేరగాడికి విధించిన మరణ శిక్షను ఇటీవల అమలు జరిపారు. ముప్పయి ముగ్గురు యువకులు పిల్లలపై అత్యాచారాలు చేసి దారుణంగా చంపినందుకు 1980లోనే గేనీకి మరణశిక్ష విధించారు. తాను అమాయకుడ్ని అంటూ నాలుగుసార్లు ఆయన సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకున్నాడు. అప్పీళ్ళను సుప్రీం కోర్టు తోసిపుచ్చడంతో చివరకు మరణశిక్ష అమలు జరిపారు. మూడు రకాల విషపూరిత రసాయనాలను శరీరంలోకి ఇంజక్షన్ ఇచ్చి మరణశిక్ష అమలు చేశారు. ఇందుకు పద్దెనిమిది నిముషాలు పట్టింది. మరణ శిక్షకు అనుకూలంగాను ప్రతికూలంగాను, చికాగోలోని ఆ జైలు వెలుపల ప్రదర్శనలు జరిగాయి. అమెరికాలో మరణశిక్షకు గురైన ఖైదీలు మూడు వేల మంది ఉన్నారు. 1976లో మరణ శిక్షలను విధించటం పునరుద్ధరించిన తరువాత 237 మందికి ఆ శిక్ష అమలు జరిపారు. మరణ శిక్షలను విధించటం పునరుద్ధరించిన తరువాత 237 మందికి ఆ శిక్ష అమలు జరిపారు. మరణ శిక్షను అమలు జరిపేందుకు 34 రాష్ట్రాలు నేరస్థుడికి విష పదార్థాలను ఇంజెక్షన్ ద్వారా ఇస్తున్నాయి. ఎలక్ట్రిక్ చెయిర్, గ్యాస ఛేంబర్, ఉరి తీయటం కాల్చిచంపటం వంటి పద్ధతుల ద్వారానూ మరణ శిక్షను అమలు జరిపే అవకాశంఉన్నా. ఈ పద్ధతులను అనుసరించటం లేదు. సైనేడ్ గాస్ ఛేంబర్ ద్వరా మరణశిక్షను కొద్దిక్షణాల్లోనే అమలు జరుపవచ్చు. ఇదాహూ, ఉటాహ్ ప్రాంతాలలో కాల్చి చంపటం ద్వారాను, వాషింగ్‌టన్, మాంటానాలలో ఉరితీయటం ద్వారాను ఈశిక్షను అమలు పరుస్తున్నారు. మూడొంతుల మంది అమెరికను మరణశిక్షను సమర్థిస్తున్నారు.

ఈనాడు తేది : **24-5-94**

## ఉరిశిక్ష రద్దు

ఏయే దేశాలు ఎప్పుడెప్పుడు ఉరిశిక్షను రద్దు చేసాయో తెలుసో? ఇటలీ 1948, పశ్చిమ జర్మనీ 1949, బెల్జియం 1863, డెన్మార్క్ 1930, హాలెండ్ 1872, ఆస్ట్రేలియా 1950 పిన్‌లాండ్ 1826లో ఉరిశిక్షను రద్దు చేసాయి.

ఆంధ్రభూమి -4-98 శ్రీ బాబు (రాజమండ్రి)

**3. అధ్యాయం - శిక్షలు :** ఇందులో ప్రస్తుతం అమలులో ఉన్న శిక్షా విధానం గురించి చెప్పబడింది. విభాగం 53 ప్రకారం శిక్షలు ఆరు విధములు

1. మరణశిక్ష (Death)
2. జీవిత ఖైదు
3. ద్వీపాంతర వాసము (ఇది తీసి వేయబడినది)
4. కారాగార వాస శిక్ష (ఇందులో కఠిన కారాగార శిక్ష మరియు సాధారణ కారాగార వాస శిక్ష)
5. ఆస్తి దండుగ
6. జరిమానా (Fine)

పై వివరాలను బట్టి అత్యున్నతమైన శిక్ష మరణశిక్ష అని అత్యల్పము జరిమానా అని మనకు తెలుస్తుంది. కొన్ని సందర్భాలలో జైలు శిక్ష జరిమానాగా కాని, జరిమానా జైలు శిక్షగా కాని మార్చుటకు వీలు కల్పించబడింది. అదే విధంగా వాటికి పరిధి కూడా నిర్ణయించబడింది.

ఉదాహరణకు : సాధారణ దొంగతనమను శిక్షకు సెక్షన్లు 379-380 ప్రకారము 3 సం|| నుండి 7 సం||ల వరకు జైలు శిక్ష వేయబడును. స్త్రీ మానభంగము నేరంలో ఎట్టి పరిస్థితిలోను 7సం||లకు శిక్ష తగ్గకూడదు. మరికొన్ని నేరాలలో జరిమానా విధించు అపరాధ రుసుము కూడ పరిస్థితులు నిర్దేశిస్తాయి.

**3. సాధారణ మినహాయింపులు :** భారతీయ శిక్షాస్మృతిలో కొన్ని నేరాలకు మినహాయింపు ఇవ్వబడినది. అంటే ఒక వ్యక్తి కొని పరిస్థితులలో ఒక నేరము చేసినప్పటికి అది నేరముగా ఎంచబడక ఆ వ్యక్తులు శిక్షల నుండి మినహాయించబడతారు.

సెక్షను 100 ప్రకారం ఒంటరిగా ఉన్న స్త్రీ తన శీల రక్షణలో అగంతుకున్ని చంపినా, ఆమె నేరస్థురాలుకాదు. 7సం||ల లోపుపిల్లలు ఎలాంటి నేరము చేసినా నేరం కాదని సెక్షను 82 నిర్దేశిస్తుంది.

అంటే పరిస్థితులను బట్టి నేరస్థులను ప్రభుత్వమే చట్టపరిధి నుండి మినహాయిస్తుంది.

**5. అధ్యాయము** : నేరస్థులతో పాటు, నేరం ప్రోత్సహించిన కుట్రదారులకు కూడ చట్టం దృష్టిలో శిక్షించబడవలసిందే అని తెలుపబడింది.

**6. అధ్యాయము** : దేశ ద్రోహనేరాలను గురించి విపులంగా తెలుపబడింది.

**7. అధ్యాయము** : భారతదేశ త్రివిధముల్తైన సాయుధ దళముల సంబంధించిన నేరాలను గురించి తెలుపుచున్నది.

**8. అధ్యాయము** : ప్రజాశాంతికి భంగము కలిగించు నేరాలు, వాటికి శిక్షలను గురించి తెల్పబడినవి. ఇందులో వచ్చేవే దొమ్మి (rioting), జగడము (affray) (సెక్షను 146, నుండి 159) మొదలగు నేరాలు.

**9. అధ్యాయము** : లో పబ్లిక్ సర్వెంట్లు (Publicservents)గా వుంటూ ఇందులో నిర్దేశించిన నేరాలు ఏమైనా చేస్తే, వారికి ప్రత్యేక శిక్షలు తెలుపుబడ్డాయి. (పబ్లిక్ సర్వెంటు ఎవరు అనేది తెలుపబడింది)

**10. అధ్యాయం** : పబ్లిక్ సర్వెంట్సు చేసే నేరాలను గురించి తెలుపుతుంది.

**11. అధ్యాయం** : లో ప్రజాన్యాయ సంబంధమైన నేరాలలో తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు సమాచారం అందించిన వారికి శిక్షలు ఆదేశించబడినవి.

**12. అధ్యాయం** : ఇందులో ప్రభుత్వ నాణెములు, స్టాంపులకు సంబంధించిన నేరాలను గురించిన వివరాలు తెలుపబడినవి.

**13. అధ్యాయం** : లో తూనికలు, కొలతలకు సంబంధించిన నేరాలకు శిక్షలు పొందు పరచబడినవి.

**14. అధ్యాయం** : ప్రజా ఆరోగ్యం భద్రత, పారిశుధ్యము, నీతికి, సంబంధించిన నేరాలు, శిక్షలు తెలుపబడినది.

**15. అధ్యాయం** : భారత పౌరుల మత సంబంధమైన వివిధ అంశాలు విశ్లేషించబడినవి.

**16. అధ్యాయం :** మానవ, దేహ సంబంధమైన వివిధ అంశాలు నేరాలు శిక్షలు విశ్లేషించబడినవి.

**17. అధ్యాయం :** చరాస్తి సంబంధమైన నేరాలు విపులంగా వివరించబడినవి.

**18. అధ్యాయం :** లో పత్రాలు (documents) ఆస్తుల గుర్తుల (చిహ్నాలు) సంబంధించిన నేరాలను గురించి విశదీకరించడమైనది.

**19. అధ్యాయం :** ఇందులో నమ్మక ద్రోహానికి సంబంధించిన నేరపూరితమైన అంశాలను గురించి తెలుపబడినది.

**20. అధ్యాయం :** పరువు నష్టములకు సంబంధించిన నేరాలను గురించి వివరించబడింది.

**21. అధ్యాయం :** దీనిలో స్త్రీ, పురుష వివాహ సంబంధమైన నేరాలు చర్చించబడినది.

**22. అధ్యాయం :** నేరోద్దేశంతో భయపెట్టుట, అవమానించుట "ఉపద్రవము" కలిగించుట అను అంశాలపై విపులీకరించడమైనది.

**23. అధ్యాయం :** నేర ప్రయత్నం చేసినవారు కూడ నేరస్థులే అని తెలుపుచూ శిక్ష తెలుపబడింది.

భారతీయ శిక్షాస్మృతితో పాటు, అందులో పొందు పరచబడకుండా, ప్రాంతాలను బట్టి, కాలాన్ని బట్టి బయట పడ్డ నేరాలు ప్రభుత్వ దృష్టిలోనికి రాగా, వాటిని ప్రత్యేక మరియు ప్రాంతీయ చట్టాలని (Special and Local laws) పేరుతో మరికొన్ని శిక్షలను ప్రస్తుత ప్రభుత్వం అమలులో పెట్టింది. దీనికి కారణమేమంటే కొన్ని కొన్ని నేరాలు, మొదట్లో లేకపోయినా తర్వాత కాలానుగుణంగా ఏర్పడ్డాయి. వాటి కొరకు ప్రత్యేకంగా చట్టం చేయవలసిన అవసరం ప్రభుత్వం వారికి ఏర్పడి ప్రత్యేక చట్టాలు అమలు చేసింది. అందుకు తార్కాణాలుగా ఆంధ్రప్రదేశ్ అబ్కారి చట్టము, తమిళనాడులో అమలులేదు, "భారతీయ పోలీసు చట్టము" అనునది ప్రత్యేకంగా పోలీసు శాఖకు మాత్రమే సంబంధించింది.

ఈ ప్రత్యేక మరియు ప్రాంతీయ చట్టాలు ఎన్నైనారావచ్చు. కొన్ని రద్దుచేయబడవచ్చు, వీటి స్థానంలో మార్పులతో చేర్పులతో క్రొత్తవి రావచ్చు. ఉదా: గతంలో Suppression of Immoral Traffic of woman and girls Act ను కొద్ది మార్పులతో The Immoral Traffic Act of woman and Girls (prevention) Actగా మార్చడం జరిగింది. అలాగే opium Actను రద్దు పరచి ఇప్పుడు Narcotic Drug and Psychotropic Actగా మార్చడం జరిగింది.

చట్టాలు ఎన్ని వచ్చినా శిక్షా విధానంలో మార్పులేదు. భారతీయ శిక్షాస్మృతిలో 3వ అధ్యాయంలో తెలిపిన శిక్షల్లోని రకాలు ఎలాంటి మార్పులేదు. కాకపోతే జరిమానా మొత్తములో కొన్ని కనిష్ఠ, గరిష్ట[42] పరిమితులు విధించబడినవి.

న్యాయావళి పరిణామాన్ని పరిశీలిస్తే సమాజ వికాసానికి న్యాయశాస్త్ర పరిమితికి సన్నిహిత సంబంధమున్నట్లు కన్పిస్తుంది. వేదకాలంలో పితృస్వామ్య కుటుంబాలు సమాజానికి మూల కందంగా ఉండేవి. ఆ కుటుంబాలు కులపెద్ద అధీనమందుండి అతని ఆజ్ఞల్ని పాటిస్తూఉండేవి. రోమనులు ప్రారంభ దశ కూడ ఇట్టిదే. ఆ సామాజిక వ్యవస్థలో పితృ ఆదేశాలే న్యాయావళి గా చెలామణి కావటంతో వేరే న్యాయాము జనించే అవకాశములేదు. అనంతర దశలో రాచరిక వ్యవస్థ రూపొంది రాజుకు దండనాధికారమివ్వబడింది. కాని ఈ దండనాధికారం విచారణ సల్పి దోషాన్ని నిర్ణయించే అధికారంగా ప్రారంభ దశలో కన్పించదు. రాజు యొక్క ప్రబలశక్తిచే పేరు మోసిన అపరాధులు శిక్షింపబడుటయే నాటి దండనాధి కార ప్రయోజనం.

శ్రీరాముడు శంభూకుని శిక్షించటం ఇలాంటిదే దండనాధికారం. న్యాయ పాలనాధికారంగా పరిణమించుట క్రమంగా ఏర్పడిన మార్పుగా కనిపిస్తుంది. పితృక్రమాను గత కుటుంబాలనుండి స్మృతుల కాలమునాటికి అవిభక్త కుటుంబాలుగా రూపొందినవి. పితరుల ఆస్తియందు హక్కు కలుగటంలో, న్యాయావళి విస్తృతం గాజొచ్చింది. స్మృతులకు కూడా న్యాయమూలాలస్థాయి

---

42. Norcoticd rugs and Psyco Tropic Act లో కనీస జరీమానా లక్ష రూపాయలుగా ఆదేశించబడింది.

చేకూరింది. స్మృతుల కాలం నాటికి రాజు న్యాయపరిపాలనాధికారిగా వివాదాల్ని పరిష్కరించడం సర్వసాధారణమైనది. దండనాధికారంతోపాటు ఋణము, నిక్షేపము మొ॥ వ్యావహారిక వివాదాల్ని పరిష్కరించడం అవసరమైంది. ఈ వివాదాలు ఎక్కువయినందువల్ల రాజు స్వయంగా న్యాయపాలన చేయటానికి తోడు "ప్రాడ్వివాక్" లను నియమింపవలసి వచ్చింది. వాది, ప్రతివాదులను ప్రశ్నించేవాడు 'ప్రాట్' సభ్యుల సహాయంతో వాది, ప్రతివాదుల కథనాన్ని పరిశీలించి సంగత, అసంగతాల్ని తెలుసు కునేవాడు వివేకుడు. ఈ రెండు పనులు చేసేవాడు ప్రాడ్వివాక్(Judge) ఈ ప్రాడ్వివాక్‌లు, న్యాయ సభలు ఏర్పడడం వివాదాలు అధికమైనవని సూచిస్తున్నాయి.

స్మృతులేగాక సదాచారము ముఖ్యమైన న్యాయమూలముగా అంగీకరించబడింది. మీమాంస శాస్త్ర పారంగతుడైన కుమారిలభట్టు, సదాచారము కూడ న్యాయమూలమని సమర్థించాడు.[43] స్మృతికర్తలు తమ కాలాల్లో అమల్లో ఉన్న ఆచారాల్ని తమతమ స్మృతుల్లో చేర్చుకున్నారు. ఈ విధంగా స్మృతుల ఆచారాలు అన్యోన్యంగా ఒకదానిని, మరియొకటి ప్రభావితము చేస్తూ న్యాయమూలాలుగా పరిఢవిల్లినవి.

న్యాయాధీశులు కేవలము ధర్మశాస్త్రాన్ని అనుసరించుట చాలదనీ, యుక్తిరహితమైన నిర్ణయాలవల్ల ధర్మహాని కలుగుతుందని కాత్యాయనుడు ఉద్బోధించాడు.[44]

శ్లో॥ " కేవలం శాస్త్ర మాశ్రిత్యసకర్తవ్యోహినిర్ణయః

ముక్తిహీనే వచారేమ ధర్మహాని ప్రజాయతే"

దీని వలన న్యాయ స్థానాలు తార్కిక సరణిని ఆశ్రయించాలని స్పష్టమవుతుంది. ఇది కూడ బాగా వికాసం చెందిన న్యాయ వ్యవస్థ లక్షణం.

న్యాయావళికి ఆచారాలు న్యాయస్థాన నిర్ణయాలు మాత్రమే న్యాయమూలాలుగా ఉన్నంత కాలము సమాజ వ్యవస్థలో మార్పులు త్వరత్వరగా

---

43. ఆం. వి. స. 11 సం- పుట 95

44. ఆం.వి.స. 11 సం-పుట 96

వచ్చేందుకు అవకాశం లేదు. శాసనం న్యాయమూలమైనపుడు గాని శీఘ్రంగా సమాజంలో మార్పుల్ని ప్రవేశ పెట్టలేము. భారత దేశానికి ఆంగ్లేయులు వచ్చేంతవరకు ఈ న్యాయమూలం యొక్క ఉపయోగం భారతీయులకు తగినంతగా బోధపడినట్లు కనిపించదు. రాజుకు శాసనాధికారమున్నా అది ధర్మశాస్త్రాన్ని మార్చేందుకు ప్రయోగింపబడినట్లు ఆధారాలు లేవు. కుటుంబ వ్యవహారాలు, వివాహం, వారసత్వము మొ||వాని విషయంలో ఆంగ్ల ప్రభుత్వము కూడ హిందూన్యాయ శాస్త్రాన్ని హిందువులకు వర్తింపచేసింది. అట్లే మహమ్మదీయులకు వారి న్యాయావళిని పై విషయాలందు అనుసరించుటకు అవకాశమిచ్చింది. ఈ న్యాయావళి యందు నిష్ణాతులైన పండితులు, మాల్వీలు కోర్టులకు వచ్చి, హిందూ, మహమ్మదీయ ధర్మశాస్త్ర విషయాలు వచ్చే దావాలలో సలహానిస్తుండేవారు. ఈ వ్యవస్థ క్రీ||శ|| 1864లో అంతరించింది. అప్పటికి ధర్మశాస్త్రాలు ఆంగ్లంలోనికి అనువదింపబడినవి. విలియమ్ జోన్స్, కోల్‌బ్రుక్ మొ||వారు ఈ ఉద్యమానికి మూలస్తంభాలు.

శాసన నిర్మాణ శక్తిని వినియోగించి హిందూ న్యాయావళిని మార్చటం, సంస్కరించుట నిరసించుట క్రీ||శ|| 1850, 1946సం||ల మధ్య చట్టాల వల్ల జరిగింది. స్వాతంత్ర్యలబ్ధితో పాటు (1947) పటిష్టమైన న్యాయ పాలన వ్యవస్థ ఆంగ్లేయ పాలకుల నుండి గైకొనడం తటస్థించింది. ఆంగ్లేయులతో ఈ వ్యవస్థకు సంబంధం 6 - 2 - 1950 నుండి తెగిపోయింది. ఆనాడు అప్పటివరకు ఉన్నతమ న్యాయస్థానంగావ్యవహరించిన ప్రివ్యూకౌన్సిల్ ఇండియన్ అప్పీళ్ళు వినుటకు తుదిసారి సమావేశమయింది. అప్పటి నుండి భారతీయ న్యాయవ్యవస్థ 'సుప్రీమ్‌కోర్టు' ఉన్నతమ న్యాయ మూలంగా జాతీయ వ్యవస్థగా రూపొందింది.

స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత భారతీయ రాజ్యాన్ని "శ్రేయోరాజ్యం"గా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమైనవి. శ్రేయోరాజ్యము సమాజక్షేమ కార్యకలాపాల్ని భారీఎత్తున సాగిస్తుంది. ఈ కార్యకలాపాల్ని క్రమబద్ధము చేసేందుకు అనువైన న్యాయావళి సృష్టింపబడుతూంది. పారిశ్రామిక రంగంలో

యజమాని కార్మికుల సంబంధం వ్యవసాయ రంగంలో భూకామందు, ముక్తేదారులు శ్రామికులు సంబంధాల్ని నిబంధించే చట్టాలు, భిక్షాటకులు, దేశద్రిమ్మరులు, పణ్యాంగనలు, భ్రష్టాచారులు, బాలనేరస్థులు మొ|| వారిని సంస్కరించేందుకు అనువైన చట్టాలు, జాతీయ భీమా, నిరుద్యోగ భీమా, జాతీయ రవాణా సౌకర్యాలు స్థానిక స్వపరిపాలనా సంస్థల స్థాపనా మొ|| వానికి సంబంధించిన చట్టాలు శాసన మండలాల నుంచి పుంఖాను పుంఖాలుగా వెలువడుచున్నవి. వీటి ఆశయం న్యాయావళి ద్వారా శ్రేయోరాజ్య అవతరణం. ఈ ఆశయం ఈ క్రింది పేర్కొన బడిన ప్రాచీన ఋషులు ఆశయంతో ఏకీభవిస్తుంది.45

శ్లో|| " సర్వే భవన్తు సుఖినో సర్వేవన్తు నిరామయః

సర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిద్ధాః ఖ భాగ్భవేత్"

---

45. ఆం. వి. స. 11 సం-పుట 96

## రెండవ అధ్యాయం

# స్మృతులు - శిక్షల తీరుతెన్నులు

మనుస్మృతి : సర్వధర్మాలకు మూలమైంది వేదం.

"వేదఖిలో ధర్మమూలం స్మృతిశీలే చతద్విధామ్
ఆచారశ్చైవ సాధూనామాత్మస్తుష్టిరేవచ"

వేదార్థాలు సామాన్య మానవులకు బోధపడవు. ఆ వేదాల నెరిగిన వారిచే రచితములైనవి స్మృతులు. దేశకాలాల ననుసరించి వేద విరుద్ధంకాని రీతిలో మునులు స్మృతుల్ని రచించారు. సామాన్య మానవులకు అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నించారు. స్మృతులలో కెల్ల 'మనుస్మృతి' అతి ముఖ్యమైంది, అతి ప్రాచీనమైంది. ఇది పురాతన ధర్మశాస్త్రము. సంపూర్ణ మానవ విలువలందు పొందు పరిచబడినాయి. మనుస్మృతి కేవలం ఒక దేశానికిగాని ఒక వర్గానికిగాని, సంబందించిందికాదు. అది సమస్త జనావళి కోసం రూపొందిన ధర్మ శాస్త్రం నాడు వెలిగిన ఒక కాంతి దీపం. జగదుత్పత్తి విషయాలనుంచి, కర్మఫల విధానం వరకు గల సర్వవిషయాలు, సర్వధర్మాలు మానవ జీవితవిలువల విశేషాలు ఇందులో స్పష్టంగా ఆవిష్కరింపబడినాయి.

మనుస్మృతిని చాలా మంది అనువదించారు.[1] మనుస్మృతిని ప్రతి ఒక్కరు చదివి, సారాన్ని గ్రహించవలసిన మానవ ధర్మశాస్త్రం గనుక దీనికి ఎన్నో వాఖ్యానాలు అనువాదాలు వెలువడ్డాయి. ఈ అనువాదాల వాఖ్యానాలు వెలుగులో నడచి అ శాస్త్ర సాగరంలోని అణిముత్యాల్ని వెలికి తీయడం పరిశోధకుల కర్తవ్యం. ఈ పరిశోదన పరిధిలో మనుస్మృతిలో పేర్కొనబడిన పలురకాల నేరాలు, వాటికి విధింపబడే శిక్షల తీరుతెన్నులు నిశితంగా పరిశీలించి పేర్కొనడమే ప్రధాన ఆశయం.

---

1. మనుస్మృతి - అనువాద కర్త - మట్టి కృష్ణారెడ్డి

మనుస్మృతిలో ఏడు, ఎనిమిది, పదునొక్కండు అధ్యాయాలలో దండనీతిని గూర్చిన -అంశాలు విశదీకరింపబడ్డాయి. మనుస్మృతిలోని సప్తమాధ్యాయంలో రాజుకు గల దండనాధికారము హేతుబద్ధంగా పేర్కొనబడింది.

శ్లో॥" సో అగ్నిర్భవతి వా యుశ్చసో అర్కసోయస్య

నకు చేరస్సవరుణస్స మహేంద్రః ప్రభావతః"

(మను - 7 - 7)

రాజే అగ్ని, వాయువు, సూర్యుడు, ధర్మరాజు, చంద్రుడు, కుబేరుడు అతడే వరుణుడు, దేవేంద్రుడు. రాజు సకల శక్తి మంతుడని దీని భావం. అతని యందే అన్ని గుణాలు అన్ని ధర్మాలు నిక్షిప్తమైవున్నాయి. కాబట్టే మనువు రాజుకు గల దండనాధికారాన్ని సహేతుకంగా నిరూపించాడు. రాజు తనకు కావలసిన వానిలో ఏది ఇష్టమో ఏది శాస్త్రసమ్మతమో, ఏది శాస్త్ర విరుద్ధమో దానిని విచారించి నిర్ణయిస్తాడు.

"తస్మాత్ ధర్మమ్ ఏమిష్టేషు సవ్య వశ్యేన్న రాధిపః

అనిష్టమ్ చాప్యమిష్టేషుతం ధర్మమ నవిచాలయేత్"

(మను - 7 - 8)

లోకంలో గల సకల ప్రాణుల్ని రక్షించేందుకు బ్రహ్మదండమును సృజించి రాజ కార్యసిద్ధికై మార్గాన్ని సుగమం చేశాడని. మనుస్మృతి తెలుపుతుంది.

" తన్వార్థేసర్వ భూతానాంగోప్తారం ధర్మమాత్మజమ్

బ్రహ్మతేజోమమ దండమ్ సృజత్పూర్వ మీశ్వరః"

రాజు దేశ కాలాల్ని బట్టి ఏ దోషమునకు, ఏ దండనమో శాస్త్ర ప్రకారము పరికించి అపరాధులఎడ దండనమును ఉపయోగింప వలెనో మనుస్మృతి తెలియజేస్తుంది. దండనమే ధర్మహేతువని పెద్దలు పేర్కొన్నారు. దండము సర్వకాల సర్వావస్థల యందు ప్రజల్ని రక్షిస్తుందని మనుస్మృతి ధ్రువీకరించింది.

"దండశ్శాస్తి ప్రజాస్సర్వాదండ ఏవాభిరక్షతి
దండస్సుప్తేషు జాగర్తి దండం ధర్మంవిదుర్బుధాః"

(మను - 7 - 12)

దండాన్ని ప్రయోగింపక పోతే బ్రాహ్మణాదులగు నాలుగు వర్ణాలవారు ఒకరి స్త్రీలను మరొకరు పొంది సంకర జాతి వారౌతారని, అందువల్ల ధర్మార్థ కామమోక్షాలు నశిస్తాయని, దొంగతనము, సాహసము మొ|| వాని వల్ల సకల లోక క్షోభము కల్గుతుందని మనుస్మృతిలో పేర్కొనబడింది. దండనాయకుడైన రాజు జాగరూకత వహించిన, నేరానికి తగినట్లు దండన విధిస్తే ప్రజలు భయభ్రాంతులు లేక హాయిగా జీవించగలరని కూడా మనుస్మృతిలో సూచింపబడింది.

"యత్రశ్యామోలో హితాకు దండచ్చరతి పాపహా
ప్రజాస్తత్ర నముహ్యంతి నేతా చేత్సాధుపశ్యతి."

(మను - 7 - 15)

రాజు సత్య వాదిగా, నిరంతర సత్యాన్వేషిగా సమర్థునిగా ధీశాలిగా, ధర్మార్థకామాల్ని తెలిసిన ధర్మపరుడుగా ఉండాలని మౌనులు అభిప్రాయ పడ్డారు. రాజనీతిని అతిక్రమించిన రాజును బంధు, పుత్ర, మిత్రాదుల తోడ దండం నాశనం చేస్తుందని మనుస్మృతి. లంచాన్ని స్వీకరింపనివాడు, మాటతప్పని వాడు శాస్త్ర పద్ధతిని అనుసరించువాడు, మంత్రుల సహాయం కలవాడు జ్ఞానవంతుడైన రాజు ఈ దండాన్ని చక్కగా నెర వేర్చగలడని మనుస్మృతిలో ఉల్లేఖింపబడింది.

"శుచినాసత్య సంధేనయది శాస్త్రాను సారిణా
ప్రణేతుం శక్యతే దండస్యు సహావేన దమతా"

(మను - 7 - 20)

నృపాలుడు ఎల్లప్పుడు దండధారియై చతురంగ బలాల్ని సిద్ధపరుచుకొని తమ పరాక్రమాన్ని వ్యక్తము చేయాలని కూడ మనుస్మృతి తెలియజేస్తుంది. దండ ధారికి ప్రజలంతా భయపడుతారు కనుక సకల ప్రాణుల్ని దండం చేతనే స్వాధీన పరుచుకోవాలని కూడ మనుస్మృతి తెలియజేస్తుంది.

కృషీవలుడు వరి పొలాలందు కలుపు మొలచినపుడు మాత్రమే తీసివేసి ధాన్యాన్ని మాత్రమే కాపాడునట్లు రాజు దుష్టులను చంపి సజ్జనులను కాపాడాలని మనుస్మృతి తెలియజేస్తుంది.

శ్లో|| "యధోద్ధరతి నిర్ధాతో కక్షం ధాన్యాంచ రక్షతి
తధా రక్షేన సోరాష్ట్రం హన్యాచ్చపరిపంథినః"

(మను - 7 - 84)

రాజధర్మాలు, వివేకవంతుడైన రాజు సమాజం పట్ల ప్రదర్శింపవలసిన బాధ్యతలు శత్రు నిర్మూలనా వ్యూహము, అమాయకులు వృత్తి ధర్మాన్ని నిర్వహించే నీతి మంతుల యెడరాజు ప్రదర్శించాల్సిన వైఖరి సవివరంగా మనుస్మృతిలోని సప్తమాధ్యాయంలో వివరింపబడింది.

రాజునేరగాండ్రను కని పెట్టి దండించాలని మనుస్మృతిచెపుతుంది. పిల్లలు లేని భర్తనుండి జీవనాంశము గైకొన్న గొడ్డాండ్రు, భర్త విహీనలు వంశ హీనలగు వనితలు, పతివ్రతలు, విధవలు, రోగిష్టులు, సొత్తులను వారి జీవించివున్నపుడే వారి బంధువులు గ్రహించిన యెడల, ధర్మపరుడైన రాజు వారిని దొంగలను దండించినట్లు దండింప వలెనని మను స్మృతి సూచిస్తూంది.

శ్లో|| " వంధ్యా పుత్రాసు చైవం స్యాద్రక్షణం నిష్కురోసుచ
పతివ్రతా సుచస్త్రీషు విధవా స్యాతు రాసుచ"

(మను - 8 - 23)

ఇతరుల ద్రవ్యాన్ని అపహరించిన దొంగలు దొరికిన ఎడలవారిని ఏనుగులతో త్రొక్కించి చంపాలని మనుస్మృతి పేర్కొంటుంది.

శ్లో|| " ప్రణష్టా ధిగతం ద్రవ్యం తిష్ఠే ద్యుక్తైర ధిష్ఠితం
మాంస్తత్ర చోరాన్ గృహ్నా మాత్రేణ రాజే చేన ఘాతయేత్"

(మను - 8 - 37)

మాటి, మాటికి బుద్ధి పూర్వకంగా నేరం చేయడం, దేశకాలాలను, రేయింబగళ్లు, దేహబలమును, ధన బలమును, గురులాఘవములకు నేరముల యొక్క తీవ్రతను పరికించి రాజు దండించాలి.

" అనుబంధం పరిజ్ఞాయ దేశ కాలౌ చతత్వతః

సారాసరాదౌ చాలోక్యదండం దండ్యేషు పాతయేత్"

(మను - 8 - 70)

మొదటి[2] నేరానికి నేరస్థుని రాజు మందలించి, వాక్ దండాన్ని విధించాలి. మరల అదేనేరం[3] చేస్తే, అతన్ని రాజు చీకొట్టి 'ధిక్ దండనం' విధించాలి. అప్పటికిని అతడు చెడు మార్గాన్ని అనుసరిస్తే ధనాన్ని అపరాధంగా విధించాలి. [4]తిరిగి అతడు నేరం చేసిన యెడల కొరడాలతో కొట్టడం, అంగాన్ని ఛేదించడం మొ|| వధ దండలను విధించాలి.

"వాక్దండం ప్రథమా కుర్యాదిక్దండం తదంతరం

తృతీయ, ధన దండంతు వధ దండమతః పరమ్"

(మను - అష్టమ - 73)

"రాజు నీపై అలిగి యున్నాడు. నిన్ను కాపాడెదను నాకు ధనమిమ్ము". అని రకరకాలుగా మోసపూరిత మైన మాటలు చెప్పి ఇతరుల ధనాన్ని ఎవడపహరిస్తాడో వానిని పరివారంతో కూడ కఠినంగా శిక్షించాలి. కాళ్లు, చేతులు, ముక్కు, చెవులు, తల మొ|| వాటిని ఛేదించుట చేత ప్రకాశంగా దండించాలి.[5]

---

2. Now it is represented in A.P. Probation oftender's Act.

3. నేటి భా.శి.స్మృ. లోని సెక్షన్ 75 కూడ ఇదే ధర్మాన్ని సూచిస్తుంది.

4. ఈ విధానం మనదేశంలో ఇప్పుడు అమలులో లేదు. అయితే కొన్ని ఇతర దేశాలలో ఇప్పటికి ఈ శిక్షను పాటిస్తున్నారు.

5. అవినీతి నేరాల్ని కొన్ని Communist దేశాలలో తీవ్రంగా పరిగణించి నేటికి ఆ నేరస్థులను ప్రకాశంగా దండిస్తున్నారు. గల్ఫ్ దేశాలలో కూడ, వ్యభిచారం మొదలైన నేరాలకు ఆవిధంగానే శిక్షిస్తారు.*

# *చైనాలో 'అవినీతి మరణ శిక్షలు '

చైనాలో అవినీతిని అణిచివేయాలనే ఉద్యమం వెర్రితలలు వేసి, పలువురి ఉరితీతకు దారితీస్తోందని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ తన రాబోయే నివేదికలో వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. చైనాలో ఇటీవలే వాంగ్‌జియాన్యేను అవినీతి ఆరోపణల మీద ఉరితీశారు. ఆయన గతంలో షన్‌జెన్ మునిసిపల్ ప్లానింగ్ శాఖకు అధిపతిగా ఉండేవారు. అప్పట్లో ఆయన 9 లక్షల పౌండ్లు లంచాలు తీసుకొన్నారనీ, ఎవరినో ఉంచుకొన్నారనీ కూడా ఆరోపణలున్నాయి. అయితే ఆ ఆరోపణలపై తన వాదనలు చెప్పుకోవటానికి వాంగ్‌కు ఖానీ ఆయన తరపు న్యాయవాదులకు అవకాశం లభించలేదు. అధికారుల అంచనాల ప్రకారం 1994 తర్వాత చైనాలో ఉరితీతలు 50 శాతం వరకు పెరిగాయి. 1994లో రెండువేల మందిని ప్రభుత్వం ఉరితీసింది. అమ్నెస్టీ సంస్థ మాత్రం చైనాలో ఏడాదికి కనీసం పదివేలమందిని ఉరితీస్తున్నారని అంటోంది. మొత్తం 68 వేర్వేరు నేరాలకు చైనాలో మరణ శిక్షలు విధిస్తారు. దొంగనోట్లు ముద్రించటం. మోసం చేయటం, లంచం తీసుకోవటం, చట్ట విరుద్ధంగా షేర్ వ్యాపారంలో స్పెక్యులేషన్ చేయటం, పన్ను ఎగవేయటం, మూఢ నమ్మకాలు వ్యాపింపచేయటం, దొంగ రవాణా చేయటం, వ్యభిచారం వంటి అన్ని నేరాలకూ మరణమే శిక్ష.

ఈనాడు **23/1/96**

"ఉప దాభిశ్చయః కశ్చిత్పగ్రద్రవ్యం హరేన్నరః

నసహాయస్సహంతత్యః ప్రకాశం విని ధైర్యధైః"

(మను - 8 - 117)

పరుల సొమ్మును విక్రయించువాడు, సొమ్ముగల వానికి తోబుట్టువు అయినను వానికి రూకలు దండుగ విధించాలి. ఆ వస్తువును అట్లే స్వంతదారునికిగాని, జేర్చకపోయినను, దొంగను దండించినట్లు దండించాలి.

శ్లో|| " అవహార్యో భవేచ్చైవ సాన్వయః షట్ శతం దయం

నిరన్వయో నస్వరః ప్రాప్త స్యాస్సచ్చౌర కిల్బిషమ్"

(మను - 8 - 122)

వస్తువులతో వస్తువులు కల్తీచేసి అమ్మించరాదు[6]. నెయ్యి, నూనె కలపరాదు. నాశిరకము వస్తువును మేలిమి రకాలలో కలుపరాదు. పాత వస్తువుకు రంగు మున్నగుననివేసి భ్రమింపజేసి అమ్మరాదు. అట్టివారిని దండించాలి.

"నాన్యదన్యేన సంసృష్ట రూపం విక్రయ మర్హతి

న చోసారం సచనూపనం దూరేనతి రోహితమ్"

(మను - 8 - 127)

సేవకుడొక పనిని ఒప్పుకుని, మధ్యాంతరముగా వదలివేసిన, వానికి రాజు నెనిమిది సువర్ణ కృష్ణలము[7]లపరాధము విధింప వలయును. కూలి నియ్యనక్కరలేదు.

---

6. నేడు ఈ తరహా నేరాలు "నిత్యావసరవస్తువుల చట్టం" (The Essential Comodities Act) క్రింద శిక్షార్హాలు.

7. కృష్ణలము అనగా ఒక గురిగింజమెత్తు బంగారం అని గౌ.ధ.సూ. తెలుపబడింది.

"భృతో నార్తోన కుర్యాద్యోదణ్డత్కర్మ యధో ధితమ్
నందండ్యకృష్ణలాన్యష్టే సధే యంచాస్య వేతనమ్"

(మను - 8)

సరిహద్దు వివాదములలో గ్రామస్థులు వివాద పడుతుండగా సాక్షులైవచ్చిన ఇరుగు, పొరుగువారు అసత్యమాడితే వారందరికి రాజు మధ్యమ సాహసదండము విధించాలి.

"సాయంత శ్చేన్మృషా బ్రూయస్సే తౌ వివదతాంన్నృణాం
సర్వేస్పృ దకృ ధగ్దండ్యారాజ్ఞా మధ్యమసాహసమ్"

(మను - 8 - 169)

తల్లిని, తండ్రిని, భార్యను, సోదరుని, కొడుకును, గురువును నిందించువానికి, గురువుకు దారియొసగని వానికి, నూఱు రూకలు దండన విధించాలి.

"మాతరం, పితరం జామాం బ్రాతరం త సమం గురుమ్
అక్షారయఙ్చ్ఛతం దాప్సః పంధానంచ దద్గురోః"

(మను - 9 - 176)

ఎవడేని చేతులు, కాళ్లు, వ్రణములకు, రక్తం వచ్చేటట్లు గాయపరిస్తే, ఎన్ని దినములకు ఆ గాయములు మానుతాయో, వాడు మునుపటి స్థితికి వస్తాడో అంతవరకు వాని మందులకు పథ్యమునకు, కొట్టిన వానితో ఖర్చులు, ఇప్పించాలి. అలా అతడు ఆ ఖర్చును భరించలేక పోతే వానికి రాజు దండనము విధించాలి.

"మనుష్యాణాం పశూనాంచ దుఃఖాయప్రహృతేసతి,
యదా యదా యహంఖం దండః కుర్యాత్తదాతదా"

(మను - 8 - 177)

మనుష్యులకు, పశువులకు బాధగల్గించేటట్లు దెబ్బలు గొట్టినప్పుడు ఎలావుంటుందో అలాంటి దండన కొట్టిన వానికి విధించాలి.

మర్మస్థానాదులందు చర్మము లేచి పోవునట్లు చేసిన అట్టి నేరాలకు పై చెప్పిన దండన కంటే హెచ్చు దండన విధించాలి

(మను - 8 - 178)

రాజు దొంగల బెడదను అరికట్టడానికై విశేషంగా శ్రమించాలి. అట్లురాజు దొంగలను శిక్షించుట వల్ల రాజుయొక్క కీర్తి -రాజ్యాభివృద్ధి జరుగుతుంది. అధార్మికులగు దొంగలు మొ|| వానిని చెఱలో పెట్టటం, సంకెళ్లు వేయడం, చేతులు కాళ్లు ఛేదించటం మూడు విధాల హింసించి శిక్షించాలి.

"అధార్మికం త్రిభిర్న్యా గృహ్ణీయాత్ర యత్నతః

నిరోధనేన బంధేన వివిధేన వధేన చ"

(మను - 8 - 187)

బావి నీటిని తోడటానికి వేయబడిన కుండను ఎవడు బ్రద్దలుగొట్టి త్రాటిని అపహరిస్తాడో, చలి పందిఱిని విరగద్రోస్తాడో అట్టివానికి రాజు బంగారు మాడను అపరాధంగా విధించాలి.

(మను - 8 - 194)

పది కుంచములు[8] కంటె నెక్కువ ధాన్యమును హరించిన వారికి వధయే దండము.

(మను - 8 - 195)

నూఱు ఫలములు[9] కంటె ఎక్కువగు బంగారు, వెండి విలువయిన పట్టు బట్టలు మొ||నవి దొంగిలించిన వారికి, దేశ కాలముల, దొంగ, సొంతమనిషి, వారి, వారి జాతి గుణములననుసరించి, కొట్టుట, అంగవిచ్ఛేదము, మరణ శిక్ష విధించాలి.

(మను - 8 - 196)

హీనుడైనవాడు ఉత్తముని ధనాన్ని అపహరిస్తే మరణ దండనము. ఉత్తముడు హీనుని ధనాన్ని సంగ్రహిస్తే, దెబ్బలు కొట్టడం మాత్రం చాలు.

---

8. ఇరువది ద్రోణములు (తూము) ఒక కుంచము.
9. ఇన్నూరు ఫలములు ఒక ద్రోణము

సామాన్యుని ధనము అపహరించినచో అంగచ్ఛేదము చేయాలి. పది కుంచాలకంటే తక్కువ ధాన్యము అపహరించిన వారికి అపహరించిన దానికంటే, పందుకొండు పాళ్లు, ఎక్కువ దండనమును రాజు విధించాలి.

ఉన్నతకుల స్త్రీలను, వజ్రవైడూర్యాదులను, నపహరించినపుడు, ఆ చోరులను చంపుటయే దండము.

"పురుషాణాంకులీ నానాంనారీణాంచ విశేషతః

ముఖ్యానాం చైవరత్నానాం హరణే వధ మర్హతి"

(మను - 8 - 198)

గురువు బాలుడు, వృద్ధుడు, చదువరి అయిన బ్రాహ్మణుడు, వీరు పరుగెత్తడం మొ|| వానిచే ఆత్మ సంరక్షణము చేసుకొన జాలరేని వారిని చంపవచ్చిన దుష్టుని యోచింపక చంపివేయాలి.

"గురుం వాబాలవృద్ధా వాబ్రాహ్మణం బహుశ్రుతమ్

ఆతతాయిన మామాతం హన్యా దేవ విచారయేత్"

(మను - 8 - 211)

ఇతరుల భార్యను సంగ్రహించిన మానవులను వెగటు పుట్టించు దండనములతో చెవులు కోయుట ముక్కు కోయుట, పెదవులు కోయుట లాంటి వానితో గుర్తులు పెట్టించి దేశ భ్రష్టులను చేయాలి.

"పరదారాభిమర్శేషు ప్రవృత్తాన్న వాన్మ హీపతిః

ఉద్వేజనకరైర్దండైశ్ఛిహ్నాయిత్వా ప్రవాసయేత్"

(మను - 8 - 213)

పురుషుడు తగిన కారణం లేక పరస్త్రీతో ఏకాంతంగా ముచ్చట లాడితే అతనికి నూట యాభై రూకలు దండన విధించాలి.

(మను - 8 - 214)

పిత్రార్జిత ధనం వల్లను, రూపసి నన్న గర్వము చేతము ఏ స్త్రీ అయినా, పర పురుషగమనాదులచే భర్త నుల్లంఘించిన, ఆ స్త్రీని రాజు ప్రకాశముగా కుక్కలచే కరిపించవలయును.[9A]

"భర్తారం లంఘ యేధ్యాతు స్త్రీ జాతి రుణ దర్పితా
తాంశ్వభిః బాధయే ద్రాజా సంస్థానే బహుసంస్థితే"

(మను - 8 - 217)

పాపం చేసిన చోరుని ధగధగ మండే ఇనుప మంచం పై పడుకో బెట్టి కట్టెలు చేర్చి ఆ పాపాత్ముడు మండి పోవువరకు కాల్చాలి.

(మను - 8 - 218)

తల్లి దండ్రి, భార్య, పుత్రుడు వీరిని పోషింపక శుశ్రూష చేయ దగిన వారిని సేవచేయక వదలి పెట్టరాదు. పాతకము చేయని వీరిని విడిచి పెట్టిన వారికి ఒక్కొక్కరిని వదలి నందుకు నూరేసి రూకలు దండము విధించాలి.

(మను - 8 - 222)

సుంకము నెగవేయు నెపముతో ఎవడు సంత మొ|| విఫణి వీధులను తప్పించి, రాత్రివేళ లందు, క్రయ విక్రయాదులను చేయునో, తక్కువ వెలగల వస్తువులను ఎక్కువ వెలకు అమ్మునో అట్టివానికి ఆ వస్తువు విలువకు నెనిమిదింతలు దండము విధించి, దానిని గైకొనాలని మనుస్మృతి కారుని అభిప్రాయం.

(మను - 8 - 225)

---

9A. ఆఫ్ఘన్‌లో యువతికి కొండా దెబ్బలు : (ఆంధ్రజ్యోతి తిరుపతి 01-03-1998) కాబూల్ : పర పురుషునితో స్నేహంగా వ్యవహరించినందుకు అఫ్ఘనిస్తాన్‌లో ఒక యువతికి తాలిబన్ ప్రభుత్వం వంద కొరడా దెబ్బల శిక్ష అమలు చేసింది. క్రీడా మైదానంలో శుక్రవారం వేలాది మంది సమక్షంలో ఈ శిక్షను అమలు చేశారు. బురఖా ధరించిన ఆ యువతి పేరు సుహాయిలుల్లాగా తాలిబన్ మత సైన్యం పేర్కొంది. అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టినప్పటినుంచి ఇస్లాం నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఒక దుకాణంలో 500 డాలర్లను దొంగిలించిన ఇద్దరు దొంగలకు బహిరంగంగా చేతులు నరికి వేశారు. గడ్డం పెంచుకోని పురుషులను కఠినంగా శిక్షిస్తున్న సంగతి తెలిసిందే.

(స్పాట్‌న్యూస్ కుక్కునూరు)

15-8-97 ఆంధ్రజ్యోతి

## సంసారాన్ని కూల్చిన స్త్రీకి భారీ జరిమానా

బర్లింగ్‌టన్ (నార్త్ కరోలినా) తాను పని చేసే యజమానిని వలచి, అతనిని మూడేళ్లపాటు భార్య నుంచి దూరంగా తీసుకుపోయి అతనితో వ్యభిచరించిన నేరానికిగాను అలమాన్స్ కౌంటీ జ్యూరీ ఒక మహిళకు పది లక్షల డాలర్ల జరిమానాను విధించింది. తొమ్మిది మంది స్త్రీలు, ముగ్గురు పురుషులతో కూడిన జ్యూరీ డొరతి హుటెల్మేర్ (40) అనే ఆ స్త్రీని తన యజమాని సంసారాన్ని కూల్చిన స్త్రీగా వ్యాఖ్యానించింది. 1992-95 మధ్య కాలంలో డొరొతి తన యజమానిని ఆయన భార్య నుంచి దూరంగా తీసుకుపోయి వ్యభిచరించిందన్న అభియోగంపై ఆమెకు ఆ భారీ మొత్తంలో జరిమానా విధించారు. అయితే, అంత మొత్తం జరిమానాను కట్టే స్తోమత తనకు లేదంటూ ఆ సివిల్ తీర్పుపై డొరొతి అప్పీల్‌కు వెళ్లనున్నది.

## కన్నబిడ్డ పట్ల నిర్లక్ష్యానికి జైలు శిక్ష

ప్రిటోరియా (దక్షిణాఫ్రికా) : కన్నకొడుకు పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకుగాను తైవాన్‌కు చెందిన ఇరువురు దంపతులు వారం రోజుల జైలు శిక్ష అనుభవించవలసి వచ్చింది. వీరి పదిహేళ్ల వికలాంగ బాలుడు వారి పెంపుడు శునకంతో సహా అపరిశుభ్రమైన ఒక టాయిలెట్‌లో చిక్కుకుపోయి వుండగా కనుకొని అతని తల్లితండ్రులపై పోలీసులు కేసు పెట్టారు. కన్నబిడ్డ ఏమైంది కూడా తెలుసుకోకుండా అతని తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా ప్రవర్తించినందుననే ఆ బాలుడు టాయిలెట్‌లో చిక్కుకుపోవలసి వచ్చిందని కోర్టు అభిప్రాయపడి వారికి శిక్ష విధించింది.

నావ నీటిలో వెళ్లేటపుడు ఏ వస్తువైనా నావికుల అజాగ్రత్తవలన నీటిలో పడిపోయిన దానిని నావ ఎక్కిన నావికులు సమభాగములు చేసుకొని స్వంత దారునికి నష్టము కట్టిఇవ్వాలి.

**(మను - 8 - 132)**

జ్యేష్ఠుడైన వాడు లోకముచే, తన కంటె చిన్నవాడి భాగము మొ|| వానిలో మోసము జేసిన ఎడల అతడు రాజదండనకు అర్హుడు.

**(మను - 9 - 79)**

సమాహ్వాయమున[10] ఎవడు జూదము నోడి, ఇతరుల చేత ఆడించునో వానికి నేరానికి దగినట్లు చేతులు తెగగొట్టు మొ|| విధమున దండనము జేయవలయును.

శ్లో|| " దూత సమాహ్యామం చైవయః కుర్యాత్కార యేతవా
తార సర్వాణ ఘతవే ద్రాజా శూద్రాంశ్చ ద్విజ లింగినః"

**(మను - 9 - 89)**

రహస్యపు దొంగలు, దోపిడి దొంగలు మొ|| వారొనరించిన కన్నపునేరాలు, ఇతర నేరాలు, రాజ్యమున వెల్లడి చేసి, నేరాలకు తగినట్లు దండనం విధించాలి. పాతనేరస్థులు వారితోడ్పాటు నొందుచు వారి నడతల ననుసరించుచు కన్నము వేయుట మొ|| పనులలో నేర్పరులైన వారందరు కావున శిక్షించాలని మనుస్మృతి తొమ్మిదో అధ్యాయంలో తెలుపబడింది.

కన్నపునేరాలు మొ||నేరాలకుపయోగపడు ఉపకరణముల[11] కలిగిన వారిని కూడ ముందు వెనకలు ఆలోచించి కూడా దండించాలి.

**(మను - 9 - 119)**

దొంగతనాన్ని గూర్చి తెలిసినను, గ్రామస్థులు దొంగలను ఆదరిస్తే, వారికి సాయ పడితే వారికి మరమదండన విధించాలి.

**(మను - 9 - 120)**

---

10. Common gamming house

11. నేడు ఈ నేరము Cr.Pc 109 సెక్షన్ ప్రకారం శిక్షార్హం

రాజ్య సంరక్షణకై నియమింపబడిన వారే, దొంగలతో చేతులు కలిపితే వారిని దొంగలను దండించినట్లు దండించాలి.

(మను - 9 - 121)

దొంగలు గ్రామాల్ని కొల్లగిట్టినపుడు, చెఱువు కట్టలు మొ॥నవి తెగగొట్టునపుడు సమీపాననున్న వారు వారిని అడ్డుకోకపోతె అటు వంటి వారిని పరివార సమేతంగా దేశ బహిష్కరణ గావించాలి.

(మను - 9 - 122)

రాజు ధనాగారం నుండి, ధనాన్ని దొంగిలించిన వారిని, రాజాజ్ఞమీరిన వారిని శత్రు రాజులతో తమ రాజుకు భేదాన్ని సృష్టించే వారిని, నేరానికి తగినట్లు చేతులు కాళ్లు నరకడం, నాలుక తెగగొట్టడం మొ॥ పద్ధతులలో దండించాలి.

(మను - 9 - 123)

కన్నము[12] వేసి దొంగలు ఇతరుల సొత్తును దొంగిలిస్తే వారిని రాజు రెండు చేతులు నరికి వాడియైన శూలముతో గ్రుచ్చాలి.

(మను - 9 - 124)

ఏ దొంగ అయినా మొదటిసారి ముడి విప్పి సొత్తునపహరిస్తే వాని వ్రేళ్లు కోసి వేయాలి. రెండవసారి నేరానికి కాళ్లు నరికి వేయాలి. అదే మూడవ సారి నేరానికి మరణ దండన విధించాలి.

(మను - 9 - 125)

దొంగలని తెలిసి వారికి నిప్పు, అన్నము, ఆయుధాలు, వసతి మొ॥నవి సమకూర్చిన వారిని, దొంగసొమ్ము దాచి పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి.

(మను - 9 - 126)

---

12. నేటి భా.శి.స్మృ. 454 - 457 - 380 ప్రకారం కన్నపు నేరం శిక్షార్హం.

రోగి కాకుండా మరెవరైన రాజ మార్గంలో మలవిసర్జన గావించిన వానికి రెండు[13] కార్షాపణాలు దండన విధించాలి. అతనిచే ఆ మలాన్ని వేగంగా ఎత్తించాలి. రోగి, వృద్ధుడు గర్భిణి, బాలుడు, మల విసర్జన చేసిరేని వారిని మందలించాలి. వారిచే ఆ మలాన్ని ఎత్తించి పరిశుభ్రం చేయించాలి.

(మను - 9 - 130)

కాయ చికిత్స, శల్యచికిత్సచేసే, వైద్యులు సరియైన మందు ఈయక హాని కలిగిస్తే వారిని దండించాలి. అటువంటి చికిత్స, పశు, మృగాదులకైతే, పూర్వసాహసాన్ని, మానవులకైతే మధ్య సాహసాన్ని దండనగా విధించాలి.

(మను - 9 - 131)

జనులు నీటిని దాటేందుకై ఉపయోగించు కొయ్య, రాయి, పుష్కరిణి మొ॥వాని యందు వేసిన కొయ్యలు మట్టితో చేసిన, క్షుద్ర దేవతా ప్రతిమను నాశనం చేసిన వానికి ఏడు నూర్ల రూకల జరిమానా విధించాలి.

మంచి వస్తువులను చెడ్డ వస్తువులతో చేర్చి పాడు చేసిన, వజ్రము, రత్నము, ముత్యము మొ॥ వానిని పాడుచేసిన నేరగాడిని ప్రథమ సాహసంతో దండించాలి.

రాజగృహానికి, పట్టణానికి, సంబంధించిన ప్రాకారాలను, పాడుచేసిన వానిని వెంటనే దేశమునుండి వెళ్లగొట్టాలి. బుద్ధి పూర్వకంగా చేసిన దోషానికి, ఎక్కువ ప్రాయశ్చిత్తము, అబుద్ధిపూర్వకమైన నేరానికి తక్కువ ప్రాయశ్చిత్తాన్ని ఋషులు సూచించారు.

(మను - 11-2)

పదుకొండో అధ్యాయంలో దోషం చేసినవారు చేసుకోవలసిన ప్రాయశ్చిత్తాలు తీరు తెన్నులు సవివరంగా 32 శ్లోకాలలో వివరింపబడ్డాయి.

---

13. రాగి నాణాలు

ప్రాయశిత్తాలు కూడ ఒక విధమైన శిక్షగానే మనము భావించవచ్చు మొత్తం మీద మనుస్మృతిలోని దండనీతి విధానం నాటిరాచరిక వ్యవస్థను, బలోపేతంచేసి, రాజ్యంలో, సమాజ వ్యవస్థలో వ్యాపింపజేసి, అమాయకులను, దుర్బలులను, అబలలను, నిరపరాధులను రక్షించేందుకు రచింపబడింది. వర్ణాశ్రమ ధర్మాలను కాపాడుటకు ఉద్దేశించబడింది.

ఈ మనుస్మృతి క్రీ||పూ|| 3100నకు పూర్వమే ఉండి ఉండవలెనని, పురాతత్త్వ పరిశోధనలు తెలియజేస్తున్నాయి[14]

14. ఆం.వి.స - 11 సం- పుట 3

# యాజ్ఞవల్క్యస్మృతి

మనుస్మృతి అతి ప్రాచీనమైన ధర్మశాస్త్రము మానవులాచరించాల్సిన సర్వధర్మాలు మనుస్మృతిలో వివరింపబడ్డాయి. ధర్మవ్యతిక్రమణ శిక్షలు కూడ సూచింపబడ్డాయి. ఈ శిక్షలు కొన్ని కఠినమైనవి. మరికొన్ని క్రూరమైనవి. సాధారణ శిక్షలు, మందలింపులు, ఆర్థికదండనలు, మనుస్మృతిలో వివిధ సంధర్భాలలో పేర్కొనబడినవి.

మనుస్మృతి అనుసరించి వెలువడిన పురాతన ధర్మశాస్త్రము యాజ్ఞవల్క్యస్మృతి.[15] ఈ స్మృతిలో నారద, కాత్యాయన, మనుస్మృతుల ఉదాహరణలు ప్రస్ఫుటంగా ఉటంకించ బడినవి. (ఈ స్మృతికి కారుడైన యాజ్ఞవల్క్యుడు క్రీ|| పూ|| 200 - 300 మధ్య కాలంలో దీనిని వ్రాసినారని మేధావుల అభిప్రాయము)[16] చాణక్యునికి గురువు అని చారిత్రకుల విశ్లేషణ.

సీమా వివాదంలో అబద్ధ మాడిన సామంతులకు వేరు వేరుగా నూట నలభై పణాల దండన యాజ్ఞవల్క్యుడు తెలిపాడు. మనుస్మృతిలో సాక్షులు ఎల్లలను సరిగా తెలిసిన పరిశుద్ధులౌతారని, వ్యతిరేకంగా తెలిపిన నూరు పణాలు దండనకు గురౌతారని తెలుపబడింది. నారదస్మృతిలోను సీమా వివాదం ప్రస్తావన ఉంది. పొలిమేరను నిర్ణయించునపుడు సామంతులు అసత్యం చెప్పిన ఏడువందల నలభై పణాలు దండన విధించాలని నారదస్మృతిలో పేర్కొనబడినది. కాత్యాయనుడు కూడ సీమా వివాదాన్ని ప్రస్తావించాడు. సీమా వివాదంలో అసత్యమాడిన వానికి ఉత్తమ సాహసముచే దండించాలని కాత్యాయన వచనం. సాక్షులు చెప్పిన మాటలు యందు భేదము కనిపిస్తే ఉత్తమ సాహసమే దండమని ఆ కాత్యాయనులే చెప్పారు.

యాజ్ఞవల్క్యస్మృతిలో హద్దు, గనిమెను నరకుట మొదలైన వాటికి దండనము చూపింపబడింది. తన భూమికిని మరియొకని భూమికిని మధ్య

---

15. యా.వ.స్మృ - సరస్వతి తిరువేంకటాచార్యులచే ఆంధ్రీకరణ.

16. Influence of Dharmasastra on Kalidas view of life.

గుఱుతుగా ఉన్న ఉమ్మడి భూమియందు వేసియున్న గనిమను నరికినను, పొలిమేర దాటి దున్నినను భయపెట్టిగాని, మరియొక విధంగాగాని భూమి, ఇల్లు, తోట మొ|| వానిని అపహరించిన, ఈ మూడింటికి వరుసగా అధమ, ఉత్తమ, మధ్యమ సాహసములు దండనములని సూచించిపబడింది. తనదని భ్రమించి సంగ్రహించిన పక్షాన ఇన్నూరు పణాల దండన విధించాలి. మనుస్మృతి కూడ ఇట్లే సూచించింది.

ఎనుములు, గోవులు, గొఱ్ఱెలు, మేకలు తెలియక పరుల పైరు మేసినపుడు కూడ దండనము సూచింపబడింది. నారదస్మృతి కూడ దీనిని ధృవీకరించింది. ఎనుములు పరులపైరు మేసిన పక్షాన ఎనిమిది మాషములు[17], ఆవు మేసిన పక్షాన నాలుగు మాషములు, గొఱ్ఱె మేస్తే రెండు మాషములు వాని యజమాని దండనము చెల్లించాలి. తెలిసి మేసిన పక్షాన ఆవునకు అరపణం, ఎనుమునకు ఒక పణం, గొఱ్ఱెకు, మేకకు, దూడకు 1/4 పణం దండనం విధించాలి. పై చెప్పిన జంతువులు పైరుమేసి అక్కడే పడుకున్న పక్షాన పైన సూచించిన దానికంటే రెండింతలు దండనం యాజ్ఞవల్క్యస్మృతిలో చూచింపబడింది. మేసి పడుకున్న, దూడలతో కూడ వున్న పక్షాన నాల్గింతల దండనము విధించాలి. పొలాన్ని త్రొక్కిన పశువులు పైరు మేసిన విషయమందు చెప్పిన దండనమునే పాటించాలి. ఎనుముకు చెప్పిన దండనమునే గాడిదకు, ఒంటెకు విధించాలి. పసువుల కాపరి వల్ల పశువులు పరక్షేత్రమందు పడి పైరు మేసిన పక్షాన అతనికి తాడన రూపమైన దండనము విధించాలి. పశువుల కాపరి వల్ల పశునాశనమైతే అతనికి రాజు పద మూడున్నర పణము[18] దండన విధించి, నాశనమైన ఆవుల వెలను మధ్యస్థాయి చెప్పిన ప్రకారం అతనిచే పశు స్వామికి ఇప్పించాలి.

ఒకని సొమ్మును మరియొకడమ్మితే దానిని ద్రవ్యస్వామి రాజునకు తెలిపి తీసుకొన వచ్చును అట్టి దానిని అమ్మిన వాడు, రహస్యంగా కొన్న

---

17. మాషము అనగా రాగి పణమున 1/20 వ వంతు. ఇది నారదుడు చెప్పిన విషయం - యా.స్మృ.

18. పణము అనగా ఒక డబ్బు

వాడు శిక్షార్హులగుదురు.[19] పోయిన తనసొమ్మును రాజుకు తెలుపక చోరాదుల వల్ల రాబట్టుకున్నవాడు కూడా శిక్షార్హుడే. అపహరింపబడిన ధనాన్ని గాని పోగొట్టుకున్న ద్రవ్యాన్ని గాని ఇది నా ద్రవ్యం వీని వద్ద దొరికిందని రాజుకు తెలియ జేయక బెదిరింపు మొదలగు వానిచేత చోరాదుల వద్దనుండి తీసుకున్న వాడికి 96 పణాల దండన సూచింపబడింది.

మంచి బంగారాన్ని పుటము పెడితే ఎత్తు తగ్గదు కనుక కడియం మొ॥న ఆభరణాలను చేసే అగసాలి వానిచేత ఇచ్చిన బంగారు ఎత్తునకెత్తు సరిగా వాడప్పగించాలి. తగ్గిన, ఆ తగ్గిన దానిని అతనిచే ఇప్పించి, అతనిని దండించాలి. గ్రామస్థుల, వర్తకుల ఉమ్మడి సొమ్ము ఎవడపహరిస్తాడో, ఎవడోఒక సభవారు చేసిన నిబంధనను కాని, రాజు చేసిన నిబంధనను గాని అతి క్రమిస్తాడో అటువంటి వాని ద్రవ్యమంతా తీసుకుని అతన్ని రాజ్య బహిష్కరణగావించాలి. ఈ రకమైన శిక్షను మనుస్మృతిలోను చెప్పబడింది. ఎవడు సమాజహితాన్ని కోరి మంచి చెప్పేవాని కడ్డు పడిన వానికి ఇన్నూటయాభై తామ్ర పణాల దండన విధించాలి. సంఘము వారికిచ్చిన దానిని వారికియ్యక అపహరించిన వానికి పోయిన ద్రవ్యానికి పదకొండింతల దండనాన్ని విధించాలి.

జీతం తీసుకొని తాను ఒప్పుకున్న పనిని చేయక పోతేవాడు జీతానికి రెండింతలు, యజమానికి ఇవ్వాలి. జీతం తీసుకొనక తాను ఒప్పుకొన్న పనిని చేయనివాడు జీతమంత ద్రవ్యాన్ని యజమానికి ఇవ్వాలి. ఈ విషయం నారద, మనుస్మృతులలో కూడ పేర్కొనబడింది. జీతం నిర్ణయింపక పని వానిచేత పని చేయించుకున్న యజమానుడు లాభంలో ఐదవ భాగము పనివానికి ఇవ్వాలి. వివాహం మొ॥ కార్యాలకై మంచి దినమందు ప్రయాణమగు వానికి ఎవడైన ఒక కూలివాడు ప్రయాణోపయుక్తములైన పనులు చేసెదనని ఒప్పుకొని, మరియొక కూలివాడు దొరక లేదన్న నెపంతో తాను కూడ పనిచేయ జాలనని పలికిన పక్షాన కూలివాడు రెండింతల కూలిని, యజమానికి ఇవ్వాలి.

---

19. నేడు భా.శి.స్మృ 411 ప్రకారం శిక్షార్హుడు.

మోసపు జూదమాడే వారిని రాజు దేశం నుండి వెళ్ల గొట్టాలి. నారదుడు మెడలో పాచికల కట్టించి రాజ్యంనుండి వెళ్లగొట్టాలని సూచించారు.

వాక్పారుష్యానికి కూడ దండనము తెలుపబడింది. దేశం, జాతి, కులము[20] వాని, వాని విద్య, శిల్పము మొ|| ఆక్రోశధ్వనిలో నిలదిస్తే, రుచింప రాని మాటలతో రోషాన్ని పుట్టించే వాక్యాన్ని కలిపితే అది వాక్పారుష్య మౌతుంది.

చేతులు లేనివానిని, కుంటివానిని, గ్రుడ్డి వానిని, చెవిటి వానిని, కుష్ఠు రోగిని వీరిలో ఎవరినైనను సత్యముగాగాని అసత్యంగా గాని, నిందాస్తుతిగా[21] గాని తిట్టిన వానికి పదమూడున్నర పణాల దండన విధించాలి.

ఒకనిని "నీ భుజమును గాని, మెడను గాని, తొడనుగాని కోస్తానని, గ్రుడ్లు తీస్తానని" గాని తిడితే వానికి నూఱు పణాల దండన. అట్లే కాలు, ముక్కు, చెవులు, చేతులు, చర్మము మొ||వాని వినాశమును నోట తిట్టిన, అట్టి వానికి ఏబది పణాల దండన విధించాలి. పై విధములయిన తిట్లు శక్తిహీనుడు తిట్టిన వానికి పది పణాలు, శక్తి గలవాడు తిట్టిన వానికి నూట ఏబది పణాలు దండన వేస్తు వానిని దండించాలి.

బ్రహ్మహత్య మొ|| వాని జేసినట్లు తీవ్రములైన తిట్లు తిట్టిన వారికి మధ్యసాహసముగా అయిదు వందల నలభై పణాల దండనము అనియు ఉపపాతకం కలుగజేయు, గోహత్య మొ||వాని జేసినట్లు తిట్టిన వానిని ప్రథమ సాహసమనగా రెండు వందల డెభ్బై పణాల దండన విధించాలి.

మూడు వేదములు చదివిన వారిని, రాజును దేవతలను దిట్టిన పక్షమున అతనికి ఉత్తమ సాహసమనగా వేయి ఎనభై పణాలు దండనము విధించాలి. బ్రాహ్మణ, మూర్ధా, భాసిక్తాది జాతులు, మరియు వారిసమూహములు తిట్టిన వారిని ప్రథమ, మధ్యమ సాహస దండములు అనగా అయిదు

---

20. ఈ నేరం నేడు కూడా The Scheduled caste and Tribes harrasment Act 1989 ప్రకారం శిక్షార్హం.

21. వికృతమైన ఆకారం గల వానిని సౌందర్య వంతుడవని చెప్పుట ఓ నిందాస్తుతి.

వందల నలభై పణాలు దండనము విధించాలి. గ్రామంనుగాని, దేశంనుగాని తిట్టిన వానిని ప్రథమ సాహసమనగా రెండు వందల డెభ్బై పణాల దండన విధించాలి.

బూడిద, అడుసు, దుమారంతో ఇతరులను స్పృశింప చేసిన వారికి పది పణాల దండన, రక్తం గళ్ల, గోళ్లు వెంట్రుకలు, గుబిలి, చీమిడి, ఎంగిలి కాలి మడిమ, చేతను పుక్కిలించిననీళ్లు చేతను పరుల స్పృశింపచేయుట యందు కాత్యాయనుడు చెప్పినట్లు దండన యధికము. మలమూత్రములచే స్పృశించిన వానికి నలువది పణములు, దేహ మధ్యమందు స్పృశించిన అరువది పణములు, శిరస్సు నందు స్పృశింపజేసిన పక్షమున ఎనుబది పణాల దండనము విధించాలి.

బ్రాహ్మణునకు బాధకలుగ జేయునట్టి క్షత్రియాదులకు, వారే అంగములకు బాధకలిగించెదరో ఆ అంగమును ఛేదించుట దండనము. అలాగే క్షత్రియ వైశ్యులకు బాధకలుగ జేయువారికి అంగవిచ్ఛేదము గావించవలయును. బ్రాహ్మణాదులు, వర్ణ త్రయము పట్ల శూద్రులు అపరాధమొనరించిన, అదే దండనం. శస్త్రాదులచేత చంపుటకు ప్రయత్నించిన, శూద్రునికి హస్తచ్ఛేదము దండనము అని మనుస్మృతిలో ఉండగా ఈ స్మృతి ప్రకారం శాస్త్రాదుల నంటిన వారికి ప్రథమ సాహసములో సగము దండనం అని తెలిపిరి.

తక్కువ వర్ణము వారు హెచ్చు వర్ణము వారిని కొట్టడానికి చేయి ఎత్తిన వారికి పది పణాలు, తన్నుటకు గాలెత్తిన వారికి పది పణాలు దండన నిర్ణయింపవలెను. చేయి, కాలు, వెంట్రుకలు, వస్త్రము దీనిలో దేనినైన బట్టి ఈడ్చిన వానికి పది పణములు, వస్త్రమును జుట్టు బిగించి యీడ్చి కాలితోతన్నిన వారికి నూరు పణములు దండనమును విధించాలి. రక్తము గనబడకుండా కఱ్ఱతో కొట్టిన వానికి ముప్పది రెండు పణములు, నెత్తురు కనబడునట్లు కొట్టిన వానికి అరువదినాలుగు పణములు దండనము విధించాలి.[22]

---

22. ఈ తరహానేరాలు నేటి భా.శిస్మృ. సెక్షన్లు 324, 325, 326ల ప్రకారం శిక్షార్హం.

చేయి, కాలు, దంతములు విరుగ గొట్టిన, చెవులు, ముక్కుల నేదైనా గోసినవానికి, గొప్ప గాయములు గలుగజేసిన వానికి, స్పృహలేకుండా కొట్టిన వానికి మధ్యసాహసముతో 540 పణములు దండన విధించాలి.[22]

నడచుట, భోజనము చేయుట, మాటలాడుట మొ||వాని నడ్డగించిన, కన్నులు గాని నాలుక గాని నలిపిన, మెడ, భుజము, తొడ వీనిలో దేనినైన విఱిచిన వానికి మధ్య సాహస దండనమగును.

ఎవడు గాయం మొ|| దుఃఖము గలుగ చేయునోవాడు గాయమునకు కావలసిన ఔషధము పథ్యమునకు కావలసిన సొమ్ము నీయవలయును.[23] మరియు నిర్ణయింపబడిన దండనమునకు పాత్రుడు. రోకలి మొ|| వానిచేత గోడను గొట్టు, చేధించుట రెండుగా చేసిన వరుసగా అయిదు - పది, ఇరువది పణములు దండనము విధించాలి.

ఆచార్యుడు మొ|| పూజ్యులను తిరస్కరించిన, సోదరుని భార్యను కొట్టిన, ధనము ఇస్తానని చెప్పి ఇవ్వక పోయినను, ఇరుగు పొరుగు వారికి అపకారము ఏ విషయంలో గావించినా వానికి నేబది పణముల దండన విధించాలి. విధవస్త్రీని పొందిన వానికి, నేబది పణముల దండన విధించాలి. విధవస్త్రీని పొందిన వానికి, దొంగల బాధితుడు 'హో' అని అరిచిన విని, శక్తి గలిగి ఉండి, సాయము చేయనివాడిని, ఉత్తమ వర్ణముల వారిని స్పృశించిన చండాలురకును, దైవకార్యములందు, సన్యాసులు మొ|| వానికి అన్నము పెట్టించిన శూద్రులకు, వేదాధ్యయనము మొ|| యోగకార్యము జేయునట్టి శూద్రులు మొ|| అయోగ్యులకును, ఎద్దు, పొట్టేళ్లు మొ|| వానిని వీర్యహాని గలుగ జేయు వారికిని, పొత్తుల సొమ్ము మోసము చేసిన వానిని, దాసికి గర్భ స్రావము చేసిన వారికిని, తండ్రి కొడుకులు, అక్కాచెల్లెండ్రు, అన్న దమ్ముల, అలుమగలు, గురు శిష్యులు వీరిలో పతితులు గాని వారి నొకరినొకరు విడిచి పెట్టిన పక్షమున వారికి ప్రత్యేకముగా నూరేసి పణముల దండన విధించాలి.

---

23. ప్రస్తుతం ఈ విధానం అమలు లేదు.

చాకలి ఉతుకుటకు ఇచ్చిన వస్త్రమును తాను ధరించిన వానికి మూడు పణములు దండన గాను, అదే వస్త్రమును ఇతరులకు అమ్మిన లేదా బాడుగకు లేదా కుదువ బెట్టిన లేదా ఎరువిచ్చినా వానికి ఒక్కొక్క తప్పిదమునకు పది పణముల చొప్పున దండనము విధించాలని, అట్లే వస్త్రమును పోగొట్టిన దాని చలువలను బట్టి, మూల్యమును తగ్గించి వెల రాబట్టవలెనని, నారదులు వారు తెలియజేసిరి.

తండ్రి కొడుకులకు, భార్యా భర్తల జగడములో జగడము తీర్పకయే సాక్ష్యమున కొప్పుకొన్న అట్టి సాక్షికి మూడు పణముల దండన విధించాలి. ఒకవేళ ఆ జగడము పందెముతో కూడినదైన, కలహము పెంచిన వానికి ఇరువది నాలుగు పణములు దండనము విధించాలి. తూనికలు, కొలతల మొ|| కొలుచునట్టి సాధనములు, మరియు ప్రభుత్వ ముద్రయుండు వరహా రూపాయి మొ|| నాణ్యముల విషయంలో అయా దేశ ప్రసిద్ధ పరిణామం కంటె, తక్కువ కలగి, తెలిసి వ్యాపారము చేసి మోసగించెడి వారికి ఉత్తమ సాహస దండముగా వేయి ఎనుబది పణములు దండమును వేయాలి. అట్లే చెడు నాణెమును మంచిదిగాగాని, మంచి నాణెమును చెడుగా గాని చెప్పిన, నాణెములు పరీక్షించు వానికి ఉత్తమ సాహసముగా వేయి ఎనుబది పణములు దండన విధించాలి.

ఆయుర్వేదాదుల జదువకయే, జంతువులకు మనుష్యులకు వైద్యము చేయు నకిలీ వైద్యునకు మధ్యమ, ఉత్తమ సాహస దండన విధించాలి. మనుష్యులకు విధించినపుడు వారి వర్ణమును బట్టి హెచ్చు తక్కువ దండనములు విధించాలి. మందు దినుసులు, మందు, నేయి, సువాసనా ద్రవ్యములు, ధాన్యమందును, బెల్లమందును, ఇంగువ, మిరియాలు మొ|| వానిలో కల్తీ కలిపి అమ్మిన వానికి బదియారు పణములు దండనము విధించాలి.

వెలతక్కువ వస్తువులకు వన్నె, శ్రేష్ఠగుణములు గలుగజేసి ఎవరైనా అమ్మిన, అమ్మిన వెలకు ఎనిమిదింతల దండనము విధించాలి. వెల నిర్ణయించుకొని యమ్మినట్టి సరుకును ధర పెరిగిన కారణముగా అమ్మిన వాడా సరుకును కొన్న వానికియ్యనిచో అట్టివారు దండనార్హులని నారదులు ఉల్లేఖించినారు. ధర వరల ఆరోహణ అవరోహణల బట్టి, నిర్ణయించిన

ధరలకు వస్తువీయని పణ్యునకు వస్తువులను తీసుకొనుటకు నిరాకరించిన విక్రయదారునకు మనువు చెప్పినట్లుగా నూఱు పణముల దండనము విధించాలి.

మెట్టుసుంకము దీసిన రేవు సుంకరికిని, ఇరుగు పొరుగుననుండు బ్రాహ్మణుల బిలువక శుభ కార్యముల జరిగించిన వానికిని పది పణాల దండన.

పరస్త్రీలను చెఱబట్టుట, సేనాంగములైన గజాశ్వాదులను దొంగలించిన వారికి, బల గర్వము చేత హింసించు వారును కొఱత దండమునకు అర్హులు. కట్టు వస్త్రములను దొంగిలించిన వాని చేయినరకవలెను. కొంగు మూటను కత్తిరించి బంగారు మొ|| వస్తువులను తస్కరించిన చోరునికి బొటన వ్రేలును, చిటికెన వ్రేలును నఱికింపవలెను. ఇదే తప్పిదములను మూడవసారి చేసిన వధ దండనముగావించాలి.

మృత్పాత్రములు, పీటలు, మంచములు, ఎముకలు, కొయ్యలు, తోలు, కసవు, శమీధాన్యము, వండినయన్నము క్షుద్ర ద్రవ్యములనబడును. పట్టుతప్ప ఇతర వస్త్రములు, ఆవు తప్పదక్కిన పశువులు బంగారు తప్ప ఇతరలోహములు, వడ్లును, యవలును మధ్యమద్రవ్యములని, ఆవులు, ఏనుగులు గుఱ్ఱములు దేవతా ద్రవ్యములని, బ్రాహ్మణ ద్రవ్యములని ఇవి ఉత్తమ ద్రవ్యములని నారదులు చేత జెప్పబడినది. ఈ చెప్పబడిన మూడు విధముల ద్రవ్యములను తస్కరించిన చోరులకు ప్రథమ, మధ్యమ, ఉత్తమ, సాహస దండములచేత దండింప వలయును.

Purpose of Punishment :

More anciant criminal law in India was very severel and drastic. But from the times of "Yaganavalkya the rigour of Punishments was lessened and softned and fines came to the ordinary pusishments for many crimes as noted by "Phahiyan: (399 - 400 AD)

Even in circumstances of repeated attemps at wicked rebells on they only have their right hands cut off (lesse - 1886 - P. 43)

Extract from : P. 390-of History of Dharma Sastra vol-III - by P.V. Kane

పరాశరస్మృతి : పరాశరస్మృతి[24] ఒక ప్రసిద్ధ ధర్మ శాస్త్రం. పూర్వము ఋషులు వ్యాసుని వద్దకు వెళ్లి క్లీబములు, నరులకు మేలు చేయు శౌచము, ఆచారము అనెడి ధర్మముల గూర్చి సంపూర్ణముగా తెలుపమని వేడుకొనగా అందులకు వ్యాసుడు తనకు కొన్ని ధర్మములు తెలియునని కాని వాటిని వివరించుటకు తనకు శక్తి లేదని తన తండ్రియైన పరాశరుడు అందుకు సమర్థుడని మునులకు తెలియ జేశాడు. వ్యాసుడు మునిజన సమూహముతో పరాశరుని బదిరికాశ్రమానికి బయలిదేరి వెళ్లి ధర్మములనుపదేశించమని కోరగా, వ్యాసుడు తన తండ్రియైన పరాశరునితో 'మనువు, వశిష్ఠుడు, కాశ్యపుడు, గార్గ్యుడు, గౌతముడు, ఉశనసుడు, అత్రి, విష్ణువు, సంవర్తుడు, దక్షుడు, అంగీరసుడు, శాతాతవుడు, హారతుడు, అభితుడు, కాత్యాయనుడు, ప్రచేతుడు చెప్పిన ధర్మాలను వింటినని, నాలుగు వర్ణాలకు సాధారణమగు ధర్మాన్నిగూర్చి కొంచెము వివరింపమని కోరినారు.' అపుడు పరాశరుడు సూక్ష్మస్థూల ధర్మాలను గురించి, వారికి తెలియ జేసాడు.

కృత యుగంలో పతితులున్న దేశాన్ని విడిచిపెట్టాలి. త్రేతాయుగంలో అట్టి వూరిని, ద్వాపరయుగంలో పతిత కులాన్ని, కలియుగంలో పాపం చేసిన వాడిని విడిచి పెట్టాలి. కలియుగంలో మనిషి హింసాది కర్మలు చేయడం చేతనే పతితుడౌతాడని పరాశరుడు వ్యాసాదులకు తెలియజేశాడు. శాపము కృతయుగంలో తక్షణం ఫలిస్తుంది. త్రేతాయుగంలో పదిదినములకు, ద్వాపరంలో ఒకనెలకు కలియుగంలో ఒక సంవత్సరానికి పలిస్తుందని పరాశరుడు వక్కాణించాడు.

అతిధి ఆశను భగ్నం చేసిన వాడు వేయి కావళ్ల సమిధల్ని, నూరు కడవల నేతిని పేల్చినా ఫలమునందదు. అతిధిని దేవునితో సమానంగా భావించాలని పరాశరుడు తెలిపాడు. అతిధి సత్కారము చేయనివాడు నరకమును అనుభవించి కాకులై పుట్టెదరని తెలిపాడు. దక్షిణ దిక్కునకు ఎదురుగా కూర్చుండి గాని, నిలుచుండిగాని భోజనం చేసిన, అది రాక్షసులకు పెట్టిన అన్నం అవుతుందని పరాశరుడు తెలియ జేసాడు.

---

24. పరాశరస్మృతి - ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి గారి ఆంధ్రీకరణ 1913

ఏ గ్రామంలో వ్రతము, వేదం చదవడం లేక బ్రహ్మచారులు బిక్ష మెత్తుదురో రాజు ఆవూరి వారిని దండించాలని కూడా పరాశురుడు అభిప్రాయపడ్డాడు. క్షత్రియుడు ప్రజలకు అనురాగం కల్గిస్తూ, ఆయుధం చేత బట్టి శత్రు సైన్యాన్ని గెలిచి, క్రూర జంతువుల్ని వధించి న్యాయ నిరతితో రాజ్యాన్ని పాలించాలి. శూద్రుడు మధ్యమాంసాదుల్ని అమ్మినా, తినకూడని, గో మాంసాదులను తిన్న, బ్రాహ్మణ స్త్రీ మొ॥ వారిని కూడినా, తక్షణం పాపియవుతారు. కపిలగోవు పాలు త్రాగినా, వేదార్థాలను విమర్శించినా, శూద్రుడు తక్షణమే పాపియవుతాడని పరాశరుడు తెలియజేసాడు. బ్రాహ్మణులకు కళ్లంలో ధాన్యము పెట్టని వానిని దొంగ అని పాపియని, బ్రహ్మహత్య చేయువాడని పరాశరుడు పేర్కొన్నాడు.

స్త్రీ, పురుషుడు మాన భంగముచేతగాని, అతికోపావేశము వల్లగాని, అతి భయం వల్లగాని, ఉరివేసుకుని చనిపోయిన వారు దుర్గంధరక్తముతో కూడిన అంధతమమనే పేరు గల నరకములో మునిగి 60 వేలేండ్లు ఉంటారు. వీరికి అశౌచము పట్టటం, ఉదకము ఇవ్వడం, తమ కన్యనివ్వటం మొ॥ పనులు చేయరాదు. వీరిని మోసేవారు, దహనము చేసేవారు, వురి త్రాటిని కోసెవారు, "తప్తకృచ్ఛ్రము"[25] చేసిన శిద్ధులౌతారని బ్రహ్మదేవుడు తెలియజేశారు.

పరాశరస్మృతి పదుకొండో అధ్యాయంలో ధర్మశాస్త్రము మూడు అధ్యాయాలు. ఈ స్మృతిలో ఆచారకాండము పేరుతోను, తక్కిన ఎనిమిది అధ్యాయాలు ప్రాయశ్చిత్త కాండము పేరుతోను ఉన్నాయి. పదుకొండు అధ్యాయాల్లోను నాలుగు వర్ణాల వారికి సంబంధించిన ధర్మసూక్ష్మ రహస్యాలు ఉల్లేఖింపబడినాయి. తప్పుచేసిన దానికి తగిన ప్రాయశ్చిత్తము, శుద్ధిపొందే విధానాల్ని పరాశరుడు సంగ్రహంగా, సాంద్రంగా వ్యాసాదులకు తెలియ జేసాడు. పరాశరస్మృతిలో దండనీతి విధానము ఎక్కడా తెలపబడలేదు. అయితే పాపం చేసినవాడు తగిన ఫలితాన్ని అనుభవిస్తాడని, తగిన ప్రాయశ్చిత్తము చేసుకుంటే పాపవిముక్తుడౌతాడని శుద్ధిపొందితే అతనికి పాపం అంటదని పరాశర స్మృతిలో తెలుప బడింది.

---

25. మూడు దినాలు వేడి నీరు, మూడు దినాలు వేడి పాలు, మూడు రోజులు వేడి నెయ్యి త్రాగి, మూడు నాళ్లు ఉపవాసం ఉండటం తప్తకృచ్ఛ్రము అని అంటారు.

# బృహస్పతి స్మృతి

ఈ స్మృతిలో న్యాయస్థానము యొక్క వివిధాంగములను గూర్చి వివరణ కన్పిస్తుంది.

1. శాసిత (by king) 2. ముద్రిత (by judge) 3. సభ్యులు 4. సభాసదులు 5. గణకుడు (to count money etc.,) 6. లేఖకుడు (to record the vertions of plaintiff, defendent and witness) 7. పురుషుడు (to bring parties, witness to the eourt and process server). ఈ స్మృతి ప్రకారము ప్రాడ్వివాక్ యొక్క దండనాధికారము వాక్‌దండ, ధిక్‌దండ, వధ దండనమును విధించుటకు రాజే సమర్థుడు. అలాగే వర్ణ, శ్రేణి, గణ న్యాయస్థానములు కూడ వాక్ దండ, ధిక్ దండనములను మాత్రమే విధింపవలెను. పరిత్యాగము (వెలి) అను శిక్ష గూడ అనుమతించబడేది. ఇంత కన్న తీవ్రనేరాలు రాజ ద్రోహము, మొ||నవి విచారించుటకు వీరికి అధికారములేదు. కులాది న్యాయస్థానములే గాక ప్రతిష్ఠిత, అప్రతిష్ఠత న్యాయస్థానములను గూడా బృహస్మతి పేర్కొనెను. ప్రతిష్ఠిత[26] అనగా ఒకేచోట ఉండునది, అప్రతిష్ఠి[27] అనగా అవసరమగు చోట సమావేశమగు న్యాయస్థానము.

శుక్రనీతి : రాజు దోషాలన్నింటిని విడిచి దండ ధరుడు కావాలని ప్రజల్ని దండించేటపుడు, మనసున దయ, వెలుపల కోపం గలిగి శిక్షించాలని, తనకు హాని కలిగించే వారి పట్ల ఉగ్రదండ కల్పుడు కావాలని శుక్రనీతి ప్రభోదిస్తుంది. రాజు తన దోషాల్ని, ప్రజల దోషాలను కనుగొని వ్యవహరిస్తూ, మొదట తన్ను శిక్షించు కొని తరువాత భృత్యులను ఆపిమ్మట ప్రజలను శిక్షించాలని, శుక్రనీతిలో సూచింపబడింది.

విద్యాదర్పంతో, సహాయ గౌరవముతో బలదర్పంతో, పాపంచేసే వాడిని, శృంఖలాల బంధించి, పలుమార్లు కొట్టాలని శుక్రనీతి. భార్య, పుత్రులు, భగిని, శిష్యుడు, దాసుడు, కోడలు, అనుజాడు అపరాధం చేస్తే, గృహస్థుడు,

26. Non - mobile court

27. Mobile Court (నేడు కూడా ఈ విధానం అమలులో ఉన్నది. అయితే SC & ST Act, Trafic కేసుల విచారణకు పరిమితం)

సన్నని దారంతో శరీరానికి చరమ భాగాన్ని కొట్టాలేగాని, ఉత్తమాంగాన్ని ఎన్నడు దండింపకూడదని శుక్రనీతి ప్రభోధిస్తుంది. రాజు నేరస్థుని నేరానికి తగినట్లు ఒక మాసము గాని, మూడు మాసాలుగాని ఆరు మాసములు గాని సంవత్సరముగాని యావజ్జీవం గాని చెఱసాలలో ఉంచి, నీచకర్మలు అతనిచే చేయించాలేగాని, ఎట్టి అపరాధికి మరణ దండన[28] విధించకూడదు.

మధ్యాన్ని సేవించేవాడిని, జూదరిని, చోరుని, వ్యభిచారిని, పరులను హింసిచే వాడిని, గుర్తించి రాజు వారిని దేశ బహిష్కారం గావించాలి. లేదా ద్వీపాంతర వాస శిక్ష విధించాలి. వర్ణాశ్రమ ధర్మాలను త్యజించేవాడిని, దైవదూషణచేసే వాడిని నాస్తికుణ్ణి, శఠుణ్ని, చాడీలుచెప్పువాణ్ని, అసత్య వాదిని, దాచుకొన్న సొమ్మును హరించే వాన్ని, పరుల వృత్తికిహాని కలిగించే వాన్ని ఇతరుల సంపద చూచి, అసూయ పడేవాన్ని, లంచగొండిని, చెడు ప్రవర్తన గల వాడిని, బంధించి ధుర్గమధ్యంలో ఉంచి హీనమైన భోజనం పెట్టి, అట్టివారిని కృశింపచేసి, ఆయా జాతులకు తగిన పనులను వారిచే చేయించి, వారిని సన్మార్గానికి[29] త్రిప్పేందుకు రాజు ప్రయత్నించాలని శుక్రనీతి.

నిరపరాధులను తల్లిదండ్రులను, భార్యను, పరిత్యజించిన భృత్యుని సంకెళ్ళతో బంధించి అతని భృతిలో సగభాగాన్ని వారి జీవనానికి రాజు ఇప్పించాలి అని శుక్రనీతి.

గౌతమ ధర్మ సూత్రములు : గౌతమ ధర్మ సూత్రాలలో కూడ దండనీతి విధానం విదితం చేయబడింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాల వారిని శూద్రుడు వాక్పారుష్యంచే పరాభవించిన, రాజు అట్టివానిని పట్టి

---

28. నేటి సామాజికులు, మానవతావాదుల్లో కొందరు మరణ శిక్ష రద్దుకై ప్రభుత్వాలతో విజ్ఞప్తులు చేస్తున్నారు. (ఈనాడు 22 - 02 - 95)

29. ప్రస్తుత కారాగారాలలో కూడా కొందరు ఖైదీలకు వారివారి అభిరుచులకనుగుణంగా వృత్తి పనులు కల్పిస్తు సన్మార్గులు గావించేందుకు ప్రయత్నాలు జరుగుచున్నవి.

ఈనాడు 22-2-95

దైవదూషణ కేసు :

## మరణశిక్షల రద్దుకై పాక్‌కు బ్రిటీష్ లాయర్ల విజ్ఞప్తి

లండన్, ఫిబ్రవరి 21: ఇస్లాం మతాన్ని కించపరిచే చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఇద్దరు క్రిస్టియన్ మతస్తులకు విధించిన మరణశిక్షను తక్షణమే రద్దుచేయాలంటూ 75 మంది బ్రిటీష్ లాయర్లు పాకిస్తాన్‌కు ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ మరణశిక్షల వ్యవహారం తమ నెంతో దిగ్భ్రాంతికి, వేదనకు గురిచేసిందని వారు ఇక్కడి పాకిస్తాన్ హైకమీషనర్‌కు సమర్పించిన ఆ లేఖలో పేర్కొన్నారు. "పాకిస్తాన్‌లోని మతోన్మాదులు సంబంధిత చట్టాలను భయోత్పాతాన్ని సృష్టించే సాధనంగా వాడుకుంటున్నారు, అక్కడి మైనారిటీ మతస్థుల మీదేకాక, శాంతి కాముకులైన సాటి ముస్లింలను కూడా మతోన్మాదులు ఈ చట్టాలతో వేధిస్తున్నారు" అని బ్రిటీష్ లాయర్లు ఈ లేఖలో పేర్కొన్నారు. ఇస్లాం మతాన్ని కించపరిచే చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై సలామత్ మసీహ్ (14), రెహమత్ మసీహ్ (44) అనే ఇద్దరు క్రిస్టియన్ మతస్తులకు పాక్ కోర్టులు ఇటీవల మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే.

ఈనాడు 22-2-95

## తమిళ ఎడిటర్‌కు సర్కార్ పరిహారం

మద్రాసు, ఫిబ్రవరి 21 : మద్రాసు హైకోర్టు ఆదేశానుసారం తమిళనాడు ప్రభుత్వం 'ఆనంద వికటన్' వారపత్రిక ఎడిటర్‌కు వెయ్యి రూపాయల పరిహారం చెల్లించింది. 1987లో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం మేరకు ఎస్.బాలసుబ్రమణ్యం (ఎడిటర్)ను చట్టవిరుద్ధంగా సెంట్రల్ జైల్లో నిర్బంధించినందుకు ప్రభుత్వం పరిహారం చెల్లించాల్సి వచ్చింది. ఎమ్మెల్యేలను అగౌరవపరిచేలా తన పత్రికలో కార్టూను ప్రచురించారని బాలసుబ్రమణ్యంకు 3 నెలల జైలుశిక్ష విధిస్తూ సభతీర్మానించిన తర్వాత ఆయన్ను అరెస్టు చేయాలని స్పీకర్ పి.హెచ్ పాండ్యన్ ఆదేశించారు. అప్పటి ముఖ్యమంత్రి ఎం.జి.రామచంద్రన్ జోక్యంతో రెండు రోజుల తర్వాత బాలసుబ్రమణ్యం విడుదలయ్యారు. అయినప్పటికీ అసెంబ్లీ తీర్మానం చెల్లుబాటును సవాల్ చేస్తూ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ తీర్మానాన్ని కొట్టివేసిన హైకోర్టు బాలసుబ్రమణ్యంకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎడిటర్‌కు ఈనెల 14న పరిహారం మొత్తం అందింది

Page No : 70

తెప్పించి, విచారణచేసి 'విధ్వద'ను మతంగా అతడు ఏ అంగము ద్వారా అభిహననం[30] చేసాడో, ఆ అంగాన్ని చేదించి శిక్ష విధించాలి. గౌతమ ధర్మ సూత్రాలో దండ పారుష్యం తీవ్రమైన అంశంగా పరిగణింపబడింది. దండపారుష్యం అంటే కేవలం కర్రలు, మొ|| వానితో మాత్రమే కొట్టడమే కాక చేతులు కాళ్లు మొ|| వాటితో కొట్టిన అదికూడా దండ పారుష్యం అవుతుందని గౌతముడు అభిప్రాయపడ్డాడు. చేతితో కొడితే చేతిని, కాలితే కొడితే కాలిని, నోటితో దూషిస్తే నాలుకను చేధించాలని గౌతముడు కఠినశిక్షలను సూచించాడు. మనువు కూడ ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాడు.

విషం పెట్టిగాని, కత్తితో పొడిచినాగాని, కర్రలు మొ|| వాటిని తీసుకొని చంపిన అటువంటి చర్యల్ని ఉత్తమ సాహసాలుగా పరిగణించి శిక్షించాలని గౌతమనీతి. బలాత్కారంగా, పరస్త్రీని మానభంగచేస్తే అది కూడ ఉత్తమ సాహసమే అవుతుంది. ఇతరుల ధన ధాన్యాదుల్ని, వండి పెట్టిన ఆహారపదార్థాల్ని,[31] అన్న పానాదులను, పాడుచేసిన అటువంటి పనుల్ని, మధ్యమ సాహసాలుగా ఎంచి శిక్షించాలి.

గృహోప కరణాల్ని నాశనం చేసినా అదే శిక్ష, ఫలవృక్షాల్ని, పైరుపంటల్ని, దుంపల్ని, వ్యవసాయ పరికరాల్ని పాడుచేస్తే అది ప్రథమ సాహసమౌతుంది. కౌటిల్యుని అర్థశాస్త్రములోకూడ ఇవి పేర్కొనబడ్డాయి. వీటికి కౌటిల్యుడు పూర్వ సాహసదండమని పేర్కొన్నాడు ఆర్యస్త్రీలను[32] శూద్రుడు బలాత్కరించి, మానభంగం, చేసినా, ప్రయత్నించినా అతని శిశినాన్ని ఛేదించాలని గౌతముడు కఠిన శిక్షను సూచించాడు. అతని ఆస్తిని కూడ పాలకులు వశ పరచుకోవాలని అభిప్రాయ పడినాడు. శూద్రుడు, శూద్రస్త్రీని చెఱచినా ఇదే శిక్ష. ఇటువంటి చర్యలకు లింగాన్ని[33] ఛేదించడమే

30. అభిహననం అనగా బుద్ధి పూర్వకంగా కొట్టడం, హింసించడం, మొ|| పనులు.
31. ఈ సూత్రం ఆధారంగానే కాశిఖండంలో శివభక్తునికి శిక్ష విధింపబడింది.
32. ఆర్యులు అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య స్త్రీలు.
33. ఇటీవలి కాలంలోనే చిత్తూరు జిల్లాలో ఇలాంటి అకృత్యానికి ఒకస్త్రీ తనపై అత్యాచారం చేసిన పురుషుని లింగాన్ని ఛేదించినట్లు వార్తాపత్రికలు వెల్లడించాయి.

ఈనాడు 29-7-98

# అత్యాచారం జరిపితే మరణదండన! చట్ట సవరణకు యోచన

న్యూఢిల్లీ, జూలై 28(న్యూస్‌టుడే) మహిళలపై అత్యాచారం జరిపిన వారికి మరణశిక్షను విధించే విధంగా చట్టాన్ని సవరించటానికి కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. 'మహిళలపై అత్యాచారంజరపటం హత్యకంటే ఘోరమైన నేరం. దానికి మరణదండనే సరైన శిక్ష అని హోంశాఖమంత్రి ఎల్.కె. అద్వానీ అన్నారు. మహిళలపై మితిమీరుతున్న అత్యాచారాలపై లోక్‌సభలలో జరిగిన చర్చకు అయన సమాధానమిచ్చారు. మంణదండన విషయంపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వాలను కూడా సంప్రదిస్తుందని తెలిపారు.

Page No : 72

# పదిమందిని కట్టుకుని కటకటాలపాలు

కౌలాలంపూర్, జూలై 13 : ఇస్లాం మత చట్టాలకు విరుద్ధంగా పది మంది యువతులను పెళ్ళాడాడన్న నేరంపై మలేషియాలో బుధవారం ఒక ముస్లిం మత ప్రబోధకునకు 25 నెలల జైలుశిక్ష విధించారు. మలేషియాలో స్థిరపడిన సింగపూర్ సంతతి వాడైన 35 ఏళ్ళ అబ్దుల్ తలీబ్ హరున్ అనే ఈ మత ప్రచారకునకు జైలు శిక్షతోపాటు ఒక ముస్లిం మత న్యాయ స్థానం 5,700 డాలర్ల జరిమానా కూడా విధించింది. ఇస్లాం మత చట్టాలు ఒక్కొక్క పురుషుడు నలుగురు ఆడవాళ్ళను పెళ్ళి చేసుకునేందుకు మాత్రమే అనుమతిస్తాయి. చట్ట విరుద్ధంగా అబ్దుల్ పెళ్ళిచేసుకున్న మిగిలిన ఆరుగురు భార్యలతో సహజీవనం సాగించిన నేరానికి మొదటి నలుగురు భార్యలను కూడా కోర్టు శిక్ష విధించింది. వారికి ఒక్కొక్కరికి ఒక నెల కారాగార వాసం, రెండు వందల డాలర్ల జరిమానా విధించింది. ఇక అప్పటికే నలుగురిని పెళ్ళిచేసుకుని వున్న అబ్దుల్‌ను చట్ట విరుద్ధంగా పెళ్లి చేసుకున్న మిగిలిన ఆరుగురు భార్యలకు ఒక్కొక్కరికీ మూడు మాసాల జైలుశిక్ష వెయ్యిడాలర్ల జరిమానా విధించారు. ఇక ముందు అబ్దుల్ భార్యలుగా కలిసి బతకడానికి వీలులేదని కూడా కోర్టు తీర్పు చెప్పింది.

దాదాపు సంవత్సరం రోజులుగా విచారణ జరుగుతున్న ఈ కేసు మలేషియాతో పాటు దాని పొరుగున వున్న సింగపూర్‌లో కూడా ప్రజల దృష్టిని బాగా ఆకట్టుకున్నది. అబ్దుల్ మొత్తం పది మంది భార్యలు 24 నుంచి 28 ఏళ్ళ మధ్య వయసులోని వారు, కాగా ఈ తీర్పుపై హైకోర్టుకు వెళ్లనున్నట్లు అబ్దుల్ తెలిపారు. ఈ కేసు విచారణ సందర్భంగా అయిదో భార్య 26 ఏళ్ళ సాలిబాత్ ఓత్‌మాన్ సవతులందరి తరపున మాట్లాడుతున్నట్టు చెపుతూ 'మేం ప్రేమించిన పురుషుడిని పెళ్ళిచేసుకునేందుకు మాకు హక్కు వున్నది. ఆయన మా విధమైన అపకారంగానీ, బెదిరించడం కానీ, మాటలతో మభ్యపెట్టడంకానీ చేయలేద'ని చెప్పారు.

# రేప్ కేసులో ఇద్దరికి శిరచ్ఛేదం

రియాద్: గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాలో 12 బాలికపై లైంగిక అత్యాచారం చేసి హత్య చేసిన నేరంపై ఇస్లామిక్ కోర్టు విధించిన శిక్ష మేరకు ఇద్దరు వ్యక్తులకు శిరచ్ఛేదం చేసినట్టు ఆ దేశ అంతరంగిక భద్రతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఖాలీద్‌బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్ రషీద్, మర్జెక్‌బిన్ గెరీద్ అల్-రషీద్ అనే ఈ ఇద్దరు వ్యక్తులు ఒక మైనర్ బాలికను అపహరించి, ఎడారిలోకి తీసుకువెళ్ళి లైంగిక అత్యాచారం చేసి, హత్య చేశారన్న అభియోగాన్ని కోర్టు నిర్ధారించి మరణశిక్ష విధించింది. వీరిద్దరూ సౌదీ దేశీయులేనని భావిస్తున్నప్పటికీ వారు ఏ దేశానికి చెందిన వారో మాత్రం అధికారికంగా తెలియలేదు. మరణశిక్షలను బుధవారం ముస్లింల పుణ్యక్షేత్రమైన మదీనాలో అమలు జరిపారు. సౌదీ అరేబియాలో అమలులో వున్న దొంగ రవాణా నేరాలకు మరణశిక్ష విధిస్తారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ ఎక్కువ మంది మాదక ద్రవ్యాల దొంగ రవాణా నేరారోపణలకు గురైన ఆసియా, ఆఫ్రికా దేశాల వారే.

Page No : 75

కాక అట్టి వాడిని చంపి వేయాలని కూడ గౌతమ నీతి. గౌతముని అభిమతంలో ధర్మాన్ని అతి క్రమించిన వాడు జీవించకూడదు.

శూద్రుడు వేదాధ్యయానానికి అనర్హుడని ప్రాచీన ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. గౌతముడుకూడ ఈ భావాన్ని బలపరిచాడు. శూద్రుడు బుద్ధిపూర్వకంగా వేదాన్ని చదివినా, విన్నా అతని చెవుల్లో సీసాన్ని, లక్కను కరిగించి పోయాలని కఠిన శిక్షను సూచించాడు గౌతముడు.

శూద్రుడు పట్టుబట్టి బ్రాహ్మణులతో సమానంగా వేదాదులను వినినా, ఉచ్చరించినా, వాడి నాలుకను చేధించాలి. ధారణచేసి పరోక్షంగా ఉచ్చరిస్తే అతనికి శిక్ష శిరచ్ఛేదం[34]. శూద్రునితో పాటు వేదాదులను వినిన, ఉచ్చరించిన ఇతర కులాల వారికి కూడ ఇదే శిక్ష.

శూద్రుడు ఆర్యులకు సేవ చేయక ఆసన విషయమందు కాని సంభాషణ విషయమందు కాని శయన విషయమందు కాని, బుద్ధి పూర్వకంగా, ఆర్యులచే సమానత్వాన్ని పొందాలని ప్రయత్నిస్తే అట్టివాడు దండనకు అర్హుడని గౌతమ నీతి.

అపస్తంబుడు కూడ పైపేర్కొనిన నేరస్థుల విషయంలో శిక్షలను నిర్దేశించాడు. సంభాషణ విషయంలోను, మార్గవిషయంలోను (దారి వెంటనడిచే విషయం లోను) శూద్రుడు పట్టు బట్టి ఆర్యులతో సమానంగా ఉండాలని సాహసిస్తే అతనిని కర్రతో ఒక దెబ్బ కొట్టాలని గౌతముడు అభిప్రాయపడ్డాడు. మను ధర్మశాస్త్రాన్ని అనుసరించేవారు ఈ విషయంతో భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. శూద్రుడు బ్రాహ్మణునితో సమానంగా ఆసనం కావాలని పట్టుపట్టి ఆసనాన్ని పొందేందుకు ప్రయత్నిస్తూ, అట్టివానిని పిర్రపై కొట్టి ఇక్కడ నుండి వెళ్లగొట్టాలని, లేదా ఇంకా, ఎక్కువ అపరాధం చేస్తే పిక్కల్ని తెగ గొట్టాలని మను స్మృతిని గౌరవించేవారు అని అభిప్రాయపడినారు. మస్కరీభాష్యములో పై నేరాలకు ద్రవ్యరూప శిక్ష సూచింపబడింది. బ్రాహ్మణుల్ని శూద్రుడు అధిగమించాలని ప్రయత్నిస్తే అతనికి 100 పణాల దండన విధించాలని భాష్యము తెలియ జేస్తుంది.

---

34. ఉత్తర రామ చరిత్రలోని శంభూకుని వధ ఈ సూత్రంపై ఆధారపడింది.

క్షత్రియుడు బ్రాహ్మణుని పరుష వాక్యాలతో నిందిస్తే అతనికి ఒక్క శతం[35] దండనగా విధించాలని శుక్రనీతి చెప్తుంది. దండ పారుష్యవిషయంలో దీనికి రెట్టింపుగా దండన విధించాలి. ఈ సందర్భంలో మనువు పేర్కొనిన అంశాల్ని పరిశీలించడం సమంజసంగా ఉంటుంది. మనువు తన స్మృతిలో బృహస్మృతి పలుకుల్ని ఉదాహరించాడు. వాక్పారుష్యానికి నూరు కార్షాపణాల్ని దండనగా విధిస్తే దండ పారుష్యానికి రెట్టింపు దండన విధించాలని బృహస్పతి అభిప్రాయపడ్డాడు. శుక్రుడు ఈ రీతి శిక్షల్నే సమర్థించాడు. మనువు సందర్భాను సారంగా బృహస్పతి, శుక్రుని దండ విధానాన్ని మనుస్మృతిలో పేర్కొన్నాడు.

వైశ్యుడు[36] బ్రాహ్మణుని నిందిస్తే అతనికి 150 కార్షాపణాలు దండన విధించాలి. బ్రాహ్మణుడు[37] క్షత్రియుని నిందిస్తే 50 కార్షాపణాల దండనం.

శుక్రుడు తన అర్థ సూత్రాల్లో క్షత్రియుడు శూద్రుని నిందిస్తే 24 పణాల దండనకు అర్హుడని, కోమటి యైనచో 36 పణాల దండనకు అర్హుడనిపేర్కొన్నాడు. గౌతముడు ఈ విషయాన్ని శుక్రనీతి నుంచి గ్రహించి తృతీయాధ్యాయంలో పేర్కొన్నాడు. వైశ్యుడు క్షత్రియుని నిందిస్తే నూరు పణాలు, క్షత్రియుడు వైశ్యుని నిందిస్తే 50 పణాలు అపరాధ శిక్షగా గౌతమ నీతి సారంలో తెలుపబడింది. ఈ సందర్భంలోనే గౌతముడు పరశురాముని దండనీతి విధానాన్ని కూడ ఉదహరించాడు. అనులోములకైనచో మాతృతుల్యముగాను, ప్రతిలోములకైనచో పితృతుల్యముగాను దండనము విధించాలి అని తెలుపబడింది.

వైశ్యాదులు ద్రవ్యాన్ని అపహరిస్తే ప్రతిలోమ క్రమాన్ని అనుసరించి శిక్షించాలని గౌతమనీతి తెలియ జేస్తుంది. వైశ్యాదుల ద్రవ్యాన్ని అపహరించిన బ్రాహ్మణాదుల ద్విగుణోత్తరంగా దండన విధించాలని వైశ్యునికి 64 రెట్లు దండన విధించాలని కూడా, శుక్రనీతిలో తెలుపబడింది. అపహరింపబడిన వస్తువు స్వంత దారునకు ఇప్పించిన తర్వాతే ఈ దండన విధించాలని కూడా శుక్రనీతిలో తెలియ జేయబడింది.

---

35. శతం అనగా 100 కార్షాపణాలు - రాగి నాణాలు.

36. "అద్యర్థం వైశ్యం" - గౌతమి నీతి సూ. - 488

37. "బ్రాహ్మణస్తుక్షత్రియే పంచావత్" - గౌ.సూ. - 489

ఉన్నత కులాలవారు విద్వత్తు నార్జించి విద్వాంసులుగా రాణించి బుద్ధి పూర్వకంగా తప్పు చేస్తే తక్కువ వారందరి కంటె, ఎక్కువ శిక్షకు పాత్రులవుతారు. (గౌతమనీతి).

మామిడి పండ్లు, మొ|| ఫలాలు, వెన్నూడని వరి మొ|| హరిత ధాన్యాలు, యజమానికి తెలియకుండా[38] దొంగిలిస్తే అయిదు కృష్ణలముల[39] దండన విధించాలి.

పశువులు పైరు పంటల్ని నాశనం చేస్తే అది యజమాని తప్పుగా పరిగణించి ఆ యజమానికి శిక్ష విధించాలి. "షడుష్ట్రకరే" (గౌ.ధ.సూ. 501) ఒంటెల వల్లగాని, గాడిదల వల్లగాని సస్యనాశనం కలిగినపుడు ఆరేసి మాషాల అపరాధం యజమాని చెల్లించాలి. అశ్వాల వల్లగాని, మహిషాల వల్లగాని సస్యనాశనం కలిగినపుడు ఆ అపరాధానికి 10 మాషాల దండనం యజమానికి విధించాలి (గౌ.ధ.సూ. 502) మేకల వల్లగాని, గొర్రెల వల్లగాని పంట పాడైతే యజమానికి రెండేసి మాషాల దండనము (గౌ.ధ.సూ. 503) సర్వవినాశేశదః (గౌ.ధ.సూ. 504)

పంటల్ని పశువులు సర్వనాశనం చేసినపుడు ఆ అపరాధానికి యజమానికి శతమే దండనము.

రాజు లోకక్షేమాన్ని కోరిచేసిన శాసనాల్ని వ్యతిరేకించిన వాడిన చైలపిండాదులు[40] తప్పు మిగిలిన యావత్తు సత్వాన్ని రాజు హరించాలి.

గోగ్న్యర్థేత్తణ మేధాన్వరు
ద్వనస్పతీ వాంచ ఫ్పాణిస్వవ
దారదత్, ఫలనిచాపరివృతానామ్ (గౌ.ధ.సూ. 506)

---

38. ఈ సూత్రం ఆధారంగానే భారతంలో శంఖలిఖితుల వృత్తాంతంలో మామిడి పళ్లు దొంగిలించిన నేరానికి లిఖితునికి శిక్ష విధించడమైనది. (శాంతి - 1 - 165)

39. మాషములో 1/4 పాలు కృష్ణలము. ఇది శుక్రునిచే నిరూపింపబడింది.

40. కట్టు కొనుటకు తగిన బట్టలు, జీవనానికి సరిపడు గ్రాసము.

గోవుల కొరకై గడ్డిని, అగ్నిహోత్రానికై కట్టెల్ని దేవతార్చనకై తీగల్ని, వృక్షాల్ని, పుష్పాల్ని యజమాని నడగకుండా కోసి కొని పోయినా తప్పులేదు. కాని వీటిని తమ స్వంతానికి కోసికొని పోయిన అది నేరం.

గౌతమ ధర్మ సూత్రాలలో మనుస్మృతి, శుక్రనీతి సందర్భాను సారంగా స్పృశింపబడింది. గౌతముడు కూడ రాచరిక వ్యవస్థను సమర్థించాడు. రాజు స్వధర్మపరుడు కావాలని సర్వశాస్త్రవిదుడు అయివుండాలని గౌతముడు అభిప్రాయ పడ్డాడు. ప్రజల్ని రక్షించి ధర్మాల్ని పరిరక్షించి అధర్మాన్ని అణగద్రొక్కేవాడు రాజని, అందుకే రాజు సర్వశక్తి మంతుడు కావాలని గౌతమనీతి. దండనాధికారాలు రాజుకే ఆనాడు కట్టబెట్ట బడినాయి. కట్టడిచేసినా, కడతేర్చినా రాజును ప్రశ్నించే హక్కు నాడు ఎవరికీలేదు. అయితే ప్రాచీన ధర్మశాస్త్రాల్ని అనుశీలించి, న్యాయాన్ని ధర్మాన్ని పరిరక్షించాలని, దోషుల్ని శిక్షించాలని, నిస్సహాయుల్ని, దీనుల్ని, హీనుల్ని, ఆదుకోవాలని, ప్రాజ్ఞులు అభిప్రాయ పడినారు. మనుస్మృతి, శుక్రనీతి యాజ్ఞవల్క్యస్మృతి, కౌటిల్యుని అర్థశాస్త్రము, పరాశర స్మృతి, నారదస్మృతి, గౌతముని ధర్మ సూత్రాలలో వర్ణవ్యవస్థల ప్రస్తావన ఉంది. ఆనాడు పాలకులైన రాజులకు మంత్రాంగాన్ని, యంత్రాంగాన్ని కదిపే అగ్రవర్ణాల వారికి అవినాభావ సంబంధం వుండేది. అందుకే తప్పుచేసిన అగ్రవర్ణాల వారికి కూడ నాడు శిక్షలు అత్యల్పము. రాజు సన్మార్గవర్తనుడు కావాలని, ధర్మపరుడై వుండాలని, అన్నిస్మృతులు ఘోషించినా, రాజు నేరం చేస్తే ఏ రకమైనా శిక్ష కూడా ధర్మశాస్త్రాలు స్పష్టంగా పేర్కొనబడక పోవడం ఆశ్చర్యకరం.

బ్రాహ్మణుల్ని మినహాయించి, తక్కిన వర్ణాల వారికి కఠినమైన శిక్షలు సూచింపబడడం గమనార్హం దీనికి దేశకాల, రాజకీయ, కులవ్యవస్థలే కారణమని భావించడం సమంజసంగా ఉంటుంది. ప్రస్తుత దేశకాల పరిస్థితులలో పాలకుడు - పాలితుడు అంతే సమానం. అందరికి ఒకే చట్టం- న్యాయం అని నేటి రాజ్యాంగము నిర్దేశిస్తుంది (All are enqual before law)

**సాహసములు :** [41] పొత్తుల సొత్తును బలాత్కారముగా నపహరించుటయు, దాని వలె నన్యుల సొత్తును తనకు యథేష్టముగా వినియోగింప నర్హము గాదు గనుక దాని బలత్కారముగా అపహరించడం

41. యా. స్మృతి - పుట 194.

సాహసము. అనగా రాజ దండనమును జనుల యాక్రోశము నుల్లంఘించి, రాజ పురుషులుగాని, యితరులుగాని, చూస్తూండగానే దేనినైనా ఎత్తుకొని పోవటం, చంపటం, పరులభార్యను బంధించడం మొదలైనవి చేయబడిన అవి సాహసములని చెప్పబడును. సహశ్శబ్దమునకు బలమర్థము. బలము చేత జేయబడుకార్యము సాహసము. చౌర్య, వాక్పారుష్య, దండపారుష్య స్త్రీ సంగ్రహణాదులలో జేరినదైనను, బలావష్టంబుచేత చేయుబడినది సాహసమనియు, మోసము చేత చేయబడినవి చౌర్యాదులనియు భేదము నెంచి వేఱుగా తెలుపబడెను. దండనము నందు భేదమును చూపుటకు, నారదులే ఈ సాహసముల యొక్క భేదమును, వాటి లక్షణములను తెలిపెను అవి ఏమనగా :-

సాహసములు ప్రథము, మధ్యమ మరియు ఉత్తమ సాహసములు అని మూడు విధాలు. ప్రథమ సాహసం: పండ్లు-వేళ్లు-నీరు మొ|| వానిని క్షేత్రమందు వ్యవసాయమునకు ఉపయోగించు సామాన్లను భగ్నంచేయటం, పారవేయటం, రొష్టుచేయటం, మొ||నవి ప్రథమ సాహసములు.

మధ్యమ : వస్త్రము, పచనము చేసిన అన్నము ఇంటికి తెచ్చుకున్న నీరు, ఇంటి ఉపకరణము, వీనిని పైన చెప్పిచెప్పినట్లు చేయుట మధ్యమ సాహసము.

ప్రథమ సాహసమునకు నూటికంటె తక్కువ దండనలేదు. మధ్యమ సాహసమునకు నంతే. ఉత్తమ సాహసములకు వేయింటికి తక్కువ దండనములేదు. దండ్యుని సర్వద్రవ్యమును తీసికొనుటం, పట్టణమునుండి వెళ్లగొట్టుటం గురుతు-వేయుటం, ఏదేని ఒక అంగచ్ఛేదం చేయుటం ఉత్తమ సాహసం.

The term "Sahasa" has been used by Hindu law givers in two senses. In the wider senses it means any illegal act which is performed with force or violence - Thus rape is a kind of "Sahasa". So also murder and mischief. But in a narrower and popular sense it means robbery i.e., taking another man's property by force in his presence. (Crime and punishment in Ancient India - by Ramprasad Gupta - 1973)

# అర్థశాస్త్రము

చాణుక్యుడు క్రీస్తు పూర్వమే 260-300 సం|| రాలలో అర్థశాస్త్రాన్ని[42] రచించాడు. రాజులు, ప్రజలు, సంఘము రాజనీతి, సైన్యము, చతుర్విధోపాయములను కూలంకషంగా చర్చించి పరతత్త్వానికి ప్రతికూలంగాను, ధర్మ, అర్థ, కామముల లక్ష్యాలను అతడు ప్రతి పాదించాడు. ఆ అర్థశాస్త్రమే నాటి రాజలోకానికి ప్రమాణము. నాటికే కాదు, నేటికిని, భారత రామాయణ, భాగవతాదులలో ఈ శాస్త్రములలో పేర్కొన బడిన అంశాలు అచ్చటచ్చట కన్పిస్తున్నాయి.

అర్థము అనగా భూమి, ద్రవ్యము, భావము. ఈ అన్నింటితో సంబంధం కలది. రాజనీతి శాస్త్రములో రాజనీతితో రాజ్యాన్ని పరిపాలించు ధర్మ, న్యాయ, వాణిజ్య, విద్య, వైద్యాది, నిఖిల ధర్మాలున్నాయి. ఆయా శాస్త్రాలకు తగిన పారిభాషిక పదాలున్నాయి.

కౌటిల్యుని అర్థశాస్త్రంలో 15 అధికరణాలున్నాయి. వానిలో ఒక క్రమం పాటింపబడింది. రెండవ భాగములో ఋషులు, మునులు అపరాధం చెల్లించవలసి వచ్చినపుడు రాజుగారి పేరుతో తపస్సు దేవతలకు, బలి, పూజలు, అగ్నిహోత్రులకి పూజాదికాలు మహోకచ్చవర్ధన మనెడు జపాలు, ఎన్ని ఫణాలు అపరాధమో అన్ని రాత్రింబవళ్లు పూజలు, జపాలు చేయవలెనని కౌటిల్యుడు శాసించాడు. పాషండులు, లేక విభిన్న మాతావలంబకులు (వేదాలచే బహిష్కరింపబడిన మతం) ఇతురులచే అక్రమంగా దూషించుట లేక అపనిందలు వేయటం దొంగతనం చేయటం, స్త్రీలను కొట్టుట, బలత్కారంగా అపహరించి ఎత్తుకొని పోవుట మొ|| నేరాలు మినహా తక్కిన నేరాలకు విధించబడిన అపరాధాన్ని చెల్లించుటకు వారివద్ద బంగారం, బంగారు నాణాలు లేనపుడు ఉపవాసాలుండి శిక్ష అనుభవించాలని కూడ కౌటిల్యుడు స్పష్టంచేసాడు. పై తెలిపిన పరిస్థితులలో వారిని నిర్బంధించి శిక్షను అనుభవింపచేయాలి.

---

42. అర్థశాస్త్రము - ప్రథమ - పుట - 8.12

అర్థశాస్త్రంలోని మూడవ భాగములో దోపిడీలు, దొంగతనాలు,[43] ఢీకొనుట, దౌర్జన్యముగా పైబడుట, జూదమాడుట, పందాలు వేయడం మొ॥ నానావిధములైన నేరాలు పేర్కొనబడ్డాయి. నాల్గవ దానిలో దుష్టులను శిక్షించే విధానము, వ్యాపారంలో జరిగేమోసం, ద్రోహం, వాటిని అరికట్టే పద్ధతులు సూచింప బడ్డాయి.

రెండు వేల సం॥రాలకు పూర్వమే దోపిడీలు, దొంగతనాలు, భయంకరంగా జరుగుచుండేవి. మనుషులను ఎత్తుకొని పోవడం, నిర్బంధంలో ఉంచి తమ కోరికల్ని సాధించు కొనడానికి వారిని హింసించడం, ప్రభుత్వ చెరసాలలపై దాడిచేసి, బలప్రయోగంతో ఖైదీలను విడిపించుకొని పోవడం మొ॥ దౌర్జన్య దోపిడిచర్యలు ఉండేవని అర్థశాస్త్రంలో తెలుపబడింది.

మను ధర్మశాస్త్ర ప్రకారం విలువైన వజ్ర, వైడుర్యాలుగాని, తక్కువ విలువ గలిగిన ముడిసరుకులు, అస్తులు ప్రత్యక్షంగా దోపిడి చేయబడినపుడు వాటి విలువ ఎంతో అంత విలువ గల అపరాధ శిక్ష విధించాలని తెలుపబడింది. శుక్రనీతి అనుసరించి దోపిడీ దొంగతనాలలో పోయిన ఆస్తులకు రెండింతలు అపరాధం విధించాలని తెలియ జేయబడింది. కాని దోపిడీ, దొంగతనాల స్వభావం, పరిమాణాన్ని ఆధారం చేసుకొని, అపరాధశిక్ష విధించాలంటాడు కౌటిల్యుడు.

తక్కువ విలువ గల పూలు, పళ్లు, కూరగాయలు, దుంపలు, ఆకుకూరలు, తమలపాకులు, వండిన అన్నం, ఆహార పదార్థాలు, చర్మాలు వెదుర్లు, మట్టి కడవలు, మొదలైన వాటిని అపహరిస్తే 12 నుండి 14 పణాల అపరాధాన్ని కౌటిల్యుడు సూచించాడు. పైతెలిపిన వాటికన్న ఎక్కువ విలువ గలిగిన ఇనుము. కొయ్య, పలురకాలైన త్రాళ్లు, వాటి ముడి సరుకులు, యుక్త వయస్సుకు రాని వ్యక్తులు, చతుష్పాద జంతువులు (మేకలు, గోవులు, గొర్రెలు) మరియు విలువైన వస్తువును దొంగిలించిన 24 పణాలు నుండి 45 పణాల వరకు అపరాధాన్ని విధించాలని కౌటిల్యుడు సూచించాడు. ఎక్కువ విలువైన రాగి, ఇత్తడి, కంచు పాత్రలు అద్దాలు, ఏనుగు దంతాలతో

---

43. ఆ. శా. 3వ భా. 17 అ.

తయారైన అలంకారపు వస్తువులు దొంగిలింపబడినపుడు ఆ నేరస్తునికి 48 నుండి 96 పణాల అపరాధశిక్ష కౌటిల్యుని అర్థశాస్త్రంలో విధింపబడింది. పై తెలిపబడిన అపరాధ శిక్షలు మొదటి సారినేరం చేసిన వారికి మాత్రం వర్తిస్తాయి.

యుక్తవయస్సు వచ్చిన వ్యక్తుల, చతుష్పాద జంతువులు, భూములు, ఇండ్లు, బంగారం, బంగారు, నాణాలు, మేలైన వస్త్రాలు మొ||లైన వాటిని దొంగిలించిన నేరాలకు మను ధర్మశాస్త్రప్రకారం, మధ్యతరగతి లేక దాదాపు రెండవ తరగతి నేరంగా గుర్తించి, రెండు వందల పణాల నుండి 500 పణాలు అపరాధ శిక్ష సూచింపబడింది.

తన గురువైన యాజ్ఞావల్క్యా మహర్షిని అనుసరించి బల ప్రయోగంచే స్త్రీ పురుషులను చెరసాలలో నిర్బంధించడం[44] లేక చెరసాలలో నున్న ఖైదీలను బలప్రయోగంచే విడిపించుకుని పోవడంవంటి తీవ్రమైన నేరాలకు 500 పణాల నుండి 1000 పణాల వరకు అపరాధ శిక్షను సూచించాడు. దోపిడికి వ్యూహాన్ని పన్ని దోపిడీలను చేయించే, దోపిడి ముఠానాయకునికి, దోపిడి కాబడిన ఆస్తివిలువకు రెట్టింపు విలువను అపరాధంగా విధించాలి.

కుంటి వాడని, గ్రుడ్డి వాడని దురలవాట్లు కలిగిన వాడని అంగవైకల్యం కలిగిన వాడని అసభ్యకరమైన పదజాలముతో నిందించిన, జాతి, కులాన్ని[45] అవమాన పరచే రీతిలో సంభాషించినను అట్టి వారికి మూడు పణాల అపరాధం విధించాలని, అంధులను, వికలాంగులను, వ్యంగ్య ధోరణితో ఎగతాళి చేసిన నేరానికి 12 పణాల అపరాధాన్ని విధించాలి. ఈ రకంగా పలురకాలైన నిందారోపణలకు, దూషణలకు అనేక అపరాధాలకు కౌటిల్యుడు మను, నారద యాజ్ఞవల్క్యా స్మృతులను దృష్టిలో పెట్టుకొని శిక్షలను నిర్దేశించాడు.

నారద సూత్రాల ననుసరించి, బలప్రయోగం చేయడం, పైబడి దౌర్జన్యం[46] చేయడం, లేక తన్నడం, కొట్టడం అనే నేరాలు, శరీరానికి క్రింద

---

44. ఈ తరహానేరాన్ని అక్రమ ఖైదుగా పరిగణించి భా. శి. స్మృ. సెక్షను 342 ప్రకారం శిక్షార్హం.

45. ఈ నేరం నేడు కూడా శిక్షార్హం.

46. ఈ నేరం నేటి భా.శి.స్మృ సెక్షను 352 ప్రకారం శిక్షార్హం.

భాగంలో, బురద, ధూళి, వగైరా చల్లినా బలవంతంగా లాగిన నేరంగా పరిగణించి వారికి 3 పణాల అపరాధం విధించాలి. ఈ నేరాలు శరీర ఊర్ధ్వభాగంలో చేసిన వారికి రెండింతల అపరాధ శిక్ష వేయాలని కౌటిల్యుడు శాసించాడు. ఈ తరహా నేరాలు స్త్రీలపై జరిగిన యెడల వర్గవిచక్షణ లేకుండా రెండింతల అపరాధం విధించాలి.

వేద నిర్వచన ప్రకారం సమాజ సేవకు అంకితమైన వాడే బ్రాహ్మణుడు. అట్టి బ్రాహ్మణుడు. అట్టి బ్రాహ్మణునిపై అత్యాచారం చేసిన శూద్రుని కాలు, చెయ్యినటికి వేయాలని కౌటిల్యుని ఆదేశం. ఇది ఆనాటి కుల విచక్షణకు తార్కాణం (నేడు అట్టి వర్ణ విచక్షణ లేదు). చేతితో కొట్టిన నేరానికి 3 నుండి 12 పణాలు[47], రక్త గాయాలైతే నేరస్థునకు రెండింతల అపరాధ శిక్ష అర్థశాస్త్రంలో సూచింపబడింది.

తొడ, మెడ, కన్నులను గాయపరిచినపుడు దేహంలోని అంగాలు, స్వాభావిక కదలికకు దెబ్బ తగిలేటట్లు గాయపరిస్తే దాన్ని ద్వితీయ శ్రేణి నేరంగా పరిగణించి శిక్షించుటయేగాక గాయాల్ని మాన్పేందుకు అవసరమైన ఖర్చును నేరస్థుడే భరించాలి. గాయములు నయమయ్యేంతవరకు అతని ఆదాయానికి కలిగే నష్టమునుకూడా భరించాలి.

అల్లర్లు, పోట్లాటలు, జరుగు కల్లోల వాతావరణంలో దొంగతనం చేసిన నేరానికి 10 పణాల శిక్ష. పోరాటంలో ధ్వంసము చేయబడిన వస్తువుల విలువకు సరిపోవు మొత్తాన్ని అపరాధంగాను, అదనంగా ధ్వంసం చేయబడిన వస్తువుల విలువకు సరిపోవు మొత్తాన్ని నష్టపరిహారంగా చెల్లించునట్లు, చతుష్పాద జంతువులను కర్రలతో కొట్టిన నేరానికి 1 లేక 2 పణాల అపరాధాన్ని విధించాలి. రక్తస్రావము కల్గించిన రెండితలు అపరాధ శిక్ష మరియు, గాయములు నయమయ్యేంతవరకు వ్యయమగు ఖర్చును నేరస్తుడు భరించాలి. ఫల వృక్షాల కొమ్మల్ని, పూల చెట్ల శాఖల్ని, నీడనిచ్చే చెట్లను నరికినపుడు 12 పణాల నుండి 24 పణాల వరకు అపరాధం విధించాలి.[48]

---

47. భా. శి.స్మృ సెక్షను 324 ప్రకారం శిక్షార్హం.

48. అ.శా. - 3భా - 19 అ.

జూదం ప్రభుత్వం అనుమతించిన జూద గృహాలలోనే ఆడాలి.[49] అనుమతి లేనిచోట జూదమూడుట నేరం. అట్టి నేరానికి 12 పణాల అపరాధాన్ని విధించాలి. ఈ జూదానికి సంబంధించిన నేరాలన్ని విచారించేందుకు ఒక జూద గృహనిర్వాహణ అధికారిని రాజు నియమించాలి.

ఒక వ్యక్తికివ్వమని తన చేతికివ్వబడిన ధనాన్ని ఎవ్వడైనా ఆ వ్యక్తికివ్వనపుడు, అతనికి 48 పణాలు అపరాధం. తన సోదరుని భార్య చేయిపట్టుకొని లాగినపుడు[50] ఇంకొక వ్యక్తి వ్యక్తి స్వాధీంలో ఉన్నస్త్రీతో సంబంధం కలిగినపుడు, గృహస్థు లేనపుడు ఇతరుల ఇంటి తాళం[51] పగులగొట్టి ప్రయత్నించిన, అట్టివారికి 48 పణాలు అపరాధం ఒంటరిగా నివసిస్తున్న విధవరాలిని చెఱచ ప్రయత్నించినపుడు రాజు అతనికి 100 పణాల అపరాధం విధించాలి.[52]

ఇతరులను నిర్బంధించడం, చెరబట్టడం చెఱసాలనుండి అక్రమంగా విడిపించడం, యుక్తవయస్సుకు రాని వానిని నిర్బంధించడం[53] తీవ్రమైన విషయంగా పరిగణించి ఈ నేరాలకు 1000 పణాల అపరాధ శిక్ష విధించాలి. శుభ్రపరచేందుకు ఇచ్చిన గుడ్డలను రజకుడు ధరిస్తే ఆనేరానికి 3 పణాల అపరాధం. అతని వద్దనున్న ఇతరుల గుడ్డలు అమ్మినా, కుదువ పెట్టినా, మరొకరు ధరించేందుకు లేదా బాడుగకు ఇచ్చినా వానికి 12 పణాల అపరాధం విధించాలి అని కౌటిలీయంలో పేర్కొన బడింది.

సత్ప్రవర్తన లేని వ్యక్తుల ద్వారా, ప్రభుత్వం కళ్లు గప్పి, వెండి బంగారు నగలు, రహస్యంగా కొన్నవ్యక్తికి 12 పణాల అపరాధం. అదే వస్తువును దొంగల ద్వారా కొన్నచో 48 పణాల అపరాధంగా శిక్ష విధించాలి.

---

49. ఆం. ప్ర. గేమింగ్ అక్టు ప్రకారం నేడు కూడ నిబంధనలకు వ్యతిరేకంగా జూదగృహాలు నడుపుట నేరం.
50. భా.సి.స్మృ - సెక్షను 354 ప్రకారం శిక్షార్హం.
51. భా.శి.స్మృ. - సెక్షను 453 ప్రకారం శిక్షార్హం.
52. అ.శా. 3 భా - 206
53. భా.శి.స్మృ - సెక్షను 363 క్రింద దండనార్హం.

సువర్ణ నాణాలలోని సువర్ణాన్ని దొంగిలించి నకిలి సువర్ణ నాణాల్ని తయారుచేసిన కంసాలికి 500 పణాలు అపరాధం విధించాలి. నకిలీ నాణాల[53A] తయారీకి ప్రేరేపించిన వాడు, తయారు చేసిన వాడు అట్టి నాణాల్ని అంగీకరించినవాడు, మార్పిడీ చేసిన వాడును రాజ ద్రోహిగా పరిగణించాలి అట్టివారికి 1000 పణాల శిక్షను రాజు విధించాలి. ప్రభుత్వ ఖజానాలలో నకిలీ నాణాలను కలిపిన రాజ ద్రోహికి మరణ దండన విధించాలి.

నిధి నిక్షేపములు[54] లభించినపుడు వాటిని గూర్చి రాజుకు తెలియ జేయాలి. అట్లు తెలియ జేయనివాడు శిక్షార్హుడు. తూకం, కొలతల్లో ఫలం వ్యత్యాసమున్న అది నేరం. దానికి 12 పణాల అపరాధ శిక్ష విధించాలి. తప్పుడు త్రాసుతో[55] సరుకు కొన్నవాడు అదే సరుకును విక్రయించినవాడు, రెండు నేరాలు చేసినట్లు నిర్ణయించి రెండింతల అపరాధాన్ని విధించాలి. ధళారీలదగానేరం.

కరువు కాటక పరిస్థితులలో ధాన్యాన్ని దాచిన[56] వారికి రాజు కఠిన శిక్ష విధించాలి. కుక్కల్ని అదుపులో పెట్టుకోకుండా విచ్చలవిడిగా వదలిన యజమానులకు 12 పణాలు అపరాధం విధించాలి.[57]

---

53A. భా.శి.స్మృ. -12. అ.- ఈ తరహా నేరాలన్ని శిక్షార్హం.

54. ఇది నేటి A.P. Treasure Trove Act ప్రకారం నేరం.

55. భా.శి.స్మృ. 13 అ. - సెక్షను 264 - 267 ప్రకారం శిక్షార్హం.

56. నేటి E.C. Act క్రింద శిక్షార్హం.

57. ఆ. ప్ర. పట్టణ న్యూసెన్సు చట్టం క్రింది ఈ తరహా నేరాలు చట్ట విరుద్ధం.

కౌటిల్యుడు నాటి రాచరిక వ్యవస్థను, సమాజ చిత్రపటాన్ని నిశితంగా పరిశీలించినందువల్లనే రాజ ధర్మాల్ని చక్కగా నిర్దేశించాడు, సంఘవ్యతిరేక శక్తులకు కఠిన శిక్షల్ని సూచించాడు. కౌటిల్యుడు మేథావి. వ్యూహరచనా నిపుణుడైన కౌటిల్యుడు అధర్మాన్ని రూపు మాపేందుకు ధర్మాన్ని సుస్థిరంగా నెలకొల్పేందుకు కంకణం కట్టుకున్న ప్రజ్ఞాశాలి. అందుకే ప్రాచీన ధర్మశాస్త్రాల్ని కౌటిల్యుడు తప్పని సరిగా అధ్యయనం చేసి ఉంటాడని అతని ఆర్థిక శాస్త్రాన్ని పరిశీలిస్తే స్పష్టమౌతుంది. కౌటిల్యుని అర్థశాస్త్రం ధర్మశాస్త్రంకాకపోయిన ధర్మాన్ని పరిరక్షించేందుకు వెలసిన ఒక మహోత్కృష్ట గ్రంథం. పరిపాలకులకు కౌటిల్యుని అర్థశాస్త్రం ఒక వెలుగులలోకం. ఒక న్యాయదిక్సూచిగా చెప్పవచ్చు.

# మూడవ అధ్యాయం

# పురాణేతిహాసాల్లో శిక్షాస్మృతి

శిక్షాస్మృతికి మానవ సమాజానికి విడదీయరాని ప్రగాఢ అనుబంధంవుంది. సామాజిక వ్యవస్థకు మానవ జాతి ఊపిరిలూగింది. అతిప్రాక్తన యుగంలో ఆటవిక జంతుదశ నుంచి ఆధునిక మేధావిదశకు మానవుడు ఎదిగివచ్చాడు. చెట్టు కొకరు. పుట్టకొకరుగా ఉన్న ఆదిమానవుడు మెట్టు మెట్టుగా సమిష్టి జీవన సౌభ్రుతృత్వాన్ని, సాలభ్యాన్ని, సౌమనస్యాన్ని అనుభవప్రాంగణంలోనికి తెచ్చుకుంటూ సాంఘిక జీవన వ్యవస్థను ఆవిష్కరించుకొన్నాడు.

సమిష్టి వ్యవస్థలో వ్యక్తి ఇష్టాలు అన్నీ నెరవేరకపోవచ్చు మానవుడు స్వభావసిద్ధంగా ఆశకు పుట్టినిల్లు. స్వార్థం పలురూపాల్లో భాసించే ప్రజల్ని మోసగించే అందాల హరివిల్లు. నేరాధిక్యత వల్ల అవనీతలం అతలకుతలం అవుతుంది. మానవ సమాజ జీవితం అశాంతి ప్రాంగణం అవుతుంది. అరాజక తోరణం అవుతుంది. అటువంటి పరిస్థితులలో నేరనిరోధకం అనివార్యమవుతుంది. మానవ జీవితంలో నేర ప్రవృత్తిని నిరోధించటానికి సమాజ జీవితంలో నేర వృత్తిని నివారించటానికి, నేరస్వభావాన్ని నిర్మూలించటానికి ఒక శిక్షాక్రమం అవసరమైంది. వ్యవస్థీకృతమౌతున్న సమాజ జీవితం సమన్వయ సహజీవన పథంలో పురోగమించడానికి సుస్థిర శిక్షాస్మృతి అనివార్యమైంది. మనుస్మృతి వంటి ధర్మశాస్త్రాల ద్వారా వివిధ నేరాలకు వివిధ శిక్షలను దండనలను నిర్దేశించటం జరిగింది. శిక్షాభీతితో నైనా మనుష్యులు నేరాలకు దూరంగా ఉండి సమాజిక శాంతిభద్రతలకు ముప్పురాకుండా మసలు కొంటారన్న ఆశయమే ధర్మశాస్త్రాల రచనకు ప్రేరణ కావచ్చు. మానవ సమాజం ఒక పరిపుష్టమైన వ్యవస్థగా నిలదొక్కుకున్న పౌరాణిక యుగంలో శిక్షాస్మృతి పురిటి నొప్పులు పడుతూనే ఉంది. పురుటి వాసన ఇంకా వదిలించుకోలేని అనాటి శిక్షాస్మృతిలోనే నేరస్థులను దండించి మంచిని రక్షించాలన్న దృఢసంకల్పం గుభాళిస్తుఉంది. చరిత్ర కందని ప్రాచీన కాలం నుంచి భారతీయ తాత్విక దృక్పధం అముష్మిక అన్వేషణతో ముడిపెట్టుకొంది.

భారతజాతి జీవనంలో లౌకిక వ్యవస్థ ఆకృతి దాల్చక ముందు శిక్షాస్మృతి రేకులు విప్పింది. జన జీవన సౌభాగ్యానికి అవరోధంగా నిల్చియున్న దుష్టులను శిక్షించడానికి శిష్టులను రక్షించటానికీ పురాణకాలంలో మానవా తీతమైన దైవశక్తి అవసరమవుతువచ్చింది. ఈ విషయాన్ని శ్రీ కృష్ణుడు. అర్జునునికి భగవద్గీతలో ఈ విధంగా తెలిపిన విషయం ఎల్లరకూ విదితమే.

శ్లో|| " పరిత్రాణాయ సాధూనాం వినాశయచ దుష్కృతాం
ధర్మ సంస్థాప నార్థాయ సంభవామి యుగే యుగే"

ఈ మానవాతీత శక్తి దైవంగా భావింపబడింది. కొన్ని చోట్ల అతీతశక్తులు కలిగిన తపసంపన్నులైన మునులు, ఋషులు దుష్టశిక్షణకు, శిష్టరక్షణకు పూనుకున్నారు. వ్యక్తిగత నేరాలు, సామాజిక నేరాలు పాపకార్యాలుగా, దోషాలుగా నేరాలుగా పరిగణింపబడ్డాయి. అటువంటి పాపాలకు ఒడి గట్టిన దుష్టులను అవతారపురుషులు సంహరించటమె, ఋషులు శపించుటయో జరిగి బలమైనశిక్షగా చెలామణి అవుతుండేది. భారతీయ పురాణాలలోని పౌరాణిక యుగానికి, ప్రాతినిధ్యం వహించే రామాయణ, భారత, భాగవతాలలోను ఇటువంటి శిక్షావిధానం బహుళంగా కన్పిస్తుంది.

**రామాయణం :** రామాయణం ఒక ఆదర్శ ఆశయానికి ఆకృతి. నీతి ధర్మాల్ని ఆవిష్కరించిన పవిత్రస్మృతి. ఏకపత్ని వ్రతాన్ని చాటి చెప్పే గొప్ప పౌరాణిక ఇతి వృత్తము. పరుల భార్యను అపహరించి అసురంగా ప్రవర్తించిన నేరస్థుడు, పాశవికంగా హింసించిన తామస ప్రవృత్తి కలిగిన. రాక్షసుడు రావణుడు. వాని నేరానికి మరణమే శిక్ష అది దివ్యుడైన శ్రీ రామ చంద్రుని చేత రావణునికి విధింపబడింది.

యాజ్ఞయాగాదులను ఆటంకపరచి ధ్వంసం చేయటం సాధువులైన ఋషులతో చెలగాటలాడటం రాక్షస ప్రకృతి. అదినేరం. ధర్మశాస్త్రాలు కూడ దీనిని ధృవీకరించాయి. విశ్వామిత్రుడు శ్రీరామ లక్ష్మణులతో దుష్ట రాక్షసులయిన మారీచ సుభాహు నేరస్తులను సంహరింపచేస్తాడు. విశ్వామిత్రుడు సర్వశక్తిసంపన్నుడు అయివుండి కారణజన్ములైన రామలక్ష్మణులచే సంహరింపజేశాడు. విశ్వామిత్రునికి అతీత శక్తులున్నా భావి సామ్రాజ్యాధి

నేతయైన శ్రీరామ చంద్రునికే అవకాశం కల్పించి అతని కీర్తి చంద్రికల్ని వ్యాపింపచేశాడు. ఆనాడు దోషుల్ని ప్రభువు శిక్షించడమే సమంజసమనే భావన బలంగా వూపిరి పీలుస్తున్నందున, విశ్వామిత్రుడు ఆ కార్యానికి పూనుకున్నాడు. ధర్మశాస్త్రాలు కూడా రాజే దుష్టుల్ని శిక్షించాలని పేర్కొంటున్నాయి.

వివాహిత పరపురుషునితో రమించటం[1] నేరం. ఇది ధర్మ విరుద్ధం చట్టవిరుద్ధంకూడా. తెలిసి చేసినా, తెలియక చేసినా అది నేరమే అనేరానికి అహల్యా గౌతముని శాపానికి గురై శిక్షింపబడింది. అహల్యా ఈ నేరం తెలిసి చేయలేదు. కాని ధర్మ శాస్త్రానుసారం తప్పు తెలిసి చేసినా, తెలియక చేసినా అది నేరంగానే పరిగణింపబడింది. అమాయకురాలైన, పవిత్రురాలైన అహల్య, శిక్షింపబడి. శిలగా చలనహీనంగా పడిండమని శపింపబడింది. పతివ్రత భర్త తప్ప అన్యులతో రమించటం నేరమనే ధర్మసూత్రం ఆధారంగా ఆమె శాపానికి గురియైంది. అసలు నేరస్థుడైన ఇంద్రునికి ఘోరశిక్ష విధింపబడింది.

రామాయణ కాలానికి రాచరిక వ్యవస్థ ఒక రూపం ధరించింది. రాజు ప్రజా పాలకుడుగా, ధర్మచాలకుడుగా భాధ్యత వహించవలసిన వ్యవస్థరూపొందింది. సమాజ జీవనానికి ఇబ్బంది కలిగించే నేరస్థులను శిక్షించవలసిన విధి ప్రధానంగా రాజులకు ఉండేది. రామాయణం లో అటువంటి సన్నివేశాలు కొన్ని కన్పిస్తాయి.

రాముడు వాలిని సంహరిస్తాడు, అందుకతన్ని వాలి నిందించి నిలదీస్తాడు. తాను నేరమేమి చేయలేదని వాలి వాపోతాడు. అసందర్భంలో రాముడు వాలితో అన్న మాటలు పరికిస్తే శిక్షాస్మృతి విషయంలో రాజు దండనాధికారం ఎటువంటిదో విదితమౌతుంది.

---

1. నేటి సమాజంలో కూడా మగనాలి పురుషులతో రమించటం నేరంగా భా.శి.స్మృ. సెక్షను 497లో శిక్షార్హంగా తెలుపబడింది.

జనులొనరించి పాపము
పనుపడ జననాథుబొందు, బ్రాయశ్చిత్తం
బున నా దురితమువాయును
జనులకు నృపశిక్షడాయు సకలార్థంబుల్

(భాస్కర - కిష్కింధ - 260)

రాజులుకున్న శిక్షాధికారం వల్ల ప్రజలు సుఖ పడాలని తెలుస్తున్నది.

తమ్ముని భార్యతో రమించటం నేరమని ఆనాటికే గుర్తింపబడింది. అందువల్లనే తాను వాలిని చంపవలసి వచ్చిందని రాముడు సమర్థించుకున్నాడు. అంతే కాకుండా.

ఘనతరపాపంబులుసే
సినవారలు రాజు చేత శిక్షితులయి, తా
రనిమిషలోకముగాంతురు
సునిశిత ధర్మంబు చేత సుజనల భాతిన్

(భాస్కర - కి - 264)

అని కూడా రాముడు అంటాడు.

నేరస్థులు రాజుచే శిక్షింపబడి మరణించి స్వర్గం చేరుకొంటారన్న విశ్వాసం మన ఆధ్యాత్మిక సంస్కృతికి అద్దం పట్టుతూ ఉంది.

ఉపకారికి ఉపకారం చేయని కృతఘ్నత కూడా ఒకరకమైన నేరమే. ఆ నేరానికి శిక్ష ఏమిటి? పశ్చాత్తాపం చెందకపోతే చేసిన నేరానికి మరణదండన శిక్ష అని లక్ష్మణుడు సుగ్రీవుని మందలిస్తాడు. రాముని సాయంతో వాలి నుంచి రాజ్యసంపద పొంది, రామునికి సీతాన్వేషణలో సహకరించాలనే విషయం విస్మరించిన సుగ్రీవుడు కృతఘ్నుడనీ, అటువంటి కృతఘ్నుల మాంసం కుక్కలు కూడా తినవని లక్ష్మణుని మాటలలో తెలుస్తుంది.

క|| ఉపకృతుడై యుపకారికి, నుపకారంబిచ్చ జేయకుండు కృతఘ్నుం
డపశతుడైనను దద్గా, త్రపరీతా మిషము దినవుక్రవ్యాదములున్

(కిష్కింద - 476)

తమ్ముని భార్యతో అక్రమంగా, దౌర్జన్యంగా క్రీడించటం నేరమని ప్రాచీన ధర్మశాస్త్రాలు చెప్తున్నా పై చర్య నేరమని నాడు - నేడు భావింపబడుతూనే ఉంది పౌరాణిక యుగంలోని ఈ నీతి బాహ్యాచర్య ఆధునిక యుగంలో కూడా నేరంగానే సాంఘిక అపచారంగానే పరిగణింపబడుతుంది.

రావణుడు చేసిన పని నేరమే అవుతుందని, నేరం అంగీకరించి రాముని శరణు వేడమని అతని తమ్ముడు, విభీషణుడు ప్రాధేయ పడ్డాడు. అన్నగారితో ఆ విషయం చెప్పాడు. రావణునికి ఆమాటలు రుచింపలేదు. పైగా శత్రుస్తుతి చేసిన నేరస్థుడుగా విభీషణుడే దోషి అయ్యాడు. తమ్ముడని కూడా కనికరించకుండా బహిష్కార శిక్ష విధించాడు. అంటే మంచి అయినా, చెడు అయినా రాజు చేసే పనులను వ్యతిరేకించే వాడు నేరస్థుడే. అటువంటి నేరస్థుడు ఎదుర్కొనే శిక్ష ఆ రాజు ఇష్టానిష్టాలను బట్టి ఉంటుందని స్పష్టమౌతుంది.

భాస్కర రామాయణంలో సగర వృత్తాంతం వుంది. సగరుడు గొప్ప చక్రవర్తి అతనికి సంతానంలేదు. భార్యలు అసంఖ్యాకంగా ఉన్నారు. ఎన్నో యజ్ఞయాగాదులు చేసిన తర్వాత భగవదనుగ్రహంతో సంతానంవంతుడవుతాడు. పట్టమహిషికి ఒక కుమారుడు జన్మిస్తాడు. అతని పేరు అసమంజసుడు. వాడు సార్థక నామధేయుడై అసమంజస కార్యకలాపాలతో బుధ జనుల ఆగ్రహానికి గురి కావడంతో సగరుడే అతన్ని శపించాడు. రాజుగా తన విధిని విస్మరించకుండా లేక లేక కలిగిన తనయుడనే వ్యామోహంలో లొంగి పోకుండా, తన పుత్రుడు చేసిన నేరాలకు తగిన శిక్షవిధిస్తాడు.

క|| సగరుడు దనయుగ్రసుతుండగు నా యసమంజు జూచి యతికోపముతో
నగుణుడు, వీడేటికినని, నగరమువెడలంగ నడి చే నాగరులలరన్

(భా-రా-బాల- 406)

ఇంకా బాలుడైన, అతడు నేరస్థుడే. అందుకు ధర్మ పరుడైన సగరుడు తన కుమారునికి నగర బహిస్కరణ విధించి రాజ లోకానికే ఆదర్శ ప్రాయుడుగా నిలిచాడు.

ఆనాటి సాంఘిక వ్యవస్థలో శూద్రుడు తపస్సు చేయటం వేదాధ్యయనం చేయటం నేరం. ఆనేరానికి శిక్ష మరణ దండనమే. ఉత్తర రామ చరిత్ర నాటకం లోని శంభూకుడు అట్టి దండనకు గురియైనవాడే. ప్రాచీన కాలంలో వర్ణవ్యవస్థ అమలులో ఉండేదని, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రులనే నాలుగు ప్రధాన వర్ణాలు, వర్ణవ్యవస్థ విధానానికి పునాదుల్ని నిర్మించాయి. ధర్మశాస్త్రాలు కూడా ఆనాడు శూద్రుల్ని చిన్నచూపు చూశాయి. ఆరోజుల్లో విద్య నభ్యసించటం వేదాల్ని పఠించటం తపస్సు చేయుట అగ్రవర్ణాలకే పరిమితం. శంభూకుడు శూద్రుడు, ధర్మశాస్త్రం చదవక పోయినా తపస్సుకు పూనుకొన్నాడు. ఇది ధర్మవ్యతిరేక చర్యగా వశిష్టుడు భావించాడు. శ్రీరామునికి శంభూకుని శిక్షింపవలసిందిగా సూచించాడు. శంభూకుడు అధర్మవర్తనుడని భావించి అతన్ని రాముడు వధించాడు.

రామాయణ కాలానికి, రాజు, రాణి వంటి ఉన్నత వంశీయులు శీలం ఆదర్శ ప్రాయంగా ఉండాలన్న విశ్వాసం బలంగా ఉండేది. అది విశ్వాసమే కాదు, ఆశయం కూడ. సీతాపహరణ కారణంగా, రావణ వధ జరిగింది. సీతాదేవి లంకలో అగ్ని ప్రవేశంచేసి, కోటి కాంతులతో ప్రకాశిస్తూ పైకి వచ్చింది. అగ్ని పునీత అయింది. తర్వాత ఎన్నాళ్లకో అయోధ్యానగరంలో ఒక త్రాగుబోతు సీత శీలాన్ని సంశయించాడు. రాముని వ్యక్తిత్వాన్ని విమర్శించాడు. చారుల ద్వారా రాముడది విన్నాడు మచ్చ ఏర్పడిన శీలంతో మనుజనాథుడుగా కొనసాగడం నేరంగా భావించి తన్నుతాను శిక్షించు కొన్నాడు. తన ప్రాణానికి ప్రాణమైన సీతను పరిత్యజించాడు. ఏవైనా లోపాలుంటెరాజు తన్నుతాను శిక్షించుకొని ప్రజలకు ఆదర్శప్రాయుడుగా మార్గదర్శిగా ఉండాలని ధర్మశాస్త్రాలు కూడా ఘోషిస్తున్నాయి. (శుక్రనీతిలో ఈ విషయం చెప్పబడింది.)

రామాయణ అయోధ్య కాండలో దశరథుడు వేటకు వెళ్లి అమాయకులయిన ముని కుమారుడు శ్రావణుని నిష్కారణంగా చంపివేసాడు. దశరథుడు ఉద్దేశ్య పూర్వకంగా ఆ మునికుమారుని చంపక పోయినా దేశాన్ని పాలించే చక్రవర్తిగా తాను చేసింది అన్యాయమని తలంచి మునికుమారుని అంతిమ కోరిక మేరకు మునికుమారుని అంధ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి,

తాను మృగాయావినోదమున పొరపాటున మృగమనుకుని మీకుమారుని చావుకు కారణమైతినని పశ్చాతాపముతో తాను చేసిన నేరమును మునిదంపతుల యెదుట ఒప్పుకుని తన నేరమునకు ప్రాయశ్చిత్తము చేసుకొనెదనని వాపోయెను. అందులకు ఆ ముని దంపతులు దశరథునికి పుత్ర వియోగముతో వారివలె మరణించమని శపిస్తూ ప్రాణములు విడిచిరి.

వ|| మీ తనయుండును సరయువునందుడ ముంప నా చప్పు డాలించి విధి వశంబున

(భా-అ) 327)

క|| అంజక తత్తటమున నొక కుంజంబున బొంచి యుండి కుంభధ్వనికిం
గుంజరమని యేసితి ముని, కుంజర నీ కొడుకు నేల గూలంగాలన్

(భా-అ-328)

శా|| వాన ప్రస్థుని జంపి యొక్క వడితో స్వర్ణాధుడుంగుధా
త్రీనాధుం డననెంత వాడట విచారింపగ నీకెంతనే
ర్పేనింబోవు శిరంబు ప్రక్కలయి తప్పిన్ దపైన కృత్యమ
జ్ఞానంబు గడునోడి చెప్పితివి పశ్చాత్తాప తప్తుండవై

(భా-అ-337)

వ|| "నప్పుడత్తపోధనుండు నన్నుద్దేశించి యేము నిదె మాపుత్రుం గూడం బోవుచున్నారము. నీవును పుత్ర వియోగంబున మృతి బొంద గలవాడవని నాకు శాపంబిచ్చి పత్ని సమేతుండై ప్రాణంబులు విడిచె"

(భా-అ- 347)

కంకంటి పాపరాజు గారి ఉత్తర రామాయణంలో అష్టమాంకములో శ్రీరాముడు ఒకచో తాను ఏకాంతముగా ఉండెదనని లోపలికి ఎవరినీ అనుమతించ వద్దని లక్ష్మణుని ఆదేశించి తాను లోపల నుండెను. రామవిభుని ఆజ్ఞమేరకు లక్ష్మణుడు వాకిట కాచుకొని యుండగా దుర్వాస మహాముని

అచటికివచ్చి రామ దర్శనము కోరెను లక్ష్మణుడు దుర్వాసుని కోపము తెలిసిన వాడై దుర్వాసుని లోపలికి పంపక పోతే తన అగ్రజుడు రామునికి దుర్వాసుడు ఏమయినా హాని కలిగించునేమోనని భయపడి అతనిని లోపలికి అనుమతించును. దానికి రాముడు తన ఆజ్ఞను, రాజాజ్ఞగా లక్ష్మణుడు భావించలేదని రాజ ధిక్కారము చేశాడని భావించి లక్ష్మణునికి మరణ శిక్ష విధించవలసి ఉండగా లక్ష్మణుని మంచితనము నిర్దోషిత్వము నెరంగి లక్ష్మణుని వధింపక రాజ్యమునుంచి వెడలి పొమ్మని ఆదేశించెను.

చ|| అనవిని కొంతసేపు హృదయాబ్జమునన్ దల పోసి మంచిదే
యని సభనున్న యందఱ బ్రియంబున బంచి విభుండు లక్ష్మణున్
గనుగొని నీవు వాకిటనె కాచుక యుండు మిటెవ్వరైన వచ్చిన
నిది వేళ గాదని వచింపుము పొమ్మని పల్కెనయ్యెడన్

(ఉ.రా. -8-201)

చ|| ఎడపక యెంత తప్పు ఘటియించిటినచో నిను వంటి తమ్మునిన్
గడగి వధింపజాలి నధిక ప్రతి భాన్వితులైన వారికిన్
విడుచుట చంపుటొక్కగతి నిన్ను త్యజించితి నీకు నిచ్చయా
నెడ కిక నేగుమన్న నతడెంతయు శోకవిషాదమూర్తియై

(ఉ.రా.-8-226)

**భాగవతం :** భాగవతం భగవంతుని భక్తత్రాణ పరాయణత్వాన్ని బహుముఖంగా నిరూపించే పురాణం. భాగవతంలో భక్తులు, భగవంతునికి మధ్యగల అవినాభావ సంబంధం, భగవంతునికి భక్తులపై గల అవ్యాజానురాగం ప్రధానమైన ఇతి వృత్తం. దీనిలో లౌకికాంశం కంటె, పారలౌకిక దృక్పథం ఎక్కువగా గుబాళిస్తుంటుంది. అందువల్ల మనం నేరాలుగా పరిగణించే చాలా విషయాలు భాగవతంలో పాపాలుగా గుర్తింపబడ్డాయి. పాపాలు చేసేవాళ్లు బహుళంగా అసురులు. హిరణ్యాక్ష, హిరణ్యకశిప, నరకాది అసురలంతా తమతమ నేరాలకు, పాపాలకు ప్రతిఫలంగా భగవానునిచే శిక్షింపబడ్డారు. దుష్టశిక్షణ భగవంతుని కర్తవ్యమని పౌరాణిక యుగ విశ్వాసం.

నాటి రాజనీతిలో భగవంతుడు ధర్మస్థాపకుడు. లోకమతని రాష్ట్రం అతనిని విరాట్ సమ్రాట్ అని వ్యవహరింతురు అతని ప్రతినిధిరాజు రాజైన వాడుకూడా శిక్షాపాత్రుడేనని పరీక్షిత్తు మహారాజు కథ వల్ల స్పష్టమౌతుంది. పరీక్షిత్తు మహారాజు అతడు తపస్సులో వున్న ముని వర్యుని పట్లచేసిన అవమానానికి మునివర్యుని శాపానికి గురియై శిక్షాపాత్రుడైనాడు. రామాయణంలో రాజు భగవంతుడు ఒకడే కనుక శిక్ష తనకు తాను విధించుకున్నాడు.

భాగవతంలో పంచమస్కంధంలో శుక్రుడు పరీక్షిత్తుకు రకరకాల పాపకార్యాలు చేసిన వాళ్లు అనుభవించే(మరణానంతరం) రకరకాల నరక బాధల గురించి వివరిస్తాడు. (135 నుండి 160)

"పరవిత్తకళత్రంబుల బరికింపక యపసించి పాపాత్ముడు దు
ష్కరపాశబద్ధుడై, మను పురుషులచే నధికబాధ బొందుచు నుండున్"

**(భాగ - 5 - 137)**

పరకాంతను ఆమె భర్తకు తెలియకుండా బలాత్కారంగా అనుభవించిన వాడు నరకం పాలౌతాడు.

"లంచంబుగొని, సాక్షివంచించి, యనృతంబు పలకెడు పాపాత్ముబట్టి కట్టి
యంత మానకవీచియను నరకమునందు శతయోజనోన్నతశైలశిఖర
మున దలక్రిందుగా నునిచి యధోముఖంబున బడద్రొబ్బిన అడుసు
గల్లోలముల లేని కమలాకరముబోలె జదవమైనున్న పాషాణమందు"

**(భా - 5 - 154)**

లంచంబు తీసుకొని సాక్షిని వంచించిన వానికి, అబద్ధంపలికెడి వానికి కఠినశిక్షలు చెప్పబడినవి.

మారన రచించిన మార్కండేయ పురాణం కూడా రౌరవాది నరకాల గురించి విపులంగా తెలియజేస్తుంది. ద్వితీయ శ్వాసంలోని ఈ క్రింది పద్యాల్లో వాటిని గురించి విపులీకరింపబడింది.

సీ|| ద్విసహస్ర యోజనని స్తారమును జానుదఘ్నంబునైన గర్తమునుండి
యనలకణంబులుగనగన గనలంగ దారుణం బైన యా రౌరవంబు
నడుమ గింకరులచే విడగబడి వడినొఱలుచు నలుగడ బఱవ జరణ
యుగము నీఱగుచును మనుగుడంగ మొలచుచునుండ హాహా కృతులుడుగాకడర
ఆ|| ఘోరదుఃఖమొకమహోరాత్రి నమ్మేయి, ననుభవించి యంత నచట
వాయు వేయి యోజనముల వెడలుపుగల వహ్ని, యందు బిట్టువైతురతనినెత్తి
(మా-పు-ద్వి- 49)

క|| బహు నరకంబుల మఱియును, బహుదుఃఖములొందియతడు బహుకాలమున
న్మహికి జనుదెంచి క్రిమిముఖ, బహు యోనుల బుట్టు క్షీణ పాపుండగుచున్
(మా-పు-ద్వి-50)

సీ|| జనని గర్భంబు జొచ్చినయది యాదిగ నీమనుష్యత సుఖమింత లేదు
స్వర్ణంబు పుణ్యసంక్షయ పాతన భయాన్వితముగాన దుఃఖ ప్రదంబ మదియు
నరకంబు ఘోర దుస్తర తీవ్రయాతన శీలం బగుట వేఱె చెప్పనేల?
పశుపక్షి మృగక్రిమి ప్రముఖ తీర్యగ్జంతు చమత వాటిల్ల దుస్తరముమనకు
తే|| నిట్లుగాపున బరికించి యెందు, సౌఖ్యమించు కంతయు లేకున్న నెఱిగి కాదె
యిపుడు వైష్కర్మ్య నిష్ట వహించి బుద్ధి బరిహరించితనే ద్రయిసరణీ తంద్రి
(మా-పు-ద్వి- 62)

సీ|| విను చతుః పంచయోజన విస్తృతమ్మును దామ్ర మాయము నైన దారుణాగ్ని
తప్తమై విద్యుదాయ ప్రభాజాల దేదీప్యమాన మైతే చూడ
రాక మత్యంత భైరవమగు చుండు మహారౌరవబందు యముని భటులు
కాళ్లు సేతులు పట్టికట్టి వైచినంబడి వృకముల బకముల వృశ్చికమశ
తే|| కములు గాకులు లూకముల్గ్రద్దలు దిన నఱచుచును దహ్యమాను లైయతుల దుఃఖ
మనుభవించి వెడలుదురు హామనాయు, తార్జితంబైన దురితంబులడచి నరులు

మ|| అతి ఘోరంబు తమోభిధాననరకం బందుండి దుష్కర్ములు
గ్రత మశ్శీతనిరుద్ధవై మొఱయిచు నల్పించుచున క్షుత్తృషా
హతి వాపోవుచు శైశిరానిల భిన్నాన్యోన్యదౌహోత్పశో
ణితమధ్యంబులు ద్రావుచు న్నిరమ్వోష్ణాంగాంతు రేణస్థితిన్

(మా-పు-ద్వి-66)

చ|| అరుదు నికృంతనాఖ్యనరకం బది మందు గులాలచక్రము
ల్దిరుగుచునుండు వానిపయి దెచ్చి యనఘాత్ముల బెట్టి కాలకిం
కరులొగి గాల పాశ ములంగాళులనుండి శరంబుదాక భీ
కరముగ ద్రెంచు చుండుదురు ఖండము లెప్పటి రూపు దాల్చగన్

(మా-పు-ద్వి-67)

తే|| అప్రతిష్ఠాఖ్యనరకంబునందు దుష్టనరుని ద్రిప్పుదు రోగిరాట్నములుగట్టి
పెక్కు వేలేండ్లు నెత్తురు గ్రక్క లోచనముల బ్రేవుల నొరలి వక్రములు వ్రేల

(మా-పు-ద్వి-68)

సీ|| అసిపత్ర వననిరయంబు సహస్రయో జనవిస్తరము పట్ట్యులన మయము
దాని మధ్యమున శీతలమును నసిరూపదల ఫలకల కలితంబు బల్వదుగ్ర
సారమే యముతస్వన సంకులములనునై పెనుపొంది యొకమహవ్యమ వొలుచు

తే|| రాలు నాకులాకున వ్రస్సియొడళు, లవని గూలంగ గుక్కలు కవిసికఱవ
బహు విధంబుల నలుగుల వడుదురింక దప్తకుంభంబు దారుణత్వంబు వినుము

(ద్వి-69)

క|| ఉడుగక యనలమునుండగ, నుడుకుచు యానియలు నిండియున్న కడవల
వడి దుష్కర్మల గింకరు, లిడుదురు దలక్రిందు గాగ నెత్తి యఱవగన్

(ద్వి-70)

చ॥ తలలును నెమ్ములున్నగుల దందది శోణితమజనంబుతో
గలయగజర్మమాంసములు గ్రక్కన ముద్దులు గట్టజేరిగ్ర
ద్దలు వడి బీక గింకరులు దవ్వుల ద్రిప్పగ బ్రాణవాయువు
ల్వెలు వడకుండ బాపులను వేతురు దారుణ తైలవహ్నాలన్

(ద్వి-71)

తే॥ అర్దినీళుల ద్రావంగ నరుగగో గణంబు నాగిన యట్టి మేఘంబు పేర్మి
నమితకర్దమ మను నిరయమున బ్రొంగి, యినుప ముక్కల పులుగులనేక భంగి

(ద్వి-73)

తే॥ ఏపనాకలి నీరువ ట్టెసగనోర, నుడగకెప్పుడు నెత్తురు వడియనార్తి
మొదవ నూఱ నెబడి మేడులుంద నొక్క, నాడు దనుగాలి నీచెవ్యాంద మడర

(ద్వి-74)

శిక్షలు, శిక్షావిధానాలు అలౌకికంగా కన్పించినప్పటికీ అటువంటి శిక్షలకు పాత్రమయ్యే పాపాలు - నేరాలు చాల వరకు లౌకిక జీవితాలకు సంబంధించినవి గానే ఉన్నాయి. నిజానికి ఆధునిక యుగంలో కూడపై జెప్పిన నేరాలు గానే పరిగణింపబడితున్నాయి. వచ్చిన మార్పు శిక్షా విధానం లోనే.

నరక భాధలు యమకింకరులు విధించే కఠినమైన దండనలు పైన పేర్కొన్నటువంటి నేరస్థులకేకాదు, భక్తి ప్రధాన పురాణమైన ఈ భాగవతంలో హరిభక్తిలేని వారు కూడ నేరస్థులే. పాపాత్ములే. వారిని గూడా

క॥ మొత్తుదురు గదల - మంటల
కెత్తుదురు, అడ్డంబు దేహమింతంతలుగా
నొత్తుదురసి పత్రంబుల
హత్తుదురు కృతాంతభటుల హరివిరహిలన్

(భాగ-2-25)

అంటూ విష్ణు భక్తి లేని పాపుల కెదురయ్యే శిక్షలు కూడా విపులంగా వర్ణించబడ్డాయి.

ఇక లౌకికమైన నేరాలకు సంబంధించిన శిక్షా విధానం కూడా భాగవతంలో కూడా గోచరస్తుంది. నిద్రిస్తున్న ద్రౌపది తనయులను అశ్వత్థామ నిర్దాక్షిణ్యంగా సంహరిస్తాడు.

"భీము గదాఘాతంబున దుర్యోధనుండు దొడలు విఱిగి కూలిన, అశ్వత్థామ దుర్యోధనునకుం బ్రియంబు సేయువాడై నిదురబోవు ద్రౌపదీ పుత్రుల శిరంబుల ఖండించి తెచ్చి సమర్పించె. "అది క్రూర కర్మం బనిలోకులు నిందితురు" (భాగ-1-140)

క్రూర కర్మమంటే నేరమే. ఆ నేరానికి మరణ దండనయే తగినదని అర్జునుడు, భీముడు భావిస్తారు. అశ్వత్థామను బంధించి ద్రౌపదివద్దకు తెస్తారు. అయితే

ఉ|| అవ్వడు గాడు వీడు శిశుహంత దురాత్మకు డాతతాయిహం
తవ్వడు బ్రహ్మబంధుడగు దప్పదు నిక్కము 'బ్రాహ్మణోనహం
తవ్య' యటంచు వేదవిదితంబగు గావున ధర్మ దృష్టిగ
ర్తవ్యము వీని గాచుట యథా స్థితి జూడుము పాండవోత్తమా

(భాగ-1-169)

అని ద్రౌపది క్షమిస్తుంది. అర్జునుడు తన ప్రతిజ్ఞతీర్చు కోటానికై వాని తలగొరిగి పంపిస్తాడు. ఈ వృత్తాంతంలో చివర మాటగా

ధనము గొనుట యొండె తల గొరుగుట యొండె
ఆలయంబు వెడల నడచు టొండె
గాని, చంపదగిన కర్మంబు సేసిన
చంపబదగు విప్రజాతి బతికి

(భాగ-1-173)

అనే ప్రమాణ వాక్యం కనిపిస్తుంది. పౌరాణికయుగధర్మంగా నేరం ఒకటే అయినప్పటికి కులాన్ని బట్టి శిక్ష ఉండేదన్న సత్యం విదితమవుతుంది.

భాగవతంలో వేనరాజు వృత్తాంతం ఒకటి వుంది. వేనుడు వేద విరుద్ధంగా వర్తిస్తాడు. అతడు రాజయినప్పటికి వైదిక ధర్మాలను వ్యతిరేకించటం నేరం అందువల్ల రాజు పురోహితులు, మునులు "ఉద్యోగించి ఆత్మప్రకాశింతబైన క్రోధంబునం జేసి, హుంకార మాత్రంబున, నాయీస్వరనిందా హతుండగు వేనునిం బాలితు జేసిరంత".

**(4-429)**

పౌరాణిక యుగధర్మాన్ని వ్యతిరేకిస్తే రాజయినా నేరస్తుడే అని, అతను మరణ దండనకు గురి కావలసిందేనని వేనుని గాథ వెల్లడిస్తున్నది. వేనుని కథలో రాజనీతి ఏ మంటే మంత్రి (బ్రాహ్మణుడు - Intellect+రాజు) (ధర్మ నిర్వహణాధికారి) కలిస్తేనే రాష్ట్ర వ్యవస్థ రక్షింపబడుతుంది.

వైదిక వ్యతిరేకత కొందరి దృష్టిలో నేరమైతే హిరణ్య కశిపుని దృష్టిలో దానవ వ్యతిరేకత, దామోదర సముఖత నేరం.

శా|| అంగవ్రాతములో జికిత్సకుడు దుష్టాంగంబు ఖండించి శే
షాంగ శ్రేణికి రక్ష సేయుక్రియ నీయజ్ఞాంగుల ద్రోహిదు
స్సంగుం గేశవపక్షపాతి నధముంజంపించి వీరవ్రతో
త్తుంగఖ్యాతి జరించెదం గులమునిర్దోషంబు గావించెదన్

**(శ్రీ మధాంధ్ర భాగవతము -7-188)**

కన్నకొడుకు ప్రహ్లాదుడే తన అభిమతానికి విరుద్ధంగా హరినామ స్మరణలో లీనమైన కారణంగా నేరస్థుడయ్యాడు. దానవరాజుగా తన విధి గుర్తించి కన్నకొడుకునే బహువిధ శిక్షలకు గురిచేస్తాడు.

సీ|| ఒకమాటుదిక్కుంభియూథంబు దెప్పించి కెరలి ఢింభకుని ద్రొక్కింపబంపు
నొకమాటు విషభీకర రోరగశ్రేణుల గడవడి నర్భకు గఱవబంపు
నొకమాటు హేతి సంఘోగ్రానలములోన విసరి కుమారుని వ్రేయబంపు
నొకమాటు కూలంకషోల్లోల జలధిలో మొత్తించి శాబకు ముంపబంపు

ఆ|| విషము బెట్టు బంపు విదళింపుగా బంపు దొడ్డకొండ చఱుల ద్రోయంబంపు

బట్టి బంపు బాధింపగా బంపు, బాలు గినిసి దనుజ పాలు డధిప

**(శ్రీ మధాంధ్ర భాగవతం-7-198)**

భాగవతం ప్రథమస్కంధంలో కలిపురుషుని ప్రస్తావన వుంది కలిపురుషుడు ధర్మధేనువును, దాని వత్సాన్నితన్నాడు. ఆ దృశ్యం పరీక్షిత్తు కంట పడింది. ఆతడు గ్రహించాడు. కనీసం కుమ్మటం, తన్నటం, వంటి తప్పులు కూడా చేయని గోవును తన్నటం నేర మంటాడు. "మద్భుజ సనాధక్షోణి నేవేళలందు న్నేరంబులు సేయరాదెరుగవా? ధూర్తత్వమున్, భూమిభృత్సాన్నాహంబు నొనర్చె దెవ్వడవునిన్ దుర్మతీ"

**(భాగ-1-415)**

ధేనువు రాజ ధర్మ ప్రతీక. అంటే ధర్మం నాలుగు కాళ్లతో నడుస్తున్నట్లు భావన. అతని రాజ్యంలో నేరాలు జరుగరాదని అతని ఆశయం. ఈ సందర్భంలోనే పరీక్షిత్తునోటి వెంట నేరాలకు దండనలకు సంబంధించిన కొన్ని విషయాలు వెల్లడి అవుతాయి.

క|| దండింపదగని వాంలదండించిన విప్రవరుల తనువులు ముట్టం

దండించిన దుర్మతులం, దండింతురు కాలసూత్ర నరకములందున్

**(5-143)**

సాధు జంతువుల్ని బాధించే ఖలులను దండించక పోతే ఆరాజు ఆయువు సంపదలు నశిస్తాయి.

**(1-423)**

క|| దుష్టజనని గ్రహంబును, శిష్టజనాను గ్రహంబు చేయగ నృపులన్

స్రష్టవిధించె బురాణ, ద్రష్టలు నెప్పుదురు పరమ ధర్మముసాధ్య

"దుష్టశిక్షణకు, శిష్టరక్షణకు రాజులను బ్రహ్మసృష్టించాడు."

**(1-424)**

దుష్టశిక్షణ పట్ల ఇంతటి ప్రగాఢ విశ్వాసమున్న పరీక్షిత్తు కలిపురుషుని సంహరించబోతాడు. ఏ తప్పూచేయని వారిని కష్టపెట్టిన నేరానికి మరణ

దండనయే సరైన శిక్ష అని అతని నమ్మకం. అయితే తప్పు తెలిసికొన్న కలి శరణు వేడుతాడు. వాని పశ్చాత్తాపానికి శాంతించిన రాజు 'మదీయ' పాలితంబైన మహా మండలంబున నిలువ వలదు (1-434) అని కలిని దేశ బహిష్కార శిక్షతో[2] దండిస్తాడు.

నేరస్థుల పట్ల వారికి శిక్ష విధించటం పట్ల ఇంత అంకిత భావంతో వ్యవహరించిన పరీక్షిత్తు మహారాజు కూడా ఆవేశంలో ఒక నేరానికి పాల్పడ్డాడు. అతడు ఒక నాడు వేటకు వెళ్లి, అడవిలో దప్పిగొని ధ్యాననిమగ్నుడై వున్న శమీకమునిని నీళ్లకై అర్థిస్తాడు. ఆ ముని వినిపించుకోలేదన్న కోపావేశంలో చచ్చిన పామును తెచ్చి ఆముని మెడలో వేసి వెళ్లిపోయాడు. ఆ సంగతి తెలిసి ఆ ముని కుమారుడు శృంగి-పరీక్షిత్తుచేసిన నేరానికి శిక్షగా అదే పాము కాటుతో మరణించమని శపిస్తాడు. తర్వాత విషయం గ్రహించిన శమీకముని తన తనయుండు శపించడం కూడా తప్పేనంటాడు 'దోషసంగిన్ శృంగిన్' ప్రతి శాపంతో శిక్షించగల శక్తివున్నా పరీక్షిత్తు శపించడు.

శ|| దామోదర పదభక్తిం, గామాదుల గెల్చునవాడు గావున శరుణన్
భూమిశుడలుగ డయ్యెన్ సామర్థ్యము గలిగి. దోష సంగిన్ శృంగిన్
**(1-494)**

నిర్దిష్టమైన శిక్షాస్మృతి ఏర్పడని కాలంలో శాపాలు మొ||న దండనలు నేరస్థులకు విధింపబడేవి.

భాగవతం లోని రుక్మిణీ కళ్యాణ ఘట్టంలో శ్రీకృష్ణుడు రుక్మిణి అన్నయగు రుక్మి యొక్క సగము తలను, సగము మీసమును గొరుగుట కూడా ఒక విధమైన శిక్షగా భావించవచ్చు. ఎందుకనగా రుక్మిణి కళ్యాణం దైవ కార్యము కనుక దైవకార్యమునకు ఎదురు నిలిచిన వాడిని శిక్షించుట ధర్మం. అలాగే శిశు పాలవధలో శ్రీ కృష్ణుని సర్వాంతర్యామి భగవానుడు, మహాత్ముడు అని శిశుపాలుడు భావించక నూరు తిట్లు నిష్కారణముగా తిట్టి శ్రీ కృష్ణుని అవమానపరిచి, కృష్ణునిచే శిక్షకు గురియై సుదర్శన చక్రంచే మృతి చెందెను. అనగా పెద్దలను గౌరవించక అవమానించినా వారు కూడా శిక్షార్హులేనని భావము.

---

2. మను, యాజ్ఞ వల్క్య, గౌ.ధ.సూ. తదితర స్మృతులలో నేరం చేసిన వారికి నేర తీవ్రతను బట్టి దేశ బహిష్కార శిక్ష విధింప బడేది.

**భారతం :** భారతం పౌరాణిక యుగానికే చెందినప్పటికీ భారతం ఒక రకంగా రాజనీతి ప్రతిబింబించిన మహేతిహాసం. భారతం వేదాలలో వేదము పంచమవేదంగా ప్రసిద్ధినొందింది.

సీ|| ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని, యధ్యాత్మ విదులు వేదాంతమనియు
నీతి విచక్షణుల్ నీతి శాస్త్రంబని, కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులుసర్వలక్ష్యసంగ్రహమని, యైతిహాసికు లితిహాసమనియు
బరమపౌరాణికుల్ బహుపురాణ సముచ్చయంబని మహీ కొని యాడుచుండ

ఆ|| వివిధ వేదతత్త్వ వేది వేదవ్యాసు డాది ముని పరాశ రాత్మజుండు
విష్ణు సన్ని భుండు విశ్వ జనీనమై పరగుచుండ, జేసె భారతంబు

**(ఆది-ప్రథమ-31)**

పంచమ వేదమనడానికి పై పద్యమే నిదర్శనమని చెప్పవచ్చు అనాటి శిక్షాస్మృతి లౌకిక మైందిగా గోచరిస్తుంది

ధర్మార్థాలను రక్షించటానికి, వృద్ధిచేయడానికి, ప్రజలను ధర్మ, న్యాయపథంలో నడిపించటానికి రాజుకు దండనయే ఉత్తమ సాధనం. ప్రాచీన కాలంలో న్యాయ వ్యవస్థ ప్రత్యేకంగాలేదు. రాజు ధర్మానికి, న్యాయ నిరతికి ప్రతీక. అందుకే ధర్మశాస్త్రాలు కూడా మహీపాలునికి విశేషాధికారాలు కట్టపెట్టాయి. రాజ్యంలో సుస్థిరత్వం సాధించటానికి, ప్రజల శాంతియుత సహజీవనానికి దండన ముఖ్యపాత్ర వహించినట్లు కూడ తెలుస్తున్నది. దండనాధికారం రాజుకున్నందువల్ల రాజ్యంలో అరాజకం అక్రమాలు నశించి శాంతి నెలకొంటుందని, అందువల్ల దండనీతి రాజుకు మహోత్కృష్టసాధనమనీ గుర్తింపబడింది. ధర్మాధర్మంబులు, సుఖ దుఃఖంబులు నయానయంబులు నర్థానర్థంబులుబలాబలంబులు బ్రసాదా ప్రసాదంబులు మొదలైన సకలార్థలును దండంబున రక్షింపబడిన ప్రజరాజు నభివృద్ధి నొందించు నట్లగుట దండనంబు రాజునకుంబరాయణంబు. (వచనం 3-111).

న్యాయ పాలన రాజు ముఖ్యనిధి. పక్ష పాతరహితుడై సమవర్తిలాగా రాజు న్యాయాన్ని పాలించాలి. న్యాయాన్ని అమలు చేయలేక పోతే రాజు

కూడ నేంస్థుడే అవుతాడు. శిక్షకు పాత్రుడవుతాడు. ప్రాచీన ధర్మశాస్త్రాలుకూడా ఈ అంశాన్ని నిర్ధారించాయి. శుక్రనీతిలో ఈ అంశం వివరంగా తెలుప బడింది.

నృగమహారాజు తాను దానం చేసిన గోవులవల్ల ఇద్దరు బ్రాహ్మణులు మధ్యఏర్పడిన వివాదం పరిష్కరించలేక పోయినందుకు, మరణానంతరం తొండగా (ఊసరవెల్లి) జీవించవలసి వచ్చింది."అనిన విని యద్దేవుండు నీవనేక గోసహస్రంబుల విప్రజనులకిచ్చి తనవిందు మిట్టి దుర్జన్మంబు నీకేల వాటిల్లె ననుటయు నమ్మను వల్లభుండు" అనుశాసనిక (2-422-423)

సీ|| ఉత్తమ బ్రాహ్మణుండొకనికి నొక్క నాడొక గోవునిచ్చితి నుల్ల మలర

నతడును గొనిపోయెనని మేతకర మాకదుపులలోపల గలసివచ్చె

గోవుల మఱియును గోపాలకులు దాన విధికినై తెచ్చుచు విధివశంబు

వానిలో కదియును వచ్చిన నెఱగక దానంబు సేసితి దాని మున్ను

అ|| గొనిన యతడు దడని కని యిది నాదుగో

వనియె బిదప గొనిన యతడు పెనగి

నాకు నృపతి యొసగె నానిద్దఱకు లా

దైననన్ను గాన కరుగుదెంచి (2 - 423)

రాజుకు నేరస్థులను శిక్షించే అధికారమున్నట్లే క్షమించే అధికారమూ ఉండేది. న్యాయ నిర్ణయంలో, శిక్ష విధించుటలో రాజు విజ్ఞుల సలహాల స్వీకరించవచ్చు, దర్మా, ధర్మాన్ని వ్యవహారాన్ని ఆశ్రయించి న్యాయం అమలు చేయాలని ఆ యుగ విశ్వాసం (3-111) శాంతి.

నేరానికి తగినట్లు శిక్ష విధించాలి. మందలింపు, జరిమానా, కొరడా దెబ్బలు, మరణ దండన వంటి శిక్షలు ఆనాడు ప్రాచుర్యంలో ఉన్నట్లు తెలుస్తున్నది. మాండవ్యముని దొంగతనం చేసినట్లు సాక్ష్యాలు నిరూపించాయి నిజానికి ఆయన దొంగతనము చేయలేదు. అయినా అతనికి కొరత వేయడం జరిగింది.

వ॥ మాండవ్య నా(మ్రు)చ్చులతోన కట్టికొని వచ్చి రాజునకుంజూపి, ధనం

బొప్పించిన రాజు నా(మ్రు)చ్చులం జంపించి తపోవేషంబున

నున్న (మ్రు)చ్చనియ మ్మాండవ్యుని బురంబు వెడల శూల(ప్రో)తుం జేయించిన

(ఆది-4-268)

దోషిని సంస్కరించటానికి శిక్ష నేరానికి మించిన శిక్ష విధించినా నేరమే. ఆ నేరం చేసిన యమధర్మరాజు మాండవ్యముని శాపానికి గురై విదురుడుగా జన్మించాడు.

క॥ దండధర యిట్టి దారుణ, దండమునకు నేమి దుష్కృతము జేసితిను

గ్రుండవయితగని దండము, దండింపగ బ్రహ్మణుండ దగునే? నన్నున్

(అది - 4 - 271)

వ॥ నల్పదోషంబు జేసిన నాకు బ్రాహ్మణోచితంబు గాని గ్రూర దండంబు

దండించిన వాడవు మర్త్యంబున శూద్రయోనింబుట్టమని

శాపంబిచ్చుటంజేసి వాడు విదురుండై పుట్టె.

(ఆది - 4 - 271)

చట్టానికైనా శిక్షను అమలు జరిపే చక్రవర్తికైనా సాక్ష్యం ముఖ్యం మాండవ్యమునికి సాక్షులు ప్రతికూలంగా ఉన్నందు వల్లే శిక్ష విధింపబడింది. చట్టానికి కళ్లు లేవు చెవులు వున్నాయి. అందుకే మాండవ్యముని శిక్షను అనుభవించాడు. ధర్మశాస్త్రాలలో కూడ తప్పుడు సాక్ష్యాల ప్రస్తావన వుంది.

అట్లే లిఖితుడు, శంఖుడు అను వారు మునులు. వాళ్ల ఆశ్రమంలోని పళ్ల చెట్లనుంచి లిఖితుడు పండ్లుకోసి తిన్నాడు. అది పెద్దవానికి నచ్చలేదు. తన అనుమతి లేకుండా పండ్లు కోయటం నేరమని పాపపరిహారం కోసం శిక్ష అనుభవించాలని ఆదేశిస్తాడు. అన్న సలహా ప్రకారం లిఖితుడు రాజు (సుద్యుమ్నుడు) వద్దకు వెళ్లి తన నేరానికి శిక్ష విధించమని అర్థిస్తాడు. రాజు విచారించి లిఖితుని చేతులు నరికించాడు.

వ|| నిశ్చయించి సముచిత దండనీతి వ్రతశీలుండగు నన్నరపాలుం డమ్మహా
ద్విజునిం గరయుగచ్ఛేదనంబున దండితుం జేసిన ననిందితుని
దీవించి మగిడి చని శంఖునింగని నికృత్తంబులైన హస్తంబులు
సూపి సమ్యగను భూతదండితుండనైతి ననిన నాతండు ప్రీతుండై

**(శాంతి-1-165)**

మహాభారతంలో ఇటువంటి వివిధ నేరాలకు తగిన శిక్షలు అమలు జరిగిన విధానాలు ఎన్నో ఉన్నాయి. ప్రజలను సన్మార్గవర్తులు చేయటానికి రాజుచేతిలో బలమైన సాధనంగా ఆనాడు శిక్ష ఉపకరించింది. మరణ దండనలో ఉచితానుచితాల గురించి, ద్యుమత్సేన మహారాజుకు, అతని కుమారుడు సత్యవంతునికి మధ్య ఆలోచనాత్మకమైన చర్చజరిగింది.

సీ|| వధయు ధర్మంబుగా బుధులు సెప్పుదువని
యనుశాసనముసేయుజ నకు తోడ
సత్యవంతుడు హింసకృత్య కర్మంబగు
నేనిన కృత్య మింకేది యనుడు
ప్రుచ్చులు ప్రల్లదుల్ సచ్చువారల యట్లు
గాకున్న బాధలు లోకమునకు
బుట్టలే యని కన భూపతి మమ్మట
కతడు సంపుట దక్కనన్యదండ

తే|| విధిన శిక్ష సెల్లించుట వెరవుగాదే
నావుడును బతి యట్లల నడచు దృష్టి
దండవాగ్దండ ధనదండతను బికార
దండములు సేయునది తప్పుదరమొఱంగి

**(5-294)**

క॥ విను చంపదగిన తప్పున
కనఘా చంపుటయు వలయు నాప్తుడు బంధుం
డనుజుడు ననుయ
న్నానమున దుష్టునెడ రాజునకు బాపమగున్ (5-295)

క॥ దోషమరసి కామంబును
రోషంబును లేకతగిన రూపుజేయం
బోషకమగు ధర్మమునకు
వైషమ్యావిహీనమైన వధయు గుమారా (5-297)

క॥ చంపగ జూచియు లోభము
పెంపున గ్రోధమున గామపీడను యదిశం
కింపక దుష్టులు గీడొన
రింపక జూడమేకలంగ రేగు నహింసన్ (5-298)

ఆ॥ విను మహింస విప్రజనులకు నెల్లభం
గులను వలయు బ్రజలవలన గరుణ
గలిగి వారి గీడు గదురక యుండంగ
గావు పతి కహింస కత్వమనఘ (5-299)

మహాభారతం ధర్మ సాగరం వంటిది. ధర్మసాగరంలో ఎన్నోవేల ధర్మనిరతులు, న్యాయాన్యాయములు రాజనీతి అంశాలు విశేషముగా వివరించబడినవి. మహాభారతం నాటి ప్రజా, జీవన విధానానికి నాటి సమాజంలో వుండే మంచి చెడులను కన్నులకు కట్టినట్లు వ్రాయబడిన కావ్యదర్పణం. మహాభారతం లోని ద్రౌపది వస్త్రాపహరణం నాటి రాజరికపు దౌష్ట్యానికి పరాకాష్ట కాని ఆ వస్త్రాపహరణానికి కారకులయిన దుర్యోధన, దుశ్శాసన సోదరులకు కలిగిన దీన మరణం వారి నేరాలకు తగిన శిక్షగా చూపబడింది. అదే విధంగా సైంధవుడు ద్రౌపదిని ఘోషయాత్రలో ఉన్నప్పుడు బలాత్కరించడం అందుకు అతడు భీమునిచే శిక్షించబడటం, నాటి సమాజంలో స్త్రీ పట్ల ఇతరులు ఎలా ఉండవలసింది గమనించ దగ్గ అంశం. ఇలా మహాభారతంలో ఎన్నో ఘటనలు శిక్షాస్మృతికి సంబందించినవి కాననగు.

# నాల్గవ అధ్యాయం

# కావ్యాలలో శిక్షాస్మృతి

మతాభినివేశం గుండెల్లో నిండిన మహాకవియైనా, అధ్యాత్మిక శిఖరాల్ని అధిరోహించి ఆత్మశక్తిచే వేదాంతగీతాల్ని ఆలపించే మహాప్రవక్తయైనా సమకాలిక, సాంఘిక చైతన్యాన్ని విస్మరింపలేడు సమాజంలోని వెలుగు రేఖల్నేకాక చీకటి నీడల్ని కూడా గుర్తిస్తాడు. అతడు భవిష్యద్దర్శనం కూడ చేయగల సమర్థుడు, అందుకే కవి క్రాంతి దర్శియని పిలువబడ్డాడు. సాహిత్యానికి సమాజమే విద్యుత్ కేంద్రం. కవిత్వాన్నిగాని, మరేరచనా ప్రక్రియనుగాని, చేపట్టిన వానికి సామాజిక స్పృహ తప్పని సరి. సాహిత్యాన్ని నిర్జానారణ్యంగా, యంత్ర నగరంగా, మధునగరిగా, మల్లెలలోకంగా భావించి రచనల్ని సృజించేవారు ఉన్నతజాతి కవులు, రచయితలూ కాజాలరు.

"ప్రపంచాన్ని చూడలేని కవిత నిజం చూపదు. ఇసుక లోన తన దూర్చిన ఉష్ట్రపక్షి బావతు" (శ్రీశ్రీ) సమాజాన్ని దర్శించలేని కవి ఉష్ట్రపక్షివంటిదని శ్రీశ్రీ అభిప్రాయ పడినారు. ఉష్ట్రపక్షులు ఎడారుల్లో ఉంటాయి. అవి తలనెపుడు ఇసుకలో దూర్చి చుట్టూ ఏమి జరుగుతుందో తెలుసుకోలేని నిద్రోన్ముఖ స్థితిలో ఉంటాయి. సమాజ రుగ్మతల్ని, సమాజిక వ్యవస్థలో వినిపించే అపశ్రుతుల్ని, విరిగిన బ్రతుకుల గోడల్లో నివసించే నిట్టూర్పుల్ని నెగళ్ళువేసుకొని బ్రతుకుతున్న జన జీవితాన్ని, నిగళాలలో బంధింపబడిన నిస్సహాయ మానవుల్ని సమాజ జీవిత వల్లరి మీద చీడపురుగులు చేసే అల్లరిని విలయతాండవం చేసే స్వార్థపంశక్తుల్ని, పడగెత్తి నాట్యంచేసే దుష్టప్రవృతుల్ని, సమాజ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న, అసాంఘిక విద్రోహచర్యల్ని విద్రోహుల్ని రచనల్లో ఎండగట్టని వాడు కవి, రచయిత ఎన్నటికీ కాజాలడు.

"గజదంతగోపురంలో కాదు కాపురం

కార్మికులు గల పురం కవికి అంతఃపురం"

(దాశరథి)

ఇక్కడ కార్మికులంటే కష్టజీవులనీ, దారిద్ర్యరేఖకు దిగువ జీవించే ప్రజానీకమని అర్థం. వీరి రక్షణ బాధ్యత పాలకులదని కవి పరోక్షంగా

సూచించాడు. "Poets are the un acknowledged legislators of the world" అన్నట్టు కవులు ఎన్నుకోబడ నటువంటి ప్రజా ప్రతినిధులు. అందుకే దీనుల, హీనుల, నిస్సహాయుల, పతితుల పక్షాన వారు నిలబడి వారి పోరాటాల్ని ప్రతి బింబించారు. వారి ఉద్యమాల్ని సమర్థించారు. బ్రతుకుల్లో వెలుతురువెల్లువల్ని పాటించడానికి ప్రయత్నించారు. సమాజ వ్యవస్థను చిన్నాభిన్నంచేసి, శాంతిభద్రతలకు భంగం కలిగించే దుష్టశక్తుల్ని అరికట్టే విధానాల్ని సూచించి అందరికి మార్గ దర్శకులైనారు.

ఈ దృష్టితో ప్రాచీనాంధ్ర, అర్వాచీన, ఆధునిక తెలుగు కవితల్ని పరిశీలిస్తే. అసాంఘిక శక్తులపై, కవీ, రచయిత కత్తి దూసిన సందర్భాలు ఎన్నో కన్పిస్తాయి. కోపానికి తాపానికి, ఉద్రేకానికి, ఉద్వేగానికి ప్రతీక పరిస్థితులకు బానిసై లేక విచిత్ర పరిస్థితులలో విషవలయంలో తగుల్కొని లేక అత్యాశతో తెలిసో, తెలియకో నేరం చేయవచ్చు నేరం న్యాయాన్ని, ధర్మాల్ని ఖననం చేసే ఒక తీవ్రచర్య ఈ చర్యల్ని అరికట్టడానికి ప్రాచీన కాలంలో రాజు, ఆధునిక కాలంలో న్యాయవ్యవస్థ ఏర్పడ్డాయి. సాహిత్యం ఏ ఒక్క భావానికో అంకితమైన శాఖకాదు. అది జీవితాన్ని అన్ని కోణాల్నించి పరిశీలిస్తుంది, విశ్లేషిస్తుంది, వ్యాఖ్యానిస్తుంది. సత్యాన్ని ఆవిష్కరిస్తుంది, ధర్మపధాన్ని నిర్దేశిస్తుంది. భారతం మొదలుకొని పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రక కావ్యాలు, అర్వాచీన గ్రంధాలలో సమాజ జీవితంలోని కల్లోలాలు, హింసా ప్రవృత్తి దాన్ని అరికట్టే మార్గాలు సూచింపబడ్డాయి. ప్రస్తుత అధ్యాయంలో ఈ అంశాలకు సంబంధించిన, విశ్లేషణ చేయడం జరిగింది.

నేరాలు పలురకాలు. వాటికి భిన్నమైన శిక్షలు. "సామాజిక పీడనం నుంచి నేరాలు ఆవిర్భవిస్తాయి". స్వభావరీత్యా, పేదరికంవల్ల, అవసరంకొద్ది, నేరాలు జరుగడం పరిపాటి. ప్రాచీన కాలంలో ధర్మశాస్త్రాలు ఉన్నాయి. స్మృతులూ ఉన్నాయి. ధర్మశాస్త్రాల రచయితలు, స్మృతికారులు నేరాలకు తగిన శిక్షల్ని, తార్కికంగా ఆలోచించి నిర్ధారించినారు. శిక్షాస్మృతి పర్వంలోని నేరాల్ని, స్మృతులు ధర్మశాస్త్రాల్ని అనుసరించి తెలియజేయబడిన దండనీతి పద్ధతుల్ని, కవులు రచయితలు పేర్కొన్నారు. ఈ అధ్యాయంలో ఇదే ప్రధానాంశం.

# ప్రబంధాలు

ఏ భాషలోని కవిత్వాన్నైనా రెండు ప్రధాన వర్గాలుగా విభజింపవచ్చు. 1. ఆత్మాశ్రయ కవిత్వం 2. పరాశ్రయకవిత్వం. కవిత్వాన్ననుభవించిన సుఖాన్నిగాని, దుఃఖాన్ని గాని ప్రణయాన్నిగాని, ప్రళయాన్నిగాని సూటిగా కవితా బద్ధం చేస్తే అది ఆత్మాశ్రయ కవిత్వం. కథా, పాత్రలు వాని ఆధారంగా రచింప బడేది పరాశ్రయ కవిత్వం.

కావ్యాల్ని రెండు ప్రధాన భాగాలుగా వర్గీకరించవచ్చు. 1. ప్రాచీన కావ్యాలు. 2. ఆధునిక లేక అర్వాచీన కావ్యాలు. రాజు విష్ణువుతో సమానమని, ప్రాచీన కాలపు విశ్వాసం. అనాడు భూపాలునికి విశేషాధికాలుండేవి. సర్వసమర్థుడైన రాజు ప్రజానురంజకంగా ఆనాడు పరిపాలన సాగించేవాడు. అతనికి అవసరమైన సూచనలిచ్చేందుకు సలహాలొసగేందుకు మంత్రులు మొ|| మేధావి గణముండేది. వారందరు బుద్ధికుశలురు, ధర్మతత్త్వవేత్తలు, సర్వశాస్త్ర పారంగతులు. ఆపద సమయాలలో, క్లిష్ట పరిస్థితులలో, శత్రు విర్మూలనలో, వ్యూహరచనలో, దుష్టశిక్షణలో వారు రాజుతో సహకరించేవారు. వీరు ఎవరికి తోచినట్లు వారు యద్ధేచ్ఛగా అభిప్రాయాల్ని వ్యక్తం చేయకుండా ధర్మ శాస్త్రాల్ని ప్రామాణిక శాస్త్రాలకు ఆధారంగా తీసుకొని రాజుకు తగు సూచనలిచ్చేవారు.

దండనీతిలో రాజు ధర్మపరుడు కావాలని జ్ఞానియైవుండాలని దోషరహితుడై, పాలన సాగించాలని పేర్కొనబడింది. ప్రాచీన సాహిత్యమంతా రాజాశ్రయాలలోనే వర్ధిల్లింది. కవులు, రాజులు, రాణులు, అభిప్రాయాల్ని, అభిరుచుల్ని అనుసరించి కావ్యాలు రచించినా, జ్వలించే, సమకాలిక జీవిత సత్యాల్ని విస్మరించలేరు. వారు సందర్భానుగుణంగా కల్లోలిత సమాజ వ్యవస్థను, దాని చక్కదిద్దే ఉపాయాల్ని కాంతా సమ్మితంగా ఉపదేశించారు. ఇలా ప్రవేశించినవే, కావ్యాల్లో పేర్కొనబడిన శిక్షాస్మృతి ఘట్టాలు.

నన్నెచోడకవి విరచితమైన "కుమారసంభవం" మొదటి ప్రబంధ కావ్యంగా పరిగణింపబడుతుంది. నిజానికి ఈ కావ్య మందలి దక్షాధ్వరధ్వంసఘట్టం కొన్ని నేరాలకు శిక్షలకు ప్రతిబింబంగా నిలిచివుంది. దీనిపై తమిళం శెక్కిలార్ కవి రచించిన "పెరియ పురాణం" ప్రభావంవుంది. సతీదేవి సంతానం విఘ్నేశ్వరుడు, దక్షుడు సలిపిన యాగానికి పరమేశ్వరుని తప్ప తక్కిన

దేవతలందరిని ఆహ్వానిస్తాడు. ఈ నిరీశ్వర వార్తవిని గణేశుడు ఉగ్రుడౌతాడు. వెంటనే దక్షాధ్వర స్థలానికి ప్రమథ గణాలతో వినాయకుడు వెళ్లి కల్లోలం సృష్టించాడు. శివుని యాగానికి ఆహ్వానించక పోవడానికి గల కారణాల్ని తన తండ్రి దక్షుని, సతీదేవి అడిగింది. అందుకు ప్రతిస్పందిస్తూ, దక్షుడు ఉగ్రుడై శివదూషణకు పాల్పడ్డాడు. అందుచేత సతీదేవి యోగాగ్నిలో దగ్ధమై మరణిస్తుంది. ఈ కోపంతోనే గణేశుడు, భూతగణం కలిసి, భీభత్సాన్ని సృష్టించి, ఆ యాగస్థలాన్ని రణ భూమిగా మార్చారు. దక్షుని త్రాళ్లతో కట్టి పడవేసి ఇష్టానుసారంగా కొట్టి అచేతనుడిగా చేశారు. ఈ క్రింది పద్యాన్ని పరిశీలిస్తే నాటి శిక్షా విధానంలోని శిక్షలు కొన్ని మనకు అవగతమౌతాయి.

ఉ|| వీడు ఖలుండు, దక్షుడను వీఱడి పాఱడు వీడు సర్వవ
ధ్యుండెడ సేయకుండు శివదూషకు నాలుక కోసి యుప్పునిం
పుండు వుపద్రవమ్మొడల బూయుడు లోహము గాంచి
నోరబో యుండు దురాత్ము చర్మపటమొల్వుడు గన్నులు మీటు దుక్కుటీన్

(కుమార-ద్వి-82)

ఈ పద్యంలో ఆనాటి రకరకాల శిక్షలు పేర్కొనబడ్డాయి. ఆనాడు మహనీయుల్ని దూషించినా, యాగాది సత్కార్యాలకు సమర్థులైన వారిని, ధర్మపరుల్ని, అర్హుల్ని ఆహ్వానించకపోయినా అదినేరంగా పరిగణింపబడింది. ముఖ్యంగా నిష్కారణ దూషణ ఘోరనేరం. శివదూషణ మహానేరం. అలాంటి నేరాలకు నాలుకలు ఖండించి అందులో ఉప్పునింపడం, సీసం గాచి శరీరమంతా పట్టించడం, ఇనుపలోహాన్ని మరిగించి నోటిలోపోయడం, చర్మంవలచడం, కండ్లు పెకలించడం అనునవి శివదూషకులకు విధించే శిక్షలుగా తెలుస్తున్నాయి. దీనిని బట్టి ఆనాడు కఠిన శిక్షలు అమలులో ఉండేవని విదితమౌతుంది. కవులెంత కాల్పనికులైనా వర్తమాన సామాజిక స్థితిగతులను మరిచి పోలేరు అని అవగతం అవుతుంది.

ఈ ఘట్టంలోనే దక్ష ప్రజాపతియాగానికి అహూతుడై వచ్చిన ఇంద్రుని చేతుల్ని విరిచారు. కొందరు దేవతల కన్నులు పెకలించారు. మరి కొందరి పళ్లూడదీశారు. కొందరి చర్మాల్ని వలిచారు. కొందరి దేవతల్ని మందల కట్టుకట్టి చావగొట్టారు. కొందరికి గుదెకట్టి చావబాదారు.

చ|| ముని మను జాసరాహి సురముఖ్యుల వీపులతోళు లెత్తగా
మునుగుదిగట్టి మోదియును మందల కట్టుట గట్టి కొట్టియున్
జన బెడకేలు గట్టియును జర్మపటంబులు దిగ్గినాల్చియున్
జనని యసంగి రసము సేసిర తత్త్రమధాది నాయకుల్

(కు. సం. - ద్వి - 76)

చ|| ఖలుడని వ(జిచేయి విఱుగంగ పడింబడ మోది రెత్తిదో
ర్బలమున దాకి యజ్ఞాతల పందల మెత్తిరి తద్గాణాధిపుల్
కలుషము తోడ ముట్టిభగు కన్నొకడచ్చన పుచ్చి రుగ్రులై
బలువిడి జుట్టి పూషముని పండులు డుల్లగ (వేసి రీసునన్

(కు. సం. - ద్వి. - 77)

కుమారసంభవంలో పై పద్యంలోని ఆనాటి శిక్షల పద్ధతుల్ని మనం గమనించ వచ్చు.

ములుగుగట్టుట : కాళ్లు, చేతుల నాల్గింటిని (త్రాటితో కట్టి మధ్యన దళసరియైన కఱ్ఱను దూర్చి, ఇద్దరు వ్యక్తులు అతనిని సూకరంను మోసినట్లు మోసెడివారు.

**మందల కట్టుట** : నాటి పురుషులకు కూడ పొడవైన శిరోజాలు ఉండేవి. ఎంతమంది నైనా దగ్గరగాచేర్చి వారి జుట్టు ముడివేసి వారు తీ(వమైన ఇరకాటంలో గిజగిజ లాడుచుండగా వారిని క్రూరంగా కొట్టెడివారు. ఈ పద్ధతికి కనీసం ఇద్దరు నేరస్థులు కావలయును. ఈ శిక్షా విధానం ~~ఆనాడు~~ మందల కట్టుటగా వ్యవహరించేవారు. 'మందల' అనగా జుట్టు అని అర్థము.

**వెడకేల కట్టు** : దోషి చేతులు రెండింటిని వెనుకకు విరిచి పిదప గట్టిగా కట్టే పద్ధతిని 'వెడికీలు కట్టుట' అని ఆనాడు పిలిచెడివారు.

తల పందల యెత్తుట :

" ఖలుడని వజ్ర చేయువిరుగగంగ వడింబడ

మోదిరెత్తి దోర్బలమున దాకి యజ్ఞతలపందల యెత్తిరితద్గణాధిపుల్

(కు.-సం-ద్వి. అ-77)

రాజ సైనికులు శత్రువుల తలలు త్రుటిలో తప్పించి తక్షణమే రాజా ముందుంచెడివారు. అప్పటి తల సజీవమైనప్పటికిని రాజునకు లొంగలేదని ఈ తెగిన శిరోరాజము బదులిచ్చి వక్కాణించెడిదట. ఇది చాలా తీవ్రమైన శిక్ష.

నాలుక కోసి ఉప్పునింపుట : దోషి నాలుకను కోసి ఉప్పు నింపెడివారు. అతడనుభవించే నరకయాతనను వీక్షించెడివారు.

లోహము కాచి నోటబోయుట : అత్యుష్ణద్రావకాన్ని నేరస్థుని నోటిలో పోసి అతని దురవస్థను జూచెడివారు.

త్రంపు ద్రవమ్మొడల బూయుట : అనగా సీసం కరగించి శరీరమంతా పూసెడివారు.

కన్నుల మీటుట: "కన్నుల మీటుట" అనగా కనుగ్రుడ్లను అట్లే ఊడదీయుట. ఈ శిక్ష చాలా తీవ్రమైనది. (ఇది కృష్ణ దేవరాయుల ప్రధాన మంత్రి తిమ్మరుసుపైన రాజద్రోహ నేరానికిగాను అమలు చేసినట్లు చరిత్ర తెలుపుచున్నది.)

చర్మపటమొల్చుట : నేరస్థుని చర్మమును సమూలముగా వొల్చుట.

నన్నె చోడుని కాలం నాటికి 'జీడినిట్టి యచ్చొత్తించుటం' అను శిక్ష ఉండెనని కుమార సంభవం తెలుపుతుంది.

"పోరదన కోడి పాఱనీహోరరోచి

పట్టుకొని పోలు, దానవప్రభుడు బిఱిసి

వారికెల్లను నోగులవాని గాగ

సురముపై జీడినిఱ్ఱిమచ్చొత్తిపిడిచె"

కాల్చిన జీడికాయ రసంతో ఇట్టి ఆకారముగా తయారు చేసి నేరగాండ్ర బొమ్మలమీద అచ్చు వేసినట్లు ముద్రవేసెడివారు. అది జీవితాంతము దోషి శరీరముపై నుండును. తన్మూలముగా దోషి బ్రతికినంత కాలము అవమానం పొందవలసిందే. ఆ ముద్ర చూసిన వారెవరైనా, అతనిని చోరుడు అని గ్రహింతురు.

శివకవుల యుగములో హత్యానేరాలకు మరణ దండనము అంతకు తక్కువ నేరం చేసిన వారికి ముక్కు, చెవులు, చేతులు వ్రేళ్లు, కాళ్లు ఖండించెడివారు. ఇంతకన్న చిన్న నేరములు చేసిన వారిని బెత్తాలతో కొట్టడం, మందలించడం, అదిలించడం, బెదరించడం మున్నగు స్వల్పమైన శిక్షలు విధించెడు వారు. ధనాపహరణకు దండనము విధించెడివారని శ్రీ బి.ఎన్.శాస్త్రిగారి అభిభాషణ.[1] ఈ విషయాలు ధర్మశాస్త్రాలైన, మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతులలో పేర్కొనబడ్డాయి.

సరియైన సాక్ష్యం లేనపుడు దోషి నిజంగా దోషియా నిర్దోషియా అని నిర్ణయించుటకై కొన్ని పరీక్షలు జరిపెడివారు. ఎర్రగా కాలిన ఇనుప గుండును చేతిలో పెట్టుకుని దోషి కొంత దూరము నడవాలి. అట్లు నడిచినప్పటికిని అతని చేయి కాలనిచో అతడు నిర్దోషి, కాలినచో అతను దోషి అట్లే కొంతసేపు నీటిలో ముంచి, అదిమి పట్టి యుంచుట వంటి కఠిన పరీక్షలు చేసేవారు. వీనికి 'దివ్య పరీక్ష'[2] అనిపేరు. మనుస్మృతిలోను, యాజ్ఞవల్క్యస్మృతిలోను ఈ దివ్య పరీక్షల ప్రస్తావన ఉంది. శివ కవుల కాలం నాటికి దివ్యపరీక్షల ద్వారా నేరస్థుల్ని శిక్షించడం పరిశీలిస్తే ఆనాటి పాలకులు, న్యాయ మూర్తులు, ధర్మశాస్త్రాలు, ప్రమాణంగా స్వీకరించినారని నమ్మకంగా చెప్పవచ్చు.

నేరస్థుల్ని శిక్షాస్మృతి ననుసరించి కఠినంగా శిక్షించేవారు కొరడాలతో కొట్టడం, చేతుల్ని కాళ్లను ఛేదించడం, తల నరకడం వంటి కఠిన శిక్షలు అనాడు అమలులో ఉండేవి. మతవివాదాలకు "కొఱ్ఱు" లెక్కించడం అనే భయంకర శిక్ష[3] వుండేది.

---

1. ఆంధ్రుల సాంఘిక చరిత్ర
2. మన మతములు - సంప్రదాయములు - డా|| పి. శ్రీరామ చంద్రుడు.
3. ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి - ఖండపల్లి < లక్ష్మీరంజనం / బాలేందు శేఖరం

తీవ్రమైన శిక్షకు సంబంధించింది మరొక ఘట్టం శ్రీనాథ విరచితమైన 'కాశీ ఖండము' అను కావ్యంలో మనకు గోచరిస్తుంది. కాశీ ఖండంలోని గుణనిధి కథ శిక్షాస్మృతికి ఒక చక్కని ఉదాహరణ. గుణనిధి వ్యసన పరుడై తల్లిదండ్రుల మనసుల్ని కష్టపెట్టి చివరకు ఇంటిలో నుండి గెంటి వేయబడ్డాడు. నిర్ధనుడై ఏ ఉపాధి లేక ఆకలితో అలమటిస్తూ, మహాశివరాత్రినాడు శివాలయాన్ని చేరి భక్తులు పవిత్రంగా ప్రీతితో అర్పించిన నైవేద్యాల్ని[4] దొంగిలించిపట్టుబడ్డాడు. శివునికి పట్ల మహాపరాధం చేసిన గుణనిధిని బాణాల్ని సంధించి ఘోరంగా చంపారు.

ఒకరి కోసం ప్రత్యేకించిన ఆహారపదార్థాల్ని సంగ్రహించడం ధర్మవిరుద్ధమని, శాస్త్రాలు చెపుతూ ఉన్నాయి. అందునా సర్వేశ్వరుడైనా శివునికి అర్పించిన నైవేద్యాన్ని దొంగిలించడం మహాపరాధం. అందుకే గుణనిధికి అంతటి తీవ్ర శిక్ష సామాజికులచే విధింపబడింది.

శా|| గ్రుక్కుల్మ్రింగుచునొక్క యోదన మహాకుంభంబువీక్షించి వా
డక్కోణంబున ముందరశ్మియగు పాంకూరముల్ మీదికై
యొక్కంద్రోచిఘృతంబు సించినజవ స్త్రైకాంత యుంజించి చే
నొక్కన్ వత్తిగ నేతదో చెను శిఖన్యోజించె వైశ్వానరున్

(కాశీ - చ - 123)

సీ|| పక్వాన్న పాత్రంబు పాణిగైకొని బహి
ర్ద్వాంభూమి భుజించు వాంఛ నతడు
వెల్వడి వచ్చుచో విధి వశంబున వాని
కాలి వ్రేలొకని యంగంబు దాకె
దాకిన వాడు దత్తఱవ పాటుతో మేలు
కొని ముచ్చు ముచ్చంచు గళవళించె

---

4. ఈ నేరాన్ని మ.సా.దం. పరిగణించి శిక్షించాలని ధర్మశాస్త్రాలలో తెలుపబడింది.

గళవళింప గతాను గతిక మార్గంబున
నాక్రోశ మొనరించి రఖిలజనులు
నన్న పాత్రంబు విడవక యవనిసురుడు
పాఱిభయవిహ్వాలుండయి బయలు వట్టి
వెంటదగిలి తలారుల వెగడు పడగ
బాణముల నేసి చంపిరా బ్రహ్మకులుని.

(కాశీ-చ-124)

శ్రీనాధుడు రచించిన కాశీఖండములో 'వ్యాసుని కోపం'(వ్యాస నిష్కాశం) ఒక ప్రత్యేక ఘట్యంగా వర్ణిపబడింది. సర్వేశ్వరుని మాయతో ఒకనాడు వ్యాసునికి, ఆయన శిష్యులకు ఎక్కడా అహారం లభించలేదు. వ్యాసుడాగ్రహించి, కాశీని శపించడానికి పూనుకున్నాడు. అన్నపూర్ణాదేవి వ్యాసునిపై ఆగ్రహించి 'రుద్ర పిశాచమై' సంచరించమని శపించడానికి పూనుకున్నది. మహదేవుని కరుణతో వ్యాసుని కా శిక్ష తప్పింది. సహనం, శాంతి, సుహృద్భావం లేని వ్యాసుడు మహనీయుడైనా, వేదవేత్తయైన కాశీలో నివసించడానికి అనర్హుడని విరుపాక్షుడు ఆగ్రహించి అతనిని కాశీని వదలి పెట్టి పొమ్మని ఆదేశించాడు.

(కాశీ ఖండము-సప్తమా-191-195-196)

చట్టంముందు నేరం చేసిన వారెవరైనా శిక్షకు అర్హులే అన్నది ఈ నాటి సిద్ధాంతం. పురాణ కాలంలో కూడా ఈ సిద్ధాంతం అమలులో ఉందనడానికి శ్రీనాధుడు రచించిన కాశీ ఖండములోని "వ్యాసుని కోపం" ప్రబల ఉదాహరణ. వ్యాసుడు విజ్ఞుడైనా వేదవేదాంగాది శాఖల్ని వర్గీకరించి వ్యాఖ్యానించిన మహమేధావి, అయినా, క్షణికోద్రేకానికి, కోపావేశానికి లోనై పరమ ధార్మిక క్షేత్రమైన కాశిని శపించడానికి పూనుకొని దేశబహిష్కరణ శిక్షకు పాత్రుడైనాడు. ధర్మ శాస్త్రాల్లో కూడా ధార్మికుని నైష్ఠికుని అనవ్రత నియమవ్రత, ప్రకాశిత, ప్రశాంత పరున్ని, నిరాదరణ చేసినచో శిక్షార్హులేనని స్పష్టంచేస్తున్నాయి.

మరొక మహాకావ్యం "మను చరిత్ర" పరిశీలనలో అవతారికలో అల్లసాని పెద్దన్న గారు చౌర్యాన్ని, అందుకు విధించే శిక్షలను వివరంగా తెలియజేశారు. అందుకు ఈ క్రింది నిదర్శనం కన్పిస్తుంది.

"భరమైతోచు కుటుంబ రక్షణకు గాన్ ప్రాల్మాలి, చింతన్ నిరం
తర తాళదళ సంపుటి ప్రక్క కాంతారంబు నందర్థపుర
దెరవాటుల్ తెగగొట్టి తజ్ఞపరిషద్విజ్ఞాత చౌర్యక్రియా,
విరసుండై కొఱతం బడున్, కుకవి పృథ్వీభృత్యపక్ష స్థితిన్"

కవి కు కవిని ఒక దొంగగా పోల్చి వర్ణించాడు. ఆనాటి దొంగలు కుటుంబ పోషణార్థం పలురకాల ఉపాయాలు కనిపెట్టేవారు. ఫలితంగా తాడిచెట్ల అడవిలోనికి వెళ్ళి పొంచి ఉండేవారు. ఆ అడవిదారుల్లో ప్రయాణించె బాటసారుల్ని అదును చూచి వారిని కొట్టి,[5] సంహరించి, ఆ డబ్బు సంచుల్ని తస్కరించి తమ కుటుంబాలను పోషించు కొనేవారు. ఈ చౌర్య విషయం క్రమంగా న్యాయవేత్తలకు తెలిసి పోతుంది. న్యాయశాస్త్ర ప్రకారంగా దొంగతనానికి విధించే శిక్షను రాజు ద్వారా అమలు చేసేవారు. ఆ రోజుల్లో ఈలాంటి దొంగలకు న్యాయమూర్తులు కొఱత (కుఱితి) వేసెడివారు. ఆ కొఱత కూడ కొండ ప్రాంతాల్లో అమలు చేసెడి వారు. అందువల్ల 15వ శతాబ్దంలో శ్రీ కృష్ణదేవరాయల పాలనలో చోరభయం అంత ప్రబలంగా లేదని మనమూహించవచ్చు ప్రజలు నిర్భయంగా నిద్రించే వారని అవగత అవుతుంది.

పై పద్యంనందు కుకవి నింద కూడా చోటు చేసుకున్నది. కుకవికూడ దొంగవంటి వాడే దొంగ అర్థాన్ని దొంగిలిస్తే కుకవి శబ్దార్థాన్ని దొంగిలిస్తాడు. దొంగ తాటి చెట్ల అడవిలోనికి ప్రవేశిస్తాడు. కుకవి తాళ పత్రగ్రంధాలలో అమూల్యాంశాల్ని సంగ్రహిస్తాడు. కుకవి కి కూడ పండితుల శబ్దార్థ సంగ్రహ నేరానికి[6] కఠిన శిక్ష సూచించబడింది. అదే కొఱత వేయడం శిక్ష సభామధ్యలో కుకవి కి విధించి అతని గౌరవ ప్రతిష్టల్ని హీనపరిచేవారు.

---

5. ఈ తరహా దారి దోపిడి నేరాలను నేడు "రహదారి దొంగతనం (High way roffery)" అని పరిగణిస్తూ, భా.శి.స్మృ. సెక్షన్లు 392, 396 క్రింద శిక్షార్హం.
6. ఈ నేరం నేడు Copy right Act క్రింద శిక్షార్హం.

"నాకవిత్వమ ధర్మాయ వృతనేయ దండనాయచ
కుకవినం పునస్సాక్షాన్మృతి రాహుర్మనీషిణః"

కవిత్వం వ్రాయక పోతే రాజ దండనము లేదు అధర్మము కాదు కాని కుకవిత్వం మాత్రం సాక్షాత్తు చావే నంటారు పెద్దలు.

కాంతాపహరణ నేరాన్ని సూచించే అనేకఘట్టాలు కావ్యాల్లో ఉన్నాయి. ఇందుకు నిదర్శనం మనుచరిత్రలోని నాయిక మనోరమ వృత్తాంతం. ఆ కావ్యంలోని ఒక ఘట్టంలో అసహాయురాలై ఒంటరిగా వున్న నాయిక మనోరమ వెంటబడి ఒక రాక్షసుడు పరుగెత్తాడు.

శా|| మట్టెల్ మ్రోయగ గబ్బి చన్నుగవ కంపంబంద వేణీ భరం
బట్టిట్టై కదు జిమ్మచీకటులుగా నశ్రుప్రజం బోడిక
ల్గట్టం జూపులు చిమ్మరేగి దివి రోలంబాళి గల్పింపగా
మిట్టాడంగ నరుండు లేని యడవిన్ మీనాక్షి దీనాకృతిన్.

(మను - చతు - 68)

సీ|| విసుమాన మటగాగ, వసతోడబెనబెట్టి
నెట్టంబుగా బ్రేవు చుట్టినాడు
బంది కందెన ఛాయ బైసి మాలిన మేన
మెదడు గంధవు రొంపి మెత్తినాడు
కునఖండపుడాచేతి పునకకప్పెంనిండ
బ్రాణికోటుల నల్ల బట్టినాడు
కొకచికి వేసంపు గూని మూపుమీద
మూడు పంగల యీటె మోపినాడు
నిట్ట తాడన బొడవు చేనిక్కినాడు
నిడద కోఱల మిడి గ్రుడ్ల నెగడినాడు
నరోతరోత్తమ నేడు మూన్నాళ్ల నుండి
ముసుఱుగొన వెంట దిరిగిడు నసుర యొకడు

(మను - చతు - 73)

అప్పుడు వేటనిమిత్తము ఆ ప్రాంతానికి వచ్చిన స్వరోచి ఆ దుష్టుని సంహరించి ఆమెను ఆపదనుండి అదుకున్నాడు. "దుర్బలస్యబలిం రాజా" అన్న ఆర్యోక్తిని స్వరోచి సార్ధకం చేశాడు. రాజు దుష్టుల్ని సంహరించి శిష్టుల్ని రక్షించాలనే ధర్మసూత్రానికి ఈ ఘట్టం ప్రబలతార్కాణం.

క|| ఏయెడ ననదలయుఱవా
వాయుము విననలయు "దుర్బలస్యబలిం రా
జా" యన వినవే ధంణీ
నాయకులకు నార్త రక్షణంబలె క్రతవుల్

(మను - చతు - 74)

మరొక ఘట్టంలో, మనోరమ పుట్టలో ధ్యాన నిమగ్నుడై వున్న ఒక ఋషి ఏగాగ్రతను చెలులతో కూడి, భంగం చేసింది. అందుకు ప్రతిఫలంగా శాపగ్రస్థురాలైంది. ఏకాగ్రతను భిన్నం చేయడం కూడ నేరంగానే భావించి మనో రమకు ఆ ముని వర్యుడు శాపంబిచ్చె.

క|| ధ్యాన స్తిమితుండగు న
మ్మౌని మదీ యాంగుళీ వివర్శనంబులచే
మేనెఱిగి తొంటి యనుసం
ధానము చెడి కన్నుదెఱచి, దారుణఫణితిన్

(మను - చతు - 81)

క|| ముసురు కొను జరభరంబున
నసురుసురై యున్న యమ్మని నడికించితి వి
ట్లు సురుయనబట్టు వడయొక
యసురుకు నీవనుచు బలికె మొసగన్

(మను - చతు - 84)

ఇందీవరాక్షుడు నలనాభుడనే గంధర్వుని కుమారుడు. బ్రహ్మమిత్రుడనే ముని శిష్యులకు వైద్య శాస్త్రం నేర్పుతున్నాడని ఇందీవరాక్షుడు విన్నాడు.

ఆయుర్వేదాన్ని నేర్చుకోవాలని అభిలాషతో బ్రహ్మమిత్రుని దగ్గరకు వెళ్లాడు. ఆయుర్వేదాన్ని నేర్పమని భక్తితో ప్రార్థించాడు. ధుశ్శీలురైన గంధర్వులకు వైద్యవిద్య పట్టుపడదని బ్రహ్మమిత్రుడు ఇందీవరాక్షుని కోరికను తిరస్కరించెను. ఎట్లైనా బ్రహ్మమిత్రుని దగ్గర వైద్యశాస్త్రం నేర్చుకోవాలని కోరిక ఇందివరాక్షునిలో పడగ విప్పింది. గంధర్వుడు కనుక "శాంబరీ" విద్యతో కపట రూపం ధరించి ఎనిమిది నెలల్లో వైద్యవిద్యను ఇందీవరాక్షుడు నేర్చుకున్నాడు. శాంబరీ విద్యను మాని అసలు రూపంతో బ్రహ్మ మిత్రునికి కనిపించి గర్వంతో అతన్ని అనరాని మాటలు అని పరాభవించాడు. బ్రహ్మమిత్రుడు ఆగ్రహించి రాక్షసుడవైపోయి మాంసం, క్రొవ్వు, నెత్తురు కూడు తింటు భూమిపై సంచరించమని శపించాడు.

మను చరిత్రలోని పైఘట్టంలో ధర్మసూక్ష్మాలు పొదగబడివున్నాయి. ఇందీవరాక్షుడు రాజ కుమారుడైన విద్యార్థి. బ్రహ్మమిత్రుడు సర్వశాస్త్ర పారంగతుడు, ధర్మపరుడు ఇందీవరాక్షుడు గురుతుల్యుడైన బ్రహ్మమిత్రుని మోసగించి అవమానించాడు. ఫలితంగా శాపాన్ని పొందాడు. ధర్మశాస్త్రాల్లో గురు ధిక్కారానికి, గురువును అవమానించిన నేరానికి కఠిన శిక్షలు సూచింపబడ్డాయి. ప్రాచీన కాలంలోని దండనీతి విధానంలో శాపాలు కూడా ఒక రకమైన శిక్షలేనని మనం భావించాలి. గురుధిక్కారం, గురువుపట్ల అపరాధం ఈనాటికి నేరాలు గానే పరిగణింపబడు తున్నాయి.

తెనాలిరామకృష్ణ కవి విరచితమైన "పాండురంగమాహాత్మ్యము"కావ్యము, సామాజిక విషయాలకు ఒక గని వంటిది. కవి కథాపరంగాను, అలంకారికంగాను, ఆనాటి నేరాలకు, వాటికి తగిన శిక్షలకు అన్యాపదేశంగా ప్రదర్శించ గలిగాడు. స్వతహాగా రామకృష్ణ కవిది ఒక స్వతంత్ర శైలి. ఈ శైలీరమ్యతలోనే కావ్యానికొక ప్రత్యేకమైన ఉనికి ఏర్పడింది. ఈ కవి చెప్పిన శిక్షాస్మృతులను బట్టి నేటి సమాజానికి కూడా అవి ఎంతో సమీపాన్వయంగా ఉన్నాయో తెలుసు కోవచ్చు.

కవి, తృతీయా శ్వాసంలో ఒక సందర్భంలో రాధా దేవి సౌందర్యాన్ని అలంకారికశైలిలో వర్ణించాడు. ఆమె యొక్క కరమూలాలను వర్ణిస్తూ.....

తే॥ ముదిత కరమూల ములమొప్పుముచ్చిలించి
యీకయుండిన నొక్కొనాళీక భవుడు
పణి గణంబుల దర్పొగ పద్మరాగ
యోగమున ఱాలు మోపించు చున్నావాడు..

(పాండు - 3 - 188)

రాధాదేవి బాహుమూలల చక్కదనాన్ని సర్పాలు దొంగలించినట్లు వర్ణనవుంది. ఈ పోలికలో సారూప్యము కన్పిస్తుంది. కరమూలాల చక్కదనాన్ని పాములు దొంగిలించడమన్నది నేరము. విషయము తెలిసిన తర్వాత కూడ దొంగలించిన చక్కదనాన్ని (ధనాన్ని) తిరిగి ఇవ్వలేదు. అందువల్ల పద్మరాగ యోగంతో, బ్రహ్మదేవుడు, ఆ సర్పాలకు రాళ్లుమోసే శిక్ష విధించాడు. నిజానికి సర్పాల పడగల మీద ఎట్టి రాళ్లు గూడ నిలువవు. కాని కవి సమయ పరంగా మాత్రం పద్మరాగమణులున్నట్లు వర్ణనలో కన్పిస్తున్నాయి. దీనినిబట్టి నేరస్థులకు నాడు రాళ్లు మోసే శిక్ష విధించేవారని తెలుస్తుంది.

నాడు, నేడు కూడ ప్రజలకు తమ అవసరాలనిమిత్తం ధనాన్ని, అప్పుగా తీసుకోవడం, నియమిత సమయానికి వడ్డీతో సహ తిరిగి ఇవ్వటం కన్పిస్తుంది. రామకృష్ణకవి, కృష్ణదేవరాయులు మున్నగువారు ఈ ఋణాల పరిస్థితులను చక్కగా వివరించారు. రామకృష్ణకవిగారి పద్యం ఒక దానిలో

మ॥ పడతి ముఖాంశు నిష్కములు భాసుర వర్ణలలాట పత్రకం
బిడి ఋణలీల గైకొనియె నింద్రుడు నద్దము సాక్షిగాగనె
న్నడొ జలజాత, ముష్టజతనంబుగ దీర్పని బల్మినొక్క పే
రడసున నీటినెండలను నాగిన దూగుచు నోర్చుచుండుటల్

(పాండు - 3 - 199)

ఈ వర్ణన ప్రకారము ఒక పద్మము, రాధ ముఖకాంతులనే నాణాలను మునుపెన్నడో ఒకనాడు అప్పుగా తీసుకొన్నది. అప్పుడు మిల, మిల మెరిసే అక్షరములుగల (వెన్నెల) లలాట, పత్రమునే (నుదుఱు) ఋణ పత్రంగా

గ్రాయించు కొన్నట్లు విదితం. అట్టి సమయంలో సాక్షులు చంద్రుడు, అద్దము. గడువు దాటిన తర్వాత కూడ ఉద్దేశ్యపూర్వకంగా ఆ పద్మము తీసుకొన్న డబ్బు తిరిగి చెల్లించలేదు. అందుచేతనే, ఆ కమలానికి కొన్ని రకాల శిక్షల్ను[7] పడ్డాయి. ఒకటి బురదలో నిలవడం, నీటిలో నాని పోవడం, ఎండలో మాడిపోవడం వంటి శిక్షలు అమలుచేయ బడ్డాయి.

పై విషయాన్ని బట్టి ఆనాడు ఎక్కువమొత్తాన్ని అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించక పోతె అప్పు దార్లను పెద్ద పెద్ద బురద గుంటల్లోను పడదోసెవారు మడుగు నీళ్లలో ముంచేవారు. అంతేగాక మండుటెండల్లో, మలమలమాడ్చేవారని తెలుస్తుంది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా అప్పు ఎగగొట్టినపుడే కాని స్తోమత లేక అప్పు తీర్చలేని యెడల శిక్ష తీవ్రత కొంత తక్కువ. పద్మము మిషతో అప్పుల వారిని రాధాదేవి ముఖం నెపంతో బాకీ ఇచ్చినవారిని, రామలింగ కవి కడు రమ్యంగా లోకం తీరులు చిత్రించాడు. పాండు రంగ మహత్మ్యంలో నాటి సమాజంలోని నేరాలు శిక్షలు పరోక్షంగా కవి తాత్మకంగా ధ్వనింపబడ్డాయి.

పాండురంగమహాత్మ్యం తృతీయాశ్వాసంలోని నిగమశర్మ కథలో దాదాపు చాలా నేరాలు ప్రస్తావింపబడ్డాయి. నిగమశర్మ అనగా 'వేద రక్ష 'కాని అతడు వ్యసన పరుడు తేనెపూసిన కత్తి. నేతి బీరకాయలాంటి మనస్తత్వము గలవాడు. అతని దుర్వ్యవహారాలకు అంతేలేదు. కవి అతని నేరాలను ఈ క్రింది పద్యములో ఏకరువుపెట్టాడు.

తే॥ పొందునట్టు నప్పుల పొడిచి పొడిచి
దొరతనంబున జుట్టాలదిరిసి తిరిపి
నలగి శిశ్నోదర పరాయణ త్వములకు
భారమె ఐగక తిరుగు నా బ్రాహ్మణుండు.

(పాండు - 3 - 18)

---

7. నేడు అప్పురాబట్టేందుకు సివిలు ప్రొసీజరు కోడ్ (C.P.C) ప్రకారం ఆస్తులు జప్తుచేయడం, జైలు శిక్ష విధానం అమలులో ఉంది.

చ|| తన చెలికాఱులిండ్ల త్రావుచు నింటి కెన్నడున్
జనక దురోదరార్జితము చౌర్యహృతంబన్నతోప మాన్నమున్
జెనటి పిసాళి వెచ్చముల బేర్చుచు డొల్లటి వైభవంబు లె
ల్లనడగ నవ్వెడంగు కడు లాఘవ వృత్తికి జొచ్చి నిచ్చిలున్

(పాండు - 3 - 19)

1. శిశ్నోదర పరాయణత్వం 2. అదవత్రాగుడు 3. దురోదరము 4. చౌర్యం 5. లాఘవవృత్తి 6. అక్రమ మధ్యవర్తిత్వం 7. చెడుసహవాసము 8. వర్ణ సంకీర్ణత ( శూద్ర సాంగత్యము )

దీనిని బట్టి నాటిసమాజంలో పై తెలిపిన నేరాలన్ని నిగమ శర్మ వర్ణాశ్రమ ధర్మాలను వ్యతిరేకించి చేశాడని తెలుస్తుంది.

ఒకచో నిగమ శర్మ తనకు ఆశ్రయమిచ్చిన గృహస్థు కోడలి (సభర్తృక ) ను లేవదీసుకొని పోయి తిరిగి పెళ్లాడాడు. నమ్మకద్రోహం చేశాడు. ఆమె మరణించిన తర్వాత తిరిగి ఒక ప్లవ కాంతను వివాహమాడాడు. కొంతకాలం సాంసారిక జీవితం గడిపాడు. జీవనార్థం మృగయా వినోదమై వెళ్లగా నిగమ శర్మ పెళ్లాడిన ప్లవకాంత, ఆమె కుమారుడు వారున్న ఇంటిలో ఘోర అగ్ని ప్రమాదంలో బుగ్గి అయినారు. ఈ విషయం తెలిసి, నిగమశర్మ హీన మరణం పొందుతాడు.

ఇన్ని నేరాలను గావించిన నిగమ శర్మ సంఘానికి దొరకనందున శిక్షింపబడలేదు. రామలింగ కవి కూడ అతని దోషాలను ఖండించలేదు. అయితే వాటిని సంస్కరించే ఉద్దేశ్యాన్ని ప్రకటించాడు.

" తప్పు కలిగిన చోటనే ఒప్పు కలుగు" ఎట్లనగా కప్పు కలిగిన నీహారికల్లోని మందు అమృత స్రవంతికలు జాలువారి నట్లు అని ఆయన సమర్థన. ఇది నిజము తప్పులున్నందు వల్లనే వాటికి శిక్షలు ఏర్పడ్డాయి. ఫలితంగా ప్రజలకు శిక్షాభీతి కలుగుతుంది. కవి ఆశించిన సంస్కరణ ఇట్టిసందర్భాలలో సాధ్యమౌతుంది. లేకుంటే సంఘం దోషభూయిష్ఠంగా మారేది. అందు చేతనే ప్రజాపతి అయిన బ్రహ్మ దండనీతి ఏర్పరచినట్లు విదితం.

అదే కావ్యంలో అయుతుడు అగస్త్యుని శిష్యుడు గార్హాస్థ్యాన్ని పాటించకుండా గుర్వాజ్ఞ ధిక్కరించినందున, అది నేరముగా ఎంచి అతనికి ఆశ్రమ బహిష్కార శిక్ష విధిస్తాడు. దీన్ని బట్టి నాటి గృహస్థులు కూడ తమ కుమారులు బ్రహ్మచర్యానంతరము గృహస్థాశ్రమ ధర్మాన్ని స్వీకరించకపోతే వారికి గృహబహిష్కార శిక్ష విధించే వారని తెలుస్తుంది. ఋష్యాశ్రమవాసులకే బహిష్కారం తప్పలేదంటే గృహస్థులకు అనివార్యమన్నమాట. అంటే సాంఘిక నియమాలు ఉల్లంఘించిన వారికి కూడా శిక్షలు వేసేవారని తెలుస్తుంది.

అక్రమ ప్రవేశ నేరానికి చక్కని ఉదాహరణ నంది తిమ్మన విరచితమైన 'పారిజాతాపహరణము' కావ్యం. ఇందులో సత్యభామ కోరిక పై పారిజాత వృక్షానికై సత్యా కృష్ణులు వనపాలకుల్ని ధిక్కరించి ఇంద్రకుబేరుల అనుమతి లేకుండా వనంలోనికి ప్రవేశించి, పారిజాత వృక్షాన్ని పెకలించి తెచ్చారు. విషయం తెలిసి ఇంద్రుడు కృష్ణునిపై యుద్ధాన్ని ప్రకటించాడు.

చ|| గరుడిని తెక్కలం బొడమగాడ్పులసోకున దక్క వేలుపుం
ధరువులు చల్లగిల్లి గగనంబున దోడన వెంటనంటి రా
నరిగెడు పారిజాతహరణా చరణ వ్యసనైకలోలు నా
హరి గనియడ్డమై పలికి రచ్చటినందన పాలు రందఱున్

(పారి - 4 - 55)

క|| హరి యపుడు పారిజాతా
హరణోద్యోగమున నందనారామము ని
ర్భరగతి జొచ్చె వివాగ్వర
పరికృడుషయి నెక్కి సత్యభామయు దానున్

(పారి - 4 - 50)

ఇతరుల స్థలంలోనికి అక్రమంగా ప్రవేశించడం[8] విలువైన వస్తు సామగ్రిని బలవంతంగా తీసు కెళ్లడం నేరమని ధర్మశాస్త్రాలు ధృవీకరిస్తున్నాయి.

8. ఈ తరహా నేరం నేడు భా.శి.స్మృ. సెక్షను 447 ప్రకారం శిక్షార్హం.

అష్టదిగ్గజాలలో ఒకడైన రామరాజ భూషణ విరచితమైన, 'వసు చరిత్ర' [8A] కావ్యంలో శుక్తిమతి కోలాహలుల ఘట్టం ప్రముఖమైనది. స్త్రీలపై అత్యాచారం నేరానికి రూపాంతరం. ఇక్కడ కోలాహలుడు శుక్తిమతి ఆక్రందనలు విన్న సమీపగ్రామస్థులు వసు రాజుకు పిర్యాదు చేయగా అతడు ఉగ్రుడై కోలాహాలుడిని తన కాలి కొన గోటితో తన్ని ముక్కముక్కలుగా చేశాడు. దీన్ని బట్టి ఆ నాటి స్త్రీలపై అత్యాచారానికి మరణ శిక్ష ఉండేదని తెలుస్తుంది.

( వ - 2 - 140 )

వ|| నెట్టననాగట్టు యెట్ట కేలకు మట్టు మీఱి గుట్టునం బట్టరాని తమకం బునం దట్టు వడి కట్టలుం గట్టలు వడనేయు గట్టడిమరుని మంసెలకట్టి మెలబెట్టునం బుట్టబెట్టి దవునొప్పి దట్టి దట్టంపు నిట్టూరపుపొగలు నిగడు సొగసునం దగులు మొదలు తెగల ంచ్చట నచ్చటం బెచ్చు పెరుగు జాంబూన దాంబుజ కదంబ కాలంబ కాదంబ కాడంబరంబుల వారించుచు రాకలం బైకాను కొకారి సోకులం బ్రాకిన యాకారపొడి యంబు నలువునం జెలువలురు కలువచెలి చలువ వెన్నెల నెలకొన్న వెన్నెల వెల్లువల నుల్లోల కల్లోల మాలికాడోలకా కేళికా చతుర చక్ర బానికా జాలంబుల మేలంబుల దూలించుచుం దను గొలువు నగ్గలవ్వలపు నంగల యపునం బోడయు డగ్గుత్తిక చడబడ నుడువు నుడువుల డుడవున మొఱయు సరయచంక్రమణ చందు పలఫలక మిళదలఘుతర ఘుమఘుమార్భటిని కట తటవిట పివిట పచ్చటారట దపారకీర కిన్నెర మిథునాదులం జదల యెదలం చేయుచు దనపు హార్యాభావ గౌరవంబు కల్లోలి నీరయ నివారణంబునుం గా మోపభోగ సమయసముచిత విజనతాకారణంబునుం గందర్పబల సంభోద బాధావధీరణంబు నుంగాగ మాటిమాటికిం గూట ములంబోటిరి పుయని యబ్బోటి పదంబులంబడిన వడువునడుగున వ్రాలి మట్టిగించి యులముకొని చెంగల్వతావుల చెదలవేణి దెమలించుచు మకరికలు నీలిమ గండపాళి నొక్కుచు మధురామృతంబులు వడయంబలు తెంసొబగు లానుచు మౌక్తికంబుల జడియం బయోధరంబులం బట్టుచు విశదాంశుకాంత స్థితి దొరలంగ నతి

---

8A. వసు చరిత్ర - రా.రా. భూషణుడు

విపుల పులినజఘనా రోహంబుల నుత్పల పత్రంబులనెరపుచుం దనివి లేక తద్దయ నాగద్దరి యమ్ముద్ధరాలిం బెదయుబ్రౌద్దు విరోధించు సమయంబున.
( వసు - ద్వి - 140 )

ధర్మశాస్త్రాలను అనుసరించి అగ్రవర్ణాలు నిమ్నజాతుల వారిపై సలిపే అత్యాచారాలకు అనుగుణంగాః వధ దండన విధించబడింది.

అష్టదిగ్గజాలను ఆదరించిన శ్రీ కృష్ణదేవరాయులు తానే రచించిన "ఆముక్త మాల్యద"లో శిక్షాస్మృతికి తగిన ఆధారాలు కన్పిస్తున్నాయి. స్వయంగా రాయలు చక్రవర్తి. రహస్య సమాచారములు తను చారుల ద్వారా తెలుసుకొంటుండేవాడు. దోషుల్ని తగు విధంగా శిక్షించేవాడు. రాయలు కొన్ని కొన్ని సందర్భాలలో నేరాల్ని అరికట్టే ఉపాయాల్ని రూపొందించాడు. మితిమీరి ప్రవర్తించిన నేరస్థుల శక్తి సామర్థ్యాలను అంచనా వేసి, వారు పెట్రేగి నేరాల్ని చేయకుండా నిరోధించేందుకు యుక్తిపన్నాడు. నేరస్థులు తిరిగి తలెత్తి దోషాల్ని చేయకుండా వుండేందుకు వారికి పదవుల్ని ఇచ్చి, బాధ్యతల్ని భుజస్కంధాలపై మోపాడు. తద్వారా నేరాల్ని అరికట్టే ఉపాయాన్ని రూపొందించి, నేరస్థుల్ని కట్టుదిట్టాలలో ఉంచాడు. 'తలవరులు 'గస్తీతిరుగు చున్నారా? లేదా? అని గమనించటానికి తానే రాజ భవనాన్ని ఎక్కి చూచేవారట. అందుచేతనే ప్రజలు నిర్భీతిగా జీవనం గడిపేవారు.

రాజుగా రాయలు వేదవాక్యమయిన "బ్రాహ్మణోనహంతవ్య" అన్నదానిని అంగీకరించాడు. నిగమ శర్మ, గుణనిధి వంటి బ్రాహ్మణులు హంతవ్యులే అయినప్పటికి వేదవాక్యాను సారం వారు బ్రాహ్మణులైనందున చంపకుండా వదిలి పెట్టారు. ఆకతాయి బ్రాహ్మణులు దుర్మార్గులయితే శిక్షార్హులేనని రాయల రాజనీతి. రాజ పాలనలో శిక్ష అమలుపరచడంలో దోషానికి ఉదాహరణ మరొక నిర్దోషి బలైపోయె ప్రమాదం ఉంది. దీనిని కవి " శూల ఘ్రదువణిజ్ఞాయమునన్ " అని చెప్పెను.

నేరాలకు విధించే శిక్షలు[9] క్రూరంగా వుండేవి. స్వల్ప దొంగతనానికి కూడ ఒక కాలు, చెయ్యిని తీసివేసేవారట, పెద్ద దొంగతనమైన గడ్డంక్రింద

9. చరిత్ర - సంస్కృతి - గండికోట సీమ - పుట 100

గాలము గ్రుచ్చి వ్రేలాడదీసేవారని పాశ్చాత్య చరిత్ర కారుడయిన 'న్యూనిజ్ 'తన రచనలో పేర్కొన్నాడు. గౌరవ కుటుంబాల స్త్రీలను, చెఱచినా లేదా అవమానించినా వారి పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తే ఇదే శిక్ష విధించే వారని చెప్పాడు. రాజద్రోహం చేసిన సామంతులకు కడుపులో సూదిగా చెక్కిన కఱ్ఱను వోధి వేసి చంపేవారు. తక్కువ కులాలవారు నేరం ఏమిచేసి నప్పటికి బజారులో [10] నిలబెట్టి, తలనరికేవారని న్యూనిజ్ తెలిపారు. కృష్ణదేవరాయుల ప్రధాన మంత్రి అయిన తిమ్మరుసును రాజ ద్రోహనేరానికి అతని కళ్లూడ బెరికించినారని చరిత్ర చెపుతుంది.

ఆముక్త మాల్యద కర్త విల్లి పుత్తూరు వర్ణన చేస్తూ, తలవరుల నైతిక ప్రవృత్తిని ఒక చక్కని ఉదాహరణ ద్వారా తెలిపారు. ఆ వూరి వరి మళ్లల్లో నీటి కాలువలు ప్రవహిస్తున్నాయి. అక్కడ తెల్లని బాతులు నిద్రిస్తున్నాయి. సంధ్యగావించి వస్త్రాలను ఆరవేసి తమ ఇండ్లకు తీసుకుపోవడం మరచిపోయినారని, ఆ గుడ్డలను తామే వారి ఇండ్లకు చేర్చాలని

ఆలోచించి, కాలువలోనికి దిగారు. అవి బాతులు గనుక ఎగిరి పోయినాయి. తలవరులు విస్మయం చెందారు. కాపలావారు వస్త్రాలను బ్రహ్మణుల ఇండ్లకు తీసుకొవాలని అనుకోలేదు. శిక్షా భీతి వల్ల దొంగతనం, ఇతరనేరాలు నిరోధింపబడ్డాయి.

మ|| తల బక్షచ్చట గ్రుక్కి బాతువులు కేదారంపు మల్యాంతర
స్థలి నిద్రింపగ జూచి మారె కాలుషస్నాత ప్రయాత ద్విజా
వలిపిండే కృత శాటుల స్వవిదదావాసంబు చేర్పంగరే
వులడిగ్గి న్వెపభాఱు వానిగని నవ్వున్మాలి గోప్యాఘముల్

**(ఆ. మ. 1-65)**

ద్వంద్వ యుద్ధంలో[11] తప్ప మిగిలిన సమయాల్లో ఎవరు ఎవరినైనా హత్యచేస్తే హంతకుని తల నరకడం శిక్ష. ఈ రెండు శిక్షలు విజయనగర

10. వ్యభిచారనేరానికి బజారులో నిలబెట్టి ఇప్పటికి "గల్ఫ్" దేశాల్లో స్త్రీలను శిక్షిస్తున్నారు. (ఆంధ్ర జ్యోతి దినపత్రిక 01 - 03 - 98)

11. చరిత్ర - సంస్కృతి 1300 - 1600) - పుట - 85

రాజులు కాలంనాటివని న్యూనిజ్ వ్రాతల వల్ల తెలుస్తుంది. శాంథోమ్‌లోని పోర్చుగీసు మతబోధకుల వద్ద అమితమైన సంపద వుందని అబద్ధం చెప్పిన పోర్చుగీసు సైనికుడు 'పిడిల్లో 'ను రామరాయలు ఏనుగులతో త్రొక్కించి చంపివేసెను. అంటే అబద్ధం చెప్పిన వాళ్లకు ఏనుగులతో తొక్కించడం శిక్ష. ఈ శిక్ష అమలులో ఉండేదని 'అబ్దుల్ రజాక్ 'వ్రాశాడు. భార్య భర్తకు సేవచేయాలి. సేవకుడు యజమానిని సేవించాలి. నిమ్న కులాలవారు ఉన్నత కులాల వారికి విధేయులై మెలగాలి. ఈ నియమం తప్పితే దండన విధింపబడేదని ఆముక్తమాల్యద తెలుపుతుంది.

ఏ యే నేరాలకు[12] ఎటువంటి శిక్షలు వేసేవారో ఈ క్రింది వచనంలో వివరంగా చెప్పబడింది. "గర్భస్రావంబు చేసిన వాడిని పట్టి లొట్టిపిట్ట ముందట వైచి కరిపించియు, గోవునుంద ద్వత్సంబు నుంబెడ బాసిన్ వాని గంభీర పాకంబులు ద్రోచియు, తనవారి కొక మాటయు, వాడుచు తిరుగు వాని ఘృత పాకంబున భవింపజేసియు, నింటి వారి విరి పాటు సేసిన కామినిం బట్టి దోషులు బోధించు జల హీన కూపంబులంద్రోచియు, బురుషుని మీద కూర్చుండ బెట్టియు, పితృ, మాతృ గురుస్వామి పుత్రాదులం చంపిన పాప కర్ముని గుంభీపాకంబున ద్రోచియు గపటుండై, డాంబిక లక్షణంబు నడుచు వానిని, జాతి సంకరంబు సేయు వారిని, గొండెంబు, చెప్పిన వానిని, మోస పుచ్చిన వారిని చేతులు విరిచి కట్టి కాళ్లు సంకియలిడి ఇనుప గడియతో గండ్లను జిదియమోది, నూట యెనిమిది యోజనంబుల వెడల్పున గాగిన ఇసుకయున్న స్థలంబున వేసి, మొరలు పెట్టు చుండ, బొరల్చి, బొరల్చి, బాధింతురు". అని దగ్గుపల్లి దుగ్గన్న నాచికేతో పాఖ్యానంలోని ఈ దీర్ఘవచనం ద్వారా తెలుస్తుంది. సమకాలిన శిక్షల ప్రభావం దీని మీద లేక పోలేదు.

అవసాన దశలో శ్రీనాధుడు చెప్పిన "కాశికావిశ్వేశ కలిసే వీరారెడ్డి రత్నంబురంబులు యేరాయ డిచ్చు "అను చాటు పద్యంలో శ్రీనాధుడు తాను చేసిన నేరాలకు అనుభవించిన శిక్షలు చివర తేటగీతిలో పూస గ్రుచ్చినట్లు తెలిపాడు.

---

12. చరిత్ర - సంస్కృతి - పుట - 85

శ్రీనాథుని జీవితమంతా దాదాపు భోగపూరితమైంది. ఒక ప్రక్క రెడ్డిరాజుల సత్కారాలు, మరోవైపు ప్రౌఢ దేవరాయుల ఆదరాభిమానాలు, శ్రీనాథునిలోని అహం అతిశయించింది. రెడ్డి రాజుల కాలంలో శ్రీనాథుడు ఒక వెలుగు వెలిగాడు. కాని అతని అవసానదశలో అంధకారమయమయింది. అతని జీవితం అతడు వడ్డె రాజుల పాలనలో జీవిక కోసం, కొంత భూమిని కౌలుకు తీసుకొని, దాని కౌలు, శిస్తు చెల్లించ లేక ఋణగ్రస్తుడయ్యాడు. అందుకు గాను వడ్డెరాజులు ఇతడు అప్పు తీర్చ నందుకు పొగడ దండలు వేసి, ఎద మీద నల్ల బండలు పెట్టారు. వూరి వాకిట నిలిపారు. ఈ క్రింది పద్యంలో చెప్ప బడిన శిక్షలు అతనికి విధించనట్లు సాక్ష్యంగా నిలిచాయి.

సీ|| కవిరాజు కంఠంబు కౌగిలించెను గదా
పురవీధి నెదు రెండ పొగడదండ
ఆంధ్ర నైషధ కర్త యంఘ్రి కదా నిగళయుగము
వీరభద్రా రెడ్డి విద్వాంసు ముంజేతి
వియ్య మందెను కదా వెదురు గొడియ
సార్వభౌముని భుజ స్తంభ మెక్కెను గదా
నగర వాకిట నుండు నల్ల గుండు
కృష్ణవేణమ్మ కొని పోయె నింత ఫలము
బిల బిలాక్షులు తినిపోయె తిలలు పెసలు
బొడ్డు పల్లెను గొడ్డెరి మోస పోతి
నెట్లు చెల్లింతు టంకంబు లేడునూర్లు

(శృంగార శ్రీనాథము[13] నవమప్రకరణం)

పై పద్యం సాక్ష్యం.

---

13. శృంగార శ్రీనాథము - పుట 25

## జార ధర్మాసనము

ఒక వేశ్యకు,[14] విటునికి మధ్య వచ్చిన తగాదాలు ధర్మాసనం విచారించి తీర్పు చెప్పేది. ఈ విషయం "క్రీడాభిరామం"[15] లో చెప్పబడింది.

వ|| మమ్ము నూరక రట్టుసేయుట ధర్మంబుగా దనుచున్న యాధూర్త జఱభింజూచి యవ్వాటలోకంబు "ప్రోడ నొక్క నినిమిత్తంబన భంగపెట్టు టముక్తంబని నీవు విటధర్మం బెఱింగన వాడ వానతీయ వలయు." ననిన గోవిందుడు - 268

క|| కందర్ప శాస్త్ర వేదులు
నిందుకు షాణ్మాస చింత యేలానెఱపన్
సందేహింపక గొఱిగిం
పందగు నీ జఱభిజుట్టు వట్టి రయమునన్. 269

గ|| ముక్క సోణంబు దాకను జక్కు టొకటి
బోసి నోరుగ బండ్లూడ బొడుచు టొకటి
గూబలంటగ జెవిదోయి గోము టొకటి
లంజె తల్లి యొనర్చు కల్లలకు శిక్ష. 270

వేశ్యమాత నిరంతరం ద్రవ్యాన్ని ఆపేక్షించే ఒక ఘోర పిశాచం. ఆమెకు నీతి నియమాలు లేవు. పాపపుణ్యాలు లేవు. పాఃకూపం లోకి నింపిన నేరానికి కావ్యాలలో కఠిన శిక్షలు సూచింపబడ్డాయి వేశ్యమాతకు తను చెప్పిన తప్పిదాలకు తలవెంట్రు కెల్నితీయించాలని, ఇంకా చెవుల్ని చేధించాలని, పండ్లూడ కొట్టాలని క్రీడాభిరామంలో పేర్కొ బడింది.

మరణశిక్ష, చర్మంబొలచడం, కాళ్లచేతులు నరకడం, గానె, గానుగలో వేసి చంపడం మొదలైన నేరాలు చేసిన వారికి వేసే శిక్షను "సింహాసన ద్వాత్రింశతి"[16] తెలుపుతుంది.

---

14. ఆం. ప్ర. సాంఘిక - ఆర్థిక చరిత్ర - 1300 - 1600
15. క్రీడాభిరామం - పుట 1- 87 - 88
16. చరిత్ర - సంస్కృతి - 1300 - 1600 - పుట - 85.

పన్నులు చెల్లించని వాళ్లకు, అప్పులు తీర్చని వాళ్లను కాళ్లుచేతులు బంధించి కొట్టడం, వీధిలో త్రిప్పి అనమానించడం, ఎండలో నిలబెట్టడం, గుండెలమీద బండలు పెట్టడం, పట్టకారుతో తొడలను లాగడం, మొదలైన శిక్షలు వేసేవారని రుక్మాంగద చరిత్ర చెపుతుంది.

వెండి, బంగారు నగలు దొంగిలింపబడితే, కంసాలి వారిని పట్టి విచారించేవారు. వారి వద్ద దొంగసొమ్ము ఉందో లేదో తెలుసుకునేవారు. సాధారణంగా దొంగలు దొంగిలించిన సొత్తుని కంసాలి వారికి అమ్మేవారని " వైజయంతీ విలాసం"[17] చెపుతుంది. బ్రాహ్మణులు ఎంతటినేరం చేసినా మరణదండన లేదు. అయితే వారి సొత్తును స్వాధీనం చేసుకోవడం, తొలగించడం, దేశం నుండి బహిష్కరించడం వంటి శిక్షల్ని వీరికి విధించేవారు.[18]

సారంగుతమ్మయ్య రచించిన " వైజయంతి విలాసం " కావ్యంలో విప్రనారాయణ వృత్తాంతముంది. విప్రనారాయణపై వ్యభిచార నేరం ఆరోపించబడింది. దానికి సభాసదులందరు కలసి తగిన శిక్షను విధించారు. విప్రనారాయణ బ్రాహ్మణుడు కనుక అతని వధ దండన విధింపబడలేదు. అతడే ముందు తల గొరిగించుకున్నందు వల్ల తలవెంట్రుకల్ని తీసివేసే సమస్య ఏర్పడలేదు. కనుక అతనికి దేశ బహిష్కరణ శిక్షవిధింపబడింది. ఆ కాలంలోనే వ్యభిచరించిన నేరానికి వధ దండన కూడా అమలులో ఉండేదని వైజయంతి విలాసం కావ్యం వల్ల తెలుస్తుంది. బ్రాహ్మణ హత్య ద్విజుని వధించడం నేరమని, ధర్మశాస్త్రాలు పేర్కొన్నాయి. అందుకే విప్రనారాయణుడు వధింపబడలేదు. దేశం నుండి బహిష్కరింపబడ్డాడు. దేశబహిష్కరణ శిక్షల్ని కూడా ధర్మశాస్త్రాలు ఉల్లేఖించినాయి. ఏ కావ్యమైనా, పురాణమైనా ధర్మశాస్త్రాల వెలుగులోనే ప్రకాశించాయి.

ఆ|| ధనము గొనుట యొండె తల గొఱుగుట యొండె
నాలయంబ వెడల నడచు టొండె

---

17. వైజయంతి విలాసం - సారంగుతమ్మయ.
18. చరిత్ర - సంస్కృతి - పుట 85

గాని, చంపదగిన కార్యంబు జేసిన
జంపదగదు విప్రజాతి బతికి.

ఆ|| ధనము నెరయ లేదు తలమున్నెగొఱగించు
కున్నవాడు గాక నున్న తలపు
లుడిగి సీమవెడల నడచుట శాస్త్రోక్త
శిక్షయితని కల్ల సేమడమను.

(వై. జా. వి - చతు)

సురవరం ప్రతాపరెడ్డి గారి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర '* విజయనగర సామ్రాజ్య కాలమునాటి శిక్షా విధానాన్ని గురించి తెలుపబడింది.

"నేరములకు శిక్షలు చాలా ఘోరముగా వుండెను. చిన్న దొంగతనాలు చేసిన వారికి ఒక కాలు, ఒక చెయ్యి నరికెడివారు. పెద్ద దొంగతనాలు చేసిన వారిని గొంతు క్రింద కొండి గ్రుచ్చి వ్రేలాడ గట్టి చంపిరి. ఉత్తమ కుల స్త్రీలను గాని, కన్నెలను గాని చరచిన వారిని ఉరి కొండిపై చంపిరి. రాజద్రోహము చేసిన పాళెగార్లను బంధించి శూలాలను పొట్టలలో పొడిచి శూలారోపణం చేసెడివారు. చిన్న కులాల వారు నేరం చేసిన సాధారణంగా వారిని తలగొట్టుచుండిరి. అపరాధులను కొందరిని ఏనుగుల చే త్రొక్కించిరి. కొన్ని అల్పనేరములకు అధికారులు జనుల వీపులపై బండలెత్తించి దినమంతయు వంగ బెట్టెడివారు".

గంగ వంశపు రాజుల ** కాలంలో 11 వ శతాబ్ధి అరంభంలో కులపంచాయతీలు, గ్రామ న్యాయ స్థానాలు పోయి ప్రభువు, మండలాధిపతులు, సామంతులచే నియమించబడిన న్యాయ స్థానాలు, న్యాయవిచారణలు గావించెడవి. నేరనిర్ణయానికి సాక్ష్యం లభించక పోతే 'దివ్యల' ద్వారా నేరం నిరూపించేవారు.

---

* ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సురవరం - పుట 232

** ఆంధ్రుల సంస్కృతి - చరిత్ర 1 - కంబంపాటి సత్యనారాయణ పుట 170, 171

నాచన సోముని ఉత్తర హరివంశములో దుర్యోధనుని కూతురు లక్షణను కృష్ణుని కుమారుడు సాంబుడు అపహరించిన వృత్తాంతము ఉంది.

సీ|| "కౌరవాధీశ్వరు కన్యకారత్నంబు
గామించి సాంబుండు గజపురంబు
సొచ్చిమ్రుచ్చిమి సేవ జూచిన నెఱిగి యా
రాజువాని గారా గృహమున
నిగ్రహీత నింజేయ నెఱసినవార్తవే "

(ఉ. హ. వ. - 1 - 9)

సాంబుడు లక్షణను అపహరించిన నేరానికిగాను కారాగారా వాసానికి గురి అయినాడు. సాంబుడు దుర్యోధనునికి బంధువు గనుక, వధించక చెరసాలలో బంధింపబడ్డాడు. కన్యాపహంణానికి కారాగార వాసం శిక్షగా ధర్మశాస్త్రాల ప్రకారం సమర్ధనీయాలే.

దొంగతనానికి శిక్ష చిత్రహింస. ఒకరి భార్యను మరొకడు లేవతీసుకొని పోయినా, బలవంతంగా సంగ్రహించినా, నేరానికి ఆస్తి జప్తు చేయాలని, కన్యను చెరచి పట్టుబడినవానిని చచ్చే వరకు కొట్టాలని కాకతీయులు కాలంనాటి "విజ్ఞానేశ్వరీయం"[19] అన్న గ్రంధలో తెలియజేయబడింది. తూకాల్లో, మోసాలు చేసే వారికి, పదేసిమాడలు జరిమానా వేయాలని అందులోనే ఉంది. కల్తీ మాంసం అమ్మినా, నకిలీ వెండి, బంగారుమణులు విక్రయించినా, వేయి పణాలు జరిమానా వేయాలని వాని చేతులు, చెవులు, ముక్కులు కోయాలని కేతన తన "విజ్ఞానేశ్వరీయం" కావ్యంలో తెలిపాడు.

దొంగతనము, వ్యభిచారము మొ|| లైన నేరాలకు శిక్ష ముక్కు, కోయడం అని కొరవి శాసనములో వుంది. ఈ శాసనం[20] ప్రకారం నేరం చేసింది మగవాళ్లైతే వాళ్ల జీవనాధారాలను జప్తు చేయడం వారికి, విధించేశిక్షగా కూడా తెలుపబడింది.

---

19. కేతన కవి - పుట - 13 నుండి 23 " విజ్ఞానేశ్వరీయం " యాజ్ఞ వల్క్యస్మృతికి ఆంధ్రానువాదం.
20. Inseriptions in A'. P. - Warangal

## వాల్మీకిచరిత్రము

రఘునాథ భూపాలుడు రచించిన వాల్మీకి చరిత్రంలోని ద్వితీయాశ్వాసం ఎంతో ఉజ్వలం. ఈ ఆశ్వాసంలో ఒక కిరాతకుని వృత్తాంతం చిత్రింపబడింది. కిరాతకుడు నిజంగానే కిరాతకుడే! వాడికి రెండో పని తెలియదు. దారి దోపిడి, హత్యలు, హింసించడాలు వాడి నిత్య కృత్యాలు. ఒకనాడు సందర్భవశాత్తుగా ఒక మునుల బృందం ఆ భయంకర అరణ్య మార్గం గుండా ప్రయాణించడం జరిగింది. కిరాతకుడు అజ్ఞాని. అవిద్య ఆవేశం వాడి ప్రకృతి. వానిలో అజ్ఞానం ఉంది కనుకే బాటసారులకు, మునులకు తేడా తెలియలేదు. మునుల వద్ద కూడ, ఎంతో కొంత సొమ్ము ఉంటుందని వాడు భావించాడు. వారిని రకరకాలుగా హింసించాడు, అవమానించాడు, మునుల వద్ద ఏమి లభించ లేదు. నిరాశపడ్డాడు. ఉగ్రుడైనాడు. దూషించాడు.

మునులు కిరాతునిలోని అమాయకత్వము అజ్ఞానము గుర్తించారు. వానికి గుణపాఠం నేర్పించాలని సంకల్పించారు. ఇక్కడ మునుల ఔదార్యం మహోన్నత మానవత్వ దృక్పథం రెక్కలు విప్పింది కిరాతునిచే అవమానింప బడిన మునులు మహత్తర దైవిక అతీంద్రియ శక్తి సంపన్నులు. వారు తలంచుకుంటే కిరాతుని జీవితం ఒక క్షణం కాలంలో భస్మీభుతం. అయితే మునులు కిరాతుని అజ్ఞానాన్ని అంచనా వేశారు కనుకే కిరాతున్ని క్షమించేందుకు సంస్కరించేందుకు ఒక అవకాశాన్ని కల్పించారు.

మునులు శాపాన్ని విధించగల సమర్థులే అయినప్పటికి వారిలో మానవతా పరిమళం గుభాళిస్తున్నందు వల్లే కిరాతునికి ఒక అవకాశాన్ని కల్పించారు. కిరాతుడు భార్యాబిడ్డల దగ్గరకు వెళ్లడం తన పాపంలో భాగం పంచుకుంటున్నారో లేదో అడిగా తెలుసు కోవడం, అతని పాపంలో తమకేమి సంబందంలేదని వారు చెప్పడం, కిరాతకుడు ఖిన్నుడు కావడం, మునుల దగ్గరికి రావడం, తన తప్పిదాన్ని అంగీకరించడం తరుణోపాయానికై మునులను ఆశ్రయించడం, వాల్మీకి చరిత్ర లోని ఒక అనాగరిక ఆటవిక అజ్ఞాన బోయవాని వృత్తాంతం.

ధర్మశాస్త్రాల్లో నేరాలకు తగిన శిక్షలు సూచింపబడ్డాయి. కొన్ని సందర్భాల్లో నేరాలకు ప్రాయశ్చిత్తాలు పేర్కొన బడ్డాయి. నేరస్థున్ని

సంస్కరించడం అనేది కూడా ఆనాటి, ధర్మశాస్త్రాలలో తెలుపబడింది. మునులు బోయవానికి శాపాన్ని ఇవ్వకుండా అమాయకత్వాన్ని అజ్ఞానతిమిరాన్ని రూపుమాపి అతనికి ఒక పవిత్ర జీవితానికి వీలు కల్పించారు. అదే రామనామస్మరణ. ఎన్ని పాపాలు చేసినా తన తప్పు తాను తెలుసుకొని దైవధ్యానంలో నిమగ్నమై ఇహలోక జీవిత సౌఖ్యాలకు స్వస్తిపలికి సమాధి నిష్ఠుడై బోయవాడు తరించాడు.

సంస్కరణ సమాజాభివృద్ధికి ఒక ఉత్తమ సాధనం నాడు - నేడు ధర్మ శాస్త్రాలు అత్యాధునిక న్యాయ శాస్త్రాలు కూడా దోషుల్ని సంస్కరించడానికి యత్నిస్తున్నాయి. మనిషి స్వేచ్ఛాజీవి తెలిసో తెలియకో తప్పు చేయవచ్చు తప్పు చేస్తే దండన కొన్ని కొన్ని సందర్భాలలో సంస్కరణ. (వినాబోభావే, జయ ప్రకాష్‌నారాయణ వారివద్ద నుంచి ఈ నాటి వరకు దోషుల్ని సంస్కరించడానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నవి.) అయితే వాల్మీకి చరిత్రలో శాపాన్ని విధించగల మునులైనప్పటికి వారు అతన్ని సంస్కరించడానికే యత్నించారు. ఇది ఆనాటి నేపథ్యంలో పరిణామం. ఈనాడు ఆ ప్రయత్నమే జరుగుతూ ఉంది.

క!! నిలునిలువుడు మీచేతం
గల సొమ్ముల నెల్లనిచ్చి గదలుడు నాతో
జల పట్టిన మిము నందఱ
బంలుచట్టుళ మీదనుతికి పారగనైతున్

**(వా. చ. - ద్వి. అ. - 98)**

సీ!! జడల చుట్ట కుదిర్చి మెడల పై మోచేత
గుప్పు గుప్పున సారె గుమికి గుమికి
కక్షపాలలు చించి రక్షకేలను ముంచి
జడియంగ మొగముల జల్లి చల్లి
సలిలంబు గళగళ తల మీదటం బోసి

బుజ్జకాయల నెత్తి పొడిచి పొడిచి
కడవ సంబుల రెమ్మి పెడమర్లు గాజుట్టి
కునుహొన నడివీపు గొట్టి కొట్టి
యిట్లు బాదించి శోధించి యెందు నొక్క
పచ్చ పైకంబు గాన కప్పచ్చి బోయ
నేటి తెరవాటు పసలేక దాటి పోయె
ననుచు వెసవారి పిసమాని యవలికేగి.

(వా. చ. ద్వి. అ - 101)

గీ!! తాపసుల మమ్ము బసుల చందమున గొట్టి
జేతు లెట్లాడ నిది యేమి చేటునీకు
బాతకుడుగాగ నెన్నాళ్లు బ్రతికి దీవు
రాత జేసిరే యోరి ! కిరాత నిన్ను.

(వా. చ. ధీ. శా. 1036)

సాంఘిక జీవితం నిజానికి పలు అనుభవాల సంపుటి. కథా గతితో పాటు, పడుగు పేకలా అల్లుకు పోయిన రకంకాల అనుభవాల పుస్తకం కావ్యం. కావ్యాలలో శిక్షాస్మృతికి సంబంధించిన సందర్భాలు ఎన్నొచోటు చేసుకున్నాయి. నేరాలు వాటికి విధించబడిన శిక్షల్ని తెలియ జేసే ధర్మశాస్త్రాలు, గ్రంథాలు వెలుగు లోనికి వచ్చాయి. మనుస్మృతి, యాజ్ఞవల్క్యస్మృతి, నారదస్మృతి, పరాశరస్మృతి, శుక్రనీతి, గౌతమనీతి, కణికనీతి మొ!! గ్రంథాలు, శిక్షాస్మృతి తీరు తెన్నుల్ని సువ్యక్తం చేసాయి.

నేడు రాజ్యాంగము, న్యాయస్థానాలు, నేరాలకు తగిన శిక్షల్ని సూచిస్తున్నాయి. ధర్మ శాస్త్రాలు దండనీతిని సూటిగా స్పష్టంగా వ్యక్తీకరించాయి. కావ్యాలలో శిక్షాస్మృతి ఘట్ట విషయాలు సూటిగా కాక కళాత్మకంగా రమ్యంగా, హస్యంగా చిత్రీకరింపబడ్డాయి. అందుకే కావ్యాలు "కాంతా సమ్మితమ" ని పెద్దలు వాక్రుచ్చినారు. ఈ కావ్యాలు సాంఘిక నేరాన్ని నిరోధించడంలో

గణనీయమైన పాత్ర వహించాయి. మానవాళికి మంచిని చెపుతూ, చెడునరికట్టేందుకు కావ్యాలు నాటినుంచి నేటి వరకు జ్వలిస్తునే ఉన్నాయి.

ఇంతకు ముందే చెప్పినట్లు కావ్యాలలో పాండు రంగమహత్యము కావ్యం భక్తిరస ప్రధానమైంది. అటువంటి ఆధ్యాత్మిక గ్రంథము లో కూడ శిక్షాస్మృతి విషయాలు చోటు చేసుకున్నాయంటె, వీటి ప్రాబల్యం ఎంతటిదో తెలుస్తుంది. ఇంకా కవికర్ణసాయనములో అధికంగాను ఆముక్తమాల్యాదలో అత్యధికంగాను తదితర ప్రబంధ సాహిత్యంలో సాధారణంగా ఈ శిక్షాస్మృతి విషయాలు చేదు మాత్రలు వంటివి. అవి తాత్కాలికంగా చేదే కాని శరీర ఆరోగ్యరిత్యా వాటి అవసరం ఎంతైనా ఉంది.

కావ్యాలలో పేర్కొనబడిన శిక్షాస్మృతి విషయాలు మానవ జీవితానికి వెలుగుబాటలు. ఉన్నత ఉదాత్త మహోన్నత మానవత్వ విలువలకు తెరచిన పుస్తకాలు. ఈ అధ్యాయంలో పరిశీలింపబడిన కావ్యాలలో నేరాలు వాటికి విధించే శిక్షలు తీరు తెన్నులు మనోజ్ఞంగా ధ్వనింపబడ్డాయి. ప్రాచీన కావ్యాలలోని శాప వృత్తాంతాలు కూడ ఒక రకమైన శిక్షలే. కావ్యసాహిత్యంలో శాప ఇతివృత్తాలు మనకెన్నో కన్పిస్తాయి. ప్రాచీన కాలంలో ఋషులు, మహాజ్ఞానులు తత్త్వసంపన్నులు, అధ్యయన బలంతో వెలిగిన ఆచార్యులు సదాచార సంపన్నులు పరమ ధార్మికులు న్యాయ నిరతులు శాపాల్ని విధించడంలో ప్రముఖ పాత్ర వహించారు. పురాణేతిహాస, కావ్య సాహిత్యాలలో, దీనికి సంబంధించిన ఎన్నో ఘట్టాలు సన్ని వేశాలు, సాక్ష్యాలుగా నిలిచి వున్నాయి. ఇలా కావ్యాలు, శిక్షాస్మృతి విధానాలకు చక్కని భాష్యాలు. ప్రజాజీవితాలను మహోన్నతంగా సంస్కరించడానికి ఉపకరించిన కాంతి ధారలు.

# చారిత్రక కావ్యాలు - శిక్షాస్మృతి

ఆంధ్ర సాహిత్యంలో చారిత్రక కావ్యాలు తక్కువే ఉన్న వాటిలో కూడా చారిత్రకాంశాలు మరుగున పడిపోయిన కల్పన ఎక్కువగా చోటు చేసుకొన్నట్లు గమనించవచ్చు. భారతీయ సమాజంలో అందులో భాగమైన ఆంధ్రప్రకృతిలో చారిత్రక వాస్తవాలు పట్ల పట్టింపు తక్కువే అన్న వాస్తవానికి ఇది నిదర్శనం. కొంత వరకు చారిత్రక స్పృహ వికసించిన ఆధునిక యుగంలో కూడా చారిత్రక కావ్యాలు వ్రేళ్లమీద లెక్కించదగినవిగానే వెలుగు చూడటం విశేషం. ఇక ప్రాచీన ఆంధ్రసాహిత్యంలో విక్రమార్క చరిత్ర, సింహాసన ద్వాత్రింశతి భోజరాజీయం, సారంగధర చరిత్ర, కృష్ణరాయ విజయం వంటి చారిత్రక కావ్యాలు పరిమితంగానే కానవస్తున్నాయి. చారిత్రక కావ్యాలుగా గుర్తింపు పొందుతున్న పై కావ్యాలలో చాలా వరకు కవులు కావ్యకల్పనాశిల్ప సౌందర్యానికి ఇచ్చినంత ప్రాముఖ్యం చారిత్ర వాస్తవ ఘటనలతో, సంఘటనలో ఇచ్చినట్లు కనబడుతుంది. అలౌకిక అతిమానుష పౌరాణిక భావ స్పర్శలో చారిత్రక వ్యక్తులు వీర శృంగార అద్భుత శక్తుల చిత్రణకే కవులు అంకితమైన విషయం గుర్తించవలసిన అంశం. అందువల్లనే కాబోలు - చారిత్రక కావ్యాలలో కూడా భారతీయ శిక్షాస్మృతిరీతుల యధార్ధ చిత్రణ అంతగా కన్పించదు.

కుమారధూర్జటి " కృష్ణరాయ విజయం ",అను కావ్యాన్ని 17 వ శతాబ్దములో చివరి భాగంలో రచించాడు. కృష్ణరాయల కొలువులో పాశ్చాత్యులకు ప్రవేశం లభించింది. అప్పటికే మహమ్మదీయ పాలన స్థిరపడిపోయింది. విదేశీపరిచయం వల్ల భారతీయ శిక్షాస్మృతిలో విన్నూత పరిమాణాలు చోటు చేసుకొన్న విషయం విదితమే. అయితే కృష్ణరాయ విజయంలో రాయల వీర విహారాలు శృంగార విలాసాలు వర్ణింపబడినంత శ్రద్ధగా అతని పాలనావిధానం చిత్రింపబడలేదు. కృష్ణరాయలే స్వయంగా మారు వేషాలలో నగర సంచారం చేస్తూ, వివిధ నేరాల కారణాలను నేరస్థులకు గుర్తించి శిక్షించే వాడని రాయవాచకం తదితర చరిత్ర గ్రంథాలు తెలియజేస్తున్నాయి. కృష్ణరాయ విజయం కావ్యంలో కూడా ఆ ప్రస్తావనుంది. కాని మచ్చుకైనా నేరం శిక్ష అనే విషయం మాత్రం ఈ కావ్యంలో కన్పించదు. కావ్యరచనా ప్రణాళికలో

భాగంగా కృష్ణరాయలు పట్టాభిషిక్తుడు కాగానే అప్పాజీ రాజనీతి ఉపదేశిస్తాడు. అదిలాంచనప్రాయంగా మాత్రమే ఉంది. గతానుకంగా చెప్పినట్లు గానే సామదాన, భేద, దండ, మాయ ఉపేక్ష, ఇంద్రజాలం అనే సప్తోపాయాలు రాజుకుండాలని అప్పాజీ ద్వారా చెప్పిస్తాడు. వ్యసనాలెటువంటివో మరొకమాటలో వివరిస్తాడు. అందులో స్త్రీ, జూదం, పానం, వేట వంటి మామూలు వ్యసనాలతోపాటు తిట్టుటం, హేతువును దండించదలచుట (2 - 54 ) కూడా ఒక వ్యసనమే అని తెలుస్తుంది. అంటే తిట్టడం అనే నేరస్థునికి దండన అనే శిక్ష ఎక్కువ అని రాయలు నాడు నిపుణులు భావించినట్లు గుర్తింపవచ్చును. కృష్ణరాయ విజయంలో[A] నేరం - శిక్ష గురించి ప్రత్యక్షతార్కాణం ఇంత కంటే కన్పించదు. అయితే వసంత ఋతువర్ణన సందర్భంగా పరోక్షంగా మరొక విషయం తెలుస్తుంది.

..మత్తిల వీరలియ్యెడల మమ్ము గణింపక మానినీ మనో
విత్తములన్ హరించెదరు వేగమె పాంథులు శిక్ష సేతుమా
విత్తరినంచు చిత్త జాని భృత్యులు తత్తరపాటు మీరగా
నెత్తిన బెత్తులట్లు తగెనెంతము చక్కని పూర్వదీవియల్

**(4 - 44)**

ఉద్యానవనంలో పూలతేగలన్నీ వసంతంలో చిగురించి పైకి ప్రాకి ఉన్నాయి. ఆ విషయాన్ని, లేదా ఆ దృశ్యాన్ని కవి ఊహాలో అలంకరింపబడింది. ఆ ఊహ ఆనాటి శిక్షాస్మృతిని అసంకల్పితంగా మనముందుంచుతున్నది. పరులవిత్తం "( ధనాన్ని ) దొంగిలించి వారికి బెత్తాలతో కొట్టి శిక్షించేదండన పై ఉత్ప్రేక్షలో నిక్షిప్తమై ఉంది.

రాయహాచకంలో[B] తురుష్కరాజ్యంలోని దండనీతి విధానం పేర్కొనబడింది. నేరస్థుని నిట్టనిలువుగా తెగవేసేవారు. రంపంతో మనుష్యులను

---

A. కృష్ణరాయ విజయం - పుట - 95

B. రాయవాచకం _ పుటలు 38, 39, 40.

కొసేవారు. దోషుల్ని గోనెసంచుల్లో పడేసి సంచి మూతిని గట్టిగా కట్టి ఇనుప గుదిమలతో కొట్టి బాధించేవారు. రెండుతులాల బరువు గల రాళ్లు కాళ్లకు కట్టి పాడుబడిన గోడలకు ఇరువైపులా నేరస్థుని

దిగవేసేవారు. దోషుల్ని కాలు, చేయి, చెవులు, నాలుకను ఛేదించేవారు. కొన్ని నేరాలకు విచిత్రమైన శిక్షలు విధింపబడేవి. నేరం చేసినవానిని ఏనుగు కాలుకు కట్టి దొర్లించేవారు. కాశీవిశ్వనాధనామ న్యాయస్థానాపతివారి "రాయ వాచకం "లో తురుష్క రాజ్యంలోని భయంకం శిక్షలు వెల్లడి చేయబడినది. అదే కావ్యంలోని ఈ క్రింది వచనం గమ నార్హమైనది.

## అహమ్మదాబాదు, గోలకొండల వృత్తాంతము

## పరదేశీయుల శోదనము

" కొత్తవాలు అనే తలారికి అముద్ర ( శిఖా ) జాట పట్టణములో సంచరింపవలయును. కోటలో వుండేది నాతెల్ల తిరిగి తమ శమకు వచ్చేటప్పుడు మొదట పారు బతన గాని శిఖా చేతికిచ్చి శిఖా వేయించుకొని కొత్తవాలు అనే తలారిని జూసి కోటవాళిళ్లకు వచ్చి వాకిటలోనున్న అముద్ర జూపిన తర్వాత అంపుదారు. అటువంటి దుర్ఘటనకులనన్నిన్ని నెరొకైక గడిచి దినాటం ముందురు.

తురుష్కరాజ్యాంలో దండన విధానం దినమొక్కంటికి ఆజ్ఞలు జేసే దిన్ని నడిమికి తిగవేశే దిన్ని రంపాన మనుష్యుల గోసేదిన్ని, గోనెలో మనుష్యులను వేసిగట్టి యినుప గుదిమలు గొట్టి దిన్ని చౌలకు శంగాణి కావల నారుల తగిలించే దిన్ని, రెండు తులాల బరువుగల రాళ్లు కాళ్లకు గట్టి పాడు గోడలకు యిరుగదల దిశవేశే దిన్ని, మూట కట్లుగా రట్టి ఎండలో దొర్లిచె దిన్ని, కాలుచేయి, కర్న, నాశిక, చేదనం చేసెదిన్ని ఇదిగాక శమమణి గాన్లకు అనేక విధముగా భాధలు చేసేదిన్ని, ఏనుగు కాల్లకు కట్టి దొర్లించే దిన్ని యీరీతిగా అనేక విధములుగా చూడభీకరమైన బాధలకు వెరచి నగరికి పైకం ఇస్తే ప్రాణాలతో విడుతురు. "

జక్కన కవి 15 వ శ॥ రచించిన "విక్రమార్క చరిత్రము" ఒక చారిత్రక కావ్యమే. ఇందులో "విక్రమార్క మహారాజు చారిత్రక పురుషుడే కాని,

అతిలోక మహిమోపేతుడు. ఈయన సాహసౌదార్య పరాక్రమాది గుణస్ఫోరకములగు కథలనేకము అందు వర్ణితములు" అని డా॥ పల్లా దుర్గయ్య గారు కావ్య పీఠికలో అన్నారు. ఈ మాటలు మన కవుల చారిత్రక వాస్తవ విముఖత్వాన్ని మరొక మారు వెల్లడిస్తున్నాయి. మధ్యము గల ప్రబంధమార్గానికి మార్గదర్శకంగా రచింపబడిన విక్రమార్క చరిత్రలో జక్కన తల కవిత్వపు చక్కదనం పురివిప్పిలాస్యం చేయటానికి యత్నం చేశాడు. కాని విక్రమార్క చరిత్ర చారిత్రక విషయాలు చెప్పడానికి కాదు. అందువల్ల విక్రమార్క చరిత్రలో కూడా శాపాలు, అనుగ్రహాలు, అమరలోక సందర్శనలు, కాళీమాతా సాక్షాత్కారాలు వంటి పౌరాణికములు ఎక్కువగా కనిపిస్తాయి. విక్రమార్కుని పాలనలో నేర విధానం - వాటిని అమలుపరిచే శిక్షా విధానం వంటి విషయాలు అంతగా ప్రస్తావనకు రాలేదు. కాని తరచి చూడగా కథా సంఘటనల వల్ల నేరం శిక్షలకు సంబంధించిన అంశాలు గ్రహించవచ్చు.

ఉగ్రశ్రవసుడనే ముని తపస్సు భగ్నం చేయటానికై కమలావతి అనే అప్సర నియుక్తురాలవుతుంది. ఆమె తపోవిఘ్నంబు గావింపబూనిన దోషంబున ఆమె శాపానికి గురియైంది. రాక్షసుని కశాఘాతాలచే వ్యధ అనుభవిస్తూ అడవుల్లో సంచరించటమే ఆమెకు శిక్ష. తర్వాత అనుగ్రహించిన ముని రాబోవుకాలంలో విక్రమార్కుని వల్ల శాపం ఉపశమిస్తుందనీ అభయమిస్తాడు.

మ॥ విన జూదరి కొఱగాని చేష్టల దపోవిఘ్నబుగావింపంబూ
నిన దోషంబున భీషణాసురకశాపవ్యధా
జనితా క్రోశరవంబులోడ మధురాసాసామీప్య బిల్వాటవీ
వనికాసీమ ప్రతిక్షపంబు తరణిన్ వర్తింపు దీనాస్యవై.

(విక్ర. చ. - ద్వి - 252)

మరొక కథలో నందుడను రాజు అతని భార్య భానుమతి. రాజు తన భార్య చిత్రపటాన్ని చిత్రకారునిచే చిత్రింప జేస్తాడు. చిత్రకారుడా చిత్రాన్ని రాజ గురువు శారదానందునికి చూపిస్తాడు. రాణి తొడమీద మచ్చను చిత్రకారునిచే దిద్దించి పంపుతాడు. ఆ సంగతి తెలిసిన రాజు

ఉగ్రుడౌతాడు. రాణి తొడమీద మచ్చ ఉన్న విషయం రాజగురువుకెట్లు తెలిసిందని రాజు అనుమానం. రాజ గురువును అంతఃపురద్రోహిగా శంకించి నేరారోపణ చేసి, ఆ అఘమయాత్ముని ఘోర విధిన్ వధించిరమ్మని దండన విధిస్తాడు.

చ|| అనితల పోసినందవిభుడప్పు బహుశ్రుతబిల్వంబంచి మ
మ్మనఘ చరిత్రు తొడహృదయ వ్యథమెల్ల నెఱింగజెప్పిచ
య్యనవరౌనిపోయి మఘమాత్ముని ఘోరవిధిన్ వధించిర
మ్మనవుడు బూరుషార్థముగ నవ్విభుతోడ బహుశ్రుతుండన్

(విక్ర - 3 - 62)

అందుకు మంత్రి "ఎంత పాపాత్ముడైన మహీసురుండు హింస కర్హుడు గాడు" ( 3 - 64 ) అని సలహా ఇస్తాడు. అయితే ఇది రాజు గారి అంతఃపుర మర్యాదకు సంబంధించిన విషయం గాబట్టి రాజు లోక మర్యాదను పాటించాడు. ఆజ్యంపోసిన అగ్నిలాగా మండిపడి మరణ దండన ఉపసంహరించాడు. కాని మంత్రి, రాజు గురువును నిర్దోషిగా గుర్తించి, దాచియుంచి చంపించానని రాజుతో అబద్ధం చెప్తాడు. తర్వాతి కాలంలో దుర్మార్గుడైన తన కుమారుడు కృతఘ్నతా దోషంతో భల్లూకం వల్ల శపింప బడినపుడు రాజ గురువు చేసిన ఉపకారంలో నిజం తెలుసుకుంటాడు రాజు. రాజు ధర్మానికి న్యాయానికి ప్రతినిధి, రాజే నేరం చేస్తే తన్ను తాను శిక్షించుకోవాలని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి. పై ఘట్టంలో రాజ గురువు పరిగణింపబడినాడు, చట్టం ముందు అందరు సమానులే. ఇక్కడ రాజు, రాజగురువు అనే తేడా లేదు. చేసిన నేరానికి రాజైనా, రాజగురువైనా, రాణియైనా శిక్షార్హులు. అందుకే నందుడు తన గురువును కూడా వధించటానికి సిద్ధపడ్డాడు.

మరొక కథలో దేవదత్తుడనే రాజపురోహితుడు ఒకనాడు రాజకుమారుని అపహరిస్తాడు. రాజనందనుని ఆభరణాలు అమ్ముతూ పట్టుబడతాడు. సభలోని జనులంతా "క్రూరు దండితుం జేసిన గాక యీచెడుగు చేసిన సేత సహింపవచ్చునె" అని ముక్త కంఠంతో సలహా ఇస్తారు.

ఉ||  భూసుర ముఖ్యుడిట్లనిమె భూషణ సంగ్రహణాభిలాషినై
మాసురవృత్తి బూని భవదాత్మజు జెప్పగ రాని చేతనే
జేసితి నావుడున్ సభవ శేషజనమ్ములు గ్రూరు ధండితుం
జేసిన గాక యీ చెడుగు చేసిన సేత సహించ వచ్చునే

(విక్ర - పంచ - 116)

అతనిని శిక్షించాలని కొలువు వెలుపలికి ఈడ్చుకుని పోతున్న తరుణంలో విక్రమార్కుడు, ఆపి, ఆ పురోహితుడు గతంలో తనకు ఉపకారం చేశాడు కాబట్టి అతడు చేసింది ఎంతటి అపకారం అయినా, నేరం అయినా క్షమించానని అంటాడు. అయితే తాను క్షమించినా, ఇటువంటి " మహాపాపికి నెన్ని జన్మంబుల బాయునోకో క్రిమికీట జన్మముల్ "అని కర్మ సిద్ధాంతాన్ని ఆశ్రయిస్తాడు. కర్మఫలం అనుభవింపకు తీరదనే భారతీయ తాత్త్విక దృక్పథం ఆధునిక యుగంలో సైతం గుర్తింపబడుతూ ఉందికదా!

ఉ||  ఆపద చక్కబెట్టి తనమక్కఱ వెల్లమని దీర్చిమెమ్యోడం
బా పయినట్టి కార్యముల పట్టిన నిర్వహణం బోనర్పగా
నోసితనున్ఛరించినబు ధోత్తమాప్పరికించి నమ్మహా
పాపికి నెన్ని జన్మముల బాయునొకో క్రిమికీట జన్మముల్

(విక్ర - 5 - 152)

విక్రమార్క చరిత్రలో ధనుగుప్తుని కథ ఉంది. అతడు కంచిలో ధనవంతుడైన శ్రీ గుప్తుని అల్లుడు, భార్య రాగ తరంగిణిని వంచించి ఆమె ఆభరణాలు దోచుకొని దుర్వ్యసనాలకు వెచ్చిస్తాడు. తర్వాత కూడా భార్యను చంపి నగలు దోచుకోబోతాడు. వాని దుర్మార్గం చూచిన మామ వానికి శిక్షగా కంచివెడలంచె గిన్కతో అల్లునిన్

మ.  వనితారత్నము వాని కార్యములకోన్ పోపోవతచ్చోటికిం
జని శ్రీ గుప్తుడు తాను బాంధవులు నాశ్చర్యంబు రెట్టింపగా

ధన గుప్తుండా తరింపబూనిన మహాదౌర్త్యంబు సర్వంబు గాం
చిని జేచ్చం జను మంచు గంచి వెడలించెం గిన్కతో నల్లునిన్
( విక్ర - 7 - 130 )

అంటె ఇది కూడా వ్యవస్థీకృతము, నిర్దుష్టము అయిన విధానం కాదు మామగారు అల్లుని నేరాలు చూచి తనకు తాను వేసిన శిక్ష మాత్రమే.

పై కథలో భర్త భార్యను వంచిస్తే - మరొక కథలో భార్య భర్తను మోసగిస్తుంది. విక్రమసింహపురానికి ప్రతాపమకుటుడు రాజు. అతని కుమార్తె విలాసవతి ఆమె సార్ధకనామధేయ. పాటలీ పుత్ర రాజ పుత్రుడు సుధర్మునితో ఆమెకు పెండ్లి జరిగింది. భర్తతో కలిసి పుట్టింట ఉంటూ ఒకనాడు చెలులతో పెన్నా తీరంలో విహరిస్తున్న విప్రయువకుని చూసింది. వాని రూప సౌందర్యానికి ముగ్ధురాలై మనసిచ్చింది. చెలి సాయంతో వానినొక యింటికి రావించి రాత్రివేళ భర్తను వంచించి ఉపపతితో రతి క్రీడకై వెళ్లింది. ఆ వేళకు పాముకాటుతో వాడు మరణించాడు. మోహంతీరని రాకుమారి ఆ శవాన్ని కౌగిలించుకుంది. ఆ సమయానికొక భూతం శవంలో చేరింది విప్రుడు బ్రతికాడన్న ఆనందంతో ఆమె వాని పరిరంభణచుంబనములు పైబడి సేయసాగింది. అంతలో ఆ భూతం ఆ యువకుని శవాన్ని ఆవహించి వుండి ఆమె ముక్కుకొరికి శవాన్ని వదిలి వెళ్లింది. శవం నోటిలో తెగి నిలిచిపోయింది. ముక్కు తెగిన చుప్పనాతిలా ఆమె ఇల్లుచేరి భర్త తన ముక్కు కొరికాడని నేరం మోపింది. రాజు అల్లుడు నేరం చేశాడని నమ్మి వానికి మరణ శిక్ష విధించాడు.

క|| విని భూవరు డచ్చోటికిస జని మంతముజూచి రోషసంతప్తుడై
తన యల్లుని గని నిర్భమ, జనులకు నొప్పించి యపుడు చంపగబనిచెన్
(విక్ర. మా. - 7 - 162)

వధ్యశిల వద్ద అతనిని చంపబోవుతరుణంలో దగ్గరున్న ఒక ముని వచ్చి " నేరము లేక చంపందగునే యిది ధర్మముగాదు " అని వారిస్తాడు.

ఉ|| వారలు నా సుధర్మవిభువధ్యశిలాస్థితు జేసి, ఘోరదు
ర్వార కుఠారధారననివారణ ప్రేమగ నుత్సహించినం
జేరువ నున్నదివ్యముని చిత్తమునందు గల పావిధేయుడై
నేరము లేక చంపందగునే యిది ధర్మము గాదు నావుడున్

(విక్ర - 7 - 163)

ఆరెకులావిషయం రాజు కెరింగిస్తారు. రాజు విషయం పరిశీలించి తన కుమార్తె దోషి అని గ్రహిస్తాడు. కోపంతో " ఈ కులటకు శిక్ష మెయ్యాది "మొక్కో అని విచారించి చివరికి అతడు" వీరల వధియింపగాదని - పురంబున నుండనీక." అని బహిష్కార శిక్ష విధిస్తాడు.

చ|| తెలిసిమహోగ్రుడైకి నుక దేటిడు చూపుల గూతు జూచియీ
కులటకు శిక్ష యెయ్యేదియొకోయను చుందలపోసిమాడువా
రలవధియింపగాదని పురంబున నుండగ నీక తొలి మా
వలలొక చోట నల్లుని వివాహము చేసేరమా సమగ్రతన్

(విక్ర - 7 - 166)

ఈ కథలో నేరం - శిక్ష అనే పదాల ప్రయోగం గమనించవచ్చు. నేరస్థులు స్త్రీలైతే శిక్ష కొంత తక్కువగా ఉన్న విషయం కూడా గుర్తించవచ్చు. ఈ కాలంలోనే చేమకూర వేంకట కవి గారిచే విరచితమైన ( మరొక ) సారంగధర చరిత్రలో కూడా చారిత్రక వాస్తవ విషయాలు చాలా వరకు మరుగున పడిపోయాయి. పార లౌకికమైన ధార్మిక దృష్టితోనే కావ్యరచన సాగింది. తెలుగు వారికి సారంగధరుని ఇతి వృత్తం కరతలామలకమే చేమకూర వేంకట కవి సారంగధర చరిత్రలో[21] శిక్షాస్మృతి ఏ విధంగా దర్శనమిస్తుందో చూస్తే కొన్ని విషయాలు అవగతమవుతాయి. తన కోర్కెను తిరస్కరించిన సారంగధరుని పై చిత్రాంగి నేరం మోపుతుంది.

(2 - 228)

21. చే.వెం.కవి - సారంగధర చరిత్ర - పుట 117, 118.

శా|| ఓరీ నాపతి లేని చోభయము లేకొక్కింత శుద్ధాంత మొ
ప్ప్యారం చేరడ జొచ్చినన్ను గని కామాంధుడవై
ప్రేలెదీ, వారాజన్యు పొమ్ము ప్రాయకు నా ప్రాణంబబు
మ్ముర్కేయూరీతిన్ పినతల్లిబ్జట్టిన ఖలుండిచ్చొగలండే మహిన్
సా.చ (2 - 228)

అమె మాటలు విశ్వసించిన రాజు కొడుకు చేసిన నేరానికి శిక్షగా అతనిని "తునుమాడుడు" ( 2 - 237 )

క|| నిను మానము గోను హీనుని
నను మానము యాని సూనుడను మోహముచే
తను మానక తును మాడుదు
వినుము మణిమాత్ర మధ్య వెడవీడ్కొనుము ( 2 - 237 )

అని అంటాడు. అయితే తన ఆజ్ఞ చివరి మాటగా కాకుండా, రాజు సభలో విచారణ జరిపిస్తాడు న్యాయ కోవిదుల్ని, అమాత్యుల్ని సమావేశపరచి, విషయం తెలిపి, వారి సలహా అడుగుతాడు. ( 2 - 239 ) ఒక మంత్రి పిన తల్లిపై అత్యాచారం చేసిన వానికి మరణశిక్ష వేయవలసిందే, అని అంటాడు. (2 - 243 ) కాని, పలువురు మంత్రులు అందుకు వ్యతిరేకిస్తారు నేరం ఆరోపించిన వారి మాటలు మాత్రమే నమ్మి న్యాయనిర్ణయం చేయటం సముచితం కాదంటారు. నేరారోపణకు గురి అయిన వారిని కూడా విచారించాలని సూచనసేస్తారు. సారంగధరుడు నేరం అంగీకరించక "మండల పతి తప్పొప్పులు రెండు విచారించి తగిన రీతిన్, నీతిన్ దండన సేమదగును." అని అంటాడు.

క|| మండల పతి తప్పొప్పులు
రెండు విచారించి తగిన రీతి న్నీతిన్
దండన సేయదగును
దండము సేయంగశుభము దలకొన దెందున్ (2 - 279)

నిర్దోషిత్వం నిరూపించుకోలేని ముద్దాయి దైవాను గ్రహంతో నిర్దోషిగా నిరూపింపబడతాడు. సారంగధరుని విషయంలో కూడా ఇది జరిగింది (2 - 81). వాది ప్రతివాదులను ఎదురుగా నిల్పి విచారించే విధానం కూడా అభిలషణీయంగా కన్పిస్తూఉంది (2 - 282) చివరికి చిత్రాంగి రెండవ విచారణలో సారంగధరుని ఉత్తరీయం సాక్ష్యంగా చూపుతుంది. (3 - 17) రాజు, మంత్రులు సాక్ష్యం అధారంగా నేర నిర్ణయం చేయ వలసివస్తుంది. నేరస్తుని కాళ్ళు, చేతులు నరికి వేయమని శిక్షవిధిస్తారు.[22]

క|| విజ్ఞాపనంబొనర్చిరి
విజ్ఞానేశ్వరము చూచి విద్వజ్జనుల
మ్యజ్ఞాని వీనిగరచరణం
బొజ్ఞనిశావేళజేయు నర్హబనుచుండ

**(3 - 21)**

రాజు న్యాయపాలన విషయంలో సతులనీ, సుతులను, బంధు ప్రీతికి లోను కారాదు గదా (3 - 71) ఈ కార్యక్రమ మంతా లౌకిక పద్ధతిలో కొనసాగుతుంది. చివరికి మహిమాన్వితంగా సారంగధరుని నిర్దోషిత్వం బయట పడుతుంది. నేరం చేసింది చిత్రాంగేనని ఋజువవుతుంది. అమె నేరానికి శిక్షగా రాజామెను బావిలో తోయిస్తాడు.[23]

**( 3 - 221 )**

క|| జడలల్లుచు చిన్నపుడే
పడతులు తను నూత బడదో పాతఱబడదో
నుడువు మనుమాట నిజమై
పడెనూతనె యౌర నూఱిచారలనంగన్

---

22. సా. చ. పుట - 135
23. సా. చ. పుట - 187

బావిలో త్రోయడం అనేశిక్ష ఏ ధర్మ శాస్త్రాల్లో పేర్కొనబడలేదు. రాజరాజనరేంద్రుడు తన భార్యను వధించక బావిలో త్రోయించాడు. ఈ శిక్ష ధర్మశాస్త్రాలలో పేర్కొనబడిన ప్రథమ. మధ్యమ, ఉత్తమ సాహస దండాలలో పేర్కొన బడలేదు. బావిలో తోయించడం వల్ల ఆమె మరణించవచ్చు. తీవ్రమైన మానసిక వత్తిడికి గురియై కనుమూయవచ్చు. ఏది ఏమైన కూపంలో తోయడమనేది ఒక కాలంలో అమలులో ఉన్నట్లు సారంగధర చరిత్ర[24] వల్ల స్పష్టమౌతుంది.

శ్రీనాథుడు రచించిన "పల్నాటి వీర చరిత్ర" ప్రధానంగా దాయాదుల యుద్ధానికి సంబంధించింది. అందుచేత సాంఘిక నేరాలకు శిక్షలకు అవకాశము తక్కువ క్రమంగా దక్షిణాంధ్రయుగములో యక్షగానాలు చోటు చేసుకొని, వాటి ప్రాబల్యం పెరిగింది. సుగ్రీవ విజయాదులు నాటక ఫక్కిని బోలినవి.

గడియారము వేంకట శేషశాస్త్రి రచించిన "శివభారతము" దుర్భాకరాజశేఖర్ కవి రచించిన "రాణా ప్రతాపసింహ చరిత్ర" చారిత్రక కావ్యాలే అయినప్పటికి ప్రధానంగా రాజుల యుద్ధాలతోనే ముగిశాయి. శిక్షాస్మృతి పరిశీలించే సన్నివేశాలకు ఈ కావ్యాలలో అవకాశాలు మృగ్యం.

24. ఈ సారంగధరలోని శిక్షా విధానంలోని వైవిధ్యం గమనించ దగ్గది.

# ఐదవ అధ్యాయం
# వాగ్గేయకార సాహిత్యం - శిక్షాస్మృతి

పురాణేతిహాసాలలో, కావ్యాలలో ప్రస్తావింపబడిన నేరాలకు తగిన శిక్షలు ధర్మశాస్త్రాలను అనుసరించే విధింపబడ్డాయి.

ధర్మం ముందు అందరూ సమానులే ఎలాంటి తారతమ్యం లేదు. రాజైనా యోగి అయినా త్యాగి అయినా, విరాగి అయినా, భక్తుడయినా నేరం చేస్తే అతడు శిక్షార్హుడని ధర్మశస్త్రాలు ఘోషిస్తున్నాయి. చరిత్రలో మనకెందరో మహాభక్తులు, వాగ్గేయ కారులు దర్శనమిస్తారు. వీరు స్వరపేటికల ప్రకంపనల్లో ఆధ్యాత్మికత భగవద్భక్తి రవళించాయి. ఈ భక్తులు వాగ్గేయ కారులు ఘోరనేరాలు చేయక పోయినా, వారు చేసిన చిన్న తప్పిదాలకు శిక్షలనుభవించారు. ఇందుకు చరిత్రలో జ్వలించే కొన్ని నిదర్శనాలున్నాయి.

అన్నమయ్య[25] శ్రీ వేంకటేశ్వరునిపై 32,000 సంకీర్తనలను రచించి, ఆ కీర్తనల దివ్య పుష్పాల్ని స్వామి పాద పద్మాలకు సమర్పించాడు.

అన్నమయ్య అంతరంగాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని గ్రహించిన సాళువ నరసింగరాయుడు ( 1487 ) అన్నమయ్యను పిలిపించి వెంకటేశ్వరునిపై రచించిన శృంగార సంకీర్తనల్ని పాడమని కోరాడు. అన్నమయ్య రాజాజ్ఞను మన్నించాడు.

నరసింగరాయులు ఆ గాన మాధుర్యానికి మైమరచిపోయి తన పై కూడా అటువంటి పద్యాల్ని రచించమని అర్థించాడు. అప్పుడు అన్నమయ్య

తంగరో లోకులు తలపకురోమము
కలగిన దిదెమా కాపురమూ..
నరహరి కీర్తన నానిన జిహ్వా
బరుల నుతింపగనోపదు జిహ్వా

25. ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము - పుట 110 - 111

మురహరు పదముల మ్రొక్కిన శిరము

పరులవందనకు పరగదు శిరము

అనే కీర్తనతో రాజు కోర్కెను నిరాకరించాడు. నరసింగర
కోపించి అన్నమాచార్యునికి "మూరు రాయర గండ" యనే స
వేయించి కారాగృహంలో ఉంచాడు. అన్నమయ్య స్వామిని ప్ర
సంకెలనుంచి విముక్తి పొందాడు. ఈ సంఘటన రాజుల నిరంకుశ ప్ర
ప్రబలనిదర్శనం. పవిత్ర భావంతో రాజు కోరికను తిరస్కరించిన
మహా భక్తుడు పరమధార్మికుడైన అన్నమయ్య శిక్షింపబడినా స్వామి కరు
వీక్షణాలకు బంధ విముక్తుడైనాడు. ఇలాంటి రాజులునే చిల్లర ప్రభ
శ్రీ కృష్ణ దేవ రాయులు తన ఆ ముక్త మాల్యదలో పేర్కొన్నారు.

కంచెర్ల గోపన్న (భక్తరామదాసు) గొప్ప రామ భక్తుడు.[26] అ
రాముడే సర్వస్వం. రామ నామస్మరణే, రామదాసు సంకీర్తనయే,
జీవితం రాముని ఆదేశం మేరకు, భక్తరామదాసు, భద్రాది రాముని ఆల
పునరుద్ధరించినాడు. భద్రాచలం తాలూకా తహశీలుదారుగా పదవీ బా
చేపట్టిన భక్తరామదాసు రైతుల ఆదరాభమానాల్ని చూరగొని వ
చేసిన పన్నుల పైకంతో భద్రాది రామునికి కైంకర్యం చేయిస్తూ ఉంటే
గోలుకొండ ప్రభువులు తానాషా ఈర్ష్యాళువులైన మహమ్మదీయ స
చెప్పిన చెప్పుడు మాటలు విని శిస్తుపైకం వెంటనే చెల్లించమని రామ
కబురంపాడు. రామదాసు తమ నిస్సహాయ స్థితిని వ్యక్తం చ
రాజద్రవ్యాపహరణర నేరంమీద, రామదాసును జైల్లోనుంచి పన్నె
నానాబాధలు పెట్టాడు. చివరకు భద్రాది రాముని, మహిమతో
చెరసాల నుంచి విముక్తి పొందాడు. రామదాసు మహా భక్తుడైన
రాజనుమతి లేకుండా రాజుకు చెందవలసిన పైకాన్ని దుర్వినియోగం చ
అతనికి కఠిన కారాగారావాస శిక్ష విధింపబడింది. రాజ ద్ర
సంగ్రహించడం దుర్వినియోగం చేయడం నేరాలుగా ధర్మశా
తెలుపబడింది. దానికీ ఈ చారిత్రక సంఘటన ఉదాహరణయే కదా

---

26. అం.వా.చ. - పుట 200

త్యాగరాజు : త్యాగయ్య రామ భక్తాగ్రేసరుడు. శ్రీ రామునిపై సంకీర్తనలు రచించి, గానం చేసి తరించిన, మహా భక్తుడు, త్యాగయ్య జీవించిన కాలం (1802) లో శరభోజి మహారాజు. త్యాగయ్య రచించిన కృతుల మహానీయతను విని, వాటిని త్యాగయ్య ముఖతహ విని శరభోజి ఆనందించాలని తన అస్థాన గాయకుడైన వడివేలును కానుకలతో త్యాగరాజు వద్దకు పంపాడు. త్యాగరాజు శరభోజి మహారాజు ఆహ్వానాన్ని సన్మానాన్ని తిరస్కరించాడు. శరభోజి ఆగ్రహించి ఎలాగైనా త్యాగరాజును తీసుకురమ్మని ఇద్దరు దండనాయకుల్ని పంపాడు. దండనాయకులు వెళ్లగానే శంభోజికి తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. వైద్యులెవరికి వ్యాధి అంతుబట్టలేదు. కొంతమంది ఎవరో మహానుభావునికి అపచారం కలిగినందు వల్ల రాజుకీ అనర్థం సంభవించిందని, తెలియజేశారు. రాజులో జ్ఞానోదయం అయింది. దండనాధుల్ని శరభోజి మార్గమధ్యం నుంచే వెనకకు పిలిపించాడు. శరభోజి బాధ ఉపశమించింది. శరభోజి ఆనాటి నుంచి త్యాగయ్యభక్తుడైనాడు.

శరభోజి చక్రవర్తి, త్యాగయ్య ఒక సామాన్యుడైనా మహా ధార్మికుడు, పరమ పవిత్రుడు సాటిలేని భక్తుడు ఒక భక్తుని ఇబ్బంది పెట్టినందున చక్రవర్తియైన శరభోజి తాత్కాలిక శిక్షకు గురియైనాడు. ఇది నిజానికి శిక్షగాక పోయినా, దైవిక పరీక్ష. తప్పుచేసిన వానికి ధర్మశాస్త్రాలు శిక్షాస్మృతి అనుసరించి విధింపబడే శిక్షలే గాకుండా, దివ్య శక్తిచే విధింపబడే శిక్షలు కూడా ఉన్నాయని శరభోజి త్యాగయ్యల ఉదంతం నిరూపిస్తుంది.

# ఆరవ అధ్యాయం

# ఆధునికాంధ్రకవిత్వం - శిక్షాస్మృతి

రాజుకు పాలన వ్యవస్థలో స్వపరి భేదముండకూడదు. అందరికి సమాన న్యాయము జరగాలని అన్ని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. రాజు పాలకుడు కావున ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, వారి బాధల గాథలన్ని వినాలని వారికి రక్షణ కల్పించాలని ప్రాణభయం గాని, చోరభయం గాని లేకుండా చేయాలని ప్రజలు స్వేచ్ఛవాయువుల్ని పీల్చుకునేలా వాతావరణాన్ని కలిగించాలని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి. రాజులు అలంకరించేది ధర్మాసనం. ఆయన కాలములో ధర్మమేతప్ప అధర్మానికి తావు లేదు. ఒకవేళ రాజు అధర్మవర్తనుడై సంచరిస్తే హితులు, సన్నిహితులు అంతరంగికులు, సచివులు ఆయనను సంస్కరించేందుకు ప్రయత్నించవచ్చు. ఇలాంటి వృత్తాంతాలు చరిత్రలో ఎన్నో కనిపిస్తాయి.

ఆధునిక కవుల్లో అనేకులు చారిత్రక గాథలను ఎన్నుకొని రచనలు చేసారు. వారికి మార్క్సిజమ్ ( Marxism ) ప్రమాణము కాకపోయినా మానవత్వము పునాదిగా నిలిచింది. వారి రచనలకు ఊపిరిలూదించి రాజుల పాలన తీరును ధర్మనిరతిని ఆధునిక కవులు చారిత్రక కావ్యాల్లో వీరావేశంతో చిత్రించారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు "ఆంధ్రప్రశస్తి"లో మాధవవర్మ వృత్తాంతాన్ని వర్ణించారు. చారిత్రక కావ్యాలలో కల్పనలు ఉండకూడదు అని కొంతమంది ఆధునిక విమర్శకుల అభిప్రాయం. కాని కల్పనలు లేని చారిత్రక కావ్యాలు రచించడం సాధ్యంకాదు. మాధవవర్మ కావ్యఖండికలో విశ్వనాథ ఆంధ్రజాతి ఔన్నత్యాన్ని చిత్రీకరించారు.

మాధవవర్మ[1] విజయవాడ ప్రభువు ధర్మమూర్తి, అతని ఏకైక కుమారుడు పది వేల బంగారు నాణాలు పోసి ఉత్తమజాతి అశ్వాలను కొన్నాడు. ఒకనాటి సాయంత్రము వాహ్యాళికి బయలు దేరాడు. రథము మెరుపులా దూసుకొని పోయింది. ఆ రథచక్రాల క్రింద ఒక వ్యక్తి పడి రక్తము మడుగులో తడిసి మరణించాడు. మరుసటిరోజు అతని తల్లి ఆ శవాన్ని తీసుకొని మాధవవర్మ సభలోనికి ప్రవేశించి, రాజును న్యాయం అర్థించింది. ఆమె రూపుదాల్చిన శోకమూర్తిలా కనబడింది న్యాయాన్నికోరిన నిరాశ నిస్పృహులతో కొలువుకు వచ్చిన దీనురాలిగా సభాసదులకు కన్పించింది. " మీరు రాజులైనంత మాత్రాన రథముతో త్రొక్కింతురా, మేము తప్పులు చేస్తే రాజులైన మీరు మందలించాలి. అంతేకాని నిష్కారణంగా అమాయకులైన ప్రజల్ని చంపిస్తారా ? న్యాయా న్యాయములు మీ చేతిలో ఉన్నాయి, మీ ఇష్టము, వెళ్లిపోతున్నా మీ ఇష్టంవచ్చినట్లు చేయండి".

అని అంటూ, పుత్రవిరహముచే కలిగిన దుఃఖముతో ప్రాణాల్ని విడిచింది

" ఇంతకు మించి మా వదలికే మనికల్గు రథంబు చేతద్రొ
క్కింతరటయ్యె భూప్రజలనెతంనున్న సిరల్ భు జైంత్రుపా
లింతురు రాజులైన నదలింతురు తప్పులు కల్గినన్ విచా
రింతురు కాక చంపుట సరే ప్రజ నిట్టుల కారణంబుగన్"
" అని నీయిష్టము న్యాయ్యమోమఱియు నన్యాయంబో నీచేతి మీ
దనే కానిమ్మదే పోవు చుంటి నని బాధా పూర్ణనేత్ర ద్వయం

---

1. ఈ కథ దేవాలయ కుడ్యాలపై చిత్రాల్లో - శిల్పాల్లోకి ఎక్కడం ఆనాటి ధర్మ నాటత శిల్పుల ధర్మ వస్తు చిత్రణకు తార్కాణం. లేపాక్షి వంటి చోట్ల గోమాత - ఆవు దూడ చచ్చినట్లు చెక్కబడింది. గోమాత ధర్మఘంట మ్రోగించినట్లు చిత్రించబడింది. గోవు రాజ ధర్మానికి ప్రతీక మనిషైనా జంతువైనా ప్రాణం ఒకటే కనుక గోవుగా చిత్రించబడింది.

* ఆంధ్ర ప్రశస్తి - మాధవవర్మ - పుటలు 20 - 21

బున నేనొవికృక స్వరూప ఘటనంబుల్ గల్గియా వృద్ధమా
తన నచ్చోట గతాసులై పడి యొబుత్ర మల్లకాయాలమై

రాజులో ప్రశాంతత కొరవడింది సభికుల ముఖాలు విప్పారినవి బృహస్పతితో సమానుడైన మాధవవర్మ అధికారులను న్యాయమూర్తులను, ముఖ్యమంత్రులను చూచి, ధర్మనిర్ణయం చేయండని కోరాడు. న్యాయాధికారులు దీర్ఘగా యోచించారు. పసిబిడ్డల, కుంటివారు, గ్రుడ్డివారు వుంటారనే విషయాన్ని విస్మరించి యువరాజు మదించిన అశ్వాల్ని పూన్చిన రథము పై పురవీధుల లో వాహ్యాళికి పోవుట తప్పని, నేరమని నిర్ధారించారు. ధర్మం ముందు రాజులని, సామాన్యులని భేదము లేదు అని స్పష్టము గావించారు. ప్రాణానికి ప్రాణం బదులుగా ఎంచి తమ అభిప్రాయాన్ని రాజుకు విన్నవించారు.

ఆ తీర్పు విన్న రాజు గంభీరంగా నిశ్చలంగా వుండినాడు. పుత్రశోక పీడితుడైన రాజును చూచి, మంత్రులు న్యాయమూర్తులు తీర్పులు రాజు సవరించవచ్చునని పలికారు. ధర్మపరుడైన మాధవవర్మ "పుత్ర విరహములు భరింతునేగాని, న్యాయకార్యాచంణమునకు భంగం వాటిల్ల చేయనని పలికాడు. ఆనాటి సాయంత్రము యువరాజునకు మరణదండన విధింపబడింది. రాజు ధర్మనిష్టకు విజయవాటికలో కనకవర్షము కురిసింది. మాధవవర్మ ధర్మనిరతికి న్యాయనిరతికి ప్రతీకగా చిత్రింపబడ్డాడు. న్యాయమూర్తులు పలికిన ప్రాణానికి ప్రాణము అనే సిద్ధాంతాన్ని, మనుధర్మస్మృతి కూడా సమర్థిస్తున్నది. కల్పిత కథ అయిననూ, ఒక పరిపాలకుని ఔన్నత్యానికి ధర్మబుద్ధికి ప్రతీక.

అదే వృత్తాంతాన్ని మరొక కవి శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ గూడా "రాజా మాధవవర్మ"[2] అన్న పేరుతో ఆధునిక కాలంలో రచించాడు. రెండు భిన్న దృక్కోణాల నుండి ఇద్దరు కవులు చిత్రీకరించారు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు మాధవవర్మను ధర్మపరునిగా న్యాయనిరతికి ప్రతీకగా రూపుదిద్దారు. అలక్ష్యంగా, విపరీతమైన వేగంతో[3] రథాన్ని నడిపి ఒక అమాయకుని బలిగొన్న నేరానికి, తన కుమారునికి మాధవవర్మ మరణదండన విధించాడు.

---

2. రాజ మాధవవర్మ - పుటలు 117 - 121

3. ఈ తరహా నేరం నేటి భా. శి. స్మృ. సెక్షను 304A. క్రింద శిక్షార్హం.

కొప్పరపూరి సత్యనారాయణ గూడ "మాధవవర్మ " వృత్తాంతాన్ని రచించినా ఆ కావ్యానికి ఆయన "రాజా మాధవవర్మ "అని నామకరణం చేశాడు. "రాజా "అని పేరు పెట్టడంలోనే రాజు ధర్మపరుడు, స్వపరభేదం పాటించని నీతికోవిదుడు కావాలనే ధర్మ సూత్రం ఇందులో ధ్వనిస్తుంది. తదను గుణంగానే, ఆయన రాజామాధవవర్మ వృత్తాంతాన్ని ఉదాహరించాడు. అయితే ఇందులో తీర్పులో సభాసదులు కొంత నూతనత్వాన్ని జోడించారు. ఆ కావ్యంలోని క్రింది అంశాలు పరిశీలిస్తే మనకు ఆ నూతనత్వము విదితమౌతుంది.

" అపరాధి స్వయంగా సారధ్యము చేయుచు పురవ్యాహ్యాళి కని వెళ్లినపుడు విఫణి వీధి సమీపంలో అతని రథం ఒక యువకుని మరణమునకు కారణభూతమయినది. యిదియే నేటి అభియోగము. "

"అనంతరము ప్రజాసభ తమ ఏకగ్రీవాభిప్రాయం నిట్లు తెలియజేసిరి. " యువరాజు బుద్ధి కుశలురు, అవిరళధాతృత్వము, విశేషప్రజ్ఞయు వారి సహజలక్షణములు. అట్టివారిని విచారింపబూనటమే తగనిపని. అయినను పరమపవిత్ర ధర్మ దేవతామూర్తీభవ తెలుగు న్యాయస్థానముగనుకను మహాప్రభువులు, దుర్గోపాసకులు నగు మాధవవర్మలు న్యాయమూర్తులు కావుననే ఇట్టి కార్యమును నిర్వహింప కలిగాడు. చనిపోయిన యువకునకు, వీరికి ఎట్టి విధమైన సంబంధ, అనుబంధ, బంధములు కాని, వ్యతిరేకతలుకాని లేవు. అయిననూ యువకుని మరణమునకు యువరాజులు బాధ్యులుకావలసివచ్చినది. మాకెంతయు దుఃఖకరమగు విషయమిది, కేవలము కాలమహిమగానే మేము ఈ సంఘటనన పరిగణించుచున్నాము. అజాగ్రత్తగా, మార్గమధ్యమున నిల్చుయుండువారికి గాని, మార్గమున అటు యిటు, దోగాడువారికి గాని, అజాగ్రత్తగా వర్తించు వారికి గాని ప్రమాదాలు జరుగకపోవు. కాని అదివారి బాధ్యతే అది నేరముకానేరదు. అయిననూ యువరాజుల వారిని సామాన్యునిగా విచారించుటయును జరిగింది. యువకుడు మరణమొందుటకు కారణభూత మెవరయిననూగావచ్చును. కాని యువరాజులు నేరస్థులుకారు. అయినను యిదియొక దుస్సంఘటన - కావున వృద్ధురాలు జీవించి యున్నంత కాలము జీవన భృతియు, అంగీకారమైన పక్షమున యువతికి అనులోమ వివాహములనేర్పాటు చేయుట మాయుద్దేశ్యము. "

డా|| సి. నారాయణరెడ్డి గారి " విశ్వనాధనాయుడు "అన్న చారిత్రక కావ్యం వీరరస ప్రధానమైనది. శ్రీకృష్ణ దేవరాయల సైన్యాధ్యాక్షుడైన విశ్వనాథనాయుకుడు, అధర్మపరుడైన తన తండ్రి నాగమ నాయకుని నిర్బంధించి అతనిని రాయల సమక్షంలో నిలిపి తన ధర్మ రక్తిని ప్రభు భక్తిని ప్రకటించు కొనటం ఈ కావ్యంలో ప్రధాన వస్తువు విశ్వనాథ నాయకుడు అధర్మభీతాంతస్కుడు, కావుననే తండ్రి అనక రాజ్యకబళనోదంతాన్ని వినగానే లజ్జా విషాదమానస్కుడైనాడు. ధర్మక్షతిని చూడలేక ధ్వజమెత్తి తండ్రిని బంధించి తెచ్చాడు.

"అక్రమముగా గడియించిన

అమృతమైనను హేయము

స్వధర్మ నిర్వహణములో

నిధనమైనను శ్రేయము

స్వామిద్రోహము చేసిన

జనకుడైన శిక్షార్హుడు"

విశ్వనాధనాయకుని పలుకులలో దండనీతి పాఠం తొంగి చూస్తూ ఉంది. చరిత్రలో మెరిసిన ఘట్టాలను కావ్యాత్వాన్ని పులిమి నారాయణరెడ్డిగారు అపూర్వమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. వాస్తవికతకు కల్పనకు కవితా సేతువును నిర్మించి ధర్మ వీరాన్ని ప్రతిపాదించి విశ్వనాథనాయుని ఒక మహోన్నత వ్యక్తిత్వముగల రాజోద్యోగిగా సంస్కారవంతుడైన ఒక న్యాయ కోవిదునిగా, నారాయణరెడ్డిగారు ఆవిష్కరించారు. అర్థశాస్త్రసారాన్ని మనుస్మృతికి విధించిన మార్గాన్ని నారాయణరెడ్డిగారు సమర్థవంతంగా విశ్వనాథనాయుని కావ్యానికి సమన్వయించారు.

డా || సి. నారాయణరెడ్డిగారి " నాగార్జున సాగరం", మానవత్వం, ధర్మం, సత్యం, ఔదార్యం, త్యాగం, సంస్కారం, పరోపకారం, పరిమళించే ఒక రంగులు నిండిన పువ్వు. ఈ కావ్యంలోని కథ, పాత్రలు కల్పితాలు,

రక్తికి, విరక్తికి, మతానికి, ప్రణయ శక్తికి మధ్య జరిగిన సంఘర్షణ. ఈ కావ్యంలోని ప్రధాన వస్తువు పద్మదేవుడు, శాంతిశ్రీ, సుజాతా, మతాచార్యుడు (గురుదేవుడు) మరికొందరు భౌద్ధబిక్షవులు ఈ కావ్యంలోని ప్రధానపాత్రలు. కథంతా నాగార్జున కొండపైన జరిగింది. కృష్ణానది పరిసరాలలో పెరిగింది.

శాంతిశ్రీ వెన్నెలబొమ్మ, ఒక పచ్చని రెమ్మ అమె చపలచిత్త పద్మదేవుడు ఒక గొప్పకళాకారుడు. బుద్ధుని జాతక కథలను చిత్రించే సృజనశీలి గురుదేవునికి మతమే ప్రాణం. పద్మ దేవునికి ప్రేమే సర్వసం. విద్యార్ధినిగా ఉన్న శాంతిశ్రీ కళాకారుడైన పద్మదేవున్ని ప్రేమించింది, కామించింది, వాంఛలతో రేగిపోయింది. పద్మదేవుని వెంటబడింది, గురుదేవుడు ఆగ్రహించాడు. పద్మదేవున్ని నాగార్జున కొండ నుండి బహిష్కరించాడు. * ఇక్కడ బహిష్కరణ శిక్ష సూచించబడినది. (వివిధ నేరాల తీవ్రతను బట్టి బహిష్కరణశిక్షను ధర్మశాస్త్రాలు ఉల్లేఖించినాయి) మనుధర్మస్మృతిలో, కౌటిల్యుని అర్ధశాస్త్రంలోని తప్పుచేసిన వారికి బహిష్కరణ శిక్ష నిర్ధారింపబడింది.

"కత్తి నెత్తి జయించనిది - కరుణతో సులభసాధ్యం
ద్వేషముతో లభించనిది - ప్రేమతో సాధ్యము".

అని పలికి పద్మదేవుడు "మతంకంటె మానవత్వం మిన్న " అని గురుదేవుని ధిక్కరించి వెళ్లిపోయాడు. పద్మదేవున్ని పలుకుల్లో నీతి ధర్మాలు సూక్తులు పొదగబడి వున్నాయి. శాంతిశ్రీ తన భవిష్యత్తుకు భయపడి గురుదేవుని వచనాలకు లోబడి "త్రిచరణంబులు" వల్లిస్తూ విధిలేని పరిస్థితులలో పద్మదేవునికి దూరమైంది. తాను చేసినతప్పుకు ప్రాయశ్చిత్తం చేసుకోవడం, నేరం చేసిందానికి పరిష్కారం. దీనిని బట్టి నేరాలకు ప్రాయశ్చిత్తాలు కూడా ఒక రకమైన శిక్షలే అని తెలుస్తుంది.

---

* నీ కళలును నీవు మాకు
నేటి నుండి త్యాజ్యమ్ములు
నిను బహిష్కరించితి నీ
నేలనుండి ఈ క్షణమ్ము
వెడలి పొమ్ము (నాగార్జునా సాగరం పుట 94)

డా॥ సి. నారాయణ రెడ్డి గారు అత్యాధునికుడు. వీరిపై గురజాడ ప్రభావం వుంది. గురజాడ సంస్కరణ వాది ప్రేమ, కరుణ, సిద్ధాంతాలను కావ్యఖండికలలో ప్రతిపాదించిన ప్రగతి ఉంది. ప్రేమంటే కామంకాదు, శారీరక సుఖాల్ని తీర్చుకోవడము కాదు, ప్రేమకు పవిత్ర నిర్వచనమిచ్చిన ఆధునిక యుగకర్త గురజాడ.

"దేశమని యెడి
దొడ్డవృక్షం
ప్రేమలను పూలను
మొలకెత్తవలనోయ్"

"మంచిచెడ్డలు ఎంచిచూడగా
మనుజులందున రెండే కులములు"
"మతము లన్నియు మాసిపోవునీ
జ్ఞాన మొక్కటే నిలిచి వెలుగును"

గురజాడ క్రీ॥శ॥ 1910 లో "ముత్యాల సరాలు " ను రచించాడు. కులమతాలను, వర్ణ, వర్గ విభేదాలను అసమానతల్ని నిరసించాడు ప్రేమ మానవత్వాలకు పట్టాభిషేకం చేశాడు. గురజాడ ప్రభావం నారాయణరెడ్డిగారి "నాగార్జున సాగరం "కావ్యంపై బలీయంగా కనిపిస్తుంది.

డా॥ నారాయణ రెడ్డి గారిదే మరొక కావ్యం "కర్పూర వసంత[4] రాయలు. రాజధర్మాన్ని విస్మరించిన ఒక విలాసవంతుడైన పరిపాలకునికి కనువిప్పు, కొమరగిరి రెడ్డికి "కర్పూర వసంత రాయలు" "అనే బిరుదు కలదు. ఆయన లకుమా, అనే నాట్య కత్తెచే ఆకర్షింపబడ్డాడు. తన కుడిభుజమై రాజ్యవ్యవహారాలను పర్యవేక్షించే తన బావమరిది అయిన కాటయ వేమారెడ్డిని ఒప్పించి లకుమను ఆస్థాన నర్తకిగా నియమించాడు. ఆనాటి నుంచి అతని ధ్యాస, శ్వాస లకుమే.

---

4. కర్పూరం వసంత రాయలు - పుట 115

"లకుమయే గానమ్ము, లకుమయే ప్రాణమ్ము
లకుమయే నాదబిందు కళా విధానమ్ము"

ఆమె వెంట తీర్థ యాత్రలు సాగించాడు. అవి ప్రేమ యాత్రలు ఆమె కోసం మధుర కాంతులీనే ఒక మనోజ్ఞకళామయలోకాన్ని కొమరగిరి సృష్టించాడు. ఆమేతోడిదే అతని లోకం బాహ్య ప్రపంచాన్ని మరిచాడు. లకుమ సాన్నిధ్యంలో సర్వలోకాల్ని మరచాడు కుమరగిరి రెడ్డి పట్టమహిషి, బావమరిది అయిన కాటయ వేమారెడ్డి, లకుమను చేరి వాస్తవాల్ని తెలియజేసి కొమరగిరి రెడ్డిని కర్తవ్యోన్ముఖునిగా చేయవల్సిందిగా అర్థించారు. లకుమ చలించింది. నాట్యంవేస్తూ, తన సందేశాన్ని ఒక లేఖలో వ్రాసి, పిడిబాకుకు చుట్టుకొని తన్నుతాను ఆత్మార్పణం చేసుకుంది. సమిష్టి సౌఖ్యం కోసం వ్యక్తిబలికావటం అనే నీతి సూత్రం ఇందులో దాగింది. దీన్ని ఆత్మహత్యా నేరంగా అభివర్ణించ లేము.

కొమరగిరి రెడ్డి ప్రభువు ప్రజలను కంటికి రెప్పలా కాపాడాల్సిన ధర్మం, ఆయనది. అటువంటి వ్యక్తి ధర్మపధాన్ని త్యజించి, విషయలోలుడై లకుమను తన అంతరంగ శాంతి దేవతగా భావించాడు. కొమరగిరి భార్య, బావమరిది లకుమకు పరిస్థితిని వివరించారు. ఆమెకు జ్ఞానోదయమైనది. తను తెలిసి తప్పు చేయక పోయినా పరోక్షంగా కొమరగిరిని ధర్మచ్యుతికి సహకరించినట్లు అయింది. అందుకే ఆమె పిడిబాకుతో పొడుచుకొని తన్నుతాను శిక్షించు కొంది.

కట్టమంచి రామలింగా రెడ్డి గారి "ముసలమ్మ మరణం " అనే అధునిక కావ్యంలో సమిష్టి ప్రయోజనాలకై వ్యక్తిబలికావటం అనే సిద్ధాంతం ప్రతిపాదించబడింది. పది మంది శ్రేయస్సుకై ఆత్మార్పణం చేయడం తన్ను తాను శిక్షించు కోవడం వంటిదే.

పింగళి, కాటూరి కవుల "సౌందరనందము " రాజనీతి ధర్మాన్ని ప్రతిపాదించిన అత్యుత్తమ కావ్యం. సుందరి అనురాగ సముద్రములో మునిగి విరక్తుడైన నందునికి గౌతముడు ధర్మోపదేశము చేత బౌద్ధదీక్ష ప్రసాదించాడు. నందునికి దీక్ష ఇప్పించి నందుకు సుందరి గౌతముని నిలదీసింది. గౌతముడు

వ్యక్తి కిష్టమైన ప్రేమకంటె సమిష్టిప్రేమ బలీయమైందని, ఆమెకు నచ్చచెప్పి ఆమెను కూడ బౌద్ధసన్యాసిగా మార్చివేసారు. సుందరి, నందులు కర్తవ్యాన్ని మరచి కేళీ విలాసాలలో తేలియాడినందున గౌతముడు వారిలో ధర్మోపదేశం ద్వారా పరివర్తన తెచ్చాడు. సుందరీనందులు తమ తప్పిదాన్ని గుర్తించి బౌద్ధదీక్షను స్వీకరించడం ఒకరకమైన ప్రాయశ్చిత్తం, వారిలో కలిగిన పరివర్తనగా భావించవచ్చు. రాజుకు రాజ్యపాలన, ప్రజాధర్మాసనం రక్షణ ముఖ్యమని, స్వపరభేదము లేక మానవులందరిపై ప్రేమానురాగాన్ని వర్షింప చేయాలని గౌతముడు సుందరీనందులకు తెలియజేశాడు. రాజధర్మము ఈ కావ్యంలో ఒక వృత్తాంతము ద్వారా కళాత్మకంగా సూచింపబడింది.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల గారి" పెనుగొండలక్ష్మి, " రాజశేఖర శతావదాని గారి," రాణా ప్రతాపసింహచరిత్ర " గడియారం వేంకట శేషశాస్త్రి గారి "శివభారతం" రాజ ధర్మాల్ని మానవధర్మాల్ని, న్యాయనిరతిని, సంపూర్ణంగా ప్రతిపాదించిన కావ్యాలు. రాజ ధర్మాలు, దండనీతి సారం, న్యాయ సూత్రాలు, కల్పితాలైన ఆధునిక కావ్యాలలో సమయోచితంగా సందర్భోచితంగా పేర్కొనబడ్డాయి.

చాళుక్య రాజుల కాలంలో, శౌర్యధనులైనా నేరం చేస్తే శిక్షింపబడి నాడనడానికి ఆంధ్రప్రశస్తి లోని, "వేంగీక్షేత్రం"[5] అనే కావ్యఖండికలో నిదర్శనాలున్నాయి.

"ఈ నాదృగా వృతంబైన భూములలోన
నే శౌర్యధనులు శిక్షింపబడిరో"

"చుట్టుపట్ట
సూర్యాపేట
అవల గోలగొండ
ఖిల్లా కింద
నీ గోరికడతాం
కోడకో నైజం
సర్కారోడా"

---

5. వేంగి క్షేత్రం - పుట 24

అన్న జననాట్య మండలి పాట అవినీతి ప్రభుత్వం పై ప్రజల తిరుగు బాటు హెచ్చరిక ధ్వనింప బడింది. అవినీతిని అంతం చేయాలని నాడు - నేడు ప్రయత్నాలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ధర్మశాస్త్రాలు కొంత వరకు ఒకరకంగా అగ్రవర్ణాలవారినే సమర్ధించినా, అవినీతిని మాత్రం ఎన్నడు సమర్ధించనూ లేదు, అవినీతికి స్వాగతం పలకనూ లేదు, ధర్మశాస్త్రాలు, ముక్తకంఠంగా అవినీతిని, అధర్మాన్ని, ఆ వ్యవస్థను తీవ్రంగా ఈసడించాయి, గర్హించాయి.

" మెదడున్నది
మనకున్నది
అదిసరిగా పనిచేస్తే
విశ్వరహః పేటికా
త్రిపాటన జరుగక తప్పదు" (శ్రీశ్రీ)

పరిశీలిస్తే, పరిశోధిస్తే, ఆధునిక కావ్యాలలో న్యాయనిరతికి సంబంధించిన ఎన్నెన్నో ధర్మ సూత్రాలు వెలికిరాక తప్పదు.

*

**ఉపసంహారము** : ఈ గ్రంథరచనకు ఎన్నుకొన్న 'ధర్మశాస్త్రాలలో శిక్షాస్మృతి' అనే అంశానికి ఒక ప్రత్యేకత ఉంది. ఎందుకంటే అలంకార, రసపోషణాది విషయాలలో ఈ అంశానికి సంబంధం లేదు. పాత్ర పోషణ, నాయికా, నాయకులు ప్రస్తావన ఈ అంశంలో ఉండదు.

ధర్మశాస్త్రాలలో శిక్షాస్మృతి అనే అంశం కేవలం ధర్మశాస్త్రాలకు న్యాయ వ్యవస్థకు మాత్రమే పరిమితం అయింది. చరిత్రకు అందని కాలంలో ఆటవిక న్యాయం ప్రబలి ఉండేది. ఎవడు బలవంతుడో వాడు ఆనాటి అనాగరిక, ఆటవిక మానవగణాలకు నాయకుడు. వాడు చెప్పిందే న్యాయం. వాడు సర్వాధికారి, శిక్షించడానికైనా, చంపడానికైనా ఆ నాయకునికే అధికారం వుండేది.

మానవుడు నాగరికుడైన తర్వాత మానవసంబంధాలు వికసించిన నేపథ్యంలో నైతిక విలువలకు ప్రాధాన్యం ఏర్పడింది. పాపభీతి దైవభక్తి మానవ అంతరంగాల్లో గూడు కట్టుకుంటూ వచ్చాయి. పురాణేతిహాసాలు, భారతీయులకు శిరోధార్యాలు, మార్గదర్శకాలు, పురాణ పురుషులైన స్వాములైనా బలహీనతలకు అతీతులు కాదని మనకు అధ్యయనం వల్ల స్పష్టమౌతుంది. ప్రాచీనకాలంలో వర్ణవ్యవస్థ అమలులో ఉండేది. అగ్రవర్ణాల వారిని రాజులను ఆనాటి వ్యవస్థ సంపూర్ణంగా సమర్థించింది. శూద్రులు దండనార్హులుగా పేర్కొనబడ్డారు. ధర్మశాస్త్రాలన్ని ఈ దృష్టిలో పాక్షికతనే ప్రదర్శించినాయి. రాజు ఆనాడు విష్ణువుతో సమానంగా పూజింపబడ్డాడు. అందుకే "నావిష్ణుః పృధ్విపతిః " అనే నానుడి ఆనాడు ప్రబలంగా వికసించింది.

అగ్రవర్ణాల వారు, తపోధనులు, మునులు, రాజులు సంరక్షణలో భీతిలేక మనుగడ సాగించారు. కాబట్టి వారు రచించిన ధర్మశాస్త్రాల్లో కూడా చక్రవర్తులనే సమర్థించారు. సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ధర్మపరులు, సర్వశాస్త్రపారంగతులు, సర్వధర్మనిరతులు, నీతి ధర్మాలను ప్రభోధించే ప్రవక్తలు ధర్మశాస్త్రాలను రచించి, ప్రజల్ని సన్మార్గగాముల్ని కావించేందుకు మార్గాలను సుగమం చేశారు. బలహీనతల నుండి, పైశాచిక ప్రవృత్తి ప్రబలిపోయి, చెడు మార్గంలో పయనిస్తున్న మానవసమాజాన్ని

సంస్కరించడానికే స్మృతులు వెలుగు లోనికి వచ్చాయి. ఈ స్మృతులు సంఖ్యను గూర్చి అనేక మంది మేధావులు, న్యాయశాస్త్ర కోవిదులు అమూల్యభిప్రాయాన్ని ఆసక్తి కరమైన అంశాల్ని వెల్లడించారు. భౌధ్ధాయునుడు[1] తానుగా కుండా ఏడుమంది ధర్మశాస్త్రకారుల్ని గూర్చి ప్రస్తావించారు. వారు ఔపజంఘాన్ని, కాత్యాయన, కాశ్యప, గౌతమ, ప్రజాపతి, మౌద్గల్య మరియు హరిత.

[2]వశిష్టుడు అయిదు మంది విశిష్టస్మృతికారులను పేర్కొన్నాడు. వారు గౌతమ, ప్రజాపతి, మనువు, మయ మరియు హరిత, అని.

యాజ్ఞవల్క్యుని దృష్టిలో 20 మంది ధర్మ శాస్త్రకారులు, నీతి కోవిదులు ఉన్నారు. వారు 1. మనువు 2. అత్రి 3. విష్ణు 4. హరిత 5. యాజ్ఞవల్క్య 6. ఉసనాస 7. అంగారస 8. యమ 9. అపస్తంభుడు 10. సంవర్త 11. కాత్యాయన, 12. బృహస్పతి, 13. పరాశర 14. వ్యాస 15. శతపథ 16. లిఖిత 17. దక్ష 18. గౌతమ 19.శతపథ 20.వశిష (యాజ్ఞ.స్మృతి- 1 - 45) పైథినాశి చంద్రిక[3] లో వర్ణించాడు.

నంద పండితుడు అను న్యాయ శాస్త్ర కోవిదుడు 57 మంది ధర్మశాస్త్ర కారులున్నట్లు అభిప్రాయ పడివాడని విష్ణుస్మృతిలో తెలుపబడింది.

న్యాయ కోవిదుడు, ఆధునిక న్యాయశాస్త్ర పితామహుడు, శిక్షాస్మృతులు స్వరూపస్వభావాల్ని నిశితంగా పరిశీలించి వన్నెకెక్కిన ప్రముఖ న్యాయవాధి పి. వి. కాణే[4] పండితుడు 100 మంది ధర్మశాస్త్రకారులున్నట్లు తెలియజేశారు.

---

1. Baudhayanasmriti II. 2.38, 12.45, II II 20, 1 1.25, II 4.28, II 1.4, II 2.67, and II 1.70
2. Vasista Smriti IV 28, 1V 46, i 16, XI 17.
3. Paithinasi Smriti frangments quoted in Smriti Chandraka
4. Thesis of research scohlar of A Ravindran of calicut University submitted for the Ph. D. " Influence of Dharmasastras or Kalidasa's

ప్రాచీన శిక్షాస్మృతి అంశాలు ప్రధానంగా వర్ణాశ్రమ ధర్మాలపైన ఆధారపడి క్రోడీకరింప బడ్డాయి. కాని ఆధునిక శిక్షాస్మృతిలో ఈ వర్ణాశ్రమ ధర్మాలకు ప్రాముఖ్యత లేదు. నాటి శిక్షా విధానం బహుక్రూరంగా ఉండేది. నేరస్థుడు తిరిగి ఆ నేరాన్ని చేయడానికి అవకాశంలేకుండా ఆనాడు శిక్షాస్మృతి అమలులో ఉండేది. నేటి శిక్షావిధానం బహు సరళతరమై, నేరస్తుని సంస్కరించేందుకు ప్రయత్నం చేస్తుండడం గమనార్హం. నేరస్తుడు సంస్కరింపబడటం నాటి శిక్షావిధానంలో లేదు. రఘునాధ భూపాలుని "వాల్మీకిచరిత్ర" బోయ వానిని సంస్కరించేందుకు ప్రయత్నం జరిగింది. ఫలితంగా అతనికి జ్ఞానోదయం అయి పూర్తిగా కిరాతుడు సంస్కరించ బడ్డాడు. శుక్రనీతిలో కూడా ఈ సంస్కరణా విధానానికి ప్రాముఖ్యత ఇవ్వబడింది.

నాడు బాధితుని ఆదుకునేందుకు అయ్యే ఖర్చును నేరస్తుని నుండి రాబట్టేవారు. నేడు ఆ పద్ధతి అమలులో లేదు. మరొక ముఖ్యాంశం "అంగవిచ్ఛేధనం" అనబడు శిక్షావిధానం నాడు అమలులో వుండేది. నేరస్థుల పాలిట దుస్స్వప్నంగా ఉండేది. ఆధునిక యుగంలో అంగవిచ్ఛేధనం పద్ధతి పూర్తిగా రద్దుచేయబడింది. * యాజ్ఞవల్క్యస్మృతిలో ఒప్పుకున్న పనిని మధ్యలో నిలిపివేయడం ( Breach of labour contract ) కూడా శిక్షార్హంగా పేర్కొనబడ్డది. అర్వాచీన కాలంలో ఈ శిక్షావిధానం నూటికి నూరు శాతం అమలులో లేక పోయినా సమయ సందర్భాను సారంగా అరుదుగా శిక్షను విధిస్తారు. ఈ శిక్ష కూడా జరిమానా రూపంలోనే, హెచ్చరించి పనిచేయించడం ద్వారానే అమలు చేస్తున్నారు.

గౌతమ ధర్మసూత్రాల్లో శూద్రుడు వేదాలు చదవకూడదని ఆర్యులు నడచిన త్రోవలో నడవకూడదని, సరిసమానంగా కూర్చోకూడదని ఆంక్షలు విధింపబడ్డాయి. ఆంక్షలుల్లంఘించిన వారు శిక్షార్హులు.

---

* లైంగిక నేరాలకు "అంగ విచ్ఛేదనం" ఉండాలని నేడు కొందరి ప్రజల అభిప్రాయం ప్రజల అభిప్రాయంగా వార్తా పత్రికలు వెల్లడిస్తున్నాయి.

ప్రాచీన వ్యవస్థకు కాలదోషం పట్టి ఆధునిక సమాజ ఆవిర్భావానికి శ్రీకారం చుట్టడంలో ప్రాచీన ధర్మ శాస్త్రాలకు కూడా కాలదోషం పట్టింది. పాత ప్రపంచపు గుండెల్లో శతఘ్ని పేలి కొత్త లోకపు కాంతి జ్వాల పైకెగసింది. వర్ణాశ్రమ ధర్మాలను అంటరాని తనాన్ని మంటల్లోకి నెట్టేయాలని వాదం బలంగా ఊపిరి పీల్చింది. కులం, మతం, వర్ణం, వర్గం అనే విచక్షణను, విభేదాలను విడిచి సర్వమానవ సమానత్వంలో, సౌభ్రాతృత్వాన్ని, సౌహార్ద్రతను మేధావులు, కవులు, రచయితలు ఆహ్వానిస్తున్నారు. దీనికోసం నిప్పుల గొంతుకల్ని విదిలిస్తున్నారు. పిడికిళ్లు ప్రశ్నిస్తున్నారు.

చట్టంముందు అందరూ సమానులే అన్నది ఈనాటి సిద్ధాంతం. కులం, మతం, వర్ణ, వర్గం ఏదయినా దీనికి మినహాయింపు లేదు. అందుకే ఈనాడు శిక్షాస్మృతి సరళంగా మారింది. సందర్భాను సారంగా సర్పంగా మారి కాటేస్తుంది. సామాజిక న్యాయం, శాంతి భద్రతల పరరక్షణ, అభాగ్యుల, నిర్భాగ్యుల, నిర్దోషుల రక్షణ కవచంగా నేటి శిక్షాస్మృతి నిలిచి వెలుగుతూ పలువురి మన్ననల్ని అందుకుంటుంది. లోపాలు ఎప్పుడైనా ఎక్కడైనా ఉండవచ్చు కాని ప్రాచీన కాలంలోని శిక్షాస్మృతి నేటి శిక్షాస్మృతిలో తులనాత్మకంగా పరిశీలిస్తే లోటు పాట్లు తప్పని సరిగా కన్పిస్తాయి. కాని అర్వాచీన శిక్షాస్మృతి గరిష్ట భాగం సంస్కరింపబడి అందరికీ సంపూర్ణన్యాయం చేయడానికే అమలులో ఉంది.

తెలుగులో వివిధాంశాల పైన ఆసక్తికరమైన విషయాలమీద అనేక కోణాలనుంచి పరిశోధనలు జరిగినా, ధర్మశాస్త్రాలు, ఆ శాస్త్రాలలో పేర్కొనబడిన శిక్షలు వాటి తీరు తెన్నులు సమగ్రంగా వివరించే పరిశోధన వ్యాసం ఇంతవరకు సమగ్రంగా వెలువడలేదని ఈ లోపాన్ని పూరించడానికే ఈ అధ్యయనం చేయవలసి వచ్చింది. మేధావుల, పండితుల, న్యాయకోవిదులు అభిప్రాయాలను పరిశీలించి వారు రచించిన గ్రంధాలను వ్యాసాలను ఆసక్తితో పఠించి , ఒక క్రమ పద్ధతిలో ఆంధ్ర సాహిత్యంలోని శిక్షాస్మృతి అంశాలను సమగ్రంగా వివరించేందుకు ప్రయత్నించటం జరిగింది.

పురాణేతిహాస, కావ్యాల శకం ముగిసిన తర్వాత ఆధునిక న్యాయ వ్యవస్థ రూపుదిద్దుకొన్న పిదప ఏర్పడిన పరిణామాలన్నిటిని ఈ గ్రంథం శక్తి వంచన లేకుండా వివరించటం జరిగింది.

❄

# ఉపయుక్త గ్రంథమాల


1. ఆంధ్ర మహా భారతం - శాంతి పర్వం — తిక్కన - పరిశోధిత ముద్రణ తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఉ. వి) 1972

2. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము - సంపుటి11 (ఆం. వి. స) — ఆచార్య జి. సి. వెంకట సుబ్బారావు, ఆచార్య వ. బాల సుబ్రహ్మణ్యం, తెలుగు భాషా సమితి ప్రచురణ, హైదరాబాదు, 1968

3. ఆంధ్రుల సాంఘిక చరిత్ర — బి. ఎన్. శాస్త్రి.

4. ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి - — ఖ. లక్ష్మీరంజనం, ఖ. బాలేందు శేఖరం.

5. ఆంధ్రప్రదేశ్ సాంఘిక - ఆర్థిక చరిత్ర — డా|| కె. చంగల్ రాయశెట్టి ( 1300 - 1600 )

6. ఆంధ్ర వాగ్గేయ కార చరిత్రము — బాలాంత్రపు రజనీకాంతరావు - విశాలాంధ్ర - విజయవాడ - 1975.

7. ఆంధ్ర ప్రశస్తి- మాధవవర్మ — విశ్వనాధ సత్యనారాయణ - వి. యస్. యన్ & కో. విజయవాడ - 1970

7A. అముక్త మాల్యద ( ఆ.మా) — శ్రీ కృష్ణదేవరాయలు - ఆ.ప్ర.సా.అ. - 1984

8. ఆంధ్రుల సాంఘిక చరిత్ర — సురవరం ప్రతాప రెడ్డి

9. ఆంధ్రుల సంస్కృత - చరిత్ర - 1 — కుంభం పాటి సత్యనారాయణ

10. ఉత్తర రామాయణం — కంకటి పాపరాజు, సి. వి. కృష్ణా బుక్ డిపో, మద్రాస్

11. ఉత్తర హరివంశం (ఉ. హ.) — నాచన సోమన, ఆం. ప్ర. సా. అ. - 1974.

12. గౌతమ ధర్మసూత్రాలు (గౌ.ధ సూ) — పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి - ఆర్యభారతి ప్రెస్ - మద్రాసు - 1927.

13. కుమార సంభవం ( కు. స ) — నన్నె చోడుడు - వావిళ్ల - 1972.

14. కౌటిల్యుని అర్థశాస్త్రం - ఆంధ్రీకరణ — మామిడిపూడి వెంకట రంగయ్య (మా.వె.ర) ప్రకాశకులు, ఆంధ్ర రచయితల సహకారసంఘ ముద్రణాలయం, హైదరాబాదు - 1968.

15. కాశీ ఖండన - — శ్రీనాథుడు - వావిళ్ల - 1933.

16. క్రీడాభిరామం — శ్రీనాథుడు - వే. ప్ర. శా. పరిష్కర్త - మణిమంజరి - 1960.

17. కృష్ణరాయ విజయం - — కుమార ధూర్జటి - వావిళ్ల - 1929.

18. కర్పూర వసంత రాయులు - — సి. నా. రె. - యన్. శేషా చలం & కో. - 1972.

19. కవిత్రయ భారతం - రాజనీతి — నేతి అనంతరామ శాస్త్రి, అరుణా పబ్లికేషన్స్, గుంటూరు 1981.

20. చరిత్ర - సంస్కృతి - గండికోట సీమ ( 1300 - 1600 ) — కె. శ్రీనివాసులు - 1988

21. చాణక్యుని అర్థశాస్త్రం - 1, 3 భా. — ఆర్. శ్యామ శాస్త్రి, ఆంధ్రీకరణ - బాడాల కృష్ణమూర్తిరావు. శ్రీ పద్మశ్రీ & కో - చిత్తూరు 1985.

22. నాసికేతో పాఖ్యానము — దగ్గుపల్లి దుగ్గన, ఆం. ప్ర. సా. అ. 1977.

23. నాగార్జున సాగరం — సి. నా. రె. - తెలంగాణా రచయితల సంఘం - హైదరాబాదు - 1955.

24. పారిజాతాపహరణం — నంది తిమ్మన ఆం. ప్ర. సా. - 1978.

25. పరాశర స్మృతి — ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి - సుజన రంజనీ ముద్రాక్షర శాల - కాకినాడ - 1913.

26. పాండు రంగ మహత్యము — తెనాలి రామలింగ కవి - రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ (పరిష్కర్త) - ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి (ఆ. ప్ర. సా. అ ) 1984.

27. భాస్కర రామాయణం (భా.రా.) — హుళుక్కి భాస్కరుడు-యద్దేపల్లి వేంకటరమణాచార్యులచే పరిశోధిత - వావిళ్ల రామస్వామి & సన్స్ - మద్రాసు - 1953.

28. మనుస్మృతి - ఆంధ్రీ కరణ — మట్టి కృష్ణారెడ్డి, సిద్ధాంతాలంకార - హిందీ వాఖ్యాన కర్త ప్రొ. సురేంద్ర కుమార్ - శ్రీమతి మట్టి రాధ, ప్రకాశకురాలు - రావిర్యాల - మహబూబ్ నగర్ ( జి ) 1992.

29. మను చరిత్ర ( మ. చ ) — అల్లసాని పెద్దన - వెంకట రామ & కో. 1968.

30. మన మతములు-సంప్రదాయములు — డా!! పుల్లెల శ్రీరామ చంద్రుడు, ప్రొఫె. ఉ.వి.

31. మార్కండేయ పురాణం (మా. పు) — మారన - వావిళ్ల - 1955.

32. యాజ్ఞవల్క్యస్మృతి (యా. స్మృ) — సరస్వతి తిరువెంకటాచార్యులచే ఆంధ్రీకరణ - సంస్కృతి నిలయ ముద్రాక్షర శాల, మద్రాసు. (ప్రచురణ సం|| లేదు.)

33. రాజా మాధవవర్మ — కొప్పురావూరి సత్యనారాయణ - కవి పాదుషా పబ్లికేషన్స్ - విజయవాడ - 1960

34. రాయ వాచకం - — కాశీ నాధుని నాయ - న్యాయ స్థానపతి - పరిష్కర్త ప్రొ. సి. వి. రామచంద్ర రావు ఆం. ప్ర. సా. అ. - 1982.

35. వసు చరిత్ర — రామ రాజ భూషణుడు (రా. రా. భూ. ) - తెలుగు విజ్ఞానపీఠం - హైదరాబాదు - 1985.

36. వాల్మీకి చరిత్రము ( వా. చ ) — రఘునాథ భూపాల - ఆంధ్ర విజ్ఞాన సమితి - విజయనగరం.

37. విజ్ఞానేశ్వరీయం — కేతన కవి - శ్రీ వివేక వర్ధని ప్రింటింగ్ ప్రెస్ - రాజమండ్రి - 1895.

38. విక్రమార్క చరిత్రము — జక్కన కవి - వావిళ్ల - 1926.

39. విశ్వనాథ నాయుడు — డా|| సి. నారాయణ రెడ్డి ( సి. నా. రె ) బాలసరస్వతి పబ్లికేషన్స్ - కర్నూల్ - 1965.

40. వైజయంతీ విలాసము — సారంగు తమ్మయ్య - రాజమండ్రి - 1938.

41. శ్రీ మదాంధ్ర భాగవతం (శ్రీ.మ.భాగ) — బమ్మెర పోతన - వావిళ్ల.

| | |
|---|---|
| 42. శ్రీ మదాంధ్ర మహాభారతం | - నన్నయ భట్టు |
| (శ్రీ. మ. భా) ఆది, సభా | బ్రహ్మశ్రీ పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులు వారిచే పరిశోధిత - రామా & కో. - ఏలూరు - మద్రాసు - 1946. |
| 43. శ్రీ. మా. భా. - శాంతి పర్వం | తిక్కన సోమయాజి - ఉ. వి. పరిశోధితం - ఆచార్యఖండవల్లి లక్ష్మి రంజనం, వగైరాలచే - 1972. |
| 44. శృంగార శ్రీనాధము | తిక్కన - వావిళ్ల. |
| 45. శృంగార శ్రీనాధము | పరిష్కర్త, వేటూరి ప్రభాకర శాస్త్రి (వే. ప్ర. శా) - మణి మంజరి ప్రచురణ - హైదరాబాదు - 1985. |
| 46. శుక్రనీతి సారం - అంధ్రీకరణ | పురాణ పండ మల్లయ్య శాస్త్రి - అంధ్ర పత్రిక కార్యాలయ ముద్రణ చెన్నపురి - 1918. |
| 47. సింహాసన ద్వాత్రింశతి | కొరవి గోపరాజు - అం. ప్ర. సా. అ. - 1982. |
| 48. సారంగధర చరిత్ర | చేమకూరి వేంకట కవి (చే. వేం. క) - వావిళ్ల. |
| 49. Criminalogy and Penology | M. Ponnian - pioneer Books - Delhi - 1992. |
| 50. The law lexicon | |
| 51. Encyclopaedia of crime & Justice Vol II | Sanford H - Kadish |

52. History of Dharma Sastra Vol III — P. V. Kane.

53. Law of Crimes - — Rathanlal Rana Choda Das & Dhirajlal - The Bombay law reporter fice, Bombay 1953.

54. Inscriptions of A. P. - Warangal

55. Crime & Prunishment in Ancient India — Ram Prasad Das Guptha - Bahararhiya Publishing House Dacca 1973.

56. Influence of Dharma Sastras on Kalidasa's view of life — A. Ravindran - Thesis submitted for Ph.D., Degree, Calicut University.


*

## ABBRIVIATIONS - EXPANTIONS OF ACTS

| | | |
|---|---|---|
| భా. శి. స్మృ. | - | భారతీయ శిక్షాస్మృతి |
| Cr. P. C | - | Criminal Proceedure Code |
| C. P. C. | - | Civil Proceedure Code |
| E. C. Act | - | A. P. Essential Commodities Act |
| Sc & St Act | - | Prevention of Sehedule Caste and Schedule Tribes harrassment Act 1989. |

జూన్ 10, 1994 ఈనాడు

## శిక్షాస్మృతికి కాయకల్ప చికిత్స

కాలం చెల్లిన నేరశిక్షాస్మృతిని సమూలంగా సంస్కరించాలన్న సంకల్పం ప్రభుత్వానికి ఇంతకాలానికైనా కలగడం సంతోషం. రక్షకభట వ్యవస్థ దక్షత మీదా, నేరవిచారణ న్యాయవిధానం పైనా పౌరులకు నమ్మకం సడలిపోయిందన్నది చేదు నిజం. జాతీయ పోలీసు కమిషన్, లా కమిషన్, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయనిపుణులు చేసిన సిఫారసుల వెలుగులో నేరశిక్షాస్మృతిని సవరించడానికి ప్రభుత్వం ఉద్యుక్తమైందని ఏనాడో 1988 మార్చిలో ఆనాటి హోంశాఖ సహాయ మంత్రి పి. చిదంబరం లోక్‌సభలో మనవిచేశారు. అవికూడా కొన్నిరకాల కేసులు త్వరితంగా తెమలడానికి ఉపకరించే సవరణలే తప్ప సమూల సంస్కరణలు కావు. 1973 లో క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌ను గణనీయంగా సవరించినప్పటికీ మౌలికమైన లొసుగులు తొలగలేదు. నేరవిచారణ న్యాయవ్యవస్థను మొత్తం పునరావలోకనం చేసి పునాదుల నుంచి పూర్తిస్థాయి మరమత్తు చేయాల్సిన ఆవశ్యకతను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంకటాచలయ్య గత మార్చిలో ఒక సెమినార్‌లో ప్రబోధిస్తూ ఉద్బోధించారు. క్రిమినల్ ట్రయల్సు విపరీతంగా చీకాకుపర్చేవిగా, కాలహరణంతో కూడుకొన్నవిగా ఉండి ఆశించిన ఫలితాలను బొత్తిగా చేకూర్చడం లేదని ఆయన విమర్శించినారు. లా కమీషన్ ఇటీవల ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి చర్చా గోష్ఠిలోనూ నేరశిక్షాస్మృతిలో చేయాల్సిన భారీ మార్పులకు సంబంధించి నిజమైన సూచనలు సిఫారసులు వెలువడ్డాయి. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఎం. ఎం. జాకబ్ ఆధ్వర్యంలోని స్థాయీ సంఘం ఆ సూచనలు సిఫారసుల్ని ఏమేరకు పట్టించుకొందో అది సమర్పించనున్న నివేదిక వెలుగుచూశాకగాని వెల్లడవదు.

కేంద్ర హోంమంత్రి ఎస్. బి. చవాన్ వివరించిన ప్రకారం మతపరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు, మహిళలపై పోలీసు అత్యాచారాలను నిరోధించేందుకు, లాకప్ మరణాలు చిత్రహింసలు అక్రమ నిర్బంధం వంటి దారుణాలను నివారించేందుకు వీలుగా నేరశిక్షాస్మృతి సంస్కరించేందుకు ప్రభుత్వం సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. మతపరమైన ఉద్రిక్తల్ని అదుపుచేయడానికి బహిరంగ ప్రదేశాలలో సామూహిక కవాతును, ఆయుధ ప్రయోగ శిక్షణను నిషేదించడం ప్రతిపాదిత సవరణలో

ఒకటి. బహుశా ఆర్. యస్. యస్. ను దృష్టిలో పెట్టుకొని ఈ సవరణను సంకల్పించి ఉండాలి. అలా నిషేదించే అధికారం జిల్లా మేజిస్ట్రేట్లకు సంక్రమిస్తుంది. అనివార్యమైన పరిస్థితుల్లో తప్ప సూర్యోదయానికి ముందుగాని, సూర్యాస్తమయం తరువాతగాని మహిళల్ని అరెస్టు చేయడాన్ని నిషేదించే సవరణ మరొకటి. పోలీసు కస్టడీలో ఒక వ్యక్తి మరణించినా, అదృశ్యమైనా, మహిళపై అత్యాచారం జరిగినా ఆయా సంఘటనలపై విధిగా న్యాయవిచారణ జరిపించడానికి వీలుగా సవరణను పొందుపరుస్తున్నారట. ఎన్కౌంటర్ల పేరిట పెచ్చు పెరిగిపోతున్న హత్యల్ని నివారించేందుకు ఏవైనా సవరణలకు అవకాశముందో లేదో తెలియదు. లోగడ జాతీయ పోలీసు కమిషన్ కొన్ని సిఫారసులు చేసింది. నేర దర్యాప్తు దశలో పోలీసులు నిందితుని వద్దనుంచి స్టేట్మెంటు తీసుకొంటారు. దానికీ, దరిమిలా విచారణలో న్యాయాధిపతి ముందు ఇచ్చే స్టేట్మెంటుకుర మధ్య స్వల్పవైరుధ్యం కల్పించిన రాద్ధాంతం తప్పదు. విలువైన కోర్టు సమయం వృదా అవుతుంది. ఈ చిక్కును అధిగమించడం కోసం పోలీసులు నిందితుడినుంచి లిఖితపూర్వకమైన స్టేట్మెంటును రాబట్టే పద్ధతిని ఎత్తివేయాలని జాతీయ పోలీసు కమిషన్ సూచించింది. సాక్షులు చెప్పినదాన్ని పోలీసులు తమకు పనికివచ్చే రీతిగా వక్రీకరించి తప్పుడు రికార్డులు సృష్టించకుండా 161, 162 సెక్షన్ను సవరించాలని కూడా కమిషన్ సిఫారసు చేసింది. నేరం జరిగిన స్థలం తమ స్టేషన్ పరధిలోకి రాదని చెప్పి పోలీసులు చేతులు దులిపేసుకోకుండా ఫిర్యాదును ఎఫ్. ఐ. ఆర్ లో నమోదుచేసి తీరేట్టు సి. ఆర్. పి. సి సెక్షన్ 154 ను సవరించాల్సి ఉందని కూడా నేషనల్ పోలీసు కమిషన్ సిఫారసు చేసింది. అలాగే సంతానం కమిటీ కూడా పలు సూచనలు సిఫారసులు చేసింది. కేంద్రప్రభుత్వం చేస్తున్న నేర శిక్షాస్మృతి సవరణ బిల్లు వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొన్నప్పుడే సంస్కరణలు సార్ధకమవుతాయి.

నేరానికి తగ్గ శిక్ష లేకపోవడం మన వ్యవస్థలోని భయంకర లోపం. మనిషిని హత్య చేస్తే యావజ్జీవ కారాగారవాసమో, ఉరిశిక్షో పడుతుంది. అదే ఒళ్లు తెలియకుండా వాహనం నడిపి ఎందరి ప్రాణాలు తీసినా గరిష్ఠ శిక్ష స్వల్పం. బ్యాంకుల్ని మోసం చేసి లక్షలు కాజేసినా సరే మూడేళ్ళ కారాగారవాసానికి మించి శిక్ష వేసే అవకాశం లేదని సెంట్రల్ విజిలెన్సు కమిషన్ విమర్శించింది. బ్లాక్ మార్కెటింగ్, దొంగ నిల్వ, ఆహార పదార్థాల మందుల కల్తీ, అవినీతి, ప్రజాధనం దుర్వినియోగంలాంటి దారుణ నేరాలకు

చట్టంలో సరయిన శిక్షలు లేవని సంతానం కమిటీ అక్షేపించింది. మానభంగం కేసుల్లో మహిళలకు న్యాయం చేసేటట్టుగా చట్టం పకడ్బందీగా లేదు. అండర్ ట్రయల్సు ఏళ్ళ తరబడి జైళ్ళల్లో మగ్గిపోయే అన్యాయానికి విరుగుడెప్పుడో అగమ్యం. భయానక హత్య కేసుల్లో సైతం న్యాయవిచారణ ఏళ్ళతరబడి నడవడం వాడుకైపోయింది. దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీలాంటి మహా వ్యక్తిని ఆమె రక్షణకు నియుక్తులైన మనుషులు పట్టపగలు పదుగురు చూస్తుండగా కాల్చి చంపిన దారుణోదంతంలో విచారణ పూర్తిచేసి శిక్ష విధించడానికి నాలుగు సుదీర్ఘ సంవత్సరాలు పట్టింది! ఒక అపరాధి శిక్ష నుంచి తప్పించుకొన్నా ఫరవాలేదు. నిరపరాధి మాత్రం దండనకు గురికాకూడదన్న నీతికి మన న్యాయ వ్యవస్థ నిబద్ధమై ఉండడం వల్ల బాధాకరమైన కాలహరణం జరుగుతున్నది. కోటి కేసులకు పైగా కోర్టుల్లో పెండింగు ఉన్న ఫలితంగా న్యాయ కాల సర్పంకాటుకు గురవుతున్నది. అపరాధులకు వరంగా నిర్దోషులకు శాపంగా వికటిస్తున్న విధివిధానాలనూ సవరించాల్సి ఉంది. న్యాయం అందరికీ సమానమని రాజ్యాంగం ఉద్ఘోషిస్తున్నా ఆచరణలో అనుభవమవుతున్నది తద్విరుద్ధం. కలిమి, బలిమి కలిగిన వాళ్ళు తమ పిటిషన్లకు కోర్టు శెలవు దినాల్లో సైతం న్యాయమూర్తుల నివాసగృహాల్లో హుటాహుటిన పరిష్కారం చేసుకోగలుగుతున్నారు. "ఆర్టికల్ 32 కింద సుప్రింకోర్టులో వాదనలు వినిపించే హక్కు అంబానీలకు, క్రికెటర్లకు మాత్రమే ఉందా ?" అని ఒకప్పుడు డి. కె. గార్గ్ అనే న్యాయవాది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంకట్రామయ్యను వినమ్రంగా అడిగారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక ఉపాధ్యాయుని పెన్షనుకు సంబంధించిన ఫిటిషన్‌పై వేగిరం విచారణ జరపడానికి మొదట నిరాకరించిన జస్టిస్ వెంకట్రామయ్య ఆ మాటతో మనస్సు మార్చుకొని సత్వర విచారణకు తేదీ నిర్ణయించారు. న్యాయస్థానాలు బలవంతులకు ధనవంతులకు మాత్రమే న్యాయం చేయడానికున్నాయన్న అభిప్రాయాన్ని పోగొట్టాలి. నేర వ్యాప్తిని అదుపుచేయాల్సిన లక్ష్యాన్ని నెరవేర్చడంలో నేటి నేర విచారణ న్యాయవ్యవస్థ విఫలమైందని జస్టిస్ వెంకట్రామయ్య చెప్పింది అక్షరసత్యం. కొత్తరూపు తొడుక్కోనున్న కోడ్ అయినా ఆశించిన ఫలితాలను చేకూరుస్తుందన్న ఆశ అడియాసకాకూడదు.

ఆంధ్రజ్యోతి
తమసోమా జ్యోతిర్గమయ
1997 ఫిబ్రవరి 2 ఆదివారం

# శిక్ష - సంస్కరణ

"ప్రతిది సులభమ్ముగా సాధ్యపడదు లెమ్ము, నరుడు నరుడౌట ఎంత దుష్కరమ్ము" అంటాడు గాలిబ్. అవును, మానవుడు 'మానవుడు'గా మారడం ఎంత కష్టం! నాగరికతా కాంతరేకులు విచ్చుకున్ననాటినుంచీ మానవుడు పడే ప్రయాస అంతా మానవికంణ చెందడానికే కదా. అయితే రూసో చెప్పినట్టు "బతకడమే దుర్లభమైనప్పుడు మనిషి ఈ ఔన్నత్యాన్ని అంతగా పట్టించికోడు". సామాజిక, ఆర్థిక పరిస్థితులు అనువుగా వున్నప్పుడే మానవత్వం మొలకెత్తుతుంది, మొగ్గ తొడుగుతుంది. సొగసైన రేకులు విచ్చి గుబాళిస్తుంది. పరిస్థితుల ప్రభావం వల్లనో, సాంస్కృతిక పతనం వల్లనో మనిషి తప్పుదారి పడితే దారికి తేవాలి తప్ప నేరస్తులకు 'శిక్ష' పేరుతో కరడుగట్టిన నేరస్తులుగా మార్చకూడదు. చట్టాల చిట్టాలైనా, జైలు గదులైనా సంరక్షించడానికి, సంస్కరించడానికే తప్ప శిక్షించడానికి కాదు.

నేరస్తులను దండించడానికే అలవాటు పడ్డాము తప్ప వారిలో మానవతను పండించే యత్నానికి ఇంకా పూనుకోవడం లేదనడానికి నేటి జైళ్ళే ప్రత్యక్ష ఉదాహంణలు. రోమన్ సామ్రాజ్యంలో 'దోషు'లను బహిరంగంగా ఉరి తీసేవాంట. కాని నేడు నాలుగు గోడల మధ్య మానసిక చిత్రహింస సాగుతోంది. ఇటీవల తీహార్ జైలులో జరిగిన దుర్ఘటన సభ్య ప్రపంచాన్ని నివ్వెరపరచింది. సహజసిద్ధమైన లైంగిక సుఖానికి సుదీర్ఘకాలం నోచుకోకపోవడం వల్ల పలువురు ఖైదీలు స్వలింగ సంపర్కానికి అలవాటు పడుతున్నారట. ఇటీవల కామోద్రిక్తుడైన ఓ ఖైదీ తోటి ఖైదీపై అత్యాచారానికి యత్నించాడట. ఈ సంఘటన సంక్షోభ తీవ్రతకు దర్పణం. అయితే ఈ రకం సమస్యల పరిష్కారానికి అధికారులు అనుసరస్తున్న విధానం మరీ విడ్డూరం.

రోజంతా ఖైదీలతో బండ చాకిరీ చేయించినట్టయితే రాత్రివేళ సత్తువ లేక నిర్జీవంగా నిద్రపోతారని తీహార్ జైలును తీర్చిదిద్దిన కిరణ్‌బేడి అభిప్రాయం. జైలు సంస్కరణలకు అంతర్జాతీయ అవార్డు అందుకున్న అధికారి అవగాహన ఇది! అందుకే సంస్కరణాలయాలుగా నిలవాల్సిన కారాగారాలు నేరస్తులను కరడుగట్టించే కర్మాగారాలుగా

మారిపోతున్నాయి. ఖైదీలు జైలులోనే నేరాలు చేయడం అతి సాధారణంగా జరిగిపోతున్నది. సంఘంచే బహిష్కృతుడై, చట్టంచే పరిహాసితుడై నేరస్తుడుగా జైలులోకి అడుగుపెట్టిన వ్యక్తి శిక్షాకాలం తర్వాత మళ్ళీ కరడుగట్టిన నేరస్తుడిగానే సమాజంలో అడుగుపెట్టే అమానుష పరిస్థితి నెలకొంది.

ఏ వ్యక్తియైనా పరిస్థితుల ప్రాబల్యం వల్లనే నేరస్తుడవుతాడు. నేరస్తులుగా మా ఖైదుపడే వారంతా సమాజపు అట్టడుగా పొరల్లోని నిర్భాగ్యులే. కటిక పేదరికముతో వేగిపోయే వీరు అక్షరాలు నేర్చిన టక్కరులు కారు. స్కాములు నేర్చిన నాయకులు కారు. బ్యాంకులను ముంచిన బడా బ్రోకర్లు కారు. పొట్ట నింపుకోవడానికి ఏ ముఠా నాయకుడి కిరాయి హంతకుడిగానో, చిల్లర దొంగగానో స్థిరపడతారు. వీరి కోసమై జైళ్ళు, ఉరికొయ్యలు నోళ్ళు తెరచుకొని వుంటాయి. పరిస్థితులు మనిషిని మలినపరుస్తాయనడానికి ప్రముఖ చిత్రకారుడు లియొనార్డో డావిన్సి అనుభవం ఒక ఉదాహరణ. డావిన్సి ఓసారి పసితనపు అమాయకత్వం ఉట్టిపడే ఏసుక్రీస్తు బొమ్మ వేయడానికి ఓ పసిబాలుడిని మోడల్‌గా ఎంచుకున్నడట. ఆ తరువాత కొంత కాలానికి క్రౌర్యం ఎగదన్నుతున్న ఓ ఖైదీ మోహం ఆధారంగా సైతాన్ బొమ్మ వేయ సంకల్పించాడు. మొదట ఏసుక్రీస్తు బొమ్మకోసం మోడల్‌గా తాను ఎంచుకొన్న పసిబాలుడే నేటి సైతానును పోలిన ఖైదీ అని తెలుసుకుని డావిన్సి నివ్వెరపోతాడు. జన్మతః ప్రతీ శిశువు ఒక ఏసుక్రీస్తు. పరిస్థితులే సైతానుగా మారుస్తున్నాయి.

నేరస్థుల పట్ల వాత్సల్యం ప్రదర్శించాలి తప్ప ప్రతీకారం కాదు. " క్రూరత్వం ప్రదర్శించడం కాదు, నేరస్తులలో పునఃసంస్కృతీకరణ ద్వారా పరివర్తన తేవాలి " అని సుప్రింకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కృష్ణయ్యర్ అభిప్రాయపడ్డారు. కారాగారాలు ' చట్టశిలల ' తో నిర్మితమయ్యాయని ఆయన అభివర్ణించారు. అఖిల భారత స్థాయిలో జైలు నియమావళిని రూపొందించాలని సుప్రీంకోర్టు ఇటీవలే ఆదేశించింది. అంతేకాదు కాలం చెల్లిన 1884 నాటి జైలు చట్టాన్ని భూస్థాపితం చేసి, దాని స్థానంలో జైలు సంస్కరణలతో కూడిన కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఖైదీలలో ఎక్కువ మంది 18 - 35 సంవత్సరాలమధ్య వయసు వారు. శిక్షపడడానికి ముందే పెళ్ళయినవారు. కామాగ్నితో రగిలే ఈ ఖైదీలు మరింత క్రూరులుగా మారుతారు. అందువల్లనే ఎంతటి నేరస్థులైనా, ఖైదు కాలంలో వారి' కుటుంబ బంధాన్ని' తెంపకూడదని ఇటీవల ఓ తీర్పులో జస్టిస్ కులదీప్‌సింగ్ అభిప్రాయపడ్డారు. ఓ మరాఠీ కవి చెప్పినట్టు ప్రతీ మొక్క ఒక ఔషదమే. కాని దానిని తగు విధంగా ఉపయోగించుకోవాలి. ప్రతిమాటా మంత్రమే. తగిన విధంగా ఉచ్ఛరించాలి. ప్రతి మనిషి సంఘ సేవకుడే. తగిన విధంగా తీర్చుదిద్దుకోవాలి.

# మానస కృతజ్ఞతలు

ఈ గ్రంథ ముద్రణకు గాను ఇతోధిక ఆర్థిక సహాయం అందించిన ధార్మిక సంస్థ అయిన శ్రీ తిరుపతి తిరుమల దేవస్థానములవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

పై తెలిపిన వారితోపాటు, ఈ క్రింద తెలిపిన సాహిత్య అభిమానులకూడ మధోచితంగా ఈ గ్రంథముద్రణకు ఆర్థిక సహాయం అందించినందుకు పేరు, పేరునా వారికి హార్థికాంజలి తెలుపుకుంటున్నాను.

శ్రీ పిన్న పెద్దమునస్వామి కుమారుడు శ్రీనారాయణమూర్తి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు, పులివెందుల గారు, మరియు వారి ఎర్రగుంట్ల మిత్రులకు, శ్రీ యం.వి. రమణారెడ్డి గార్లకు,

శ్రీ బి. పెద్దయ్య, రాయచోటి రూరల్‌సర్కిల్ ఇన్‌స్పెక్టరు గార్కి,

శ్రీ ఎన్. భాస్కరనాయుడు, రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు గార్కి,

శ్రీ సి.హెచ్. పాపారావు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు, కడప గార్కి,

ఇంకా నాకృషిని మెచ్చిన నన్ను ప్రోత్సహించిన నా మిత్ర బృందానికి నా మనఃపూర్వక ధన్యవాదాలు.

ఇట్లు
డా|| బి. విఠల్
రచయిత

ధర్మో రక్షిత రక్షితః



పేరు : డా. బత్తిని విఠల్, B.S.c., M.A., Ph.D.,

జననం : **22-4-1950**

తల్లిదండ్రులు : బత్తిని వెంకమ్మ, వెంకటరత్నంగారలు

స్వగ్రామం : కర్నూలు జిల్లా, పాములపాడు మండలం లింగాల గ్రామం

విద్యాభ్యాసం : 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు నందిట్కూరు గాంధి మెమోరియల్ హైస్కూలులోను, ఆ తర్వాత జడ్చర్ల, కర్నూలులలో కళాశాలల ద్వారా B.Sc. డిగ్రి చదివి, S.V. యూనివర్సిటివారి పట్టా 1970లో పుచ్చుకొన్నారు.

ఆ తర్వాత 1986, 1987లో అనంతపురం S.K. యూనివర్సిటి ప్రైవేటు అభ్యర్థిగా స్నాతకోత్తర పట్టాసాధించి, అదే విశ్వవిద్యాలయం ద్వారా, ప్రస్తుత పరిశోధనాంశం 1997లో సమర్పించి, Ph.D. పట్టా పొందారు.

వృత్తి : ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో 1974 సబ్ ఇన్స్పెక్టరుగా నేరుగా ఎంపికై, అనంతపురం జిల్లాలో తన సేవలందిస్తూనే ఈ Ph.D. చేయుటకు స్ఫూర్తినొందారు. 1990 నుండి సర్కిల్ ఇన్స్పెక్టరుగా ప్రమోషను పొంది, తిరుపతి, కార్వేటినగరం, మైదుకూరు వగైరా ప్రదేశాలలో విధి నిర్వహణగావించి, ప్రస్తుతం కడపలో విధి నిర్వహణ గావిస్తూ, పదోన్నతికై ఎదురుచూస్తున్నారు.

ప్రవృత్తి : సాహిత్యాభిలాషిగా వుంటూ, వచన కవిత్వం, కథానికలు వ్రాస్తూ, పత్రికలకు, ఆకాశవాణికి పంపుతుంటారు. నిరంతర సాహితీ కృషీవలుడు.